# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, మార్చి 24, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- V నంబరు -- 3

శక సంవత్సరము - 1927, ఛైత్రం - 3

## THURSDAY, THE 24th MARCH, 2005

**12 L.A. III S. VOL-- V No. - 3**

**3 - Chaitra, 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

**( మూడవ సమావేశపు : ఇరవై ఏడవ రోజు )**

**గురువారము, మార్చి 24, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**24-3-2005**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము - 1)
5. జీరో అవర్

6. స్పెషల్ మెన్షన్

7. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

8. 2004-2005 సం.పు అనుబంధ వ్యయపు అంచనాల సమర్పణ

9. ప్రభుత్వ బిల్లులు

   1. 2005, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంత) లఘు వ్యాజ్య న్యాయస్థానముల (సవరణ) బిల్లు
   2. 2005, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

10. సంతాప తీర్మానము

    1. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వి. సత్యనారాయణ గారి మృతి పట్ల
    2. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గోకా రామస్వామి గారి మృతి పట్ల

11. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    జీ.ఓ . నెం. 610 అమలు గురించి (కొనసాగింపు)

-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding the measures to be taken to supply safe drinking water to the City and other areas in the State to prevent the spread of water born diseases, is disallowed.

The other adjournment motion given notice of by Sri Chada Venkata Reddyu Garu and others regarding the need to take steps on war footing to supply safe drinking water to the City and other areas in the State to prevent the spread of water born diseases, is disallowed.

The last adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu rgarding the need to give free coaching during summer vacation to poor students appearing for I.A.S., I.P.S., EAMCET and other competitive examinations, is also disallowed.

సభ్యులు వేరే నోటీసు కింద వస్తే, వాటిని టేకప్ చేద్దాము.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : సార్, నేనే వేరే ఉద్దేశ్యంతో ఇవ్వలేదు. పచ్చకామెర్లు వచ్చి 300 మంది ఫీవర్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు.

మిస్టర్ స్పీకర్ : ఇష్యూ సీరియస్ ఇష్యూ కాబట్టి చెపుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, నిన్న మీరు చెప్పినట్లుగా మీ మాట జవదాటే వాడిని కాదు. కాని 300 మంది హాస్పిటల్‌లో ఉన్నారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : మంచినీళ్లు లేక కామెర్లతో ప్రజలు బాధపడుతున్నారు సార్.

మిస్టర్ స్పీకర్ :అవును, ఇంపార్టెంట్ ఇష్యూ కాబట్టి మీరు డిఫరెంట్ రూల్ కింద నోటీసు ఇవ్వండి నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారూ. We will take it up.

శ్రీ నోముల నర్సింహయ్య : మంచినీళ్లకు సంబంధించి మున్సిపల్ మినిస్టర్‌గారినైనా చర్య తీసుకోమనండి. కనీసం తాగడానికి మంచి నీళ్లు ఇప్పించమనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌అలౌ చేయబడింది. It is definitely a matter of concern. The Government has made a note of it.

శ్రీ నోముల నర్సింహయ్య :ఒక్క మాట అనమనండి సార్. 300 మంది హాస్పిటల్‌లో పడ్డారు. వేరే ఉద్దేశ్యంతో కాదు చెపుతున్నది.

శ్రీ కె. రోశయ్య : సార్, వాస్తవానికి ఇది అందరికీ బాధ కల్గించే విషయమే. దీంట్లో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించదు. దీనిపైన తగినటువంటి చర్యలు తీసుకుంటాము. అధ్యక్షా, నిన్న అందరూ అంగీకరించింది ఏమిటంటే, ఈరోజు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇవ్వకూడదని అనుకున్నాము. బహుశా నర్సింహయ్యగారు దానిని వినే ఉంటారనుకుంటున్నాను......

శ్రీ నోముల నర్సింహయ్య : 300 మంది హాస్పిటల్‌లో ఉన్నప్పుడు ...........

శ్రీ కె. రోశయ్య : ఉన్నాయి అవసరాలు . నేను లేదనడం లేదు. సమస్యలు లేవని అంతకంటే అనడం లేదు. ఈ రోజు కొంచెం బిజినెస్‌ను రెగ్యులేట్ చేసుకునేందుకు వీలుగా సహకరించండి అని అడుగుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### పంజగుట్ట వద్దగల పర్యాటక భవన్ కూలిపోవుట

ప్రశ్న నంబరు 32 (2042)

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్) - గౌ.పర్యాటక , చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)హైదరాబాదు, పంజాగుట్టలోని పర్యాటక భవన్ కూలిపోయినందు వల్ల ఇద్దరు కార్మికులు మరణించిన విషయం, అనేక మంది గాయపడిన విషయం వాస్తవమేనా?

(ఆ) పైన పేర్కొన్న భవనాన్ని మునిసిపాలిటీ అనుమతి లేకుండా నిర్మించిన విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) గౌరవ ముఖ్యమంత్రిగారు, పర్యాటక శాఖ,కంట్రాక్టరు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను కుటుంబ సభ్యులకు అందచేయని విషయం కూడా వాస్తవమేనా?

(ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి (డా.జె.గీతారెడ్డి):**

(అ)అవునండీ. ఇద్దరు కార్మికులు మరణించారు. పదకొండు మంది గాయపడ్డారు.

(ఆ)అవునండీ. అయినప్పటికీ, భవిష్యత్తులో ఏవేని తదుపరి నిర్మాణాలను ప్రారంభించే ముందు అవసరమయిన మున్సిపల్ అనుమతులను పొందవలసిందిగా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థను ఆదేశించింది.

(ఇ) లేదండీ.

(1) హైదరాబాదులోని కార్మికుల నష్టపరిహారాల కమీషనర్ ఇచ్చిన తీర్పుననుసరించి స్వర్గీయ జి. జంగయ్యపై ఆధారపడిన వారికి రూ. 4,23,580/-ల నష్టపరిహారాన్ని చెల్లించడమయింది. స్వర్గీయ పి. నాగేందర్ రెడ్డిపై ఆధారపడిన వారికి రూ. 3,68,340/-ల నష్టపరిహారాన్ని చెల్లించడం జరిగింది.

(2) ఆపద్బందు పథకం కింద జిల్లా పరిపాలన యంత్రాంగం, ఒక్కొక్కరికి రూ. 50,000/-ల ఎక్స్‌గ్రేషియాను చెల్లించింది. రూ. 50,000/- మిగతా చెల్లింపు విషయాన్ని ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తున్నది. ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించడం జరుగుతుంది.

(3) గాయపడిన 11 మంది వ్యక్తులకు వైద్య ఖర్చుల కోసం కంట్రాక్టరు రూ. 1,81, 000 /- లను ఖర్చు చేశారు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : అధ్యక్షా, పంజాగుట్ట వద్ద డిసెంబరు 8వ తేదీన జరిగిన యాక్సిడెంట్‌లో ఇద్దరు చనిపోయారు, 11 మందికి గాయాలయ్యాయి. గాయలైన వారు ఈరోజు ఎటువంటి పనులు చేసుకునే పరిస్థితిలో లేరు. కొంత మంది కుంటివారు అయితే, మరికొందరికి కళ్లు పోయాయి, కొంత మంది మూగవాళ్లు అయ్యారు. చాలా సీరియస్‌గా ఉంది. వారి గురించి లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్పారు. కూలిపోయిన పర్యాటక భవన్ నిర్మాణాన్ని ప్రభుత్వమే కన్‌స్ట్రక్షన్ చేస్తున్నది. కన్‌స్ట్రక్షన్ చేసేటప్పుడు మున్సిపల్ కార్పోరేషన్ అనుమతి తీసుకోవాలి. చట్టాలను అమలుచేయవలసిన ప్రభుత్వమే చట్టానికి వ్యతిరేకంగా పోతే ఎట్లా? తెలుగుదేశం గవర్నమెంట్‌లో పని మొదలయింది. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, గతంలో కూడా ఇదే విధంగా జరిగినపుడు, చాలా మంది అడిగితే, 1994లో జయభారత్‌రెడ్డి చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు నంబరు 552/ఎం 2/94/1, తేది 6-3-1994 గల మెమోను సర్క్యులేట్ చేయడం జరిగింది. ఏమని అంటే "All Government Departments, public sector, cooperative etc., not to take up any construction of buildings without taking the clearance of the concerned municipal body, Urban Development Authority and also other provisions, rules and regulations." ఈ విధంగా గవర్నమెంట్ ఆర్డర్ ఉన్నప్పటికీ, పర్మిషన్ లేకుండా చేయవద్దంటే చేయడం జరిగింది. ఏడంతస్థుల బిల్డింగు కట్టారు. ఇంత పెద్ద బిల్డింగ్‌ను కడుతున్నప్పుడు కార్మికులు ప్రమాదానికి గురి కాకుండా, చనిపోకుండా చూసే బాధ్యత ప్రభుత్వం పైన ఉందా లేదా? అంతేకాకుండా ఈ బిల్డింగ్ ఏయిర్‌పోర్టుకు దగ్గరగా ఉంది.

ఏయిర్‌పోర్టు అథారిటీ నుండి కూడా పర్మిషన్ తీసుకోవాలి. దాని పర్మిషన్ ఉందా? ఎందుకంటే ఫ్లయిట్ ఈ బిల్డింగును కనుక తాకితే, అందులో ప్రయాణించే వందలాది మంది చనిపోయే ప్రమాదం ఉంటుంది. అప్పుడు దానికి బాధ్యులెవరు? అదే విధంగా ఫైర్ సర్వీస్ పర్మిషన్ లేదు, స్ట్రక్చరల్ పర్మిషన్ లేదు. నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, గీతారెడ్డిగారు సంవత్సరం కిందట నుండి మినిస్టర్‌గా ఉండొచ్చు. కాని కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టింది చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే. అప్పుడు గవర్నమెంట్ ఎందుకు కళ్లు మూసుకుని కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టింది అని అడుగుతున్నాను. అటువంటి వారి మీద ఎందుకు చర్య తీసుకోలేదు? అధికారులను సస్పెండ్ చేయండి. ఎవరయితే కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారో వారి మీద చర్య తీసుకోండి. గాయలకు గురైన వారికి ఇంత వరకు సరైన ట్రీట్‌మెంట్ లేదు. వారికి ఉపాధి లేకుండా పోయింది.

మిస్టర్ స్పీకర్ : గాయపడిన వారికి ఏమైనా రిలీఫ్ ఇచ్చారా అని గౌ.సభ్యులు అడుగుతున్నారు.

డా.జె.గీతారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. యాక్సిడెంట్ 12 డిసెంబరున జరిగింది.......

శ్రీ పి. జనార్ధనరెడ్డి : 12 కాదు 8 డిసెంబరున జరిగింది...

డా.జె.గీతారెడ్డి : సారీ సార్, 8వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో యాక్సిడెంట్ జరిగింది. జరిగిన 15 నిమిషాల్లోనే నేను ముఖ్యమంత్రిగారితో సంప్రదించి, వారి ఆదేశాల ప్రకారం సైట్ దగ్గరకు వెళ్లాను. నాతోపాటు వెంటనే కలెక్టరు, మా టూరిజం అఫీషియల్స్ కూడా అప్పటికే అక్కడకు చేరుకున్నారు. సైట్‌నంతా ఇన్‌స్పెక్ట్ చేసి, బాధితులకు అక్కడికక్కడే ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగింది. ఆ తరువాత మేము గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి గాయపడిన వారిని పరామర్శించి వచ్చాము. ఇవన్నీ జరిగిన తరువాత, వర్క్‌మెన్ కాంపన్‌సేషన్ కమీషనర్‌గారు ఉన్నారు. Commissioner is waiting for the report of the Gandhi Hospital Board. The Board is meeting on 15th April. అదే విధంగా గాయపడిన 11 మంది పరిస్థితి ఎలా ఉందో గాంధీ హాస్పిటల్ నుండి వచ్చే రిపోర్టును బేసిస్‌గా చేసుకుని వారికి కాంపన్‌సేషన్ ఇవ్వాలని ఒక ప్రక్రియ జరుగుతున్నది. That will be shortly known by 15th April. We have applied for M.C.H. permission, air-port authority permission and fire services permission.

తరువాత గౌ.సభ్యులు చెప్పినట్లుగా, మేము అన్నిటికి పర్మిషన్ కొరకు అప్లయ్ చేసి ఉన్నాము.

శ్రీ పి. జనార్దన రెడ్డి : పర్మిషన్ ఇప్పుడు అప్లయ్ చేశామని మంత్రిగారు చెపుతున్నారు. పర్మిషన్ ఉందా లేదా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : దాని గురించి ఆన్సర్‌లోనే ఉంది.

శ్రీ పి. జనార్దన రెడ్డి : కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టినపుడే పర్మిషన్ తీసుకుని ఉండి ఉంటే, ఈనాడు ఇంత మంది గాయపడేవారు కాదు, ఇద్దరు చనిపోయి ఉండే వారుకాదు. అయితే అదృష్టవశాత్తు అప్పుడు మధ్యాహ్నం కావడం వల్ల లంచ్‌కు కార్మికులందరూ వెళ్లిపోవడంతో, ఇద్దరే చనిపోవడం జరిగింది. లేకపోతే దాదాపు వంది మంది వరకు చనిపోయి ఉండేవారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడటం ఏమిటి సార్? మినిస్టర్‌గారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : జవాబులో ఉంది.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఏ పర్మిషన్ లేకుండా కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టారు.

మిస్టర్ స్పీకర్ : దానిని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఆన్సర్‌లోనే ఇచ్చారు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : మరి ఎవరి మీద చర్య తీసుకుంటారు? చర్య ఏమి తీసుకుంటారో చెప్పమనండి. 11 మందికి గాయాలయ్యాయి. ఇటువంటి సభలోనే న్యాయం జరగకపోతే, ఇక కార్మికులకు ఎక్కడ న్యాయం జరుగుతుంది సార్?

డా.జె. గీతారెడ్డి : పోలీసు కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. కేసు నంబరు 1363/2004, సెక్షన్ 304(ఎ), 337 ఆఫ్ ఐ.పి.సి. కింద ఆ రోజునే కేసు బుక్ చేయడం అయింది. ఎ.గోవర్ధన్‌రెడ్డి, డైరక్టర్ ఆఫ్ రామ్‌కీ, పవర్ సైట్ ఇంజనీర్ శ్రీనివాస్, సైట్ ఇంజనీరు శ్రీనివాస్ రెడ్డి, సెంట్రీ కంట్రాక్టరు పెంటయ్యల మీద కేసు నమోదు చేయడం అయింది. As per the latest information which I obtained in the morning also, it is under investigation. We have a technical committee.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఇంతవరకు ఫైనల్ ఛార్జ్‌షీట్ ఫైల్ చేయలేదు. ఎవరి మీద చర్య తీసుకున్నారు? సస్పెండ్ చేయించండి.

డా.జె.గీతారెడ్డి : మేము ఒక డి.ఇ.ఇ. ను మాత్రం అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేశాము.

శ్రీ పి. జనార్దన రెడ్డి : ట్రాన్స్‌ఫర్ చేస్తే సరిపోతుందా?

డా.జె.గీతారెడ్డి :ఒక హైలెవల్ టెక్నికల్ కమిటీని వేశాము. It is going through the whole issue. This committee has very senior members as its members such as Murahari, retired Engineer from R.& B. and Radhaswamy. అట్లాగే కొండలరావు, రిటైర్డ్ ఇంజనీరు, పంచాయితీరాజ్ లు డిటేల్డ్‌గా ఎగ్జామిన్ చేస్తున్నారు. We are fixing up rsponsibility on the same people, i.e., contractor, site engineer, design engineer and architect. అదే విధంగా గవర్నమెంట్ తరఫు నుండి కూడా విచారణ జరుగుతున్నది. Compensation has been paid to the families. It is a pretty heavy compension as I read out in my answer. We are very sympathetic. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ముఖ్యమంత్రిగారు చాలా ఫాస్ట్‌గా స్పందించారు. Within a second only he was there to tell what I should do. Everything is being taken care of. Accidents do ocur. Accidents are not intended. Otherwise we won't call them accidents. Paryatak Bhavan is pride of Andhra Pradesh. There is 2.5 lakh sft. That is where this particular accident has taken place. అదృష్టవశాత్తు, లంచ్‌టైమ్ కావడంతో కార్మికులు చాలా మంది అక్కడ లేరు, ఇద్దరు మాత్రమే చనిపోయారు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : చనిపోయిన వారికి రెండు లక్షల రూపాయలు ఇచ్చామన్నారు. కాని చనిపోయిన వారి ప్రాణాలు తెచ్చి ఇవ్వగలరా? గవర్నమెంట్‌కు చెందిన కన్‌స్ట్రక్షన్‌లోనే సరైన శ్రద్ధ తీసుకోకపోతే, ఇక ప్రయివేట్ కంట్రాక్టర్ల వద్ద పనిచేసే కూలీల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. తప్పు చేసిన వారిని సస్పెండ్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : హై లెవల్ టెక్నికల్ కమిటీ కానిస్టిట్యూట్ చేసినట్లుగా మంత్రిగారు చెపుతున్నారు.

శ్రీ పి. జనార్దన రెడ్డి : వారేమి చర్య తీసుకుంటారు సార్? మీరెందుకు వారి మీద చర్య తీసుకోరు. వర్కర్స్ నెగ్లిజన్స్ వల్ల చనిపోలేదు కదా ! ఇంజనీర్లు ఎందుకు చనిపోలేదు? ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడం మా బాధ్యత. నిర్ణయం తీసుకోవలసింది ప్రభుత్వమే. మంచి, చెడుల గురించి మేము చెప్పినా వారు అర్థం చేసుకోకపోతే మేము ఏమి చేయలేము.

మిస్టర్ స్పీకర్ : హైలెవల్ కమిటీ రిపోర్టు వస్తుంది.

ఉ.8.40

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు) : మినిస్టర్‌గారు చెప్పిన ఆన్సర్‌లో అనుమతి లేదని ఒప్పుకున్నారు. ఆ విధంగా అంగీకరించిన తరువాత ఇప్పుడు నేను చెప్పేదేమిటంటే, pride of Andhra Pradesh అంటున్నారు. Yes........pride of Andhra Pradesh. అయితే దానికి పర్మిషన్ అవసరం లేదా? ఒక పెద్ద భవంతిని, ఏడంతస్థుల భవంతిని కడుతున్నప్పుడు, మున్సిపల్ కార్పోరేషన్ యొక్క పర్మిషన్ లేకుడా ఎట్లా కట్టనిస్తారు? కంట్రాక్టరు మీద కేసు బుక్ చేశామంటున్నారు. కంట్రాక్టరు మీదే కాకుండా ల్యాండ్ ఓనర్ ఎవరయితే ఉన్నారో, అంటే కార్పోరేషన్ మీద కేసు బుక్ చేయండి. ఒక్క కంట్రాక్టరు మీదే కేసు బుక్ చేయడం ఏమి న్యాయం? పర్మిషన్ లేని దానికి ఏమి చేస్తారు? పర్మిషన్ లేకుండా కట్టిన వారి మీద ఏమి యాక్షన్ తీసుకొంటారు?

డా.జె.గీతారెడ్డి : పర్మిషన్ల కొరకు అప్లయ్ చేసి ఉన్నాం సార్.

MR.SPEAKER: When are you expecting the report?

DR. J.GEETHA REDDY: Within a day we are expecting.

(శ్రీ ఎం .ఎ.గఫూర్ నుండి అంతరాయం )

MR.SPEAKER: After the report comes, they will take action.

DR.J.GEETHA REDDY: We are awaiting the report. We will be taking appropriate after the report is received.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : పర్మిషన్ లేకుండా కట్టవచ్చునని ఓపెన్‌గా హౌజ్‌లో చెప్పమనండి సార్.

## రాజీవ్ యువశక్తి కార్యక్రమము

ప్రశ్న నెం. 193(2886)

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి (పుంగనూరు ) – గౌ.యువజన సర్వీసులు, ముద్రణ స్టేషనరీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ)రాష్ట్రంలో ఇటీవల సి.ఎం.ఇ.వై. గ్రూపులకు రాజీవ్ యువశక్తిగా తిరిగి పేరు పెట్టిన విషయం వాస్తవమేనా?

(ఆ)రాష్ట్రంలో ఈ కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు ఎన్ని గ్రూపులు ప్రయోజనం పొందాయి?
(ఇ)ఇప్పటి వరకు ఈ గ్రూపులకు రాష్ట్రం, బ్యాంకులు పంపిణీ చేసిన మొత్తాలు, వివరాలు ఏమిటి?

**యువజన సర్వీసులు, ముద్రణ స్టేషనరీ శాఖ మంత్రి (శ్రీ టి. హరీశ్వర్‌రావు ):**

(అ) లేదండీ.
(ఆ)జిల్లా ఎంపిక సంఘం 30,000 యూనిట్లకు గాను 29517 యూనిట్లను, మంజూరు చేసింది. ఇందువల్ల 50,000 మందికి లబ్ధిదారులకు గాను 44,533 మంది ప్రయోజనం పొందారు.

| | |
|---|---|
| (ఇ)ప్రాజెక్టు వ్యయం | -- రూ. 265.09 కోట్లు |
| బ్యాంకు రుణం | -- రూ. 190.12 కోట్లు |
| లబ్ధిదారు చందా | -- రూ. 27.04 కోట్లు |
| సబ్సిడీ | -- రూ. 47.93 కోట్లు |

| | లక్ష్యం | | సాధించినది (రూ. లక్షలలో ) | |
|---|---|---|---|---|
| | భౌతిక | ఆర్థిక | భౌతిక | ఆర్థిక |
| వ్యక్తిగత ఋణం | 5,000 | 5,000.00 | 6137 | 5580.00 |
| చిల్లర వ్యాపారం | 20,000 | 10,000.00 | 19626 | 9765.00 |
| గ్రూపు రుణం | 5,000 | 15,000.00 | 3754 | 11163.00 |

శ్రీ ఎన్.అమరనాథరెడ్డి : అధ్యక్షా, సి.ఎం.ఇ.వై. గ్రూపులను రాజీవ్ యువశక్తి గ్రూపులుగా మార్చారా అని అడిగితే, సమాధానంలో లేదండీ అన్నారు. మరి పరిస్థితి చూస్తే, మంత్రిగారు ఏ విధంగా ఆ సమాధానం చెప్పారో అర్థం చేసుకోవాలి.
ఉ.8.50

గతంలో సిఎంఇవై ఇప్పుడు రాజీవ్ యువశక్తి పథకం. ఇదివరకు గ్రూపులకు మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు ఇండివిడ్యువల్సుకి కూడా ఇస్తున్నారు. మంచిదే. అయితే గతంలో సబ్సిడీ 30 శాతం మార్జిన్ మనీ, 20, 10 శాతం కంట్రిబ్యూషను, 40 శాతం లోను ఇచ్చేవారు. అయితే ఇప్పుడు మార్జిన్ మనీ పూర్తిగా లేదు. సబ్సిడీ కూడా లక్ష రూపాలయలకు 30 శాతం మాత్రమే ఇస్తున్నారు. లక్ష రూపాయలు దాటితే రూ.40 వేలు సీలింగు పెట్టారు. ఇండివిడ్యువల్ లోన్సు రూ.50 వేలు అయితే సబ్సిడీ ఏడున్నర వేలు ఇస్తున్నారు. అంటే 15 శాతం మాత్రమే తగ్గించినట్లు. గతంలో యువజనులకు ఇచ్చే ప్రోత్సాహకాలను తగ్గించిన మాట వాస్తవమేనా? గతంలో పొదుపు ఉండేది. పొదుపు సంఘాలకు గ్రేడింగ్ ఇచ్చేవారు. గ్రూపులు ఫారం అయ్యేక 6 నెలలకు లోను ఇచ్చే అవకాశం ఉండేది. ఇపుడు పొదుపు లేదు. గ్రూపులు ఫారం అయినా వెంటనే లోన్ ఇస్తే ఆ గ్రూపు సభ్యుల మధ్య ఏ విధంగా సమన్వయం ఉంటుంది?

లబ్ధిదారుల సెలక్షనులో కూడా చాలా అవకతవకలు జరుగుతున్నాయి. లబ్ధిదారుల ఎంపిక జిల్లా జిల్లాకు వేర్వేరుగా ఉంది. లేదా రాష్ట్రం అంతా ఏమైనా ఒకే నారమ్సు పెట్టారా? దీని వల్ల బ్యాంకర్సు ఇన్‌వాల్వ్‌మెంటు చాలా ఎక్కువగా ఉంది. అలా ఉండటం వల్ల డిపాజిట్ హోల్డర్సుకి గాని, డబ్బు ఉండే వాళ్లకు గాని ఈ పథకం ఉపయోగపడే విధంగా ఉంది. నిజమైన పేద లబ్ధిదారులకు యువజనులకు అవకాశం దొరకడం లేదు. ఈ పథకం మొదలు పెట్టినపుడు చాలా జిల్లాలలో ఇంటర్వ్యూలు లేకుండా డైరెక్టుగా శాంక్షను చేసి, 100 నుంచి 200 మందికి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,500 మందికి డైరెక్టుగా

శాంక్షను చేశారు, నిజమేనా? దీని ప్రకారం చూస్తే వారు పూర్తిగా ఈ పథకాన్ని తెల్ల చొక్కాలకే పరిమితం చేయాలనుకుంటున్నారా? గతంలో టిడిపి ప్రభుత్వంలో 6 వేల మంది యువకులకు సిఎంఇవై కింద ఎంపిక చేశారు. వారందరినీ ఈ పథకం నుంచి తొలగించిన మాట వాస్తవమేనా?

అదే విధంగా లబ్ధిదారుల ఎంపికలో దరఖాస్తులు ఎమ్మార్వో ఆఫీసులో ఇస్తున్నారు. దరఖాస్తులు సబ్మిట్ చేసేది జిల్లా యువశక్తి సర్వీసుల శాఖలో. మళ్లీ ఎండీవో ఆఫీసుకు పంపిస్తున్నారు. అంటే నిరుద్యోగులను మండల కేంద్రాలకు జిల్లా కేంద్రాలకు తిప్పించే కార్యక్రమం చేస్తున్నారా? రైతుల ప్రభుత్వం అని చెప్పి, వీరు ఈ పథకంలో ఎక్కడా రైతులకు సంబంధించి, వారికి కావలసిన ఇంప్లిమెంట్సు, రైతాంగానికి ఉపయోగపడే విధంగా, యువ రైతులకు కావలసిన కార్యక్రమాలు ఏవీ దీనిలో ఇవ్వలేదు. దీనికి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, సభ్యులు అమరనాథరెడ్డి గారు మాట్లాడుతూ సమాధానం కూడా వారే చెప్పారు. వారు చెప్పేది గతంలో సిఎంఇవై గ్రూపులలో 3 రకాలుగా ఇచ్చేవారు. సిఎంఇవై గ్రూపులలో కనీసం 15 మంది సభ్యులు ఉండాలి. వాళ్లు రిజిస్ట్రేషను చేయించుకోవాలి. బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేసుకోవాలి. తర్వాత ప్రతి నెలా పొదుపు చేయాలి. అలా పొదుపు చేసిన సంఘాలకు రుణాలు ఇవ్వాలనే నిబంధన ఉండేది. ఇప్పుడు ఈ రాజీవ్ యువశక్తి పథకంలో చాలా సింప్లిఫై చేసి, అందరకూ అవకాశం కల్పించాలని పెట్టాము. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు చాలా మంది ఉన్నారు. గతంలో పచ్చచొక్కాల వారికే ఇచ్చారన్న ఆరోపణలు చాలా తీవ్రంగా ఉన్నాయి. దానిని దృష్టిలో ఉంచుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ఉన్న అవకతవకలను లోటుపాట్లను సరిదిద్ది ఈ రాష్ట్రంలోని యువకులకు ఉపాధి కల్పించడం కోసం అన్ని రాజకీయ పార్టీలతో సిఎం సమక్షంలో సమావేశం నిర్వహించి దానికి అమరనాథరెడ్డి గారిని కూడా పిలిచాము. వారందరూ చేసిన సూచనలను , సలహాలను తీసుకోవడం జరిగింది. పొలికల్ పార్టీలే కాకుండా రాష్ట్రంలో ఉన్న వి.సి.లు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్సును పిలిచి, జిల్లా కేంద్రాలలో సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది. సిఎంఇవై కి, రాజీవ్ యువశక్తి పథకానికి ఎక్కడా పోలికలు లేవు. ఇక్కడ వ్యక్తిగత రుణాలు ఇస్తూ, గ్రూపుల సంఖ్యను 5కు తగ్గించడం జరిగింది. గ్రూపులకు ఇంతకు ముందు లాగా పొదుపు వంటివి పెట్టలేదు. ఈ పథకాన్ని అందరకూ అందుబాటులో ఉండే విధంగా దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలో దరఖాస్తులు ఇచ్చి, గ్రామాలలో ఉండే అందరకూ తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించి, మండల కేంద్రాలలో దరఖాస్తులు తీసుకోవడం, సబ్మిట్ చేయడం అలాగే ఇంటర్వ్యూలు పెట్టి, నిబంధనల మేరకు ఖచ్చితమైన విధానం ద్వారా ఎంపిక చేసే ప్రక్రియ జరిగింది. అంతే కాకుండా ఎవరైతే ఈ పథకాన్ని ఉపయోగించుకుని, పక్కాగా రీపేమెంటు చేస్తారో వారికి 4 శాతం సబ్సిడీ కూడా కల్పించడం జరిగింది.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : స్పీకర్ సర్, సప్లిమెంటరీకి వెళ్లే ముందు, వారు పచ్చ చొక్కాలు అని కామెంట్ చేశారు. We take a very serious objection. He is a responsible Minister in the Cabinet.

మిస్టర్ స్పీకర్ : తెల్ల చొక్కాలు అని ఇటువైపు నించి వస్తే, అటు నుంచి పచ్చ చొక్కాలు అని వాళ్లన్నారు.

శ్రీ పి. కేశవ్ : మంత్రి గారు రెస్పాన్సిబుల్‌గా ఉండాల్సిన అవసరం ఉంది. వారు చెప్పింది టిఆర్ఎస్ అభిప్రాయమో, కాంగ్రెసు అభిప్రాయమో అయితే బయట చెబుతాము. But for a responsible Minister it is not the way to react- అని మా అభిప్రాయం. We take a very serious objection Sir.

ఈ రోజు రాజకీయ యువశక్తి, సారీ, రాజీవ్ యువశక్తి అంటున్నారు. దీనికి ఎన్ని అప్లికేషన్సు వచ్చాయి?

( అధికార పక్షం నుంచి అంతరాయం)

వినడానికి కూడా సిద్ధంగా లేరు అధ్యక్షా. తెల్ల టోపీల వారికి కట్టబెట్టినట్టు దీన్ని బట్టి అర్థం అవుతోంది. కొంచెం వినండి ప్రజల బాధ . ఈ జాబితాలను మీరు తూతూ మంత్రంగా ఖరారు చేశారు. ఇంటర్వ్యూలు కాని అభ్యర్థులకు సెలక్షను వచ్చిందని పత్రికలలో ప్రధానంగా వచ్చింది. ఆధారాలు మా వద్ద కూడా ఉన్నాయి.

రెండవది, అప్లికేషన్సు ఎవరిచ్చారు? కేవలం కాంగ్రెసు పార్టీ శాసన సభ్యులు, ఎంపీలు ఇచ్చిన జాబితాలనే ఖరారు చేసి, ఇంటర్వ్యూలను చెత్తకుప్పలో వేసిన సంగతి పత్రికలలో వచ్చింది. ఈ పథకం నడుస్తున్న తీరు తెన్నులను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. రాష్ట్రంలో ఎన్నికల ముందు యువజనులకు ఎట్లాంటి వాగ్దానాలు ఇచ్చారు రాజీవ్ యువశక్తికి ముందు? రాష్ట్రంలో 2 లక్షల 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలున్నాయి, అధికారంలోకి రాగానే ఆ 2 లక్షల 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తామన్నారు. 12 నెలలు దగ్గర దగ్గరగా అవుతున్నాయి మీరు వచ్చి. కేవలం 2 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో యువతను భ్రమలో పెట్టి, ఈ రాజీవ్ యువశక్తి పథకం పెట్టారు. అప్పట్లో రాజశేఖర రెడ్డి గారు చంద్రబాబు నాయుడు గారికి ఒక లేఖ రాశారు ఇదే అంశం మీద. మళ్లీ ధర్నా చేస్తున్న అభ్యర్థులకు మద్దతు పలికారు. మరచిపోయారేమోనని ముఖ్యమంత్రి గా రికి గుర్తు చేస్తున్నాము. రాజీవ్ యువ శక్తి, రాజకీయ యువ శక్తిగా మారిపోయింది. తెల్ల టోపీల వారికి కట్టబెట్టారు. అయిన వాళ్లను పక్కదారులలో అందలం ఎక్కించారు. ఇది సింప్లిఫైడ్ ప్రొసీజరు కాదు. ఇంటర్వ్యూలకు వెళ్లినపుడు నువ్వు ఏం పని పెట్టుకుంటావని అడిగితే, ఫలానా ఎమ్మెల్యే గారి దగ్గర నుంచి వచ్చాను, మీరు ఇవ్వండి, ఇచ్చిన తర్వాత ఆలోచించుకుంటాను అని అన్నారు. అంటే ట్రెయినింగు లేకుండానే ఈ కార్యక్రమాన్ని స్టార్టు చేస్తే యువతకు లబ్ధి జరుగుతుందా? కేవలం వారి పార్టీ వారి కోసం, వారికి కట్టబెట్టడం కోసం ఈ రాజీవ్ యువశక్తిని ప్రారంభించారు. ఎన్ని అప్లికేషన్సు వచ్చాయి? ఎన్నిటిని రిజెక్టు చేశారు? మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రాజీవ్ యువశక్తికి సంబంధించి, రెండు ప్రధానమైన ఇబ్బందులు ఉన్నాయి. ఒకటి బ్యాంకర్సుకు సంబంధించిన 90 శాతం ఇన్‌వాల్వుమెంటు ఉంది. వాళ్లు 90 శాతం అంగీకరిస్తేనే ఆ గ్రూపుకు మంజూరు అవుతుందని పేరు వస్తుంది. నేను గతంలో కూడా ఒక మాట చెప్పాను. సిఎంఇవై విఫలమైందో సఫలమైందో అది ఒక భాగం. బ్యాంకర్సు ఇన్‌వాల్వుమెంటు లేకుండా వాళ్లను ఏ విధంగా ఒప్పిస్తారు? డబ్బులు దాచుకున్న వాళ్లకు మాత్రమే వస్తున్నాయి. అందరకూ రావడం లేదు. దీనిని ఎట్లా చేస్తారు?

రెండవది, అసలు ఈ తయారు చేసిన లిస్టును చూస్తే, వెయిటేజీ మార్కులు పెట్టారు. 73-74 రాజ్యాంగ సవరణ ఏం చెబుతోంది? స్థానిక ప్రజా ప్రతినిధులను కాన్ఫిడెన్సులోకి తీసుకోవాలని అన్నారు. కనీసం వారిని అడిగిన వాళ్లు లేరు. ఎమ్మెల్యేలను అడిగేరా అంటే, వారేదో చెబుతున్నారు గాని మాకేం తెలియదు. ఒకటికి రెండు సార్లు చెప్పాము. జిల్లా కలెక్టరుకు, యువతను చూస్తున్న అధికారికి చెప్పాము. ప్రయోజనం లేకుండా పోయింది. దీనిని ఒకసారి జిల్లాల వారీగా రెవ్యూ చేయమనండి. చేసి, దీనిలో జరిగిన అవకతవకలను సరిచేయమని చెబుతున్నాను.

ఉ 9 .00

శ్రీ ఎస్ మోహన్ రెడ్డి (నంద్యాల) : స్పీకర్ సర్, ఈ రోజు ముఖ్యమంత్రిగారు చాలా సదుద్దేశ్యంతో రాజీవ్ యువశక్తి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది . కొంతమంది బ్యాంకర్లు నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విషయంలో వాళ్లు ఏమంటున్నారంటే, మా దగ్గర డిపాజిట్ ఇస్తే గానీ ఇవ్వము అంటున్నారు , డిపాజిట్ లేవారికి ఇవ్వము అంటున్నారు . ఇది సరైన పద్ధతి కాదు . దీనిమీద చర్య తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . ఇంతకుముందు తెలుగుదేశం పార్టీ హయాంలో పచ్చచొక్కాలకు ఏదైతే పేర్లు రాసి ఇచ్చారు అనేది మనందరికీ తెలుసు . సిఎంఇవై గ్రూప్స్ ద్వారా రెండు

మూడు లోన్స్ తీసుకుని ఆ గ్రూపులు లబ్ధి పొందారు. అవాస్తవమైన ఆరోపణలు చేసి తప్పు పడుతున్నారు గానీ ఆ రోజు ఖచ్చితంగా పచ్చ చొక్కాలందరూ లబ్ధి పొందారు. మాకు అటువంటి వెసులుబాటు, అవకాశం లేదు. దీని ద్వారా నిరుద్యోగ యువకులకు అవకాశం కలిగించాలని మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, రాజీవ్ యువశక్తి పథకం క్రింద నామమాత్రం యూనిట్లు మండలాలకు కేటాయించినందున వందలాది దరఖాస్తులు వచ్చాయి. వీటిని స్ట్రీంలైన్ చేసి భవిష్యత్తులోనైనా వీరందకీ ట్రైనింగ్ ఇచ్చి శాశ్వతంగా ఉపాధి కల్పించేదానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని తమద్వారా అడుగుతున్నాను. మార్జిన్‌మనీకి సంబంధించి గతంలో ఉండేది. ఇప్పుడు కేవలం బ్యాంకుల లోన్, సబ్సిడీ మాత్రం ఉంది. మార్జిన్ మనీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్తింపచేయడం ద్వారా మరింత వెసులుబాటు కలిగించవచ్చు, బ్యాంకులమీద ఆధారపడినట్లుగా కాకుండా ప్రభుత్వం సపోర్ట్ కూడా ఉన్నట్లుగా ఉంటుంది కాబట్టి దానిపైన కూడా ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ఈ పథకం పేరుగొప్ప, వూరు దిబ్బ అన్న చందంగా ఉంది. మంత్రిగారు సమాధానంలో రాష్ట్రంలో వున్న యువతకు న్యాయం చేయాలని ఈ పథకం పెట్టామని అన్నారు. నేను స్ట్రైట్‌గా వున్నాను. రాష్ట్రంలో పెద్దగా ఏదో చేస్తామని చెప్పి ఈ కార్యక్రమం ప్రారంభించితే రాష్ట్రంలో వున్న యువకులు దరఖాస్తు చేసుకున్నారు. అవన్నీ కలిపితే 3 లక్షల 50 వేలు అన్ని జిల్లాల నుండి వస్తే కేవలం 50 వేల దరఖాస్తులు క్లియర్ చేశారు. దీనిద్వారా యువతకు ఏమి న్యాయం చేస్తున్నారు అనేది ఒకటి. ఈ పథకం కేవలం బ్యాంకర్ల దయాదాక్షిణ్యం పైన ఆధారపడి ఉంది. ఈ పథకానికి రు. 321 కోట్లు కేటాయించితే ఇందులో 70 శాతం బ్యాంకుది. 22 శాతం ప్రభుత్వానిది. ఇంకొక విషయం కూడా మీరు గమనించాలి. ఈ 22 శాతం కూడా ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఇవ్వలేదు. గతంలో వున్న ముఖ్యమంత్రి పథకంలో ఏ జిల్లాలో అయితే ఎంత డబ్బు మిగిలిందో ఆ మిగిలిన డబ్బు శాంక్షన్ ఇచ్చారు తప్ప వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకానికి ఒక్కపైసా కూడా కేటాయించలేదు. ఇది వాస్తవం. ఇంటర్వ్యూలకు ఏమి నిబంధన పెట్టారు. ఇంటర్వ్యూకు పిలవకుండా ఇచ్చారు అంటే ఒకటి జరిగింది. దరఖాస్తు పెట్టుకోలేని కొంతమందికి ఈ పథకం వర్తింపజేశారంటే ఈ పథకం ఏ రకంగా చేస్తున్నారు ఒకసారి అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. ఈ పథకం గతంలో ముఖ్యమంత్రి యువశక్తి పథకంగా ఉన్నపుడు ప్రభుత్వం నుండి యువతకు ఎక్కువశాతం సబ్సిడీ వెళ్లింది. ఈ పథకం ద్వారా కేవలం 5 నుండి 10 శాతం కంటే ఎక్కువగా వెళ్లడం లేదు. దయచేసి ఇందులో మార్పులు చేయాలి. యువతకు ఏదో చేస్తామని గొప్పలు చెప్పాయ. ఈ పథకం ద్వారా యువత నిరాశ చెందుతున్నారు తప్ప ఉపయోగం పొందిన పరిస్థితి లేదని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. నిబంధనలు సడలించాలి. అప్లికేషన్లు తీసుకోడానికి ఇద్దరు గజిటెడ్ ఆఫీసర్స్ సంతకం కావాలని అంటున్నారు. దీనికి అధికారుల చుట్టూ తిరుగుతూ చాలా బాధ పడుతున్నారు. బ్యాంకర్ల సంతకం కావాలని అంటునానరు. ఏ ఒక్క స్కీం పెట్టాలంటే ప్రాజెక్టు రిపోర్టు కావాలని అడుగుతున్నారు. దానికి చిన్న పరిశ్రమల దగ్గరకు వెళితే వారికి రు 1000 నుండి రు 2000 వరకు ఖర్చు అవుతున్నది. కాబట్టి ఈ నిబంధనలను పెట్టడం వలన యువత చాలా నిస్పృహతో ఉన్నారు కాబట్టి దీనిని సింప్లిఫై చేసి వారికి వెసులుబాటు కలిగించితే తప్ప యువతకు న్యాయం జరిగే పరిస్థితి లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, చర్చ పక్కదారి పడుతోంది, ఇందులో పచ్చచొక్కాలేదు, తెల్లటోపీ లేదు. ఎవరికీ ఇవ్వడంలేదు. ఇది వాస్తవం. అనవసరంగా రాజకీయంగా తీసుకుని వస్తున్నారు, సమస్యమీద మనం చర్చించాలి. ఇందులో యువకులకు న్యాయం చేద్దామని చర్చించాలి. గవర్నమెంట్ శాంక్షన్ చేస్తుంది. జిల్లా సెలక్షన్ కమిటీ కూర్చుని ఫలానా వద్ద శాంక్షన్ చేశాము, ఫలానా బ్యాంకు వెళ్లమని పంపుతున్నారు. అనేకరకాలుగా ఇంటర్వ్యూలకు తిరిగి ఆ స్కీం ప్రారంభించి మనం 14 నవంబరున ప్రారంభించాము, ఇప్పటికి 5 నెలలు అయింది. తీసుకుని బ్యాంకుల

చుట్టూ నిరుద్యోగులు తిరుగుతున్నారు కానీ బ్యాంకులు ఎవరికీ ఇవ్వడంలేదు . బ్యాంకులో వారికి ఎకౌంట్ ఉండి లావాదేవీలు జరిపిన వారికి ఇస్తున్నారు తప్ప నిజంగా నిరుద్యోగులకు ఇవ్వడంలేదు . దయచేసి ఈ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది ? జిల్లాల వారీగా బ్యాంకు అధికారులను పిలిపించి, అవసరం అయితే జిల్లాలవారీగా శాసనసభ్యులను పిలిపించి, రెవ్యూచేసి నిజంగా నిరుద్యోగులకు న్యాయం జరిగేవిధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? లేకపోతే ప్రభుత్వం వద్ద రాజీవ్ యువశక్తి అనే పథకం మరొక ఫెయిల్యూర్ పథకంగా యాడ్ అవుతుంది తప్ప ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగులకు ఏ విధమైన ఉపాధి దొరకదు . ఇప్పుడయినా ఆలోచన చేసి ఈ పథకం కట్టుదిట్టంగా అమలు చేయడానికి తీసుకునే చర్యల విషయంగా మళ్లీ కూర్చుందాము అంటే కూర్చుందాము . చర్చ చేద్దాము, మీరంతా కలిసి ఆలోచన చేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ అమరనాథ్ రెడ్డి : స్పీకర్ సర్, మంత్రిగారు సమాధానం నేనే చెప్పానని అన్నారు . నేను అడిగిన ప్రశ్నలకు మాత్రం మంత్రిగారిని నుండి సమాధానం రాలేదు . మార్జిన్‌మనీ ఇప్పుడు ఇస్తున్నారా అని అడిగాను . గతంలోకి ఇప్పటికి సబ్సిడీ ఏ విధంగా ఉంది, గతంలో మేము చేసింది ఎంత ? ఇప్పుడు మీరు ఇస్తున్నది ఎంత అని అడిగితే సమాధానం రాలేదు . ఏదైతే ఈ పొదుపు చేస్తున్నామో, సంఘం ముందుగా పెట్టి కొన్నిరోజులుగా ఆ సంఘం
నడుపుతూ అప్లికేషన్ పెడితే ఆ సంఘంలో ఉండే సభ్యులలో ఏ విధంగా సమన్వయం ఉంటుందని అని అడిగినదానికి చెప్పలేదు . గతంలో 6 వేల మంది సిఎంఇవై క్రింద ఎంపిక చేశాము . వారికి ఇస్తున్నారా అని అడిగితే సమాధానం లేదు . అగ్రికల్చర్‌కు సంబంధించి ఈ సిఎంఇవై ద్వారా ఏ అవకాశాలు కలిగిస్తున్నారు అని అడిగాను, సమాధానం లేదు . దయచేసి సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ టి హరీష్ రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు కేశవ్‌గారు మాట్లాడుతూ అప్లికేషన్లు కేవలం కాంగ్రెస్‌వారికే ఇచ్చారని అన్నారు . ఈ రోజు దరఖాస్తులు రాష్ట్రవ్యాప్తంగా ఆహ్వానించితే 4 , 10, 258 వచ్చాయి . 30 వేల యూనిట్లకు 4,10,258 అప్లికేషన్లు వచ్చాయంటే అంతకుముందు ఎవరు అధికారంలో వున్నారు ? 9 సంవత్సరాలు నిరుద్యోగుల పట్ల చూపించిన నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం . ఇని లక్షల అప్లికేషన్లు వచ్చాయంటే, ఎన్ని లక్షల మంది నిరుద్యోగులు గత 9 సంవత్సరాల నుండి నిర్లక్ష్యం చేయబడ్డారు అనేది ఆలోచన చేయాలి . 4 లక్షల 10 వేల మంది కాంగ్రెస్‌వాళ్లే అనడం ఎంతవరకు సబబు ? ఈ 4 లక్షల 10 వేల 250 మందిని ఇంటర్వ్యూకు పిలిచాము . ఇంటర్వ్యూలో కూడా మార్కుల విధానం , ఖచ్చితమైన నిబంధనలు తేవడం జరిగింది . తదనుగుణంగా ఇంటర్వ్యూలు జరిగితే 2 లక్షల 8 వేల 232 మంది హాజరయ్యారు . 29,870 మందిని సెలక్ట్ చేయడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .
ఉ.9.10

అంతే కాకుండా ట్రైనింగ్ ఇవ్వడం లేదని చెప్పారు. అసలు కార్యక్రమాన్ని ప్రారంభించింది నవంబరు 19 నాడు. అంటే నేటికి కేవలం 4 నెలలు మాత్రమే జరిగింది. ఈ 4 నెలల కాలంలోనే రు.265 కోట్ల మేరకు రుణాలను ఇవ్వడం జరిగింది. సి.ఎం.ఇ.వై పథకాన్ని ఒకసారి చూసినట్లయితే, దానిని 1996-97లో ప్రారంభించి, 2003-04 వరకూ రుణాలను ఇవ్వడం జరిగింది. 1996లో సి.ఎం.ఇ.వై పథకం క్రింద రు.76 కోట్లు కేటాయిస్తే, రు.28 మాత్రమే ఖర్చు పెట్టారు. 1997-98లో రు.72 కోట్లు కేటాయిస్తే, ఖర్చు పెట్టింది కేవలం రు.40 కోట్లు మాత్రమే. 1998-99 ఎన్నికల సంవత్సరం కాబట్టి, ఆ సంవత్సరంలోనే మీకు యువకులు, కోటి వరాలు గుర్తుకొస్తాయి. ఆ సంవత్సరంలో రు.117 కోట్లు కేటాయిస్తే, రు.121 ఖర్చు పెట్టారు.

ఆ తరువాత, 2000-01లో కేవలం జీతాలు తప్ప ఒక్కరికి కూడా లోన్ ఇవ్వలేదు. 2001-02లో రు.20 కోట్లు కేటాయించి, రు.16 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2002-03 లో 20 కోట్లు కేటాయించి రు.19 కోట్లు ఖర్చు పెట్టారు.

2003–04లో రు.13 కోట్లు కేటాయించగా రు.20 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖకు కేటాయించింది కేవలం రు.20 కోట్లు మాత్రమే. అది సరిపోదని గౌరవ ముఖ్యమంత్రి గారు రెవ్యూ పెట్టి అడిషనల్‌గా మరొక రు.30 కోట్లను మంజూరు చేసి మొత్తం రు.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తూ, మొత్తం రు.321 కోట్లతో రాజీవ్ యువశక్తి పథకాన్ని లాంచ్ చేయడం జరిగింది.

అంతే కాకుండా ఈ పథకానికి కేవలం 4 నెలల కాలంలోనే రు.321 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. వచ్చిన దరఖాస్తులలో ఇంకా వున్న నిరుద్యోగుల సంఖ్యని దృష్టిలో పెట్టుకుని, గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో వచ్చే సంవత్సరానికి రు.124 కోట్ల బడ్జెట్‌ను కేటాయించి, దాదాపు రు.700 కోట్లతో రాజీవ్ యువశక్తి పథకాన్ని లాంచ్ చేయబోతున్నాము. అంతే కాకుండా రాజీవ్ యువశక్తి పథకం ద్వారా వచ్చే సంవత్సరం రు.700 కోట్లతో లక్ష మందికి ఉపాధి కల్పించడంతోపాటు రాష్ట్రంలో వుండే అన్ని మునిసిపాలిటీస్‌లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ద్వారా 50000 మందికి ట్రైనింగ్ కార్యక్రమాలను నిర్వహించడానికి రూపకల్పన చేసాము. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఎన్.ఐ.ఆర్.డి. ద్వారా, అపార్డ్ ద్వారా, అపిక్సో ద్వారా, స్వామీ రామానంద తీర్థ సంస్థ ద్వారా పెద్ద ఎత్తున శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి రూపకల్పన చేయడమైంది.

కేశవ్ గారు మాట్లాడుతూ ట్రైనింగ్ ఇవ్వడం లేదని చెప్పారు. వారు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. వారి 8 సంవత్సరాల కాలంలో సి.ఎం.ఇ.వై. గ్రూప్‌లలో ఇచ్చిన డబ్బు కేవలం రు.465 కోట్లు కాగా, మేము కేవలం ఈ 4 నెలల కాలంలో రు.265 కోట్లను ఇచ్చాము. రాబోయే 16 నెలల్లో రు.1000 కోట్లను యువతకు అందించబోతున్నామని తెలియజేస్తున్నాను. మీరు 8 సంవత్సరాలలో సి.ఎం.ఇ.వై. పథకం క్రింద రు.465 కోట్లను మాత్రమే ఇస్తే, మేము కేవలం ఈ 4 నెలల్లోనే, మాకు సునామీ వచ్చింది, నేషనల్ యూత్ ఫెస్టివల్ నిర్వహించాము, అవన్నీ వున్నప్పటికీ కూడా రు.265 కోట్లను మంజూరు చేయడం జరిగింది. 1500 మందికి ఇప్పటికే శిక్షణను ఇవ్వడం జరిగింది.

నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ బ్యాంకర్ల ఇన్‌వాల్వ్‌మెంట్ ఎక్కువగా వుంది, నిజమైన పేదలకు రుణాలను అందించడం లేదు, డబ్బు వున్న వారికే రుణాలను ఇస్తున్నారని చెప్పారు. పేదలకే రుణాలు అందేలా చూడాలని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం చర్యలు తీసుకోగా, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు మీటింగులు పెడుతున్నారు. రాష్ట్ర స్థాయిలో బ్యాంకర్ల మీటింగ్ పెట్టి నిజమైన పేదలకు రుణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోమని అన్నారు. ఇది పెట్టింది కూడా మండల్ ఆఫీసులో పెట్టాము. అక్కడ మండలాధ్యక్షులు, ఇంకా ఇతర ప్రజా ప్రతినిధులు వుంటారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువగా ఇన్‌వాల్వ్ చేసే ప్రయత్నం చేస్తాము.

మోహన్ రెడ్డి గారు బ్యాంకర్ల విషయం చెప్పారు. ఆ విషయం గురించి నేను ఆల్‌రెడీ చెప్పాను. గౌరవ సభ్యులు వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ యూనిట్ల సంఖ్య తక్కువగా వచ్చింది, వారి సంఖ్యను పెంచడానికి ట్రైనింగ్ ఇస్తున్నారా అని అడిగారు. యూనిట్ల సంఖ్యను రెట్టింపు చేయడంతోపాటు వారికి పెద్ద ఎత్తున ట్రైనింగ్ తీసుకోవడం జరుగుతోంది. ట్రైనింగ్‌ను రెండు విధాలుగా ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్రంలో వుండే అన్ని మునిసిపాలిటీస్‌లో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ద్వారా 50000 మందికి ట్రైనింగ్ కార్యక్రమాలను నిర్వహించడానికి రూపకల్పన చేసాము. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఎన్.ఐ.ఆర్.డి. ద్వారా, అపార్డ్ ద్వారా, అపిక్సో ద్వారా, స్వామీ రామానంద తీర్థ సంస్థ ద్వారా పెద్ద ఎత్తున శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి రూపకల్పన చేయడమైంది. ట్రైనింగ్ కార్యక్రమాల కొరకై బడ్జెట్‌లో ప్రత్యేకంగా కేటాయింపులు కూడా చేయడం జరిగింది.

అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ పేరుగొప్ప, ఊరు దిబ్బ అన్నారు. ఇందాక నేను చెప్పిన ఫిగర్స్‌ను ఒకసారి చూసిన తరువాత మీ సి.ఎం.ఇ.వై. పథకం పేరు గొప్పా, ఊరు దిబ్బా గా వుందా లేక రాజీవ్ యువశక్తా అనేది తెలుసుకోవాలి. మీరు మీ 8 సంవత్సరాలలో రు.465 కోట్లు ఖర్చు పెడితే మేము 15 నెలలలో యువతకు రు.1000 కోట్లు ఖర్చు పెట్టామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ అసలు ఎవరికీ ఇవ్వడం లేదని అంటున్నారు. ఆయన ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. హైదరాబాదు జిల్లాలో 1668 యూనిట్లకు గాను ఇప్పటి వరకూ 1660 యూనిట్లను డి.ఎస్.సి. క్లియర్ చేయడం జరిగింది. రిలీజెస్ 484 యూనిట్లకు రిలీజ్ చేయడం జరిగింది. దానికి రు.42 కోట్లను బ్యాంకు రుణాలుగా ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా హైదరాబాదు జిల్లాలో 19 నవంబరు నాటికి రాజీవ్ యువశక్తి ప్రారంభించినపుడు ఒక మునిసిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నిక జరుగుతున్నందువల్ల ఒక నెల రోజులు ఆలస్యంగా ప్రారంభించడం జరిగింది. అందువల్ల హైదరాబాదులో ఈ పథకాన్ని పెట్టి 3 నెలలు మాత్రమే అయింది. రాబోయే కాలంలో ఇంకా పగడ్బందీగా ఈ పథకాన్ని అమలు చేయడం జరగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అమరనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ మార్జిన్ మనీ ఇస్తున్నారా అని అన్నారు. మార్జిన్ మనీ అయినా బ్యాంకు లోన్ అయినా రెండూ ఒకటే. గతంలో ఇచ్చిన మార్జిన్ మనీని ప్రభుత్వం తిరిగి 36 నెలల్లో తీసుకునేది. ఇప్పుడు యువజన సర్వీసుల శాఖ సబ్సిడీని, మార్జిన్ మనీని రెండింటినీ రికవర్ చేయాలంటే డబుల్ పని అవుతుందనే ఉద్దేశ్యంతో మార్జిన్ మనీని కూడా బ్యాంకులతో ఇప్పిస్తూ, లోన్స్‌నూ, మార్జిన్ మనీని కూడా వారికే అప్పగించడం జరిగింది. సబ్సిడీ పోర్షన్‌ను 30 శాతానికి పెంచాము. లక్ష రూపాయల రుణానికి రు.30000 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. రు.3 లక్షలు యూనిట్‌కు ఇచ్చేటపుడు రు.60,000 గరిష్టంగా ఇవ్వడం జరుగుతుంది.

ఐదుగురు సభ్యులు లైక్ మైండెడ్‌గా వుండే వారు వుంటారా, గ్రూప్‌లలో పొదుపు కూడా వుంటుందా అని అడిగారు. పొదుపు అంటే 6 నెలలు ఆలస్యమవుతుంది కాబట్టి పొదుపు అవసరం లేకుండా, సభ్యుల సంఖ్యను బాగా తగ్గించాము. ఐదుగురు లైక్‌మైండెడ్ పీపుల్‌ను గ్రూప్‌లో పెట్టుకుంటారు, వారు సెలక్ట్ అయిన తరువాత వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. వారికి ట్రైనింగ్‌లో అన్ని విషయాలనూ చెప్పడం జరుగుతోంది. అగ్రికల్చర్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారా అన్నారు. ఎ.పి. ఆగ్రోస్ ద్వారా, వారు తయారు చేసిన బనానా యునిట్, మిల్క్ యూనిట్ వంటి యూనిట్లకు ఎక్కువగా రుణాలను ఇవ్వాలని జిల్లా యువజన సంక్షేమ అధికారులకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఆ జిల్లాలో వున్న పరిస్థితులకు అనుగుణంగా, పండే పంటలకు అనుగుణంగా ఆ యూనిట్లను ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.కేశవ్ : సర్, హరీశ్వర రావు గారు యువకులు, యంగ్ పార్లమెంటేరియన్ ఫోరమ్ లోకి వస్తారు. ఈ రాజకీయాల ప్రభావం ఇంకా వారి మీద పడలేదని అనుకుంటున్నాను. కాని ఆ పక్షంలో చేరే సరికి ఆ లక్షణాలు బాగానే అంటుతున్నాయి. వారి ప్రభుత్వం రు.265 కోట్లను కేటాయించిందని అన్నారు. ఆయన హౌజ్‌ను మిస్‌లీడ్ చేసే విధంగా సమాచారాన్ని ఇస్తున్నారు.

గతంలో రు.76 కోట్లను ఇచ్చామని అన్నారు. వారి సమాధాంలో సబ్సిడీ కేవలం రు.47 కోట్లు అన్నారు. మరి ఈ రు.265 కోట్లు ఎక్కడ నుంచి వచ్చిందంటే బ్యాంకు లోన్లు కూడా కలుపుకుని. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన రు.76 కోట్లకు బ్యాంకు లోన్ కూడా కలిపితే ఎంతవుతుంది, వేల కోట్లలో వుంటుంది. అది చెప్పరు మంత్రి గారు. ఎంతో కన్వీనియంట్‌గా మారుస్తున్నారు. ఈ మిస్‌లీడింగ్ ఇన్‌ఫర్మేషన్‌నుంచి ప్రక్కకు వచ్చి యంగ్ పార్లమెంటేరియన్‌గా వుంటే బాగుంటుంది.

మార్జిన్ మనీ మీద 4 శాతం మాత్రమే ఇంటరెస్ట్ ఇస్తున్నారు. కాని బ్యాంకు వారు 12 శాతం ఛార్జ్ చేస్తున్నారు. ఇప్పటికీ లబ్దిదారులు లెటర్స్ తీసుకుని తిరుగుతుంటే, బాంకులు మేము ఇవ్వనే ఇవ్వము, మాకు పైనుంచి ఆదేశాలు లేవని చెబుతున్నారు.

ఇప్పటికైనా సరే ముఖ్యమంత్రి గారు ఇంటర్వీన్ అయి స్టేట్ లెవెల్ బ్యాంకర్ల మీటింగ్ ఏర్పాటు చేసి వారికి లోన్స్ ఇప్పించాలని కోరుతున్నాను. రిజెక్ట్ అయిన వారు ఎట్లానూ రోడ్ల మీదకి వచ్చేసారు కాబట్టి త్వరగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

ఉ.9.20

శ్రీ టి. హరీష్‌రావుః బ్యాంకర్స్ దగ్గర తిరిగేది లేదు. సెలెక్షన్ కమిటిలో బ్యాంకర్స్‌కూడా మెంబర్స్. బ్యాంకర్స్ మరియు జిల్లా అధికారులు అందరూ కలిసి శాంక్షన్ ఇచ్చారు. శాంక్షన్ ఇచ్చిన వారికి తిరిగి వెళ్లవలసిన అవసరం లేదు. స్పెసిఫిక్ కేసెస్ ఉంటే వారి దృష్టిలో ఉన్నట్లయితే తీసుకురమ్మనమనండి. చర్య తీసుకుంటాను.

## విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని పెంచుట

ప్రశ్న నెంః45(1949)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) – గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో తిరుపతి వద్ద ఏర్పాటు చేసినట్లుగానే విజయవాడ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం నిధులతో విజయవాడలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిగా అభివృద్ధి పరచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక శాఖామాత్యులు ( శ్రీ కె. రోశయ్య)ః**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దేవినేని రాజశేఖర్ః మా విజయవాడ పరిస్థితి ఎలా ఉందంటే, చుట్టూ అన్నీ ఉన్నా, అల్లుడి నోట్లో శని అన్నట్లు ఉంది. మాకు అక్కడ హెల్త్ యూనివర్సిటి ఉంది. మెడికల్ కాలేజ్ ఉంది. కానీ మా ప్రభుత్వ హాస్పటల్ పిహెచ్‌సి సెంటర్ కన్నా అధ్వాన్నంగా ఉంది. దానిలో ప్రజాప్రతినిధుల బాధ్యత కూడా ప్రజలు లెక్కిస్తారు. నేను 1983 నుండి శాసనసభ్యుడిగా ఉన్నాను. చాలా సార్లు అనేక ప్రభుత్వాలకు రిప్రజంటేషన్స్ ఇచ్చాను. ఎవరూ దీని మీద రియాక్ట్ కాలేదు. మొట్టమొదట ఈ దేశంలో హెల్త్ యూనివర్సిటి పెట్టింది మనమే. హెల్త్ యూనివర్సిటి కూడా జూనియర్ కాలేజ్‌లాగా ఉంది. దానికి 1000 పడకల ఆసుపత్రిగా చేయాలని ఎప్పటి నుండో అడుగుతున్నాము. ఇది కోస్తా జిల్లాలో మెయిన్ సెంటర్. అక్కడ మెడికల్ కాలేజ్ ఉంది. హెల్త్ యూనివర్సిటి ఉంది. ఎవరు వచ్చినా విజయవాడకి ఏదో మంచి వైద్యం జరుగుతుందనే ఆలోచన ఉంది. ముఖ్యమంత్రిని కలిసాము. ఒక పిటీషన్ ఇస్తే వారు వెంటనే రిఆక్ట్ అయి దానిని ఆక్సెప్ట్ చేసి పంపించారు. గతంలో ఉన్న ప్రభుత్వం కనకదుర్గ దేవాలయం ఫండ్ డైవర్షన్ పెట్టమంటే హైకోర్ట్ ఆర్డర్ ఇచ్చింది. దాని వల్ల ఆగిపోయిందని తెలిసింది. అది కూడా హైకోర్ట్‌లో ప్లీడ్ చేయవలసిన బాధ్యత ఉంది. తమ ద్వారా కోరేదేమంటే, దాదాపు రు.30 కోట్ల వరకూ కనకదుర్గమ్మ దేవాలయానికి ఆదాయం ఉంది. దానిలో ఊరికే రిపేర్స్ అని దాదాపు సంవత్సరానికి రు.15 కోట్లు, రు.20 కోట్లు ఖర్చు పెడుతున్నారు. మానవ సేవే మాధవ సేవ, రెండూ కావాలి కాబట్టి ఆ హాస్పటల్‌ని రక్షించమంటున్నాను. ఎండోమెంట్స్ మినిస్టర్‌గారు కూడా సభలో ఉన్నారు. ఆసుపత్రిలో మందులకు డబ్బులు లేవు. ఉండడానికి సరైన వసతులు లేవు. కోస్తా జిల్లాలో మెయిన్ సెంటర్. దానిని 1000 పడకల ఆసుపత్రిగా చేయవలసిందిగా తమ ద్వారా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. విజయవాడ గురించి అందరికి తెలుసు.

అక్కడ అది మీడియా సెంటర్. పేద ప్రజలు ముఖ్యంగా, కోస్తా జిల్లాలో అన్ని జిల్లాల నుండి అక్కడికి వైద్యానికి వస్తారు. అక్కడ మందులు ఉండడం లేదు. ఈనాడు పేపర్లో పిహెచ్‌సి సెంటర్లలో కొన్ని కోట్ల రూపాయల మందులు తిరిగి రిటర్న్ చేస్తున్నారని అన్నారు. దయచేసి మంత్రిగారిని కోరేదేమంటే, 1000 పడకల ఆసుపత్రిగా దానిని మంజూరు చేస్తూ గ్రాంట్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలి (విజయవాడ పశ్చిమ): విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి అనేక సంవత్సరాలుగా కోడూరు సెంటర్‌లో ఉంది. అనేక ప్రాంతాల నుండి అనేక పేద ప్రజలు వైద్యం చేయించుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు జరిగే వాస్తవ పరిస్థితులు నెహ్రూగారు చెప్పినట్లు కనకదుర్గ దేవాలయంకి రు. 30 కోట్లు ఆదాయం వస్తుంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఇతర సంస్థలకు ఇస్తుంది. ఇక్కడ కూడా కేటాయించి దానిని 1000 పడకల ఆసుపత్రిగా చేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాంటిది జరిగే పరిస్థితి ఉందా, లేదా? ప్రభుత్వ ఆసుపత్రిలో స్థలం విస్తీర్ణంగా ఉంది. నూతన భవనం లేదు. అన్నీ శిథిలావస్థలో ఉన్నాయి. రూపురేఖలు మార్చి నూతన భవనాలు నిర్మించాలనీ, 1000 పడకల ఆసుపత్రిగా చేయాలని కోరుతున్నాను. దానికి ట్రస్ట్‌గా కనక దుర్గమ్మ టెంపుల్ నుండి నిధులు ప్రత్యేకించి కేటాయించి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి వారి నిధుల నుండి సమకూర్చి 1000 పడకల ఆసుపత్రిగా కొనసాగించేటట్లు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు (నందిగామ): కోస్తా జిల్లాలకు విజయవాడ గుండెకాయ వంటిది. బ్రిటిష్ కాలం నాటి యూనివర్సిటి 412 పడకలు ఉన్నాయి. సుజాత మెడికల్ కాలేజ్, ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటి దీనికి అనుబంధంగా 1000 పడకల ఆసుపత్రి ఉండవలసిన అవసరం ఉంది. రోశయ్యగారికి అంతా తెలుసు. వారుకానీ, నేను కానీ ఖర్మకాలి ఆసుపత్రికి వెళితే ఉండడానికి అక్కడ రూమ్ కూడా లేదు. అటువంటి పరిస్థితి ఉంది. ఏది ఏమయినా, సిబ్బంది నిర్లక్ష్యం ఉంది. ఆడపిల్లని అమ్మకానికి రు.1500 లకు పెట్టింది అక్కడే. ఈటివిలో, ఈనాడు పత్రికలో వచ్చింది. పసి పిల్లలను అమ్మ ఒడి నుండి తీసుకువెళ్లి ఆసుపత్రి సిబ్బందే బయట అమ్ముతున్నారు. దీని మీద ఉక్కుపాదం మోపవలసిన అవసరం ఉంది. మంత్రిగారికి ఖాళీ ఉంటే రేపో, ఎల్లుండో, శని ఆది వారాల్లో వారికి ఎప్పుడు ఖాళీ ఉంటే అప్పుడు ఆ రోజున చూద్దామని చెప్పండి. మనం స్వర్గం నరకం గురించి అంటాము. నరకం చూడాలంటే మా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులు ఉంటే ఆ నరకం తెలుస్తుంది. దయచేసి మాకు అక్కడ 1000 పడకల ఆసుపత్రిని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. కనుకదుర్గమ్మ గుడికి దాదాపు రు.26 కోట్లు ఉంది. బ్రహ్మాండంగా యాక్షన్ ప్లాన్ తయారయింది. అక్కడ నుండి లేకున్నా, హడ్‌కోకు రు.125 కోట్ల డబ్బు వచ్చింది. అక్కడి నుండి అయినా సహాయం చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. రాధాకృష్ణ (విజయవాడ తూర్పు ): కనకదుర్గమ్మ ఫండ్స్‌ని ప్రభుత్వ ఆసుపత్రికి డైవర్ట్ చేయాలని అందరూ ప్రపోజల్స్ చేశారు. ఆరు నెలల క్రితమే ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. ఆదేశాలు ఇచ్చారు. ప్రక్కనే ఉన్న పాత బస్ డిపో స్థలాన్ని అక్వైర్ చేసి ఆసుపత్రిని డెవలప్‌చేయడానికి అన్నారు. ఇది గత ఐదారు నెలల నుండి పెండింగ్‌లో ఉంది. ఇప్పటివరకి అది ఏ పొజీషన్‌లో ఉంది. కనక దుర్గమ్మ దేవాలయాలనికి రు.30 కోట్ల ఆదాయం ఉంది ఎక్సెస్ ఫండ్సులంతా కూడా గుడికి వాడుతున్నారు. రు.30 కోట్లు ప్రభుత్వ ఆసుపత్రికి వాడతారా? అప్పుడు యూజర్ ఛార్జెస్ ఉండింది. ఇప్పుడు లేదు. మంచి పద్ధతి. ప్రభుత్వ ఆసుపత్రి షిఫ్టింగ్‌కి గత ప్రభుత్వం ప్రపోజల్ పెట్టారు. అది ముఖ్యమంత్రి ఆపివేశారు. మంచి పని చేశారు. ఎందుకంటే, బస్ స్టేషన్‌కి, రైల్వే స్టేషన్‌కి దగ్గర ఉంది. ఇప్పుడు మార్చురి ఓపెన్ స్పేస్‌లో ఉంది. సరైన మార్చురీ లేదు. ఇక ఈ.ఎన్.టి వార్డ్ చూసినట్లయితే, ఉదయం 10 గంటలకు కూడా ఖాళీగా ఉంటుంది. కాబట్టి దీని మీద తప్పనిసరి చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ మధ్యనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక మెడికల్ షాప్ ఇచ్చారు. టెండర్స్ పెట్టారు. మంచి పద్ధతి,

బాగానే జరిగింది. కానీ చిన్న లోపం జరిగింది. మెడికల్ లైసెన్స్ లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్‌షాప్ ఇచ్చారు. ఏ పద్ధతిలో ఇచ్చారో తెలియచేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: మెడికల్ షాప్ ఎలా ఇచ్చారు, లైసెన్స్ ఉందా అన్నారు, దానికి సెపరేట్ క్వశ్చన్ వేయవలసిన అవసరం ఉంది. ఆసుపత్రిలో మెడికల్ షాప్ ఇచ్చిన తీరు మీద ఇటీవల ఒక సమావేశం పెట్టి అధికారులను అడిగాము. ఒక దానికి, ఒక దానికి సంబంధం లేకుండా ఒక పద్ధతి లేకుండా ఒకో చోట రెండు సంవత్సరాలు, మరో చోట 5 సంవత్సరాలు, 9 సంవత్సరాలు, 11 సంవత్సరాలు ఇలా ఇష్టం వచ్చినట్లు ఇవ్వడం జరిగింది. వాటన్నింటిని క్రమబద్ధీకరించడానికి రోగులకు వారి బంధువులు వచ్చి మందులు కొనే సందర్భంలో సముచిత పద్ధతిలో మందులు లభ్యమయ్యేటట్లు ఆలోచన చేస్తాము. త్వరలో నిర్ణయం తీసుకుంటాము. ఆసుపత్రికి సంబంధించి మిత్రులు చాలా మంది మాట్లాడారు. దేవినేని రాజశేఖర్‌గారు ప్రశ్న వేశారు. విజయవాడ ముఖ్యమైనది. ఎవరూ దీనిని అండర్ ఎస్టిమేట్ చేయలేము. కోస్తా జిల్లాకు సెంటర్ ప్లేస్. కొన్ని తెలంగాణా ప్రాంతాలకు, ఈ ఖమ్మం, వరంగల్ జిల్లాలకు అందుబాటులో ఉంది. ఇంతవరకూ ఏమి ఆలోచన దాని మీద చేసామో, అది ఆలోచనా రూపంలోనే ఉంది. 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి ఆధ్వర్యంలో కొంత ప్రయత్నం చేశారు. దీనిని అప్‌గ్రేడ్ చేసి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిగా చేయడానికి వీలు ఉంటుందాఅని ఒకటి, రెండు సమావేశాల్లో కూడా దీనిని ముందుంచారు.

ఉ.9.30

ఆనాటి ఎండోమెంట్ మంత్రి గారు కూడా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అల్టిమేట్‌గా 11.4.2001న ఒక జి.ఓ. ఇచ్చారు. కనకదుర్గమ్మ దేవాలయంకి ఈ ఆసుపత్రిని అప్పగిస్తే, ఆ నిధులతో బాగా నడపడానికి, మెరుగుపరచడానికి వీలు ఉంటుందని ఇవ్వడం జరిగింది. దానిపైన 3.5.2001న హైకోర్టులో రిట్ వేశారు. దీనిపైన స్టే ఆర్డర్ రావడం జరిగింది. ఆ స్టే ఆర్డర్ అలాగే కొనసాగుతోంది. ఇటీవల, ముఖ్యమంత్రి గా వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు బాధ్యతలు తీసుకొన్న తరువాత, చాలా రిప్రజంటేషన్స్ వచ్చాయి. దేవినేని నెహ్రూ గారు, రాజగోపాల్ ఎం.పి. గారు అనేక మంది విజయవాడలోని ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని తీవ్రమైన వత్తిడి తెచ్చారు. ఈ అవసరాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది. విజయవాడలో హెల్త్ యూనివర్సిటీకి మూడు పెద్ద పెద్ద భవనాలు ఉన్నాయి. ఒక దాన్ని మాత్రమే వారు వాడుకొంటున్నారు. మిగిలిన రెండు భవనాలు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఏమి చేయాలా అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ రెండు భవనాలను ఆసుపత్రులుగా కన్వర్ట్ చేయడానికి ఉన్న అవకాశాలేమిటి, వాటిని అలాగే ఉంచి ఏమైనా చేయవచ్చా. ఆ రెండు మాత్రమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సరిపోవు. కాబట్టి మరికొంత ఖర్చు పెట్టి భవనాలు ఏర్పాటు చేయాలి. ఒకటి మాత్రం, సభ ద్వారా మిత్రులకు అస్యూర్ చేస్తున్నాను. గవర్నమెంట్ విజయవాడలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుని గుర్తిస్తుంది, అంగీకరిస్తుంది. దీనికి కావాల్సిన ప్రాధాన్యత ప్రభుత్వం చేస్తుంది. మీరు కూడా చేయాలని కోరుతున్నాను. విశాఖపట్టణంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ప్రస్తుతం ఉన్న కింగ్ జార్జి ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలంటే, అదృష్ట వశాత్తు అనేకమైన భారీ సంస్థలు, స్టీల్ ప్లాంట్, షిప్‌యార్డు, పోర్టు ట్రస్టు, బాగా డబ్బు ఉన్న కార్పోరేషన్స్ ఇవన్ని తలా కాస్త డబ్బు ఇస్తే, ప్రభుత్వం కాస్త డబ్బు ఇస్తే అప్‌గ్రేడ్ చేయడానికి అవకాశం ఉంది. విజయవాడలో అటువంటి అవకాశాలపై క్షుణ్ణంగా పరిశీలన చేసి, మిత్రుల సహాయంతో దానిని డెవలప్ చేద్దాము. కేంద్ర ప్రభుత్వం 'నిమ్స్' అప్‌గ్రేడేషన్ ప్రొగ్రాం క్రింద, మొదట్లో రూ.150కోట్లు అని చెప్పారు. నేడు వంద కోట్లు అనిఅంటున్నారు. 'స్విమ్స్ 'కి రూ.50 కోట్లు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం యాక్టీవ్ కన్సిడరేషన్‌లో ఇవి ఉన్నాయి. వీటికి, కొంత తోడ్పటు వచ్చే అవకాశం ఉంది. At the same time Vijayawada గురించి శ్రద్ధ తీసుకొనే అవకాశాలు పరిశిలిస్తాము. నేను మిత్రులతో మాట్లాడతాను. ప్రభుత్వం బాధ్యతగా గుర్తించి, అందరం కలిసి సంయుక్తంగా చేయడానికి ప్రయత్నం చేద్దాము.

శ్రీ దేవినేని రాజశేఖర్ :- అధ్యక్షా, హై కోర్టులో రిట్ ఉంది. దానిపై స్టే ఉంది. ఈ రిట్‌ని వెకేట్ చేయించడానికి ప్రభుత్వం ఏమి చేస్తుంది? 20 సంవత్సరాలుగా శాసనసభ్యులుగా ఉండి మీరు పట్టించుకోవడం లేదని ప్రజలు మమ్మల్ని అసమర్థులని అంటున్నారు. మేము ప్రతి ప్రభుత్వానికి రిప్రజంటేషన్స్ పంపిస్తున్నాము. ముఖ్యమంత్రి గార్కి, మేము రిప్రజంటేషన్ ఇచ్చినప్పుడు, వెంటనే స్పందించి డైరెక్టర్ సుబ్బారావు గార్కి ఫోన్ చేసి, తగు చర్య నిమిత్తం పంపించడం జరిగింది. కనకదుర్గ గుడి ద్వారా కొంత ధనం, ప్రభుత్వం తరఫున కొంత ధనం ఇచ్చి ఏర్పాటు చేయాలి. ఈ విషయమై రోశయ్య గారు స్పందించాలి. ప్రత్యేకమైన శ్రద్ధ ముఖ్యమంత్రి గారు తీసుకొని వెంటనే సాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :- అన్ని కోణాల నుండి పరిశీలన చేద్దాము. త్వరలో మిత్రులతో మాట్లాడతాను. చేయాలనే తపన ప్రభుత్వానికి కూడా ఉంది. హై కోర్టులో రిట్ పెండింగ్ ఉంది. అది ఎక్స్‌పిడైట్ చేయడం మన చేతుల్లో ఉన్న పని కాదు. అది కోర్టు తీసుకోవాల్సిన నిర్ణయం.

శ్రీ వి. రాధాకృష్ణ :- అధ్యక్షా, విజయవాడలో పాత బస్ డిపోని ఖాళీ చేయమని, గతంలో ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. అది ఏ స్టేజీలో ఉంది. మెడికల్ షాప్‌ల గురించి అడిగాను. మంత్రి గారు అది సపరేట్ ప్రశ్న అని అన్నారు. లైసెన్సు క్యాన్సిల్ చేశారు. మళ్లీ లెసెన్స్ ఇచ్చి, వారితోనే షాప్ పెట్టించాలని చూస్తున్నారు. మెడికల్ లైసెన్సు లేకుండా సరైన ఆథరైజ్డ్ పర్సన్ లేకుండా షాప్ పెట్టించడం ఎంత వరకు సమంజసం.

శ్రీ కె. రోశయ్య :- మెడికల్ షాప్స్ ఇచ్చిన తీరు, అవి పనిచేస్తున్న తీరు సంతృప్తికరంగా లేవు. రోగులకు రీజనబుల్ రేటు ఇవ్వాల్సిన వారు, అవకాశం తీసుకొని హెచ్చు రేట్లు వేస్తున్నారు అది ఉంది. దాని మీద జనరల్‌గా చేస్తున్నాము. రాధాకృష్ణ చెప్పినట్లు, ప్రత్యేకంగా విజయవాడ ఆసుపత్రి ప్రెమిసెస్‌లో మెడికల్ షాప్ విషయం గురించి తెలుసుకొని వారికి నేను తెలియజేస్తాను. బస్ స్టాండ్‌కి సంబంధించిన విషయం ఈ ప్రశ్నలో లేదు. దాని విషయం కూడా కనుక్కొని వారిక తెలియజేస్తానని చెపుతున్నాను.

## ప్రభుత్వ బాలికల వసతి గృహాలలో మహిళా ఉపాధ్యాయుల నియామకం

ప్రశ్న నెం.59(1972)

సర్వశ్రీ ఎ.గోవిందనాయక్ (ఖానాపూర్), కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) - గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వం బాలికల హాస్టళ్లలో, అక్కడ చోటు చేసుకుంటున్న అవాంఛనీయ సంఘటనల దృష్ట్యా, మహిళా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వ వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా?
ఆ. అయితే, ఎప్పటిలోగా దానిని అమలు పరుస్తారు.

**సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ )ః**

అ. లేదండి.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ.గోవిందనాయక్ :- అధ్యక్షా, డి.టి.డబ్ల్యు. ఎ.టి.డబ్ల్యు. డి.డి. సోషల్ వెల్ఫేర్, ఎ.ఎస్.ఓ., వార్డెన్స్ వీరు కేవలం మామూళ్లు వసూలు చేయడానికే హాస్టళ్ల విజిట్స్ నిమిత్తం వెళుతుండేవారు. అటువంటి పరిస్థితుల్లో , వారిని ఒక మంచి దారిలో పెట్టి, వారి ద్వారా పనిచేయించి, హాస్టల్స్‌ని మంత్రిగారు కూడా స్వయంగా విజిట్ చేసి, ఎంతో మంది పిల్లలు ఉన్నారో సమోదు చూసి నిధులను ఇప్పించి, ఎంతో మంచిగా పనిచేస్తూ, శభాష్ అనిపించుకుంటున్న మంత్రి రెడ్యానాయక్‌గారి నోట ఈ విధంగా జవాబు రావడం ఏమిటో అర్థం కావడం లేదు. రాష్ట్రంలో అన్ని ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. ప్రభుత్వ బాలికల హాస్టళ్లలో చోటు చేసుకొంటున్న అవాంఛనీయ సంఘటన దృష్ట్యా మహిళా ఉపాధ్యాయుల గురించి అడిగితే లేదని సమాధానం చెప్పారు. వాస్తవ విషయాలు మీ దృష్టికి తీసుకు వస్తాను. ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. గర్ల్స్ హాస్టల్స్‌లో టీచర్లు, విద్యార్థినులకు మాయ మాటలు చెప్పి, మీరు ఫలానా ఫలానా సబ్జక్టుల్లో వీక్ అని, ప్రత్యేకంగా చెప్పాల్సి ఉందని తమ తమ రూమ్స్‌కి పిలిపించుకొని వందల సంఖ్యలో ఈ బాలికలను లైంగిక వేదింపులకు గురిచేసి, గర్భం దాల్చేలా చేస్తున్నారు. తల్లి దండ్రులు ఆ బాధను భరించలేక అబార్షన్స్ చేయిస్తున్న విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా. ఇంత ఘోరంగా జరుగుతున్నా మంత్రి గారు లేదని చెప్పడం అన్యాయం. గత నాలుగు నెలలలో ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. హాస్టల్స్‌లో జరిగిన విషయాలు చెపుతాను. రాతిమట్ట బాలికల రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అదిలాబాద్ జిల్లాలో ఒక అమ్మాయి బాత్ రూమ్‌లోనే ప్రసవించింది. అలాగే రూప మర్రివేముల ప్రకాశం జిల్లాలో సిహెచ్.జయలక్ష్మి అనే అమ్మాయికి డెలివరీ అయింది. ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి. బాలికల రెసిడెన్షియల్ స్కూళ్లు మరియు హాస్టళ్లలో మహిళా టీచర్లను, మహిళా వార్డెన్స్‌ని నియమించాలి. ఇటువంటి ఘోరాలు జరుగుతున్నా మంత్రి గారు సమాధానంలో లేదని చెప్పడం శోచనీయం.

(అంతరాయం)

ఇది చాలా ముఖ్యమైన అంశం. ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి.లకు సంబంధించింది. ఇటువంటి సంఘటనలకు పాల్పడే వారిపై ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు.

ఉ.9.40

అదే విధంగా గరల్స్ పైన అపారమైన మానసిక వేధింపు, సంఘటనలు ఒక స్కూలులో చదువుతున్నటువంటి బాలికలపై జరిగితే, ఆ బాలిక పేరెంట్స్ చాలా మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. అలాంటి దాని పై మంత్రి గారు ఈ విధంగా సమాధానం చెబుతారని నేను అనుకోలేదు. మంత్రి గారు ఎంతో గొప్పగా అందరిచేతా శభాష్ అనిపించుకుంటున్నారు. వారు ఈ విధంగా జవాబు చెప్పడం బాగాలేదు. వారు అసలు ప్రసవమే కాలేదని అనడం చాలా అన్యాయం . ఏజెన్సీ ఏరియాలలో ఎంప్లాయిస్ అన్ని డిపార్టుమెంట్స్‌లో పని చేస్తున్న వారు ఎవరూ కూడా , ఒక్క ఎంప్లాయి కూడా ఆ ప్రాంతాలకు పెళ్లాలను అక్కడకు తోలుకురారు. ఆ ఎంప్లాయిస్ భార్యలందరూ, వారి ఫ్యామిలీస్ అందరూ కూడా హైదరాబాదులోనో, బొంబాయ్‌లోనో లేక కలకత్తాలోనో ఉంటారు. కాబట్టి అక్కడ ఏజెన్సీ ఏరియాలో పని చేస్తున్న ఎంప్లాయిస్ ఫ్యామిలీస్ ఏజెన్సీ ప్రాంతాలలో తప్పకుండా ఉండాలనే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఇటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగుతున్నప్పుడు ఆ ప్రాంతాలలో లేడీ టీచర్సును, లేడీ వార్డెన్సును కనీసం 50 శాతం వేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు గోవింద నాయక్ గారు ఆదిలాబాద్ జిల్లా రాశిమిట్టలో ఒక స్కూలు లో చదువుతున్న అమ్మాయి ప్రసవం అయిందని చెప్పారు. అది వాస్తవం . తేదీ. 6-12-2004 న రాశిమిట్ట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న బాలిక ప్రసవం అయింది. ఆ విషయం వెంటనే మా నోటీసుకు వచ్చింది. మా నోటీసుకు వచ్చిన వెంటనే ఎంక్వయిరీ వేసి, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసరును ఎంక్వయిరీ చేయాలని చెప్పడం జరిగింది. అధికారులను పంపించి ఎంక్వయిరీ చేయించాము. అది వాస్తవమని తెలిసిన వెంటనే అక్కడ ఉన్న హెడ్ మాస్టర్, డెప్యూటీ మేట్రన్ ఇద్దరినీ వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. డెప్యూటీ మేట్రన్ మీద వెంటనే చర్య తీసుకోవడం జరిగింది. ఇక

ముందు ఇటువంటి సంఘటనలు జరుగకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసులలో లేడీ ఆఫీసర్లను వేయాలనుకుంటున్నాం .

{Interruptions from Sri K. Ramulu}

MR. SPEAKER: I am sorry, I will allow only single supplementary.

SRI KOMIREDDY RAMULU: This is unfair, sir. If this is the rule then I will break the rule. I want a chance to speak.

MR. SPEAKER: The Minister has said that they have taken action against the concerned.

SRI KOMIREDDY RAMULU: You have to come to our rescue.

MR. SPEAKER: Please take your seat. He said that the concerned employees are placed under suspension.

{Interruptions from Sri A. Govinda Naik}

గోవింద నాయక్ గారు , అక్కడ లేడీ టీచర్సును వేయాలని కోరుతున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : వారు అడిగిన ప్రశ్నలో రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ మొత్తం హాస్టల్స్ 4,247 ఉన్నాయి. ఇందులో మొత్తం ఉన్న ఖాళీలు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో 300 ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ లో 192 ఉన్నాయి. బిసి వెల్ఫేర్ లో 108 ఉన్నాయి. ఇయదులో పర్టిక్యులర్‌గా బాలికలవి మొత్తం ఖాళీలు 196 ఉన్నాయి. ఇ అయితే గత ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా ఈ ఖాళీలను భర్తీ చేయలేదు. చాలా హాస్టల్స్‌లో, అన్ని డిపార్టుమెంట్స్‌లో ఈ ఖాళీలు భర్తీ చేయబడకుండా ఉన్నాయి. గౌరవవ ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసినప్పుడు ఈ పోస్టుల ఖాళీలను చూశారు. పరిస్థితులను గమనించారు. ఉన్న పోస్టులు మేల్ గానీ ఫిమేల్‌గానీ భర్తీ చేసినప్పుడే హాస్టల్స్ సక్రమంగా నడవడానికి అవకాశం ఉందని గౌరవ ముఖ్య మంత్రి గారి నోటీసుకు విషయాన్ని మేము తీసుకు పోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అన్ని పోస్టులను, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ ఖాళీలను భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి ప్రతి చోటా ఉన్న ఆ పోస్టులను భర్తీ చేసి ప్రతి హాస్టల్‌లో వార్డెన్, మేట్రెన్ ఉండే విధంగా కార్యక్రమాలను తీసుకుంటాము. దీనికి కావలసిన ప్రాసెస్ అంతా నడుస్తున్నది. ఎక్కడయితే బాలికల హాస్టల్స్ ఉన్నాయో అక్కడ అవసరం అనుకుంటే టీచర్సును లేడీ టీచర్సును, మేట్రెన్సును కూడా తీసుకునే అవకాశం ఉది. ఎక్కడైనా లేడీ టీచర్సు, మేట్రన్స్ అక్కడ ఉండటానికి ముందుకు రాకపోతే 50 సంవత్సరాల వయసు ఉన్న మగవారిని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసరును అక్కడ పోస్ట్ చేయడం జరుగుతుంది. ఈ విధంగా చేయడం ద్వారా ఇక ముందు ఇటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ ఎ. గోవింద నాయక్ : అవసరం ఉంది. ఇంత మంచి ఉదాహరణ చూపాము. అక్కడ లేడీ టీచర్సు, లేడీ వార్డెన్సు కావాలి. ఆ విధంగా జవాబు చెప్పమనండి. ఇంత అవాంఛనీయ సంఘటనలు అక్కడ జరుగుతున్నాయి.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : హాస్టల్స్‌లో లేడీ టీచర్సు , లేడీ వార్డెన్స్ ను వెల్ఫేర్ ఆఫీసర్సును రిక్రూట్ చేస్తాము. ఇటువంటి గరల్స్ హాస్టల్స్‌లో వారిని తప్పక వేస్తాము. ఆ పోస్టులనను నింపడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌ. ముఖ్యమంత్రి గారు హాస్టల్స్‌లో పోస్టులన్నిటినీ కూడా నింపవలసిందిగా నిర్ణయం తీసుకుని పోస్టులను భర్తీ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. వచ్చే ఎకడమిక్ ఇయర్ లో ఈ పోస్టులను భర్తీ చేయడానికి లేడీస్‌ను రిక్రూట్ చేయడం జరుగుతుందని, ఇకపై ఇటువంటి సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎవరైనా ఇటువంటి తప్పు చేస్తే వెంటనే

వారిని సస్పెండ్ చేస్తున్నాము. డిస్మిస్ కూడా చేస్తున్నాము. ఇటువంటి విషయాలలో ప్రభుత్వం వెనుకంజ వేయదని తెలియజేస్తున్నాను. గోవింద నాయక్ గారూ మీ రాశిమిట్ట స్కూల్ హాస్టలులో జరిగిన సంఘటనకు బాధ్యులైన వారి మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఇక మీద ఇటువంటి సంఘటనలు జరుగకుండా ప్రభుత్వం తప్పనిసరిగా చూస్తుంది.

## రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలు

ప్రశ్న నెం. 125(2361)

Sri K. Murali Mohan (Etcherla) - Will the Minister for Tourism and Sugar be pleased to state:

(a) Whether it is a fact that several tourist centres are being developed in the State, to attract foreign tourists?
(b) Whether it is a fact that road shows and face to face interaction programmes with tourists and tourist agents have been organized in foreign countries to publicise the tourist potential in the State; and
(c) If so, the details thereof, along with the number of foreign tourists who visited the State during the last five years?

**MINISTER FOR TOURISM AND SUGAR (DR. J. GEETHA REDDY):**

(a) Yes, sir.
(b) Yes, sir.
(c) A.P. Tourism is participating in International Travel Bureau, Berlin, Arabian Travel Mart, Dubai, World Travel Mart, London. Various Tourism Interaction Meets are also held at Malaysia, Singapore etc.

Tourism promotion is a continuous process. During last four years Andhra Pradesh Tourism has participated in the above International Travel Marts with a high-level delegation lead by either Hon'ble Minister for Tourism or Principal Secretary, Tourism.

The details of number of foreign tourists who visited the State during the last five years are as follows:

2000 -- 78,713
2001 -- 67,147
2002 -- 2,10,310
2003 -- 4,79,318
2004 -- under compilation

I am happy to state that the international tourists had gone upto 5,10,990. This is the figure compiled for the year 2004.

శ్రీ కె. మురళీ మోహన్ : అధ్యక్షా, మేడం గారు చాలా ఆన్సర్ బాగానే చెప్పారు. కానీ టూరిస్టులకు రోడ్ షోలకు చేస్తున్న ఖర్చుకు ఆశించిన ఫలితాలు వస్తున్నాయా? ఇంతవరకూ ఈ రోడ్ షోలకు ఎంత ఖర్చు చేశారు? తద్వారా మన ఆదాయంలో ఏ మాత్రం పెరుగుదల కనిపిస్తున్నది? అదే విధంగా టూరిజం రంగంలో ముందు ఉన్న కేరళ రాష్ట్రంలో పర్యాటకులను ఆకర్షించడానికి వినూత్న ప్రయోగాలు జరిగాయి. ఆయా రాష్ట్రాలలో రోడు షోలు నిర్వహించారా? నిర్వహించి ఉంటే సక్సెస్ రేట్ ఎంత? వారితో పోల్చుకుంటే మన పరిస్థితి ఏమిటి? అదే విధంగా విదేశాలలో రోడ్ షోలు ఖర్చుతో కూడుకున్న పని. ప్రింట్ మీడియా, ఎలక్ట్రిక్ మీడియాల గురించి ఏమి చేస్తున్నారు? అదే విధంగా విదేశాలలో స్థిరపడిన మన ఆంధ్రులు చాలా మంది ఉన్నారు. వాళ్ల సలహాలు, సహాయం, సేవలను వినియోగించుకుంటున్నారా? అదే విధంగా దేశంలోని ముఖ్య పట్టణాలలో విమానాశ్రయాలు , రైల్వే స్టేషన్స్‌లలో స్టాల్స్ గానీ, ఇన్ఫర్మేషన్ సెంటర్స్‌ను గానీ నిర్వహిస్తున్నారా? అదే విధంగా వాటికి సెంట్రల్

గవర్నమెంట్ చాలా ఖర్చు పెడుతున్నది. మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంకా టూరిజం కేంద్రాలు ఏవేవి ఉన్నాయి? శ్రీకాకుళం లాంటి కేంద్రాలను ఏమైనా ఇంప్రూవ్ చేస్తున్నారా?

ఉ.9.50

Dr. (Mrs.) J.GEETA REDDY: Let me at the outset thank the Hon'ble Member for the interest shown in tourism and its promotion and its progress. He asked as to the expenditure incurred for the road shows as also the income. We have attended two road shows, one in London, WTM and the other in Berlin and their is cost is Rs.20 and Rs.25 lakhs each. Definitely, this has led to the tourism promotion. It is a tourism promotion at the world level and this has led to increase in the awareness of Andhra Pradesh which has brought in more foreign tourists. I can tell the figures. We were only 67,000 in the year 2002 - 2003 and we have gone by almost five lakhs today. These figures show as to the income generated from the road shows. For tourism, the income is never never direct. It is direct to some extent but it is indirect in the form of taxes, expenses, hotel stays, etc. Even then I am just trying to state that the income generated for the year 2003 was Rs.585 crores. For the year 2004, it was Rs.610 crores. And of course, we have generated lot of employment and for every Rs.10 lakhs invested in the tourism sector, I would like to tell the Hon'ble Member that 90 jobs are directly or indirectly generated and this is a Survey Report of the W.T.O.

I would like to make a mention about the State of Kerala here. We wanted to go to Kerala. Dates were also decided to go to Kerala to hold road shows but because of Tsunami, they did not expect us to come there. In fact, we are going to hold Southern Ministers' Tourism Conference in the last week of April and that will definitely set off South South cooperation and we can help each other. I would like to make a mention here about Kerala's position. Kerala's position was just like what Andhra Pradesh is today seven years ago. Today, Kerala is spending Rs.33 crores only on tourism promotion. They are advertising in Televisions, International Television Channels like CNN, Discovery Channel, National Geographic Channel and also the BBC. That is the rate of promotion and we have certainly not kept up pace with them. Our total Budget is only Rs.70 crores out of which Rs.33 crores cannot be given for promotion of tourism alone at this stage. We are doing it slow and steady. And in this respect, I would like to tell the Hon'ble Member that we have advertised for Film Makers,Consultants, Advertising Agencies and Photographers and we have selected them after thorough screening and now we have got International Photographers, Film Makers and Advertising Agencies. We are taking their services shortly and we will definitely have even our promotion in many International Channels.

With regard to NRIs help, the Chairman of the TANA Board was there. About a few months ago, we got together and we discussed at length as to what we can do without deprecating the resources. Defintiely, the NRIs living abroad can certainly come together. The Hon'ble Member also talked about Airports and Stations and stalls. Yes, we do have stalls in many Information Centres at Airports in New Delhi, Chennai, Mumbai and Bangalore. We are doing pretty well in that aspect.

The Hon'ble Member talked about "Incredible India". He says, "What is our share in Incredible India and what are we doing?" "Incredible India", this is what India has been named and we are part of it. Andhra Pradesh is really on top because of this. I would like to tell the Hon'ble Member that tourism has been actually taken away by the top triangle in the North, i.e., Delhi, Agra and Jaipur. Andhra Pradesh is trying to break into the bastion. We also proposed to the Central Government that we should have Dakshin Utsav in Delhi which showcases what the South is all about, what Andhra Pradesh is all about. They have accepted the proposal and we will be going ahead and the campaign will figure in their website and we also have our own website**.** The Government of India had entrusted us with Rs.46 crores Roller Coaster Projects so that we are a very important part of the Government of India. We want this State that has brought down the ATC by which more and more International Centre flights will come to Hyderabad. Today, we have linked with Lufthansa to Berlin, We have Sri Lankan Air Lines, Malaysian Air Lines, Qatar Air Lines, Emirate Air Lines and Quantus Air Lines. All these people are coming into Hyderabad. Sahara Airlines has made up their hub and increased their air connectivity.

Andhra Pradesh is certainly that way becoming the most preferred destination not only in the country but Internationally.

శ్రీ కె.మురళి మోహన్: ఆ విధంగా టూరిజంలో చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి . నేను అడిగిన ప్రశ్నలకు ఆన్సర్ చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

## గ్రామ సేవకుల సర్వీసుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం . 194(2119)

సర్వశ్రీ నోముల నర్సింహ్మయ్య, ఎం.ఎ. గఫూర్(కర్నూలు), సున్నం రాజయ్య (భద్రాచలం), పాటూరు రామయ్య(నిడుమోలు), జె.రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎం .నరసింహ (ఇబ్రహీంపట్నం), కె.లక్షణమూర్తి (నాగూరు), టి.వీరభద్రం (ఖమ్మం), కె. వెంకటనర్సయ్య (మధిర ) –గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గ్రామ సేవకుల సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు, వారి వేతనాలను పెంచేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా అమలు చేయడం జరుగుతుంది?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీధర్మాన ప్రసాదరావు ):**

అ) లేదండి. ఈ ప్రశ్న వేసినప్పటికి వేతనాలు పరిశీలించే విషయం వుంది. కాని సభ్యులకు తెలుసు వేతనాలు ఇక్కడే స్టేట్మెంటు ద్వారా పెంచడం జరిగింది.

ఆ) ఇతర విషయాలతోపాటు ఈ అంశాన్ని పరిశీలించడానికి ఒక మంత్రుల బృందాన్ని ప్రభుత్వం నియమించింది. మంత్రుల బృందం సిఫార్సులు అందిన తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న వేసినప్పటికి ఇప్పటికి మధ్యలో కొంచెము న్యాయం జరిగిందని మంత్రిగారు చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వేతనాలు పెంచినందుకు మంత్రిగారికి ప్రభుత్వానికి ధన్యవాదాలు. అదే సందర్భంగా మేము కలసి చెప్పాము. ఇంతకుముందు గ్రామసేవకులు చనిపోతే ఆ కుటుంబ సభ్యులలో ఎవరో ఒకర్ని నియమించడానికి గతంలో ఉండేది. ఈ మధ్య కాలంలో ఆపుచేసినారు. ''నాదన్నాకీయరా రాజన్నదేవుడా'' అని వరం అడుగుతారు, పూర్వపద్దతుల్లో ఇప్పించేటట్లు చూడండి, గ్రాడ్యుయేట్సు, పోస్టుగ్రాడ్యుయేట్సు ఉన్నారు చేతి క్రింద పనిచేస్తున్నారు. వి.ఎ.ఒలుగా ప్రమోషన్ ఇవ్వడానికి కూడా చాలా ఖాళీలు ఉన్నాయి. మీరు అదనంగా ఇచ్చేది ఏమిలేదు, అదే వేతనంతో సరిపోతుంది. ఇందులో 58 వేల మంది వుంటే ఎస్.సి., ఎస్.టి. బి.సి., మైనారిటిస్ 98 శాతం ఉన్నారు. మీకు ఒక కాన్సెప్టు ఉంది అంటున్నారు. అటువైపు చూడాల్సిన అవసరం వుందని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. వీళ్లకు ఇళ్ల స్థలాలు ఎట్లాగు ఇస్తున్నారు. మొన్న ఒక మాట చెప్పాను, ఇళ్ల స్థలాలు కాని ఇతర భూములు కాని మండలంలో 3,4 గ్రామాలలో ఇళ్ల స్థలాల కోసం భూమి తీసివున్నాము. ఇప్ప టి దాకా ఇళ్ల స్థలాలు చేయలేదు. గ్రామసేవకులకు ఇళ్ల పాట్లు ఇచ్చేటట్లు చూడండి. అయ్యా మీరు ఏదైనా చేసి సాధ్యమైనంత త్వరగా గ్రామ మీటింగ్ కాల్ఫర్ చేయండి. మీటింగ్ కాల్ఫర్ చేసి వాళ్ల సమస్యలు పరిష్కారం చేయమని ఆ రకంగా చేసి మరొకసారి మాతో ధన్యవాదాలు చెప్పించుకోమని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యులు అడిగిన విషయాలన్నీ అనేసార్లు చర్చించడం జరిగింది. క్యాబినెట్ సబ్‌కమిటీ ఈ విషయాలను వివరంగా స్టడీ చేస్తుంది అనేక వర్గాలతో చర్చిస్తున్నాము. గ్రామ సేవకుల దగ్గర నుంచి రెవెన్యూ డిపార్టుమెంటు అంతటిని స్ట్రెంథన్ చేయాలనే అభిప్రాయం ప్రభుత్వానికి వున్నది. కనుక క్యాబినెట్ సబ్‌కమిటీ రూపొందించడం జరిగింది. సంఘం కాని వివిధ రాజకీయ పార్టీలు కాని ఇచ్చిన డిమాండ్స్ క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఉన్నాయి. ఇవి అన్ని పరిశీలిస్తాము, సరైన సందర్భంలో తగిన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుంటుంది. సిఫార్సులు అయితే ఇంకా ప్రభుత్వానికి అందలేదు. కనుక అందిన తరువాత సభ్యులు చెప్పినట్టి విషయాలు అన్ని పాజిటివ్‌గా తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారిని తమరి ద్వారా స్ట్రైట్‌గా అడిగేది ఏమంటే ఇస్తున్నటువంటి ప్రమోషన్సుతోబాటు వీళ్లకి కూడా ఇస్తామని చెప్పి అంటున్నారు. ఇందులోనే ప్రమోషన్సు వస్తే ఆల్‌రెడీ చాలా ఖాళీలు ఉన్నాయి. ఆ వేకెన్సీలలో అర్హులైన వారికి ఇవ్వడానికి ఏమిటి ఇబ్బంది . వేతనం మీరు అదనంగా ఇచ్చేది లేదు. అదనంగా మీ మీద భారం ఒక్కపైసా కూడా పడదు. వి.ఎ.లు పోతే ఖాళీ అవుతాయి అంటే ఎక్కడౌతాయి సర్, అందని ద్రాక్ష పండ్లు నక్క ఎగిరినట్టుగా ఉంటుంది అది మీరు దయచేసి వీళ్లకి ఖాళీలు ఏర్పడేది పెట్టకండి, అన్నీ రకాలుగా అర్హులైన పేద వర్గాల నుంచి వచ్చినటువంటి వీళ్లు. అందుకని మీకు ఖాళీలు ఇవ్వడానికి చూడండి, అందుకోసం సానుకూలంగా ప్రయత్నించండి.
ఉ.10.00

శ్రీ ధర్మా న ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యుల అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. క్రిందిస్థాయిలో ఉన్నటువంటి బలహీనవర్గాలకు, ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన ప్రజలు ఉన్నారు కాబట్టి ఈ విషయాలను డిస్కస్‌చేయటానికి కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటుచేశారు. రెవెన్యూ మరియు పంచాయితీరాజ్ వ్యవస్థలను స్ట్రెంగ్థెన్‌చేసే ప్రక్రియ జరుగుతోంది. అందుకై కేబినెట్ సబ్‌కమిటీ వేయటం జరిగింది. వారి రికమండేషన్స్ వచ్చినప్పుడు మేము పాజిటివ్‌గా ఆలోచిస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు సానుకూలంగా స్పందిస్తున్నారుగాని ఎప్పటిలోగా ఇది చేయగలరో దయచేసి చెప్పాలి. దయచేసి ఇది 6 నెలలు లేక 3 నెలల్లో కంప్లీట్‌చేస్తామని చెప్పాలి. ప్రభుత్వానికి చాలా పనులు ఉన్నాయి. వారు అట్టడుగున ఉన్నవారు, క్రిందిస్థాయిలో ఉన్నవారు. సాధ్యమైనంత త్వరలో చేయటానికై ఒక కటాఫ్ డేట్ పెట్టాలి.

శ్రీ దర్మా న ప్రసాదరావు: అధ్యక్షా, సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చిన వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

## తిరుపతి పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ

ప్రశ్న నెం. 85(1889)

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి), శ్రీ టి. వెంకటరావు(గుంటూరు 2) – గౌరవనీయులైన రెవెన్యూశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) తిరుపతి చుట్టుప్రక్కల ప్రాంతాలలో సుమారు రూ.300 కోట్ల విలువగల ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవటానికి ప్రయత్నాలు జరిగిన విషయం వాస్తవమేనా?

ఆ) రెవెన్యూశాఖ అధికారులతో కుమ్మక్కై ఈ భూమిని కబ్జాచేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

రెవెన్యూశాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) అవునండీ. 1985వ సంవత్సరంనుండి తిరుపతి, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలో 761 ఎకరాలు .01 సెంట్ల విస్తీర్ణంగల సుమారు రూ.89.71 కోట్ల విలువైన ప్రభుత్వ / సంస్థాగత భూములను ఆక్రమించుకోవటానికి ప్రయత్నాలు జరిగాయి.

ఆ) తిరుపతివద్ద భూమిని కబ్జాచేయటం లేదా కబ్జాచేయటానికి ప్రయత్నించటంవంటి విషయాలలో రెవెన్యూ అధికారుల ప్రమేయం కల్గి ఉన్నారనటం లేదా కుమ్మక్కైనారన్న విషయం వాస్తవం కాదు. ఈ భూకబ్జా కార్యకలాపాలలో వివిధ వర్గాల ప్రజలకు ప్రమేయం ఉన్నది.

ఇ) అవునండీ. భూకబ్జాదారులు మొదలైన వారిపై కేసులను బుక్‌చేయడానికి రెవెన్యూ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వారి సమాధానంలో కొంతవరకు వాస్తవాన్ని ఒప్పుకున్నారు, కొంతవరకు వాస్తవానికి దూరంగా వెళ్లారనేది మీకు తెలుసు. తిరుపతి పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. తిరుమల, తిరుపతిలలో ఈరోజు ఉన్న పరిస్థితి ఏమంటే ప్రపంచ దేశాలలో ఉన్న చాలామంది ఇక్కడకు వచ్చి నివాసం ఏర్పాటుచేసుకుంటున్నారు. అటువంటి తిరుపతిలో ఈ గవర్నమెంట్ భూములను కబ్జాచేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. చాలా చోట్ల అవి కబ్జాచేయటం కూడా జరిగిపోయింది. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ రెవెన్యూ భూములు, ఇన్‌స్టిట్యూషనల్ ల్యాండ్స్ అని అన్నారు. నాకు తెలిసినంతవరకు దీనిని 5 రకాలుగా విభజించవచ్చును. గవర్నమెంట్ ల్యాండ్స్, వాటర్‌కోర్స్ పోరంబోకు, గవర్నమెంట్ ల్యాండ్స్ other than వాటర్‌కోర్స్ పోరంబోకు, సెటిల్‌మెంట్ ల్యాండ్స్, ఇనాం ల్యాండ్స్, ఇన్‌స్టిట్యూషనల్ ల్యాండ్స్ అండ్ ప్రైవేట్ ల్యాండ్స్. గౌరవ మంత్రిగారు కేవలం గవర్నమెంట్ ల్యాండ్స్, ఇన్‌స్టిట్యూషనల్ ల్యాండ్స్‌గురించి మాత్రమే చెప్పారు. కుంటలు, చెరువులు, వాగులు, వంకలువంటి వాటర్‌కోర్స్ పోరంబోకు క్రిందకు వచ్చే సుమారు 805 ఎకరాలు తిరుపతి మరియు పరిసర ప్రాంతాలలో ఉన్నాయి. వాటిలో 212 ఎకరాలు దురాక్రమణకు గురయ్యాయి. దురదృష్టవశాత్తు 57.82 ఎకరాల వాటర్‌కోర్స్ పోరంబోకు ల్యాండ్స్ అక్కారంపల్లి, ఎర్రమిట్టకాలని, రామచంద్రానగర్, ఎమ్.ఆర్.పల్లి మొదలగుచోట్ల దురాక్రమణకు గురయ్యాయి. other than వాటర్‌కోర్స్ పోరంబోకు సుమారు 250 ఎకరాలు మంగళంవద్ద భూఆక్రమణకు గురయ్యాయి. రియల్ ఎస్టేట్ ఓనర్స్‌వంటివారు, ఘరానా పెద్దమనుష్యులందరూ వీటిని ఆక్రమించుకున్నారు. సుమారు 1290 ఎకరాలు సెటిల్‌మెంట్ ల్యాండ్స్ ఉన్నాయి. అక్కారాంపల్లి, మంగళం, అవిలాల, చెదురువాడ, దామినేడు, కరకంబాడి మొదలైన ప్రాంతాల్లో ఉన్న ఈ సెటిల్‌మెంట్ ల్యాండ్స్ పెద్దయెత్తున దురాక్రమణకు గురయ్యాయి. ఇనాం ల్యాండ్స్ సుమారు 4,880 ఎకరాల వరకు ఉన్నాయి. అందులో 3,006 ఎకరాల భూములు దేవస్థానం భూములు. ఇవి ఆక్రమణకు గురయ్యాయి. మిగిలినవి 299 ఎకరాలు. అక్కారం, గొల్లగోపురం మొదలగుచోట్ల ఆక్రమణదారులు ప్రయత్నాలు చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువచేసే భూములు అన్యాక్రాంతం కాకుండా, భూకబ్జాదారుల చేతులలోకిపోకుండా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? వాటర్‌కోర్స్ పోరంబోకులలో బయటివారు వచ్చి హక్కులు సంపాదించి వాటిని ఆక్రమించుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. వాటిని కాపాడుకోవటానికి, రక్షించుకోవటానికి ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నాలు చేస్తుంది? వాటిని ఇరిగేషన్‌వారికైనా లేక డిస్ట్రిక్ట్ ఏజన్సీలకైనా, వాటర్ మేనేజ్‌మెంట్ ఏజన్సీలకు ఇచ్చి ప్రభుత్వం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేయటానికి ప్రయత్నిస్తుందా? ఎన్‌క్రోచ్ చేసిన చాలాచోట్ల బిల్డింగ్స్ కట్టారు. ఆ బిల్డింగ్స్ తొలగించటం అంత సులభమైన పని కాదు. వాటిని రెగ్యులరైజ్‌చేయటానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? మరొక విషయం ఏమంటే అన్‌అబ్జక్షనబుల్ పోరంబోకు ల్యాండ్స్ ఎన్‌క్రోచ్‌మెంట్ పరిధిలోకి రానివి. వాటిని ప్రభుత్వం ఆక్షన్ క్రిందవేసి చేసినట్లయితే ప్రభుత్వానికి కోట్ల రూపాయలు వచ్చే పరిస్థితి ఉన్నది. ఆ దిశలో ప్రభుత్వం ఏమైనా ప్రయత్నాలు చేస్తోందా? సపరేట్ యాక్ట్‌గాని, జి.ఓ.గాని తీసుకువస్తారా? ఈ కబ్జాదారులు ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్, ఫాల్స్ డాక్యుమెంట్స్ ప్రెజెంట్‌చేసి భూములను ఆక్రమించుకుంటున్నారు. దానిని అరికట్టటానికి ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేస్తుంది?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, తిరుపతి చాలా ముఖ్యమైన పట్టణం. ఈ ప్రాంత పవిత్రతను, ప్రాముఖ్యాన్ని కాపాడవలసిన బాధ్యత అందరితోపాటు ప్రభుత్వానికి కూడా ఉన్నది. గడచిన 10 సంవత్సరాలలో తిరుపతి చుట్టు ప్రక్కల ఉన్న భూములపట్ల సరైన నిర్ణయం తీసుకోలేదనేది నాకు అర్థమైనది. ముఖ్యమంత్రిగారు ఒక సమావేశం ఏర్పాటుచేసి తిరుపతి చుట్టుప్రక్కల ఉన్న భూముల సమస్యలు చాలా సమగ్రంగా సమీక్షించారు. తదనంతరం వారు ఇచ్చిన ఆదేశాలమేరకు నేను, నాతోపాటు గౌరవ దేవాదాయశాఖామాత్యులు తిరుపతి వెళ్లాము. రెండు రోజులు అక్కడే కూర్చుని అన్ని విషయాలను అక్కడే సుదీర్ఘంగా చర్చించాము. చాలా డెసిషన్స్ తీసుకున్నాము. గడచిన 10 సంవత్సరాల కాలంనుండి నెగ్లెక్ట్ చేశారనేది స్పష్టంగా కన్పించింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆక్రమణలు చేసిన చాలామందిపై కేసులు పెట్టటం జరిగింది. అవిలాల విలేజ్‌లో 3 క్రిమినల్ కేసులు కూడా పెట్టటం జరిగింది. దెమ్మినేడు, తిరుచానూరు, తిరుపతి మండలాలలో ఉన్న భూములను ఆక్రమించిన వారిపై ఐ.పి.సి. క్రింద చాలా కేసులుపెట్టి పర్మనెంట్ స్టెప్స్ తీసుకోవటం జరుగుతోంది. ఉన్నటువంటి భూములను ఏవిధంగా ప్రొటెక్ట్ చేస్తారని అడిగారు. తిరుపతిలో సమావేశానికి శాససభ్యులందరనూ పిలిచినప్పుడు చెంగారెడ్డిగారిని కూడా పిలిచాము. వారు కూడా వచ్చారు. ప్రభుత్వానికి ఒక అవగాహన ఉన్నది. ఆక్రమణలు జరగకుండా ఉండేందుకై జాయింట్ కలెక్టర్‌గారి స్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి రక్షించే ప్రయత్నం చేస్తున్నాము. ఉన్నటువంటి ఆక్రమణలు తొలగించవలసిన అవసరం ఉన్నది. హైకోర్ట్, సుప్రీంకోర్టులలో కేసులకు అవసరమైతే సీనియర్ కౌన్సిల్‌ను తెచ్చుకోవటానికి ప్రయత్నిస్తాము. సుప్రీంకోర్టులో కూడా గెలిచాము. ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకి పంపించాము. ఋజువులు ఉన్న వారందరిపైనా కేసులు కూడా పెట్టాము. గడచిన 10 సంవత్సరాల్లో జరిగిపోయింది. తిరుపతి చుట్టూ ఉన్న ఒక్క సెంటు భూమి కూడా ఇక ముందు అన్యాక్రాంతం కాదు.

ఉ.10.10

అధ్యక్షా, ఇప్పుడు తిరుపతి చుట్టుపక్కల ఒక్క సెంటు భూమి కూడా అన్యాక్రాంతమయ్యే ప్రశ్నే వుత్పన్నం కాదు. ఇప్పటి వరకు గత పది సంవత్సరాల్లో జరిగిందేదో జరిగిపోయింది. నేను కూడా అంగీకరిస్తాను. ఇప్పుడున్న భూముల్లో మాత్రం ఒక్క సెంటు కూడా ఎవరు తీసుకున్నా వారిని ఉక్కుపాదంతో అణచివేసే కార్యక్రమం చేస్తాము. కేసులు పెడతాము. శిక్షిస్తాము. ఎవరినీ విడిచిపెట్టే ప్రశ్నే ఉత్పన్నం కాదని మనవి చేస్తున్నాను. ఇకపోతే వున్నటువంటి భూములలో కొన్ని తుడా వారికివ్వాలని ప్రతిపాదన వచ్చింది. అలాగే కొన్ని తిరుపతి వారికివ్వాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. అలాగే కొన్ని భూములు ప్రొటెక్ట్ చేయలేనివి ఏవైతే వున్నాయో అలాంటి వాటిని ఆక్షన్ కూడా వేయాలన్న ప్రతిపాదన వచ్చింది. జిల్లా స్థాయి అధికారులకు చెప్పాము. అన్ని విషయాలను క్లాసిఫై చేస్తే ఏయే కేటగిరి క్రింద వస్తాయో వాటన్నిటికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించమని చెప్పాము. తప్పకుండా ఏవైతే ప్రొటెక్ట్ చేయలేనివి వున్నాయో వాటిని ఆక్షన్ వేయడానికి, అదేవిధంగా కొన్ని భూములను తుడాకు ఇచ్చి ప్లాన్డ్‌గా అభివృద్ధి చేయడానికి, లేక్స్ అవీ డెవలప్ చేసి రెసిడెన్షియల్ ఏరియాస్‌గా తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఈ ఆ ప్రతిపాదన కూడా అందిన తరువాత పరిశీలించడం జరుగుతుంది. అలాగే సంస్థలకు సంబంధించినటువంటివి ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్స్‌తో ఎవరైతే తీసుకున్నారో వారిపై ఫర్మ్ యాక్షన్ తీసుకుంటున్నాము. ఒక్క సెంటు ప్రభుత్వ భూమిని కూడా విడిచిపెట్టేది ఉండదు. అన్ని విధాలా న్యాయపరంగా వున్న అవకాశాలను ప్రభుత్వం ఉపయోగించుకుంటుంది. తప్పకుండా ప్రభుత్వ భూములను, సంస్థల భూములను ప్రొటెక్ట్ చేస్తామని, ఇందులో ఎట్లాంటి అనుమానాలకు తావిచ్చే ప్రశ్నే ఉత్పన్నం కాదని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: You come in a different form. Please sit down. Now, Question No.2800, Minister for Home..............

శ్రీ వై. రామకృష్ణుడు (తుని)ః అధ్యక్షా, తిరుపతి చుట్టుపక్కల వున్న ల్యాండ్స్‌ను ప్రొటెక్ట్ చేసుకోవలసిన అవసరముంది. అందు చేత మా ఆందోళన తెలియజేస్తున్నాము. ఆ విధంగా ప్రొటెక్ట్ చేయడానికి కనీసం వైవా అయినా వుంటుంది జుడీషియల్ ఎంక్వయిరీ వేయమంటున్నాము. కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే బాగుంటుంది. ఇది మా...... మీ..... అని కాదు. అక్కడున్న వాల్యూబుల్ సైట్స్ మనం ప్రొటెక్ట్ చేసుకోవాలంటే ఒక ఎంక్వయిరీ అంటూ నడుస్తూ వుంటే ఫర్దర్‌గా ఎన్‌క్రోచ్‌మెంట్స్ కాని, ఫర్దర్‌గా ల్యాండ్ గ్రాబింగ్ కానీ జరగకుండా వుండడానికి అవకాశముంటుంది. అందుకే గౌరవ మంత్రి గారు చెబితే బాగుంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వాళ్లకు ఇప్పటికైనా భూములను ప్రొటెక్ట్ చేసుకోవాలన్న ఆలోచన వచ్చినందుకు సంతోషం. నేను చెప్పిందేమిటి అధ్యక్షా? అదే చెప్పాను. జాయింట్ కలెక్టర్ స్థాయిలో ఒక అధికార టాస్క్‌ఫోర్స్ పెట్టడం జరిగింది. కొత్త ఆక్రమణలు ఇప్పుడూ ఏవీ జరగడం లేదు. వున్న ఆక్రమణలు తొలగించడానికి రకరకాలైన స్థాయిలలో అన్ని ప్రయత్నాలూ చేయడం జరుగుతున్నది. ఇటీవల అనేకమైన క్రిమినల్ కేసులు రిజిస్టర్ చేసి సెల్‌లో పెట్టించే కార్యక్రమాలు చేస్తున్నాము. అవసరమైన మేరకు సంబంధిత లీగల్ ఒపినియన్స్ తీసుకొని అవసరమైతే పై కోర్టులకు వెళ్లడానికి గాను సీనియర్ కౌన్సెల్స్‌ను తీసుకొని, ప్రైవేట్‌గా వారి సర్వీసెస్ కూడా తీసుకొని అరెస్ట్‌లుచేయించాము. ఇటీవల కొన్ని కేసులు గెలిచాము. వున్నటువంటి భూములకు ఫెన్సింగ్ పెట్టే ప్రతిపాదనలు పంపించమని చెప్పాము.

కొన్ని భూములను ప్రొటెక్ట్ చేయలేనివి వుంటే వాటిని ఆక్షన్ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఇదంతా ఫర్మ్‌గా తీసుకున్న యాక్షన్. ఇంకా ఫర్దర్‌గావాళ్లకు ఏమి కావాలో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, మినిస్టర్ గారు ఇంటెన్షనల్‌గా మిస్‌లీడ్ చేస్తున్నారు. అక్కడ ప్రతి రోజూ ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతోంది. దానిని ప్రొటెక్ట్ చేయవలసిన అవసరముంది. ఆ విధంగా ప్రొటెక్ట్ చేయమని చెప్పినా, జుడీషియల్ ఎంక్వయిరీవేయమని కోరినా సరియైన సమాధానం చెప్పనందుకు నిరసనగా...... అదేవిధంగా మేము జుడీషియల్ ఎంక్వయిరీ వేయమన్నా వేయమంటున్నారు. జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే కొంతవరకైనా బాగుంటుంది. అది వేయనందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(అనంతరం సభలో వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి బయటికి వెళ్లిపోయారు.)

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, తిరుపతి భూముల ఆక్రమణకు సంబంధించి నేను అక్కడికి వెళ్లి రెవ్యూ చేసినప్పుడు సంబంధిత అధికారులను కనుక్కుంటే అంత పెద్ద యెత్తున్న ఆక్రమణలు జరుగుతూ వుంటే పది సంవత్సరాల నుండి అక్కడికి ఒక్క మంత్రి కూడా పోయి రెవ్యూ చేసిన సందర్భం లేదు అధ్యక్షా. ఇప్పుడు తీసుకున్న ఫర్మ్ డెసిషన్స్ వల్ల తిరుపతి చుట్టూ వున్న ప్రభుత్వ భూములు కాని, సంస్థల భూములు కాని కాపాడే చర్యలు ఇప్పుడు పకడ్బందీగా తీసుకోవడం జరిగింది.వాళ్లు ఎందుకు వాకౌట్ చేస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఆనాటి ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా అధ్యక్షా అది. వారు ప్రతి నెలా అక్కడికి పోయే పరిస్థితి వుండేది. ఎందుకు మరచిపోయారో అర్థం కావడం లేదు. ఆ విధంగామేము వచ్చాక అనేక కేసులు పెట్టాము. సుప్రీం కోర్టులో కూడా మనం గెలిచాము. ఈనాడు తిరుపతి చుట్టుపక్కల ప్రభుత్వ భూములు ఆక్రమించే పరిస్థితే వుత్పన్నం కాదు. అధ్యక్షా, టెర్రర్ క్రియేట్ చేశాము. ఒక్క సెంటు భూమి కూడా ఇతరుల వద్దకు పోయే అవకాశమే లేదు. అధికారులు చాలా అలర్ట్‌గా వున్నారు. ఎన్నో రకాలైన చర్యలు తీసుకున్నాము. తొమ్మిది సంవత్సరాల పాటు పని చేసిన తరువాతఈ విషయాన్ని ఇప్పుడు పట్టుకొని వేలాడడం చాలా సిగ్గుచేటైన విషయం. పూర్తిగా నేను అర్థం చేసుకోలేకపోతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావుః అధ్యక్షా, ఇప్పుడే గౌరవ మిత్రులు చెప్పినట్లు వారు నేను రెండుసార్లు కూర్చొని మాట్లాడడం జరిగింది. అదేవిధంగా గౌ.సభ్యులు ఆర్ చెంగారెడ్డి గారు కూడా వున్నారు. వారు రెయిజ్ చేసిన పాయింట్స్ మీద రెవ్యూ చేశాము. అందులో రెవిన్యూ ల్యాండ్స్ వున్నాయి. ఎండోమెంట్ ల్యాండ్స్ వున్నాయి. రెవిన్యూ అధికారులు, ఎండోమెంట్ అధికారులతో మేము రెవ్యూ చేయడం జరిగింది. మొన్న కూడా ప్రశ్న వేస్తే చ ంద్రబాబు నాయుడిగారు బాధపడ్డారు. దానిపై కిరణ్ కుమార్ రెడ్డి గారు సప్లిమెంటరీ అడుగుతానంటే మీరు పర్మిషన్ ఇవ్వలేదు. రెవిన్యూ మినిస్టర్ గారు చెప్పినట్లు మేమ ఉభయులం కలిసి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర రెవిన్యూ అధికారులు, అలాగే ఎండోమెంట్ అధికారులతో మీటింగ్ పెట్టి రెవ్యూ చేయడం జరిగింది. పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఒక ఇంచ్ భూమి కూడా కబ్జా చేసేందుకు వీల్లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. పాపం వాళ్ల హయాంలో జరిగింది కాబట్టి దానిపై తగిన చర్యలు తీసుకుంటుంటే తట్టుకోలేక వెళ్లిపోయారు.

## మదీనా నుండి ఫలక్‌నుమా ప్యాలెస్ వరకు ట్రాఫిక్ సిగ్నళ్లు

ప్రశ్న నెం.195( 2800)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకత్‌పుర ),ఎం.డి. ముక్తాదఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ (చార్మినార్), మహ్మద్ మోజం ఖాన్(ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన హోంశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. మదీనా క్రాస్‌రోడ్స్ నుండి ఫల క్‌నుమా ప్యాలెస్ క్రాస్‌రోడ్స్ వరకు ట్రాఫిక్ పెడస్ట్రెయిన్ సిగ్నల్స్ లేవనే విషయం వాస్తవమేనా?

ఆ. చార్మినార్ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్స్, ప్రమాదాల నివారణకు అవసరమైన ఇండికేటర్స్ సైన్ బోర్డులతో పెడస్ట్రెయిన్ జోన్లు, పార్కింగ్ జోన్లు సమకూర్చడానికి ప్రభుత్వం వద్ద ఏవేని ప్రతిపాదనలు ఉన్నాయా?

ఇ. అయితే, ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి):**

అ. అవునండీ. పైన పేర్కొన్న మార్గంలో మదీనా క్రాస్‌రోడ్స్ వద్ద ఒక ట్రాఫిక్ సిగ్నల్ మాత్రమే ఏర్పాటు చేయడమయ్యింది. పెడస్ట్రియన్ క్రాసింగ్ గుర్తులున్నాయి. ఆ ప్రదేశాన్ని ఒక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నిర్వహిస్తున్నారు. అయితే, పెడస్ట్రెయిన్స్ కొరకు ప్రత్యేక ట్రాఫిక్ సిగ్నల్ ఏది లేదు. మదీనా క్రాస్ రోడ్ జంక్షన్ తరువాత ఫలక్‌నామా ప్యాలెస్ క్రాస్‌రోడ్స్ వరకు ఇతర రోడ్డు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏవి లేవు.

ఆ. అవునండీ. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రోత్సాహంతో చార్మినార్ పెడస్ట్రైజేషన్ ప్రాజెక్టు అనే ప్రతిపాదన ఉంది. ఈ ప్రాజెక్టును ఎం.సి.హెచ్ చురుకుగా అమలుపరుస్తున్నది. ఈ ప్రాజెక్టు క్రింది ప్రాంతాలకు వర్తిస్తుంది. ఒకటి గుల్జార్ హౌస్ నుండి ఛార్మినార్ బస్ టెర్మినల్ వరకు. రెండు, కోట్ల అలీజా నుండి మోతీగల్లీ వరకు ఈ ప్రాజెక్టును అమలుపరచిన తరువాత గుల్జార్ హౌస్ నుండి హిమ్మత్‌పూరా వరకు వాహనాల రద్దీ ఎక్కువగా ఉండదు. ట్రాఫిక్ రద్దీ అవుటర్ రింగ్ రోడ్ వెంబడి ఉంటుంది. అంటే, అజాఖానా జోహ్రా నుండి మండీ మీర్ అలాం, దైరా ఇ మీర్ మోమెన్, షాలీబండ రోడ్డు, హిమ్మత్‌పూరా రోడ్డు మోతీగల్లీ వరకు ఉంటుంది. ఈ రోడ్డు ఇంకనూ మోతీగల్లీ నుండి చౌర్ , షాద్ కేఫ్ వరకు మెహందీ రోడు వెంబడి సిటీ కాలేజీ వరకు, హైకోర్టు ముందు నుండి మూసీ నది వెంబడి నయాపూల్ వరకు, అక్కడ నుండి మ్యూజియం రోడ్డు వెంబడి, అజాఖానా జోహ్రా జంక్షన్ వరకు వెళ్తుంది. ప్రతిపాదిత రోడ్డు 60 అడుగుల వెడల్పు, 8.15 కి.మి పొడవు ఉన్నది.

అంతేకాకుండా, ఈ ప్రాజెక్టు క్రింద చార్మినార్ వద్ద ఆ చుట్టుప్రక్కల పార్కింగ్ లాట్‌లను, పన్నెండు ప్రదేశాలలో మల్టీలెవల్ పార్కింగ్ లాట్లను అభివృద్ధిపరిచేందుకు ఉద్దేశించడమవుతున్నది. ఉ 10.20

వీటిని సౌందర్యవంతంగా ఉంచడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా చార్మినార్ వద్ద ప్రస్తుతం వున్న ఆర్‌టిసి బస్ టెర్మినల్‌ను ఫలక్‌నుమా సమీపంలోని షారూఖ్‌నగర్‌కు తరలించడం జరుగుతుంది. ఈ దిశలో పని చురుగ్గా సాగుతున్నది.

ఇ) మదీనా నుండి వచ్చే ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయడానికి ఈ ప్రదేశంలో చార్మినార్, మీర్‌చౌక్, ఫలక్‌నుమా ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు చెందిన ట్రాఫిక్ పోలీసులు దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. ఈ ప్రదేశంలో పెడెస్ట్రియన్స్ రద్దీ ఎక్కువగా వున్న విషయాన్ని (హెవీ క్రిస్ క్రాసింగ్ ను ) దృష్టిలో ఉంచుకుని 23.7.2001 తేదీ నుండి దారుల్‌షిఫా, మీరాలం మండి, ఇత్‌బార్ చౌక్, బీబీ బజారు ద్వారా వన్ వే లో చార్మినార్ వరకు అఫ్జల్‌గంజ్, మదీనాల గుండా మళ్లించడమవుతోంది. అయితే, చార్మినార్ నుండి తిరిగి వస్తున్నపుడు, బస్సులను ప్రస్తుతం వున్న రూటు వెంబడి అంటే, చార్మినార్, గుల్జార్‌హౌజ్, మదీనా జంక్షన్, అఫ్జల్‌గంజ్ నుండి అనుమతించడమైంది. సైన్ బోర్డులతో మదీనా క్రాస్‌రోడ్స్ నుండి ఫలక్‌నుమా ప్యాలెస్ క్రాస్ రోడ్స్ వరకు 15 ప్రదేశాలలో మూడు సీట్ల ఆటోల కోసం పార్కింగ్ లాట్లను ఏర్పాటు చేయడమైంది.

**SYED AHMED PASHA QUADRI**

جناب احمد پاشاہ قادری ۔ بڑی خوشی کی بات ہیکہ ہمارے ہوم منسٹر صاحب نے میرے مختصر سے سوال کا تفصیلی جواب دیئے اور بڑے افسوس کی بات ہیکہ جواب تفصیلی طور پر تو دیا گیا لیکن عمل ندارد ہے ۔ میں منسٹر صاحب سے پوچھناچاہتا ہوں کہ ٹریفک سگنل کے تعلق سے بلخصوص اولڈ سٹی میں مدینہ سرکل تا فلک نما ' چندرائن گٹہ ایکس روڈ تک ایک بھی سگنل نہیں ہے ۔ یہاں پر پیدل زون بنایا جارہا ہے اس سلسلہ میں ٹریفک کو باقاعدہ بنانے کی ضرورت ہے ۔ اس مسئلہ کو حل کرنے کیلئے میونسپل حیدرآباد ' ٹریفک پولیس اور آر۔ٹی۔ سی ۔ محکمے بیٹھ کر آپس میں مشاورت کرنے کے بعد اس کی یکسوئی کرنی چاہیئے ۔ منڈی میر عالم کے پاس پیدل زون بنانے کا پروگرام شروع کیا گیا تھا اور تھوڑے ہی دن بعد ختم ہوگیا ۔ مجلس اتحاد المسلمین چارمینار آر۔ٹی۔سی ۔ بس ڈپو کو فلک نما میں مکمل منتقل کرنے کے حق میں نہیں ہے بلکہ ہمارا مطالبہ ہیکہ اس کو سٹی بس اسٹانڈ کی شکل میں برقرار رکھے ۔ ٹریفک سگنل بڑھانا چاہیئے ۔ گلزارحوض سے شاہ علی بنڈہ تک انتہائی تنگ راستہ ہے ۔ ٹریفک کانسٹیبل نہیں ہیں۔ ٹریفک پولیس میں اضافہ کریں اور سختی کے ساتھ انہیں اوقات کا پابند کریں تاکہ ٹریفک جام ہونے نہ پائے ۔ ٹریفک کانسٹیبل نہ ہونے کی وجہہ سے آر۔ٹی۔سی۔ بسوں کے ڈرائیور بیچ راستوں پر بسوں کو روک دیتے ہیں ۔ آر۔ٹی۔سی ۔ بسس کے ڈرائیورس کے خلاف پولیس کیوں چالانات نہیں کرتی ۔ غریب بیوپاریوں جو فٹ پاتھ پر کاروبار کرتے ہیں اُنہیں چالانات کئے جاتے ہیں ۔ چالانات کی نوعیت ایسی ہونی چاہیئے کے اُن بیوپاریوں کو چھوٹی چھوٹی سزائیں دی جانی چاہیئے کہ آئندہ کوئی غلطی نہ کریں ۔ حکومت چالانات کو آمدنی کا ذریعہ بنارہی ہے ۔ 500 تا 600 روپے فی کس چالانات کئے جاتے ہیں ۔ یہ سزاء نہیں بلکہ ڈپارٹمنٹ کو آمدنی کا ذریعہ ہے ۔ حکومت کو چاہیئے کے کم چالانات کےذریعہ لوگوں کو وارننگ دی جائے ۔ یہ وارننگ کا صحیح طریقہ ہے ۔ مدینہ سرکل کے علاوہ پرانے شہر میں کہیں بھی کوئی سگنل نہیں ہے اسکا وسیع پیمانے پر سروے کروایا جائے ۔ خود ہوم منسٹر صاحب اس بات سے بخوبی واقف ہیں کہ بنجارہ ہلز سے مانصاحب ٹینک تک اتنا تنگ راستہ ہیکہ زیادہ وقت یہیں پر گزر جاتا ہے ۔ ٹریفک سگنل کے لئے ہماری تجاویز ہیں کہ نئے ٹریفک سگنل لگائے جائیں ۔ بازارگھاٹ' نوبل ٹاکیز چوراہا' ایک مینار کی مسجد' یاقوت پورہ' چندرائن گٹہ کے علاوہ دیگر مقامات پر جلد سے جلد ٹریفک سگنل نصب کروائیں جائیں ۔ بلدیہ ' ٹریفک پولیس اور آر۔ٹی۔سی یہ تین محکمہ جات آپس میں بیٹھ کر مشاورت کریں اور ٹریفک کے مسئلہ کو حل کریں ۔ ٹریفک کا بنیادی مسئلہ روڈ وائنڈنگ کا نہیں ہے۔ پرانے شہر حیدرآباد میں سڑکوں کی توسیع کا کام سن 1986ء میں شروع ہوا لیکن آج تک سڑکوں کی توسیع کا کام مکمل نہیں‌ہوا جب کہ نیو سٹی میں سڑکوں کی توسیع کا کام مکمل ہوگیا ۔ ٹریفک کو باضابطہ بنانے کیلئے فوری توجہہ دیں ۔

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ట్రాఫిక్ జామ్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని Charminar Pedestrianization Project ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే మదీనా నుంచి యాకత్‌పురా వరకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అవుటర్ రింగ్‌రోడ్డు ద్వారా ట్రాఫిక్ పోయే అవకాశం వుంది. ప్రస్తుతం పోలీసులు దృష్టిని కేంద్రీకరించి ఎక్కడెక్కడైతే ఎక్కువ రద్దీ వుందో అక్కడ క్రమబద్ధీకరణ చేస్తున్నారు. దీంతోబాటు మదీనా దగ్గర ఒక Foot-over bridge నిర్మాణం చేయాలని నిన్న, మొన్న ఆలోచించడం జరిగింది. హిమ్మత్‌పురా నుంచి ఇంజన్‌బౌలి అండ్ నాగల్ చెరువు ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి, అక్కడి నుంచి రోడ్డు వైడెనింగ్ ఫలక్‌నుమా వరకు చేయడానికి, జంక్షన్ ఇంప్రూవ్ చేయడానికి ఎంసిహెచ్‌కు ప్రతిపాదనలు చేయడం జరిగింది. Pedestrianization Scheme పూర్తయితే , ప్రపోజల్స్ పూర్తయితే, foor-over bridge పూర్తయితే అక్కడ ట్రాఫిక్ సమస్యలు లేకుండా పూర్తిగా ఆ ప్రాంతమంతా కూడా క్రమబద్ధీకరణ జరుగుతుందని ఆశిస్తున్నాం . అందుకు అవసరమైన చర్యలు ఎంసిహెచ్ తీసుకోవడానికి ట్రాఫిక్ పోలీసు నుంచి మేము ప్రతిపాదనలు పంపుతున్నాం . గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ కంజెస్టెడ్ ఏరియాలో క్రమబద్ధీకరణ వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, కొంత మంది పేద వాళ్లను పోలీసులు వేధిస్తున్నారని , ఇబ్బంది అవుతోందనే విషయాన్ని తెలియజేశారు. పేద వాళ్లకు అన్యాయం జరగకుండా, అలాగే క్రమబద్ధీకరణకు ఇబ్బంది జరగకుండా సహకరిస్తూ, వారు చెప్పిన విషయాలను పరిశీలనలో వుంచుకుని పోలీసు శాఖ ద్వారా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటూ, ఎంసిహెచ్‌కు అవసరమైన ప్రతిపాదనలు పంపి వాళ్లతో కోఆర్డినేట్ చేస్తామని తెలియజేస్తున్నాను.

## తిరుపతిలోని బి.ఐ.ఆర్.ఆర్.డి. ఆసుపత్రి ఆధునికీకరణ

ప్రశ్న నెం.56(2357)

Sri Challa Ramakrishna Reddy (Koilakuntla)- Will the Minister for Endowments be pleased to state:

(a) Whether it is a fact that the most prestigious BIRD Hospital has been established in Tirupathi;
(b) If so, the year in which and the purpose for which it has been established; and
(c) Whether there are any proposals to modernise the said hospital to provide better facilities?

**MINISTER FOR ENDOWMENTS(SRI M. SATYANARAYANA RAO):**

(a) Yes, Sir.
(b) The Balaji Institute of Surgery Research and Rehabilitation for the Disabled (BIRRD) was established in the year 1985 by Tirumala Tirupathi Devasthanams at Tirupathi. The Balaji Institute of Surgery, Research and Rehabilitation for the Disabled, a separate body, was created as a Charitable Trust with the aim of providing comprehensive free treatment and rehabilitation to the poor, disabled, orthopaedically handicapped persons from all over the country, irrespective of caste, creed or religion. It is fully financed by the Tirumala Tirupathi Devasthanams by way of grant in aid. It also accepts donations from the public with matching donations from Tirumala Tirupathi Devasthanams funds.
(c)Yes, Sir.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : నమస్కారం సార్. BIRRD Hospital - Balaji Institute of Surgical Research and Rehabilitation Centre for the Disabled తిరుపతిలో వుంది. సార్, ఇలాంటి చక్కటి హాస్పిటల్ మన రాష్ట్రంలో ఉన్నందుకు నేను గర్వపడుతున్నాను, నిండు మనసుతో అభినందిస్తున్నాను కూడా . ప్రశ్న వేసే ముందు, తమరు ఒక నిముషం అనుమతిస్తే ఈ హాస్పిటల్ యొక్క విశిష్టతను చెబుతాను.

ఉ.10.30

ఇటువంటి హాస్పిటల్ ఇండియాలో మరెక్కడా లేదు. ఇందులో పేషెంట్సు ఆపరేషన్సే కాకుండా మెడిసెన్సు ఫ్రీగా ఇస్తారు. వారికి మీల్స్ అరేంజ్‌మెంట్ హాస్పిటల్‌లోనే చేస్తారు. పేషెంట్సు అడ్మిట్ అయినప్పటి నుండి డిశ్చార్జి అయ్యే వరకు టోటల్ కాస్ట్ టిటిడి ఆధ్వర్యంలో చాలా చక్కగా నిర్వహిస్తున్నారు. ఈ హాస్పిటల్ కేవలం మన సౌత్ ఇండియా నుండే కాకుండా ఆల్ ఓవర్ ఇండియా నుండి, బీహార్, యుపి, రాజస్థాన్ నుండి కూడా పేషెంట్సు వస్తున్నారు. మన మాజీ ప్రధాని పి.వి. నర్సింహరావుగారు కూడా దీనిని సందర్శించడం జరిగింది. సోనియా గాంధీగారు కూడా ఈ హాస్పిటల్‌ను సందర్శించారు. ఇంత చక్కటి చరిత్ర గల బర్డ్ హాస్పిటల్‌కు టిటిడి నుండి ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? ప్రస్తుతం ఎన్ని బెడెడ్ హాస్పిటల్‌గా ఉంది? బెడ్స్ ఇంక్రీజ్ చేయబోతున్నారా? చాలా విశిష్టత గల హాస్పిటల్. ఆ హాస్పిటల్ రాయలసీమ ప్రాంతంలో ఉంది. కాబట్టి రాయలసీమ ప్రాంతం వారికి సెపరేట్ వార్డు కాని సీట్ల సంఖ్యను పెంచి వారికి ప్రత్యేకమైన కోటా ఇవ్వాలని కోరుతున్నాను. ఇన్‌పేషెంట్సు జాయిన్ అయినప్పటి నుండి బయటకు వెళ్లే వరకు మినిమమ్ నుండి మాగ్జిమమ్ వరకు ఒక్కో పేషెంటుకు ఎంత ఖర్చు అవుతుంది?ఆర్థోపెడిక్ రిలేటెడ్ కేసెస్ కాకుండా న్యూరో సర్జికల్ వార్డు ఏర్పాటు చేయబోతున్నారా? మన రాష్ట్ర జనాభాలో రెండు శాతం బాక్‌పెయిన్ ఉన్నవారున్నారు. నాకు కొంత ఇన్ఫర్మేషన్ ఉంది. అందుకే అటువంటి వారికి సెపరేట్ వార్డు ఏర్పాటు చేస్తున్నారా? మూడవ ప్రశ్నకు సమాధానంగా మెరుగైన సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదన ఉందన్నారు. ఆధునీకరించడం అంటే ఏ విధమైన మోడ్రనైజేషన్? ఎలా చేస్తున్నారు? ఎంత బడ్జెట్ కేటాయిస్తున్నారు?

శ్రీ ఎమ్.సత్యనారాయణ రావు: అధ్యక్షా, మేము ఇచ్చే ఇన్ఫర్మేషన్ అంతా మిత్రుడు చెప్పాడు. చక్కటి ఇన్ఫర్మేషన్ తీసుకున్నాడు. వారు చెప్పినట్లుగా మన ఇండియాలో ఇటువంటి హాస్పిటల్ లేదు. అందరూ దానిని విజిట్ చేశారు. ఈ మధ్య గవర్నర్ గారు, నేను ఆ హాస్పిటల్‌ను చూశాము. ఇది మన రాష్ట్రానికే కాదు త్రూ అవుట్ ఇండియా నుండి ఇక్కడికి వచ్చి వెళుతున్నారు. కాలు పూర్తిగా విరిగిన పరిస్థితి ఉన్న వాళ్లు కూడా మరల నడచి వెళ్లగలిగే లా చేస్తున్నారు. ఇది గర్వించదగ్గ విషయంగా చేస్తున్నారు. అది అంతా ఆ దేవుని కృప. ఫ్రీ మెడిసెన్, ఫ్రీ మీల్, ఎక్విప్‌మెంట్, మోడ్రన్ ఎక్విప్‌మెంట్సుతో చేస్తున్నారు. దీని మీద ఎంత ఖర్చు అవుతుందో చెప్పి మొత్తం... total expenditure for maintenance per annum is Rs.5,25,00,000/-. Expenditure for staff is Rs.1,75,00,000/-. Expenditure for maintenance and others is Rs.3,50,00,000/-. Amount of expenditure incurred so far since the beginning towards buildings is Rs.4,50,00,000/-, towards equipment is Rs.10 crores.
రు.5.25 కోట్లు, స్టాఫ్‌కు రు.1.75 కోట్లు, మెడిసెన్సుకు మరియు ఇతరములకు రు.3.50 కోట్లు ఖర్చు ప్రతి ఖర్చు అవుతుంది. బిల్డింగ్సుకు సంబంధించి రు.4.50 కోట్లు ఎక్విప్‌మెంట్సుకు రు.10కోట్లు ఖర్చు అయింది. ఇప్పటి వరకు ఖర్చు చేశాము. మోడ్రనైజ్ చేయడానికి సౌకర్యాలు కల్పిస్తున్నారా? అని అడిగారు. అది సంతోషమైన విషయం . ఎక్కడా లేనిది నడుమునొప్పి మొదలైన వాటి వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. యాక్సిడెంట్సుతో ఇబ్బంది పడతారు. మేము ఒకటి తయారు చేశాము. కంపెన్సేషన్ స్పైనల్ రీహాబిలిటేషన్ పేర అది కూడా ప్రపోజల్ ఉంది. దానికి రు.2.90కోట్లు ఖర్చు పెట్టి అటువంటి దానిని ఓపెన్ చేయాలని అనుకుంటున్నాము. అది త్వరలో చేయబోతున్నాము. దాని వల్ల చాలా లాభం ఉంటుంది. దీని వల్ల ఎంత పాపులారిటీ వచ్చిందో, దాని వల్ల కూడా అంత పాపులారిటీ వచ్చే అవకాశం ఉంది.దీని కొరకు మేము ఖర్చు చేస్తాము.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: మినిస్టరుగారు కొన్నిటికి స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇచ్చారు. ప్రస్తుతం అది ఎన్ని బెడ్స్ హాస్పిటల్? భవిష్యత్తులో బెడ్సును ఇంక్రీజ్ చేస్తారా? నేను చెప్పిన దానిని ఏకీభవించారు. ఆల్ ఓవర్ ఇండియా నుండి వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న బెడ్స్ సరిపోవడం లేదు. వాటిని ఇంక్రీజ్ చేయడానికి అవకాశం ఉందా? ఆర్టిఫిషియల్ లింబ్స్ ఉన్నాయి. వాటిని ఫ్రీగా ఇస్తున్నారా? మోడ్రన్ ఎక్విప్‌మెంట్సు వచ్చాయి. వాటిని అవైలబుల్‌గా ఉంచుతారా?

శ్రీ ఎమ్.సత్యనారాయణరావుః ఇప్పటి వరకు 250 బెడ్సు ఉన్నాయి. ఇంకా కొన్ని ఇంక్రీజ్ చేయాలనుకుంటున్నాము. ఎక్విప్‌మెంట్సు తెస్తున్నాము. ఆర్టిఫిషియల్ లింబ్స్ ఫ్రీగా ఇస్తున్నాము. నయాపైసా ఖర్చు లేదు. ఇం ......
మెడిసెన్ కాని, వాళ్లకు ఇచ్చిన ఎక్విప్‌మెంట్‌కాని ప్రతిది దేవాలయం భరిస్తుంది. అన్నీ ఫ్రీగా ఇస్తున్నాము.

## మారటోరియం చట్టం అమలు

ప్రశ్న నెం .196(2899)

సర్వశ్రీ/శ్రీమతి ఎల్.లలిత కుమారి (పలమనేరు), జి.ఎస్.ఎస్.శివాజి(సోంపేట), పి.కేశవ్ (ఉరవకొండ), ఎన్.జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు), యనమల రామకృష్ణుడు, డి.నరేంద్రకుమార్ (పొన్నూరు), సిహెచ్.రాజేశ్వర రావు (సిరిసిల్ల) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. 2004 మారటోరియం చట్టం క్రింద మంచి ఫలితాలను సాధించని విషయం వాస్తవమేనా?
ఆ. సదురు చట్టాన్ని అమలు పరచడం ద్వారా ప్రయోజనం పొందిన రైతుల వివరాలు ఏమిటి?
ఇ. గత అనుభవాలను దృష్టిలతో పెట్టుకొని సదరు చట్టానికి ఏవైనా సవరణలను తీసుకురావలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
ఈ. అయితే, ఆ వివరాలు ఏమిటి?

**రెవిన్యూ శాఖామాత్యులు(శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ. లేదండీ.
ఆ. ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుండి రుణాలను తీసుకున్న రైతులందరూ ప్రయోజనం పొందారు
ఇ. లేదండీ.
ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, ప్రింటెడ్ క్వశ్చన్‌లో వ్యవసాయ శాఖామంత్రిగారు ఈ క్రింది విషయాలు తెలుపుతారా? అని ఉంది. కాని సమాధానంలో రెవిన్యూ శాఖా మంత్రి అని ఉంది. ఏదో ఒకటి కరెక్టు చేయాలి. ఇలా కన్‌ఫ్యూజన్ ఉండకూడదు. అక్కడ ఒక రకంగా, ఇక్కడ ఒక రకంగా వచ్చింది. ఎవరి రెస్పాన్సిబిలిటీనో మాకు తెలుసు. ఈ ప్రశ్నకు వచ్చిన సమాధానం చూసి బాధ పడుతున్నాము. 2004 మారటోరియం చట్టం క్రింద మంచి ఫలితాలను సాధించని విషయం వాస్తవమేనా? అంటే లేదండీ అన్నారు. సదురు చట్టాన్ని అమలు పరచడం ద్వారా ప్రయోజనం పొందిన రైతుల వివరాలు ఏమిటి? అం టే ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుండి రుణాలను తీసుకున్న రైతులందరూ ప్రయోజనం పొందారు అని అన్నారు.
ఉ 10.40

ఏమిటి అధ్యక్షా ఇది? ఇంత వేగ్‌గా ఆన్సర్ ఇచ్చినటువంటి పరిస్థితి దారుణం. మేము స్పెసిఫిక్‌గా ఒక ప్రశ్న వేశాము. అందులో ఈ ప్రశ్న వచ్చేసరికి ఈ చట్టానికి కాలం చెల్లిపోయింది. దయచేసి మినిష్టరు గారు ఇంత carelessly collected information ఇచ్చే పరిస్థితిని మానుకోవాలి. ఆ రోజున ఏదైతే బిల్లును తెచ్చారో, ఆ బిల్లును తెచ్చిన స్పిరిట్‌ను మేము అప్రిషియేట్ చేశాము, గవర్నమెంట్ ఇన్‌టెన్షన్‌ను మేము అప్రిషియేట్ చేశాము. దానిలో మాకు ఏ విధమైన సెకండ్ ఒపీనియన్ లేదు. కష్టాలలో వున్న రైతులను ఆదుకోడానికి ఇది కాదు, ఇది చాలదు, ఇంకా మీరు చేయాలని మేము అడిగాము. కోఆపరేటివ్ బ్యాంకుల రుణాలపై కూడా మారిటోరియం పెట్టాలని ఆ రోజున కొన్ని ప్రతిపాదనలు చెప్పాము. వాటి గురించి ప్రభుత్వం ఆ రోజున చేయలేదు. దాని పర్యవసానం ఏమైంది అనేది మనం చూస్తే ఈ మారిటోరియం బిల్లు రైతుల పట్ల ఒక మరణశాసనం అయింది

అనేది రైతులలో ఒక చర్చ అయింది. ఈ బిల్లు ప్రభావం మీద గాని, పర్యవసానాల మీద గాని ప్రభుత్వం ఏమైనా సమీక్ష జరిపిందా? లేక నివేదిక లాంటిది ఏదైనా తయారుచేయించినదా? అలాంటివి ఏమైనా వుంటే మీరు ఏమి తేల్చారు అని మేము అడుగుతున్నాము. అది ప్రశ్నలోనే వుంది, దానికి సమాధానం రాకపోతే మరలా సప్లిమెంటరీలు అడగవలసిన పరిస్థితి వుంది. ఈ మారిటోరియం బిల్లు వలన పలకరించే పక్కింటి వాడు కూడా పలక్కుండా పోయే పరిస్థితి వచ్చింది. బంధువుల మధ్య విబేధాలు వచ్చే పరిస్థితిని కల్పించారు. మీరు ఇచ్చిన కోఆపరేటివ్ రుణాలకు మాత్రం మారిటోరియం బిల్లు వర్తించదు. ఎక్కడో ప్రైవేటు రుణాలకు మాత్రం ఈ మారిటోరియం బిల్లును వర్తింపజేసి, రైతులకు ఏదో కల్పించామనేటటువంటి ఒక భ్రమను కల్పించి, రైతుల కష్టాలను ఈ బిల్లు మరింత పెంచేలా చేసింది. దీని మీద చాలా కథనాలు మా దృష్టికి వచ్చాయి. మారిటోరియం బిల్లు వలన తల్లీ, బిడ్డా చనిపోయిన పరిస్థితి వుంది. వారు చనిపోతూ, చనిపోతూ కూడా ఈ మారిటోరియం బిల్లు వలన మాకు ప్రైవేటు రుణాలు రాకపోవడం వలన తిండి లేక చనిపోయామనే సంఘటనలు కూడా జరిగాయి. కొంత మంది రైతులు వచ్చి ముఖ్యమంత్రి గారి కాళ్ల పైన పడి ఈ రోజున మారిటోరియం బిల్లును తీసుకువచ్చి ఇంకా మమ్ములను వేధిస్తున్నారని చెప్పిన సంఘటనలు కూడా జరిగాయి. ఆ మారిటోరియం బిల్లును ఉపయోగించి, మా పొలాలను కాపాడండి అంటే ఆ పొలాలను స్వాధీనం చేసుకున్న సంఘటనలు వున్నాయి. వాటి గురించి మంత్రిగారు మాట్లాడడం లేదు. రైతులందరు లబ్ది పొందారని క్యాటగోరికల్‌గా ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చారు. ఒక జనరలైజ్ ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చేటటువంటి పరిస్థితిలోకి వచ్చారు. ముఖ్యమంత్రి గారికి మొరపెట్టుకున్నప్పుడు వారు ఇచ్చిన హామీ ఏమైంది? గతంలో ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట్లాడుతూ వ్యవసాయ సంఘాల నుండి రైతులకు సరిపోయినంతగా రుణాలు అందడం లేదని ఒక మాట చెప్పారు. ఆ సంగతి నిజమే అధ్యక్షా. గత్యంతరము లేని పరిస్థితులలో రైతులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర రుణాలు తీసుకుంటే ప్రభుత్వం ఆ డోర్‌ను కూడా మూసివేసింది. ఆ డోర్‌ను మూసివేసినందు వలన ఎప్పుడో రావలసిన కష్టాలు ఇప్పుడే వస్తున్నాయి. ప్రైవేటు లోన్స్‌కు కూడా గవర్నమెంట్ మారిటోరియం పెట్టి వుంటే రైతుకు కొంతైనా వూరట కలిగి వుండేది. రిలీఫ్ వుండేది. ప్రైవేటు లోన్స్‌ను మూసి వేసి, ఈ విధంగా రైతుల చావులకు కారణమైన పరిస్థితిని ప్రభుత్వం కల్పించినది. ఒక వైపున ప్రైవేటు వారిని వసూలు చేయవద్దు అని అంటున్నారు. ఈ రోజున చట్టం కాకముందే కోఆపరేటివ్ బ్యాంకులలో బలవంతపు వసూళ్లను మొదలు పెట్టారు. దీనికి సంబంధించి ఒక విషయమును స్పష్టముగా మేము అడుగుతున్నాము. ఇంతవరకూ రివ్యూ చేస్తే ఏమి తేల్చారు. దాని పైన ప్రశ్న అడిగాము కాని, సమాధానం లేదు. రాష్ట్రములో ఈ బిల్లును తెచ్చేసరికే కరవు వుంది. బిల్లు క్లోజ్ అయిన తరువాత కూడా కరువు కొనసాగుతుంది. కరువు మండలాలుగా ప్రభుత్వం డిక్లేర్ చేసింది. కరువు పైన శాసనసభ చర్చించినది. ఈ నేపథ్యములో మీరు ఆరు నెలలు టైం పెట్టి రైతులకు రిలీఫ్ ఇచ్చారు. ఇప్పుడు ఆ సమయం అయిపోయినందున రెట్టించిన ఉత్సాహముతో, రెట్టించిన కోపముతో ఈ రోజున ప్రైవేటు వ్యక్తులు రైతుల పైన పడే పరిస్థితి వుంది. వారిని ఆపడం కోసం ఈ బిల్లును మీరు కంటిన్యూ చేస్తున్నారా అని మేము అడుగుతున్నాము. కంటిన్యూ చేసే పక్షములో ప్రత్యామ్నాయ రుణాలను మీరు ప్రొవైడ్ చేసి, ఈ బిల్లును కంటిన్యూ చేసే దృక్పథంలో మీరు ఆలోచించారా? కనీసం ఇది చేయలేని పరిస్థితులలో ఓటియస్., ఏమి చేస్తున్నారు అనేది కుడా ప్రభుత్వం వ్యక్తీకరించాలి.

MR. SPEAKER: For the first one, it was transferred from Minister for Agriculture to Minister for Revenue. That was done as per the request of the Department. Subject was transferred from Agriculture to Revenue.

శ్రీ పి. కేశవ్ : క్లారిటీ వుంటే బాగుంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, సభలో చెప్పింది మీరే ఆన్సర్ చేశారు. ప్రభుత్వం తరపు నుండి ఆన్సర్ చెప్పడం అనేది ముఖ్యం. ఏ మంత్రి చెప్పారు అన్నది కూడా పెద్దగా ప్రాధాన్యత లేనటువంటి అంశం. అందుచేత ఆ విషయాన్ని సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. రెండవదేమిటంటే అసలు తెలుగు దేశం పార్టీ వారి ఆలోచన ఏమిటో ఇప్పటికీ నాకు అర్థం కాలేదు.

గతంలో చట్టమును తెచ్చినప్పుడు కూడా మేము స్పష్టముగా చెప్పడం జరిగింది. ఏదైనా ఒక రాష్ట్రములో ఒక రంగానికి చెందిన వ్యక్తులు గాని లేక వ్యవస్థలో ఒక రంగము కష్టాలలో వుండే ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. ఆనాడు వ్యవసాయం చాలా కష్టాలలో వుందని గుర్తించాము. ఈనాటికి కూడా కష్టాలలోనే వుంది. కొన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంది. విద్యుత్ ఉచితంగా ఇవ్వడం గాని, బకాయిలు రద్దు చేయడం, చనిపోతున్న రైతుల పైన వత్తిడిని తగ్గించడానికి గాని మారిటోరియం బిల్లు అని మీకు ఆనాడే చెప్పడం జరిగింది. ప్రైవేటు రుణాలపైన మారిటోరియం బిల్లు అని ఆనాడే చెప్పడం జరిగింది. ఎందుకు తెచ్చారని మరలా మీరు ఇప్పుడు అంటున్నారు. దాని పట్ల మీకు క్లారిటీ లేదు గాని మాకు క్లారిటీ వుంది. మీరు ఏమి అంటున్నారు? ఈ బిల్లు వలన పెద్దగా ప్రయోజనం లేదని, ఎందుకు తెచ్చారని మీరు ఆనాడు అన్నారు. ప్రయోజనం వుందని ఈనాడు అంటున్నారు. ప్రభుత్వం ఏదైనా ఒక చట్టము చేస్తే, చట్టము వలన ప్రయోజనాలు పొందినటువంటి వారి సంఖ్య ప్రభుత్వం దగ్గర వుండదు. మీరు కూడా చాలా కాలం ప్రభుత్వంలో వున్నారు. ఎవరు ప్రయోజనం పొందుతారు అంటే ఏ వ్యక్తి అయితే ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పు తీసుకుంటారో, ఆ వ్యక్తి పైన అప్పు ఇచ్చిన వ్యక్తి తాలూకా వత్తిడి లేకుండా వుంటుంది. ఆ సంఖ్య ప్రభుత్వం దగ్గర వుంటుందా? ఏది ఏమైనా ఈ విషయాల గురించి బయట చూసే వారికి తెలుస్తుంది. మీరు కూడా పరిపాలన చేశారు, ఆ జాబితా మీకు వస్తుందా? మన దగ్గర వున్న సిస్టం ప్రకారం ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుండి అప్పులు తీసుకున్న వారి జాబితాలు ఎక్కడైనా మన దగ్గర ప్రభుత్వానికి చేరే అవకాశాలు వున్నాయా? ప్రైవేటు వ్యక్తి అప్పు ఇచ్చినప్పుడు అతను వత్తిడి తీసుకొని రాకుండా వుండడానికి గాను ఒక చట్టము వుంది అంటే అతనికి కొంచెము భయము వుంటుంది. తద్వారా అప్పు తీసుకొనే రైతుకు కొంచెం రిలీఫ్ వుంటుంది. ఆ చట్టం తాలుకా లక్ష్యం గురించి ఆనాడే చెప్పడం జరిగింది. ఇప్పుడు చెప్పండి? ఏమి చేద్దామో మీరు చెప్పండి? ఆరు మాసాలు ఈ చట్టమును పెడదామని ఆనాడే చెప్పాము. మనందరమూ కూడా మరలా ఆలోచన చేద్దాము. దీని వలన ప్రయోజనాలు వున్నాయంటే కంటిన్యూ చేద్దాము. లేకుంటే, నష్టం వుందనుకుంటే మానుకుందాము. కొంత వత్తిడిని తగ్గించగలిగామని మాత్రం మా దృష్టికి వచ్చింది. రైతాంగాన్ని ఆదుకొనే చర్యలలో ఇది ఒక భాగం. అప్పుల గురించి మీరు అంటున్నారు, అప్పుల గురించి మీరు స్టడీ చేశారా? ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గారు తీసుకువచ్చిన వత్తిడి వలన, కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రయత్నం వలన కమర్షియల్ బ్యాంకులలో ఈ రోజున ఎనిమిది శాతానికి వడ్డీని తగ్గించే కార్యక్రమం జరిగింది. దీనిని మీరు అర్థం చేసుకున్నారా? ఏనాడు కూడా లేని విధంగా ఈ రోజున బ్యాంకులు రైతుల ఇళ్లకు వెళ్లి ఇప్పటివరకూ ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ అందనటువంటి వారి ఇంటి తలుపు తట్టి అప్పు ఇప్పించే కార్యక్రమం ఈ రాష్ట్రంలో జరిగింది. మీరు ఎందుకు తొమ్మిది సంవత్సరములలో చేయలేకపోయారు? ఆనాడు మీరు కేంద్రములో వున్నారు, రాష్ట్రములో కూడా వున్నారు. మీరు ఎందుకు చేయలేకపోయారు? ఈ రాష్ట్రములో గతంలో ఇచ్చిన దాని కన్నా రెండు వేల కోట్ల రూపాయిలు అదనంగా కమర్షియల్ బ్యాంకుల ద్వారా రైతాంగానికి అప్పు ఇచ్చే కార్యక్రమం జరిగింది. ఇవన్నీ మీకు తెలిసి కూడా మళ్లీ, మళ్లీ మాట్లాడితే ప్రయోజనం ఏమిటి? అని నేను అడుగుతున్నాను. మారిటోరియం గురించి చెప్పండి ఏమి చేద్దామో? ఇంకా ఏదైనా ప్రపోజల్ వుందా? మెరుగైన ప్రతిపాదన వుందా? తప్పకుండా ఆలోచన చేద్దాము. ఈ చట్టం ప్రయోజనం ఇచ్చిందని మా ప్రభుత్వ పరిశీలనలో మేము భావించాము. ఆరు మాసాల నుండి రైతాంగము పైన కొంత వత్తిడిని తగ్గించగలిగాము. ఈ చర్యల ఫలితంగా కొన్ని ఫలితాలు ఇచ్చాయని అభిప్రాయపడుతున్నాము. ఇప్పటి వరకూ ఆత్మహత్యలు వున్నాయని మేము అంగీకరిస్తున్నాము. ఆ కుటుంబాలను కూడా ఆదుకొనే కార్యక్రమంను కూడా మేము చేస్తున్నాము. మీరు విడిచిపెట్టిన కుటుంబాలను కూడా మేము ఆదుకుంటున్నాము. మేము ఇది అంతా చేస్తుంటే మీరు అప్రిషియేట్ చేయవలసింది పోయి, దీని పైన విమర్శలు చేయడం అనేది అర్థరహితం. దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఏ రంగములో నైనా ఎప్పటికప్పుడు ఏదో ఒక రకమైన ప్రత్యేక పరిస్థితులు ఉత్పన్నం అయినప్పుడు ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంది. మారిటోరియం బిల్లును తీసుకువచ్చినందు వలన ఆరు మాసాలు సత్ఫలితాలు ఇచ్చాయని ప్రభుత్వం భావిస్తోంది. అందుచేత ఈ రంగములో గాని, ఇతర రంగాలలో గాని మరలా ప్రత్యేకమైన పరిస్థితులు వస్తే ఆనాటికి మరలా తగిన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, నేను చెప్పిన దానికి మరలా రీఇటరేట్ చేస్తున్నారు. Carelessly collected information, carefully submitted. వారి దగ్గర సమాచారం లేదు అనేది ఒప్పుకోలేక అందరికీ ఉపయోగ పడింది అనే విషయాన్ని గొప్ప భావావేశముతో చెప్పే ప్రయత్నాన్ని మంత్రిగారు చేశారు. ఓకె., దాని గురించి నేను ఎక్కువ లోతుగా పోవడం లేదు. వారు ఏమి చెప్పదలచుకున్నారు? మేము స్పష్టముగా ఒక ప్రశ్న అడిగాము. ఎంతమంది రైతులకు లబ్ధి జరిగిందని అడిగితే వారి దగ్గర సమాధానం లేదు. నా సప్లిమెంటరీలో ఏమి అడిగాము? మీరు రివ్యూ చేశారా, సమీక్ష చేశారా, ఆ సమీక్షా నివేదికలో ఏమి తేల్చారు అని అడిగితే సమాధానం లేదు. కేవలం ఒక మాటగా సత్ఫలితాలు ఇచ్చాయని అనుకుంటున్నాము అని చెప్పారు. ఇదా సార్ సమాధానం? మేము అడిగింది ఏమిటి? ఈ రోజున కరువు కొనసాగుతుంటే ఆ మారిటోరియం బిల్లు ఎఫెక్ట్ వలన ఆరు మాసాలు ఆగిన వాళ్లు రెట్టించిన ఉత్సాహముతో రైతుల పైన పడుతున్నారు. మీరు ఏమి చేయదలచుకున్నారు? బిల్లు ప్రవేశపెట్టిన నాడు జరిగిన చర్చను మంత్రిగారు మర్చిపోయినట్లున్నారు. మీ జేబులలో వున్న డబ్బును మీరు వసూలు చేసుకుంటూ, ఎవరో ప్రైవేటు పెట్టుబడిదార్లకు మారిటోరియం ఇస్తామని అనడం మీకు చిత్తశుద్ధి లేనితనాన్ని చెబుతుంది. దయచేసి ఈ కోఆపరేటివ్ లోన్స్ పైన మారిటోరియం విధించండి అని ఆ రోజున ప్రతిపక్షాలు అన్నీ కూడా చెప్పాయి.

ఉ. 10.50

అధ్యక్షా, మేము ఏమి అడుగుతున్నామంటే, గతంలో రైతుల కోసం ఒత్తిడిలో ఉన్నారనుకున్నప్పుడు నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ద్వారా పది వేల రూపాయల వడ్డీలను మాఫీ చెయ్యడం జరిగింది. పది వేల రూపాయల అప్పులను మాఫీ చెయ్యడం జరిగింది. వీళ్లు ఏమి చేసారు, ఎవరో ప్రైవేట్ రైతులు, ఎవరో ఇంకొకరు తీసుకున్నటువంటి అప్పులు వసూలు చేసుకోవద్దని చెప్పి మేమేదో గొప్ప చేసామని కండువా వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రి గారిని స్పష్టంగా అడుగుతున్నాను. ముఖ్య మంత్రి గారి కాళ్లమీద పడి వేడుకున్నటువంటి కేసును కూడా వాళ్ల దృష్టిలోకి రాలేదు. చట్టం తాలూకా చేశాము, కాని మా దగ్గర ఉంటుందా అని అన్నారు. అంటే, ముఖ్యమంత్రి గారి కాళ్ల మీద పడి మా భూములు మీ చట్టాన్ని అతిక్రమించి చేసుకుంటున్నారంటే కూడా దీనికి సమాధానం చెప్పుకోలేని మంత్రులు సార్. వీళ్లు ఇంకా బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ఈ ప్రశ్నలో తెలుగుదేశం పార్టీ వాళ్లకు అడగడానికి ఏమి లేనందుకు ఈ విధంగా చేస్తున్నారు. చట్టం స్పష్టంగా చెబుతుంది. చట్టం తాలుకు లక్ష్యం ఏమిటంటే, ప్రైవేట్ వ్యక్తులు ఇచ్చినటువంటి రుణాన్ని ఒత్తిడి చెయ్యకుండా ఉండడానికి ఒక అడ్డుని ఈ చట్టం కల్పిస్తుంది. ఎవరికి ప్రయోజనం కలిగిందంటే ఎవరు చెబుతారు? ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పు తీసుకున్న ప్రతి ఒక్కరికి దీని వల్ల లబ్ధి చేకూరింది. 6 మాసాలు ఒత్తిడి లేకుండా తగ్గించగలిగింది. ఈ వివరాలు కావాలంటే దొరుకుతాయా, మీకు తెలియదా? ముందున్న రెవెన్యూ మంత్రి గారిని అడగండి. ఎట్లా ఇది. ప్రభుత్వం సరైన ఇన్‌ఫర్మేషన్‌తో రాలేదని అనడం తప్పు. దీంట్లో ప్రభుత్వం దాయవలసింది ఏమిటి? దాచినా ప్రయోజనం ఏమి ఉంటుంది? ఈ చట్టం ప్రయోజనం ఇచ్చిందని భావిస్తున్నాము. ఆత్మహత్యల సంఖ్య తగ్గాయని, అనేక కుటుంబాలు స్ట్రెస్ నుండి రిలీఫ్ పొందారని, ఎప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి పరిస్థితులను సమీక్షించుకుంటూ అవసరమైన చర్యలను తీసుకుంటుందని, అందులో భాగంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చాము. అవసరమైతే తగినటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ఆ రోజు కోపరేటీవ్ సంస్థల మీద రాష్ట్రప్రభుత్వం నేరుగా ఇక్కడ నుండి ఒక చట్టం తీసుకొచ్చి, కొత్త లెజిస్లేషన్‌ను తీసుకురావడానికి కూడా ప్రభుత్వం జంకదని మనవి చేస్తున్నాను. కోపరేటీవ్ సంస్థల మీద ప్రభుత్వం నెరుగా ఇక్కడ నుండి ఒక చట్టం తీసుకొచ్చి మారిటోరియం విధించే అవకాశం లేదని ఆరోజు స్పష్టంగా చెప్పాము. నాబార్డ్ ద్వారా మనకు నిధులు వస్తాయి. కోపరేటీవ్ ఇన్‌స్టిటెట్యూషన్స్‌లో మనం లెండింగ్ చేసినటువంటి మొత్తం, నాబార్డ్ నుండి తీసుకొచ్చినటువంటిదే. ఇక్కడ మనం డెసిషన్ తీసుకుంటే అది చెల్లదు. అందుచేత కేవలం ప్రైవేట్ పీపుల్ నుండి రక్షణ కల్పించడం కోసం ఆ చట్టం తీసుకువచ్చాము. ఇంకా ఏవైనా అవకాశాలుంటే ఇతర్ ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్‌కి రాష్ట్రప్రభుత్వం చేయడానికి అవకాశాలు ఉంటే పరిశీలించడం జరుగుతుంది తప్ప ప్రత్యేకంగా

కోపరేటీవ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి కూడా మారిటోరియం విధించాలంటే అది సాధ్యం కాదని ఆనాడు చెప్పడం జరిగింది. మళ్లీ జ్ఞాపకం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ : సార్, సరే సమాచార లోపం, సమాచారం లేకపోవడం వల్ల ఇదంతా చెబుతున్నారు. మీరు రెవ్యూ చేసారా, చేస్తారా? రెవ్యూ నివేదిక ఏదైనా ఉందా? ఆ అభిప్రాయం ఏదైనా ఉంటే సభ ముందు పెట్టండి. చర్చ పెట్టండి. దాని మీద రైతులకు గ్రాంట్లు చేకూర్చేటువంటి పరిస్థితులుంటే గత అనుభవాలు తీసుకోండి. అన్ని పక్షాల సూచనలు తీసుకుంటారా అని అడిగాము. కరువు కొనసాగుతుంది కాబట్టి మీకు సత్ఫలితాలు ఇచ్చింది అనుకుంటున్నారు కాబట్టి దీనిని ఎక్స్‌టెండ్ చేస్తారా అని అడిగాము. నేను స్పెసిఫిక్‌గా ఒక కేసు అడిగాను. ముఖ్యమంత్రి గారు కాళ్ల మీద పడి వేడుకున్నా అది మీ దృష్టికి రాలేదు. అది ఏమి చేశారు?

శ్రీ ధర్మాన ప్రసాద రావు: రెవ్యూ చేయడంలేదనేది ఎస్టబ్లిష్ చేయడానికి ఎందుకు తాపత్రాయపడుతున్నారు వాళ్లు? రెవ్యూ అనేది కంటిన్యుయస్ ప్రాసెస్. వాళ్లు ఎందుకు ఈ విధంగా ఆలోచిస్తున్నారో తెలియడం లేదు. అనేక స్థాయిలలో రెవ్యూ జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు ఏ జిల్లాలకు వెళ్లినా ఆ జిల్లాలలో రెవ్యూ చేసారు. ప్రతి మంత్రి డి.ఆర్.సిలో రెవ్యూ చేస్తారు. రెవెన్యూ మంత్రిగా నేను ప్రతి జిల్లాలో రెవ్యూ చేస్తాను. రెవ్యూ చెయ్యడానికి రకరకాల ఫార్మ్స్ ఉన్నాయి. స్టేట్ లెవల్‌లో చేస్తారు, ఇన్‌ఛార్జ్ మినిస్టర్ చేస్తారు ఈ విధంగా అనేక లెవల్స్‌లో రెవ్యూ జరుగుతుంది. రెవ్యూ చెయ్యడం లేదనేది సరైనది కాదు. రెవ్యూ చేసాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ : రెవ్యూ అనేది కంటిన్యుయస్ ప్రాసెస్ అని చెప్పారు కదా! వేరియస్ లెవల్స్‌లో రెవ్యూ చేశామని చెప్పారు. అది గవర్నమెంట్ రిప్లై

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## మెదక్ జిల్లాలోని అమీనాపూర్ గ్రామ సర్పంచ్ నిధులను దుర్వినియోగ పరచుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 1( 2733-డి)

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), శ్రీ వై. సాయి ప్రసాద్ రెడ్డి (ఆదోని)– గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. అమీనాపూర్ గ్రావంలో లే-అవుట్‌ల విషయంలో నిరాటంకంగా భారీ ఎత్తున అవినీతి జరుగుతున్న విషయం, మెదక్ జిల్లా, పటాన్‌చెరు మండలంలోని అమీన్‌పూర్ గ్రామ సర్పంచ్ నిధులను దుర్వినియోగం చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, సర్పంచ్ పై తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి)**

అ. లేదండీ

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి: అధ్యక్షా, అమీన్‌పూర్ గ్రామ పంచాయితీలో 5 గ్రామాలు, 15 కాలనీలు ఇంకా డెవలప్ చెయ్యవలసినవి ఉన్నాయి. ఆ గ్రామ పంచాయితీలో స్టాంప్ డ్యూటి క్రింద, రిజిస్ట్రేషన్ క్రింద ఇతర ఆదాయం క్రింద సంవత్సరానికి కోటి రూపాయల ఆదాయం రావడం జరుగుతుంది. గ్రామ సర్పంచ్ గారు అ నిధులను దుర్వినియోగం చెయ్యడం జరిగింది.

ఆమె, అధికారాన్ని కూడా దుర్వినియోగం చేశారు. మేజర్ గ్రామ పంచాయితీలో సెక్రటరీ ఉండి కూడా ఆమె సెక్రటరీతో ఈ లే అవుట్‌లను , ఇళ్ల నిర్మాణాలకు ఇచ్చే పర్మిషన్‌లలో కూడా సెక్రటరీతో సంతకం పెట్టించకుండా ఆమె సంతకాలు పెట్టి అన్ని పర్మిషన్స్ మంజూరు చెయ్యడం జరిగింది. మీకు ఉదాహరణ చెబుతాను. బీరం గూడం గ్రామం పక్కన సాయి భగవాన్ అనే లే అవుట్ పర్మిషన్ లేకుండా .. అంటే మొత్తం ఆ లే అవుట్‌లో రోడ్స్ గాని త్రాగునీటికి సంబంధించినవి కాని, డ్రైనేజ్ గాని అవి లేకుండానే వాటికి పర్మిషన్ ఇచ్చారు. ఇంతకు ముందు పది సంవత్సరాల క్రిందట ఇచ్చిన లే అవుట్‌లలో కూడా ఆమె అక్కడ ఏరియా డెవలప్ అయ్యిందా లేదా అనేది చూడకుండా కేవలం డబ్బులు తీసుకొని ఆ లే అవుట్‌లకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మన ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ లే అవుట్ తీసుకున్నా పది శాతం మన ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉండాలి, ఆ ల్యాండ్ నేమ్ చూడకుండానే ఆమె సంతకాలు పెట్టడం జరిగింది. అదే విధంగా ఆమె జన్మభూమి నిధుల క్రింద డబ్బు వసూలు చేసి, నాలుగు లక్షల రూపాయల వరకు మాత్రమే జన్మభూమి పనులు చేసి మిగిలిన రెండు లక్షల రూపాయలు గ్రామ పంచాయితీకి జమ కట్టలేదు. ఇంతవరకు అకౌంట్ చూపించలేదు. ఈ విషయాలలో గ్రామ సర్పంచ్ మెంబర్స్ అందరూ 17.7.04లో కలెక్టర్ గారికి ఒక అర్జీని ఇవ్వడం జరిగింది. దాని మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఆ ఎంక్వయిరిలో కలెక్టర్ గారు మిమ్మల్ని ఎందుకు సర్పంచ్‌గా తొలగించకూడదని ఒక షోకాస్ నోటీసును ఇవ్వడం జరిగింది. ఆ విషయంలో మళ్లీ ఏమి జరిగిందో తెలియదు కాని ఆ యాక్షన్ డ్రాప్ చెయ్యడం జరిగింది. అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ రాష్ట్రంలోనే ఎక్కువ ఆదాయం ఉన్న అమీన్‌పూర్ గ్రామపంచాయితీలలో నిధుల దుర్వినియోగం జరిగింది కాబట్టి దాని మీద ఖచ్చితంగా ఎంక్వయిరీ చేయించాలని అడుగుతున్నాను. అధికార దుర్వినియోగం జరిగింది కాబట్టి దాని మీద కూడా ఖచ్చితంగా ఎంక్వయిరీ చేయించాలని మంత్రి గారిని కోరుతున్నాను. పంచాయితీ రాజ్ చట్టం 32(a) ప్రకారం గ్రామ పంచాయితీలలో సెక్రటరీకి మాత్రమే గ్రామ పంచాయితీ తీర్మానాలను అమలుపరిచే అధికారం ఉంటుంది. అటువంటి అధికారాన్ని సర్పంచ్ తీసుకోవడంలో అవసరం ఏమి ఉందో ఒక సారి ఆలోచించాలి. కలెక్టర్ పర్మిషన్ ఇవ్వకుండా, మొత్తం అన్ని లే అవుట్ల మీద సంతకాలు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడడం జరిగింది. డబ్బు కూడా చాలా లక్షలు దుర్వినియోగం జరిగింది కాబట్టి దాని మీద ఖచ్చితంగా ఎంక్వయిరీ చేయించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ 11.00

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా, సభ్యులు సర్పంచ్ గారు నిధులను దుర్వినియోగ పరిచారా అన్న ప్రశ్న వేశారు. దానిలో ఎక్కడా స్పష్టంగా నిధులు దుర్వినియోగపరచిన విషయం లేదు. ఇప్పుడు లే అవుట్స్ విషయం చెబుతున్నారు. ఈ సర్పంచ్ గారు గతంలో ఆ రకమైన లేఔట్స్ వేసిన విషయం వాస్తవం. వీటిలో 5, 6 ఇళ్లకు కూడా పర్మిషన్ ఇచ్చిన మాట వాస్తవం. అక్కడ లే అవుట్స్‌లో అవకతవకలు ఉన్నాయి. దాని పైన ఒక వార్డు మెంబరు చంద్రశేఖర్ అనే అతను కలక్టర్ గారికి రిపోర్టు చేశారు. కలక్టర్ వారికి షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగింది. షోకాజ్ నోటీసుకు ఆమె సమాధానం ఇచ్చింది. ఆ సమాధానం ఇప్పుడు నా దగ్గర లేదు. కలక్టర్ మాత్రం డ్రాప్ చేయడం జరిగింది. అవకతవకలు జరిగాయని చెబుతున్నారు. ఏమైనా స్పెసిఫిక్ కంప్లయింట్ మాకు ఇస్తే మరొక మారు ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి:- కలక్టరు గారు ఆమెకు నోటీసు ఇవ్వడం జరిగింది. దాని మీద ఎంక్వయిరీ జరిగింది. అక్కడ ఉండే టిడిపి వారు ఆమె మీద ఉన్న ఛార్జెస్ పైన కలక్టర్ గారిపై అధికారాన్ని ఉపయోగించి డ్రాప్ చేయడం జరిగింది. మరొకసారి కలక్టర్ గారు ఆమెకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగింది. మీరు ఎందుకు సెక్రటరీగా ఉండి కూడా సంతకం పెట్టారని అడిగి కలక్టర్ గారు ఏ విధంగా డ్రాప్ చేశారు? మీరే ఆలోచించండి అధ్యక్షా.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- కలక్టరు గారు ఎంక్వయిరీ చేయించారు. దానిపైన షోకాజ్ నోటీసు ఇచ్చిన తరువాత ఆ సర్పంచ్ రిప్లయ్ ఇచ్చారు. ఎందుకు డ్రాప్ చేశారు, ఎలా డ్రాప్ చేశారు అన్న విషయాలు నా దగ్గర లేవు. ఇంకా ఏమైనా ఎలిగేషన్స్ ఉంటే,

అనుమానాలు ఉంటే పిటిషన్ ఇవ్వండి. దాని పైన ఎంక్వయిరీ చేయిస్తాము. ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత కూడా తగిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు చెప్పారు. పిటిషన్ ఇవ్వమన్నారు. నెససరీ యాక్షన్ తీసుకుంటామని అన్నారు. మీరు పిటిషన్ ఇవ్వండి.

## చిత్తూరు జిల్లాలోని కల్కి భగవాన్ ఆశ్రమంచే భూమి అక్రమ స్వాధీనం

స్వల్ప వ్యవధి ప్రశ్న- 2(2727-జె)

సర్వశ్రీ టి. వీరభద్రం, నోముల నర్సింహయ్య, పాటూరి రామయ్య, ఎం. ఎ. గఫూర్, ఎం. నరసింహ, కె. లక్ష్మణమూర్తి, సున్నం రాజయ్య, జె.రంగారెడ్డి – గౌరవనీయ రెవిన్యూ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మొత్తం రెండు వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములతో బాటు అసైన్డ్ భూములు, ఇతర భూములను చిత్తూరు జిల్లా, వరదాయ పాలెం మండలంలోని కల్కి భగవాన్ ఆశ్రమం అక్రమంగా స్వాధీన పరచుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) అయితే ఆ వివరాలేమిటి?

ఇ) ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు):**

అ) అవునండీ. కల్కి భగవాన్ ఆశ్రమం వరదయ్యపాలెం మండలంలో కేటాయింపు పొందిన వారి నుండి భూములను కొనుగోలు చేసి డికెటి భూములను పొందింది. ఆ ట్రస్టు డికెటి భూములనే కాకుండా వివిధ పట్టాదార్లు, స్వాతంత్ర్య సమరయోధుల నుండి పట్టా భూములను కూడా కొనుగోలు చేసింది.

రిటెన్ ఆన్సర్‌లో ఇచ్చిన సమాధానం కాకుండా లేటెస్ట్ ఇన్‌ఫర్మేషన్ ఉంది. మరి కొన్ని వివరాలు వచ్చాయి. అవి చెబుతాను. వరదయ్య పాలెం మండలం వివరాలు ఇలా ఉన్నాయి. 311.62 ఎకరాలు పట్టా భూమి. 79.1 ఎకరాలు దరఖాస్తు భూమి ఉంది. బుచ్చయ్యనాయుడుపేట కండ్రిగ మండలం కింద 198.66 ఎకరాల పట్టా భూమి. సత్తివేడు మండలంలో 48.66 ఎకరాలు పట్టా భూమి, 61.41 ఎకరాల దరఖాస్తు భూమి మొత్తం 697.36 ఎకరాల భూమి వారు కొనుగోలు చేయడం జరిగింది. దీనిలో 140.42 ఎకారలు మాత్రం ఎసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయి. దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇప్పటి వరకు నిరుపేదలకు పంపిణీ చేసి స్వాధీనం చేసిన భూమి 75.41 ఎకరాలు. ఇంకా చేయవలసి ఉంది 26.30 ఎకరాలు. కోర్టు పెండింగ్ లో ఉంది 38.71 ఎకరాలు. మొత్తం 14042 ఎకరాలు.

శ్రీ తమ్మినేని వీరభద్రం:- చాలా విచారరకం అయిన సంగతి. కల్కి భగవాన్ పేరుతో దాదాపు రెండు వేల ఎకరాల భూములకు పైగా ఆక్రమించారు. భక్తులకు భగవంతుని మీద విశ్వాశం ఉంటే మాకు అభ్యంతరం లేదు. కానీ సామాన్య ప్రజలకు ఉన్న విశ్వాశాన్ని అడ్డం పెట్టుకుని కొంతమంది వ్యక్తులు కల్కి భగవానులుగా చెలామణి అవుతున్న దానిని సామాజిక రుగ్మతగా పరిగణించి చర్యలు తీసుకోవాలి. కేవలం కోర్టులో స్టే వచ్చిందన్న కారణంతో మేము ఏమీ చేయలేకపోయాము అని చెప్పడం

విచారకరమైన సంగతి. రాజుపేట, రామప్ప మండలంలో సాధారణ ఎల్.ఐ.సి ఉద్యోగిగా ఉన్న వ్యక్తి కొన్ని వందల కోట్ల రూపాయలకు అధిపతి అయ్యి, వందల వేల ఎకరాల భూమి ఆక్రమించుకున్నారు. భూమి ఆక్రమణ జరిగింది అని మంత్రి గారు ఒప్పుకున్నారు. దాని పైన క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు చేయలేదు. దీనితోబాటు వందలకోట్ల రూపాయలు టర్నోవర్ జరుగుతోంది. విదేశస్థులు వస్తున్నారు. చాలా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. మొత్తం విషయాన్ని విచారించడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోలేదు? ఈ విషయంలో ఇప్పటికే చాలా పెద్ద పెద్ద కథనాలు ఉన్నాయి. అతని సామ్రాజ్యం అక్కడితో పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు హైకోర్టులో కూడా ఆయనపై కేసు ఉంది. ఇంకో విచారణ కమిషన్ ఆయనపై విచారణ జరుపుతోంది. మన పత్రికలలోనే కాకుండా జాతీయ పత్రికలలో కూడా పదే పదే కథనాలు వచ్చాయి. ఈనాడు పేపర్లో పెద్ద స్టోరీ వచ్చింది. టివి9 లో కథలు వచ్చాయి. అక్కడ హెలిప్యాడ్ ఉంది. విదేశీయులు వస్తున్నారు. అది ఒక ట్రస్ట్. ఆ ట్రస్టు లెక్కలు ప్రభుత్వం రెగ్యులర్‌గా చూడడం లేదు. చాలా అక్రమాలు జరుగుతున్నాయి. ఇన్ని విషయాలు ఇందులో మేళవించి ఉన్నాయి. కేవలం ల్యాండ్ విషయంలో మాత్రమే కాదు, భగవంతుని పేరు మీద ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. దీని పైన సమగ్ర దర్యాప్తు చేసేదానికి ప్రభుత్వం సభా సంఘం నియమిస్తుందా? ఇప్పటికే ఈ విషయంలో రెవిన్యూ శాఖ వైపు నుంచి ఆర్‌డిఓ గారు స్పష్టమైన ప్రకటన చేశారు. ఆయన అక్రమంగా భూములు ఆక్రమించిన మాట వాస్తవం. స్వాధీనం చేసుకుంటాము, పంచుతాము అన్నారు. మంత్రి గారు ఇప్పుడు చెప్పిన దానిలో కోర్టు స్టే ఆర్డర్ కూడా ఆయన అధిగమించాడు. 111 ఎకరాల భూమి దళితులు చేసుకునే భూమిలో కొన్ని ఎకరాలు మాత్రమే హైకోర్టు స్టే ఉంది. మిగతా భూమి పంచడానికి ప్రభుత్వానికి ఏమి అడ్డం వచ్చింది? ఇది 1998 లో జరిగింది. ఇప్పటికి 6, 7 సంవత్సరాలు గడిచిపోయింది. హైకోర్టు స్టే తొలగించడానికి తీసుకున్న చర్యలు లేవు. స్టే లేకుండా ఉన్న మిగతా భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచడానికి తీసుకున్న చర్యలు కూడా లేవు. ప్రభుత్వం ఇలాంటి నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని నేను భావిస్తున్నాను. సివిల్ చర్యలు కానీ, క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి, ఈ మొత్తం వ్యవహారం మీద ఎంక్వయిరీ చేయడానికి ప్రభుత్వం ఒక సబ్ కమిటీ నియమించాలని తమరి ద్వారా మంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె.నారాయణస్వామి (సత్యవీడు):- అధ్యక్షా, మాది సత్తివీడు నియోజక వర్గం. వరదయ్య పాలెం మండలం మా నియోజక వర్గంలోకి వస్తుంది. నేను ఎమ్.ఎల్.ఏగా గెలిచినప్పటి నుంచీ కల్కీభగవాన్ ట్రస్ట్‌పైన, పేదలకు ఇచ్చిన భూములపైన చాలా పోరాటం చేశాము. మా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ రఘువీరా రెడ్డి గారు, ఛీఫ్ విప్ కిరణ్ కుమార్ రెడ్డి గారు ఉండగా డిడిఆర్‌సి మీటింగ్‌లో నేను గట్టిగా చెప్పాను. కల్కి భగవాన్ పేదలకు ఇచ్చిన భూములు కొన్నారు. పేదవారంతా దళితులు. ఎస్.సి,ఎస్.టి., బిసి లకు ఇచ్చిన డికెటి భూములు కొనేశారు. దీనిపైన విచారణ జరపాలని గట్టిగా పట్టుబడితే కలక్టర్ గారు కొంతవరకు న్యాయం చేశారు. అయినా ఈ డికెటి భూములను పూర్తిగా వారు ఆక్రమించుకున్నారు. అదే విధంగా ఫారెస్టు భూములను కూడా ఆక్రమించుకున్నారు. దళితులకు ఇచ్చిన భూములను వారు కొనుగోలు చేయడం వాస్తవం. దీని పైన పూర్తిగా దర్యాప్తు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ జరిగే నేరాలు, అంతా ఇంతా కాదు. గత ప్రభుత్వంలో ఉన్న శాసన సభ్యుడు వారితో కుమ్మక్కయ్యి దళితులకు, ఎస్‌టి లకు ఇచ్చిన భూములను వారి పరం చేయడం జరిగింది. నేను ఆ భూములపై పోరాటం తీసుకు వచ్చినప్పుడు కేవలం 50 ఎకరాలు ఇప్పుడు పంచారు.

ఉ.11.10

ఇంకా 1000 ఎకరాల భూమి వుంది. పేదవారి భూములను వారు కొల్లగొడుతున్నారు. దేవుని పేరిట అక్కడ ఆశ్రమం వుంది. ఆ ఆశ్రమంలో అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. పూజ చేసుకోవాలంటే రు.5000 యివ్వందే ఆశ్రమంలోకి ఎలౌ చేయడం లేదు. గత ప్రభుత్వంలో వేసుకున్న ఆర్‌డివో హస్తం అందులో వుంది. వారే స్టే యిప్పిస్తున్నారు. వారు డబ్బుతో అందరినీ కొన్నారు. నేను నిర్భయంగా చెబుతున్నాను. నా నియోజకవర్గంలో 10 వేల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయింది. తమిళనాడు వాసులు పేదల భూములు కొని వారిని కోర్టుపాలు చేస్తున్నారు. ఖచ్చితంగా హౌస్ కమిటీ వేయండి. నేను దళితుడిని.

నా నియోజకవర్గంలోని దళితులకు అన్యాయం జరుగుతోంది. అక్కడ యంఆర్వో, యండిఓలు లేని పరిస్థితి వుంది. దీనిపై దర్యాప్తు జరిపించి పేదలకు భూములు యిప్పించవలసిందిగా కోరుతున్నాను. పేదలను కోర్టుకు లాగడం ఆనవాయితీ అయింది. కోర్టు కేసులను విత్‌డ్రా చేయడం కోసం ఆర్డినెన్స్ పాస్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, రెండు, మూడు సూచనలు వచ్చాయి. ప్రభుత్వం యొక్క ఎసైన్డ్ ల్యాండ్‌కు సంబంధించి యాక్ట్ 9 ఆఫ్ 77 వుంది. ఆ యాక్ట్ చాలా పకడ్బందీగా వుంది. ఎప్పుడు ఎక్కడ ఎసైన్‌డ్ ల్యాండ్ ఎవరు కొన్నా అది చట్ట రీత్యా నేరమే కాకుండా చెల్లదు. దాని ప్రకారం ఈ ప్రభుత్వం వీటిని రద్దు చేసి పంపిణీ చేసే కార్యక్రమానికి పూనుకుంది. ఇప్పటికి 75 ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగింది. ఇంకా 26 ఎకరాల భూమి పంపిణీ చేయవలసి వున్నది. ఆభూమి కూడా పంపిణీ చేస్తాము. రాష్ట్రంలో ఈ భూమి మాత్రమే కాదు, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 1 లక్షా 50 వేల ఎకరాల భూమిని పంపిణీ చేసే కార్యక్రమానికి జనవరి 26వ తేదీ నాడు ప్రభుత్వం పూనుకుంది. ఇంకా చేయవలసి వున్నది. సెకండ్ ఫేజ్‌లో చేసినప్పుడు వివాదం లేని భూములను ఆరోజు పంపిణీ చేస్తాము. ఇప్పటికీ వివాదంలో వుంటే లీగల్‌గా యాక్షన్ తీసుకుంటాము. ఉన్న లీగల్ హ ర్డిల్స్ తేలకుంటే ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుంటుంది.అవసరమైతే ప్రభుత్వం వాదించడం కోసం సీనియర్ అడ్వకేట్స్‌ను పెట్టి స్టే వెకేట్ చేయించడానికి చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వం తాలూకు లోపం ఎక్కడా లేదు. శాసనసభా సంఘం దీనిపైన పరిశీలన చేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అన్ని విధాల ప్రొటెక్ట్ చేస్తుంది. యాక్ట్ 9/77 చట్టంలో గమ్మత్తు ఏమంటే ప్రభుత్వం భూమిని రెజ్యూమ్ చేసుకొని ఎవరి దగ్గరయితే భూమిని కొనడం జరిగిందో తిరిగి వారికే యివ్వవలసి వుంటుంది. ఈ భూమిని మరొకసారి వారికి యిచ్చే కార్యక్రమం చేస్తాము. శాసనసభ్యులు ఆ కమిటీలో అధ్యక్షులుగా వుంటారు. రెండవ స్టేజ్‌లో టేకప్ చేసే భూపంపిణీ కార్యక్రమానికి మీరు అధ్యక్షత వహించి రెండవసారి ఆపర్ట్యూనిటీ యివ్వండి. చట్టప్రకారం యాక్ట్ చేయండి. ప్రభుత్వం వైపునుండి నిర్లక్ష్యం, ఉదాసీనత వుండదు. ఎవరి పరిశీలన అవసరం లేదు. ఫ్యూచర్‌లో ఎక్కడైనా లోపాలు కనబడితే , శాసనసభ సంఘం లేదా ఉపసంఘం పరిశీలన చేయవలసిన అవసరం ఏర్పడితే, ఆలోచిద్దాము.

శ్రీ ఎ.యస్. మనోహర్ (చిత్తూరు): అధ్యక్షా, చిత్తూరు జిల్లా సత్యవేడు కాన్‌స్టిట్యుయెన్సీ , డిడిఆర్‌సి మీటింగ్‌లో నారాయణ స్వామి చెప్పారు. ఇక్కడి ప్రభుత్వ భూమి కాకుండా ప్రైవేటు భూమి, పేద ప్రజానీకానికి యిచ్చిన డికెటి ల్యాండ్స్, ఫారెస్ట్ ల్యాండ్స్ ఆక్యుపై చేసుకున్నారని చెప్పారు. ఏదయినా చెప్పనీయండి, తెలుగుదేశం ఎంఎల్ఏలు చేశారని చెప్పడం వారికి పరిపాటి అయింది. దీని మీద సబ్ కమిటీ లేదా జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. ఇటువంటి స్వాములు చాలా చోట్ల ఆక్యుపై చేస్తున్నారు. ఆంధ్రదేశంలో చాలా చోట్ల యిటువంటి స్వాములు ఎంతోమంది ఆక్యుపై చేసుకుంటున్నారు. తిరుపతి పట్టణంలో ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు ఆక్యుపై చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు ఆక్యుపై చేస్తున్నారు. అందువల్ల దీనిపై చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మా ప్రశ్న చాలా సూటిగా వుంది. కానీ వారిచ్చిన సమాధానం సూటిగా లేదు. వీరు ఫ్రీడం ఫైటర్స్ అట. ఫ్రీడం ఫైటర్స్ దగ్గర భూములు కొన్నారట. నేను ఆ ప్రాంతం పోయి వచ్చాను. సర్వే నంబర్ 754, దీనికి సంబంధించిన భూములు చాకలి, మంగలి మొదలైన పేదలవి. వాళ్లకు యిచ్చిన ఎసైన్‌మెంట్ క్యాన్సిల్ చేసి ఫ్రీడం ఫైటర్ అవతారం ఎత్తిన గోవిందరెడ్డికి అమ్మి, ఆయన నుండి ఖరీదు చేశారు. ఇది రకరకాల భాగోతం . హైకోర్ట్ డైరెక్షన్ క్లియర్‌గా వుంది. ఒకసారి ఎసైన్డ్ ల్యాండ్ యితరులు కొనుగోలు చేసినా, దాన్ని తిరిగి ఎసైన్డ్ పీపుల్‌కే యివ్వవలసి వుంటుంది. ఇందులో కొల్యూషన్ లేదా సర్? దొరికితే నేరస్థులు. దొరకకపోతే బ్రహ్మాండంగా తిరుగుతున్నారు. కంచిస్వామిని, యింకా చాలామంది స్వాములను చూస్తున్నాము. ఈ స్వామిని ఏమి చేస్తారు? ఆ స్వామిచక్కదనం వేరు. వీరు యింకొక భవనం కడుతున్నారు. అయ్యా భగవాన్ – కల్కిభగవానుడు – కాకుండా అమ్మ భగవాన్ వుంది. పద్మావతమ్మ కూడా భగవానే. ఎంఎల్ఏలు కాదు కదా, మంత్రిగారిని కూడా

రానివ్వరు. ఎంత బాధాకరం అంటే ఉప్పరమడుగు అనే దగ్గర దేశీయులు, విదేశీయులు అనే తేడా లేకుండా శవాలై తేలుతూ వుంటారు. ఎట్లా శవాలవుతారో ఎవరికీ తెలియదు. నేను కోరేది ఒకటే, అక్కడ 3 వేల ఎకరాలపైన భూమి వుంది. అక్కడి పేదలు అల్లాడుతున్నారు. ఏ సంఘం అవసరం లేదన్నారు. మేము అడిగేది ఏమంటే మీ సంఘం మంచిగా చేస్తే , ప్రభుత్వం మంచిగా చేస్తే ఫరవాలేదు. మాజీ ముఖ్యమంత్రిగారి జిల్లా అది. దీపం క్రింద చీకటి లాగా పాపం పెరిగింది. దాన్ని మోస్తారా, లేక ఛేదిస్తారా? చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, యాక్ట్ 9/77 ప్రకారం మనం ఆదేశించనక్కరలేదు. చట్టం చాలా పకడ్బందీగా వుంది. ఎక్కడి ఎసైన్డ్ ల్యాండ్స్ అయినా, ఎప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చినా మరలా రెజ్యూమ్ చేసే అవకాశం వుంది. రెజ్యూమ్ చేసుకున్న ల్యాండ్స్‌ను గతంలో పట్టా పొందిన వ్యక్తికే యివ్వాలనేది చట్టంలో స్పష్టంగా వుంది. ఇక్కడ కూడా రెజ్యూమ్ చేసిన భూములకు సంబంధించి రెండవ ఆపర్ట్యూనిటీ యివ్వడం జరుగుతుంది. దీనికి సంబంధించి శాసనసభ స్థాయి కమిటీ వుంది. పంపిణీ చేసేది శాసనసభ్యుని అధ్యక్షతన వున్న కమిటీ. అది చేయడం జరుగుతుంది. ఇతర అంశాలకు సంబంధించి జాయింట్ కలెక్టర్‌ను మరొకసారి పరిశీలించండని చెప్పడం జరుగుతుంది. ఎవరినీ ఉపేక్షించే ప్రశ్న లేదు. చట్టం చట్టప్రకారం యాక్ట్ చేస్తుంది. ఇతరుల విశ్వాసాలు దెబ్బతినే విధంగా ప్రభుత్వం యాక్ట్ చేయదు. భగవంతుని భక్తుల విశ్వాసాలను ప్రభుత్వం గౌరవిస్తుంది. చట్ట పరిధిలో అక్రమాలను చేస్తే ప్రభుత్వం చూస్తూ వూరుకోదు. ఇక్కడ చేసే సూచనలను కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. క్రింది అధికారులు ఏదయినా తప్పుచేసినట్లు మన దృష్టికి వస్తే ఆనాడు దీనిగురించి ఆలోచన చేద్దాము. ఈనాటి వరకు శాసనసభ కమిటీతో పరిశీలించవలసిన స్థాయి కాదు. జిల్లా యంత్రాంగం ప్రాపర్‌గా యాక్ట్ చేస్తుంది. ఆ డిమాండ్ వొదులుకోవాలని కోరుతున్నాను. ఇతర విషయాల పట్ల సీరియస్‌గా ప్రభుత్వం యాక్ట్ చేస్తుంది. ఎవరినీ ఉపేక్షించదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, చిన్న భగవాన్ కాదు సర్. దొరక్క దొరక్క దొరికాడు. ఇప్పుడు వదిలిపెడితే అన్యాయం జరుగుతుంది. సిసియల్‌ఏ లో వున్న భూమి సర్వే నంబర్ 2 లో 3 ఎకరాల74 కుంటల్లో గోల్డెన్ సిటీ కడుతున్నారు. ఈ విషయం మీ నోటీసుకు తెస్తున్నాను. గోల్డెన్ సిటీ అద్దాల మేడ. వీటిని ఆలోచించకుండా 500 ఎకరాల అటవీ భూమికి సంబంధించి ప్రయత్నం చేస్తున్నాడు కాజేయడానికి. ఇంకా ఏమి చెప్పాలి? ఎంక్వయిరీ అంటే ఎట్లా? టైమ్ బౌండ్ చెప్పండి. రెండు మాసాల్లో చేస్తారా? మూడు మాసాల్లో చేస్తారా? ఆర్‌డిఓ రామిరెడ్డి భూములు యిస్తామని చెప్పారు. నేరస్థుడిపైన కేసులు పెట్టకపోతే రకరకాల, రంగురంగుల వేషాలు వేసి మోసాలు చేస్తున్నారు. వీరిని ప్రాసిక్యూట్ చేయాలి.
ఉ.11.20

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను ఒక సభా సంఘాన్ని వేయమని. అదే విధంగా తిరుపతి రూరల్ మరియు అర్బన్ ఏరియాల్లోని మంగళం పెద్దచెరువు, కొరిమేను కుంట, దామినీడు, రామక్క ప్రాంతాల్లో దాదాపు 700 కోట్ల రూ.ల విలువ గల సుమారు 500 ఎకరాల విలువ గల భూములను కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారు. దాని మీద కూడా సభా సంఘాన్ని వేయమనండి...

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

SRI N. KIRANKUMAR REDDY (Vyalpadu): What nonsense he is talking, sir?

మిస్టర్ స్పీకర్ : నారాయణస్వామిగారు, మీరే అసైన్‌మెంట్ కమిటీకి ఛైర్మన్. ల్యాండ్స్ రెజ్యూమ్ చేసుకుని మళ్లీ అప్పగిస్తామని మంత్రిగారు చెపుతున్నారు.

శ్రీ కె. నారాయణ స్వామి : సార్, కల్కి భగవాన్ నిర్మిస్తున్న అద్దాల మేడ గురించి చెపుతున్నాను. అది ఫారెస్టు డిపార్టుమెంట్‌కు సంబంధించిన ల్యాండ్స్. మరి వారు ఏ విధంగా వీళ్లకు అనుమతి ఇచ్చారో అర్థం కావడం లేదు. అందుకనే హౌజ్ కమిటీ వేయమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ప్రభుత్వానికి చెందిన భూములు అయినా, ఫారెస్టు ల్యాండ్స్ అయినా సరే ఎవరూ ఆక్రమించుకోవడానికి వీల్లేదు. ఇప్పుడు స్పెసిఫిక్‌గా ఒక సర్వే నంబరులో నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. తప్పకుండా జిల్లాలో ఉన్నటువంటి జిల్లా కలెక్టరును ఆదేశించడం జరుగుతుంది. ఆ వివరాలన్నింటిలోకి పోయి, పూర్తిగా పరిశీలన చేసి, ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరిగాయో వాటన్నింటిని తొలగించమని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ఇది చాలా చిన్న విషయం, కాబట్టి హౌజ్ కమిటీ అవసరం లేదు. ప్రభుత్వం ప్రాపర్‌గా యాక్ట్ చేస్తుంది. దాని కోసం సభా సమయాన్ని వృధా చేయవద్దు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ప్రొటెస్టు చెప్పనీయండి..

MR. SPEAKER: Don't get into the subject again. You have to express your protest only.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మంత్రిగారు భక్తులు కాబట్టి కాస్త లోతుగా వెళ్లడానికి వెనకాడుతున్నారని నా బాధ. కల్కి భగవాన్ చేస్తున్న అకృత్యాలు చూస్తుంటే, చివరికి against the women కూడా చేయడం చాలా బాధాకరంగా ఉంది. భూముల ఆక్రమణలే కాదు, ఇంకా ఎన్నో అకృత్యాలకు పాల్పడుతున్నారు. కొంత భక్తి భావంలో ఉన్న మంత్రిగారు కాస్త దీని మీద తెగబడి ఆలోచిస్తే తప్ప ప్రయోజనం కలగదు. అధికార పక్షంలో ఉన్న స్థానిక శాసనసభ్యులు కూడా హౌజ్ కమిటీ వేసేందుకు ముందుకు రమ్మని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆ రకంగా ప్రభుత్వం ముందుకు రాకపోవడం ఈ దొంగలకు ఎంతో కొంత అవకాశం ఇచ్చే పరిస్థితి కనపడుతున్నది. దానిని మేము సరైన విధంగా భావించడం లేదు. మేము అనేక విషయాలు చెప్పాము. నేను కూడా ఆ ప్రాంతాన్ని చూసి వచ్చాను. నన్ను కూడా వాళ్లు లోపలికి రానీయలేదు. నేను అడిగేదేమిటంటే, అకృత్యాలకు పాల్పడుతున్న ఈ దొంగల్ని అన్ని రకాలుగా శిక్షించవలసిన అవసరం ఉంది. కాబట్టి హౌజ్ కమిటీ అయితే ప్రయోజనంగా ఉంటుంది. అయితే ప్రభుత్వం తగు విధంగా వ్యవహరించకపోవడం పట్ల మా నిరశన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం.కు చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

(తెలుగుదేశం నుండి అంతరాయం )

MR. SPEAKER: The government made it clear that they will resume the land to the assignees.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 1)

## జీరో అవర్

శ్రీ ఎస్. మారుతి (చొప్పదండి): అధ్యక్షా, ఈ విషయం ముఖ్యంగా విద్యుత్ మరియు పోలీసు శాఖలకు సంబంధించినది. రైతు సంక్షేమమే ఆశయంగా పెట్టుకున్న ఈ e-government హయాంలో రైతులపైన ట్రాన్స్‌కో అధికారులు ఎంత

నిర్దాక్షిణ్యంగా, నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారో నిన్న కరీంనగర్ జిల్లా ధర్మపురి మండలం, రాయపర్తి గ్రామంలో జరిగిన సంఘటనతో తెలుస్తుంది.

జగిత్యాల సబ్ డివిజన్‌కు చెందిన ట్రాన్స్‌కో అధికారులైన ఎడిఇ, ఎఇఇ, లైన్‌మెన్ అందరూ కలిసి పోల్ టు పోల్ సర్వే కోసం రాయపర్తి గ్రామానికి పోయి సర్వే చేసి, గ్రామ పంచాయితీ కార్యాలయంలో రైతులతో ఉచిత విద్యుత్ గురించి మాట్లాడారు. అక్కడ 219 సర్వీసులు ఉంటే, అందులో 21కు మాత్రమే ఉచిత విద్యుత్ ఉందని ట్రాన్స్‌కో అధికారులు చెప్పడంతో, తేడాలు రావడంతో రైతులతో డిస్కస్ చేస్తున్న సమయంలో ఎంబడి తిరుపతయ్య అనే రైతును ఎడిఇ, మిగతా అధికారులు అంతా కలిసి, దాడి చేసి గ్రామ పంచాయితీ ఆఫీసు ముందే ఇతర రైతుల ఎదుటే చితకబాదారు. బాదిన తరువాత అతన్ని జీపులో ఎక్కించుకుని తీసుకుని వెళ్లుతుండగా, గ్రామంలోని ఇతర రైతులు పట్టుబట్టినా వారు తీసుకుని వెళ్లిపోయారు. దాంతో రైతులంతా నేషనల్ హై వే 16 పై రెండు, మూడు గంటలు రాస్తారోకో, ధర్నా చేయడంతో అయిదారు వందల వెహికల్స్ నిలిచిపోవడం జరిగింది. తరువాత పోలీసులు వచ్చి ట్రాన్స్‌కో అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేసినప్పటికీ, ఒప్పుకోక, తిరిగి రైతుల మీదే లాఠీ ఛార్జ్ చేసి, ఆడవాళ్లు అని కూడా చూడకుండా రైతు నాయకుల్నీ, రైతుల్నీ దెబ్బలు కొట్టడం జరిగింది. లోకల్ పేపర్లోనూ, స్టేట్ ఎడిషన్‌లో కూడా దీని గురించి వార్తలు వచ్చాయి." రైతులకు,ట్రాన్స్‌కో అధికారుల వివాదం, రైతుల్ని చితకబాదిన ట్రాన్స్‌కో అధికారులు, నిరశనగా గ్రామస్థుల రాస్తారోకో, ధర్నా , విరుచుకుపడిన పోలీసులు, పొలాల వెంట పరుగులు తీసిన ప్రజలు, మహిళలు" అని వ్రాశారు. ఎంబడి తిరుపతయ్య భార్య గురవక్క ఫేయింట్ అయిపోయి పడిపోయింది. లాఠీ ఛార్జ్‌లో గురవక్కతోపాటు, భూమక్క, చిన్నక్క, సత్తక్కలు గాయపడ్డారు.......

MR. SPEAKER: You can pass on the information to the Minister.

(శ్రీ ఎస్.మారుతి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

He has made it clear. The Minister will make a note of it.

(అంతరాయం )

పేపర్ కట్టింగ్స్ చదవమంటారా? I asked him to pass on the information to the Minister.

శ్రీ ఎస్. మారుతి: ఈ నిరంకుశత్వాన్ని ఆపాలంటే, వెంటనే ట్రాన్స్‌కో అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. సస్పెండ్ చేస్తున్నట్లుగా అనౌన్స్ చేయాలి. తరువాత మీరు ఎంక్వయిరీ పెట్టండి. పోలీసులపైన ఎంక్వయిరీ వేయండి. వారి మీద యాక్షన్ తీసుకోండి.

శ్రీ కె.రోశయ్య : సార్, విషయాన్ని విన్నాను. నేను వెంటనే దీనిపైన విషయం తెలుసుకుని తగిన విధమైన చర్య తీసుకుంటాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

డా.ఎన్. జనార్ధనరెడ్డి : ఏం తీసుకుంటారయ్యా ? వెంటనే అరెస్టు చేయించండి. అధికారుల మీద చర్య తీసుకోండి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్లకార్డులను ప్రదర్శించడం మొదలుపెట్టారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఫస్ట్ పాయింట్, తమరు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిన తరువాత కూడా, ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. పద్ధతిలో మార్పు రాకపోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను. రెండవ మాట, జీరోఅవర్‌లో ఒక విషయం

ప్రస్తావన చేస్తే, ప్రభుత్వం దగ్గర రెడీగా సమాచారం ఉండదు. తెలుసుకుని తగు చర్య తీసుకొంటాం అని అంటే, కాదు అట్లా చేయండి, ఇట్లా చేయండని అని అంటే, అది కాదు. ప్రభుత్వంలో విషయం తెలుసుకోవాలి......

(అంతరాయం )

బహుశా పాత కాలంలో వేసిన వాల్‌పోస్టర్లను ట్రాన్స్‌కో అధికారులు ఎవరైనా గుర్తుకు తెచ్చుకుని ఆ విధంగా వ్యవహరించి ఉంటారేమో! మేము మాత్రం ఆ వాల్ పోస్టర్లకు విలువ ఇవ్వవద్దని, రైతుల్ని హర్రాస్ చేయవద్దని చెప్పి ఉన్నాము. పాత అలవాటు చొప్పున ఆ వాల్‌పోస్టర్లను చూసి ఏమైనా చేసారేమో!....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఎస్....నర్సింహయ్యగారు......

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ సభను ఆర్డర్‌లో పెట్టండి....

(అంతరాయం )

MR. SPEAKER: This is zero hour. I will examine your request.

ఉ. 11.30

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా ,చాలా మందికి సంబంధించింది.

మిస్టర్ స్పీకర్: (తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యుల నుద్దేశించి) మీరు స్టేట్‌మెంట్ కావాలని అంటున్నారు కదా? I will have a word with the Government and get back.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బి.సి. విద్యార్థులకు సంబంధించిన స్పెషల్ మెస్ ఛార్జీల గురించి. ఉపకార వేతనాల గురించి కాదు. 8 నెలలు రూ.2000 చొప్పున ఇస్తున్నారు. ఈ రూ.2 వేలు కూడా ఇంటర్మీడియెట్ నుంచి పి.జి. వరకూ అందరికీ ఇస్తున్నారు. ప్రైవేటు, సర్కారు కాలేజీలకు కూడా. దయచేసి ముఖ్యమంత్రి గారు బిసి విద్యార్థులకు సంబంధించి ఒక విజ్ఞాపనని వినాలి. సుమారు 4 నుంచి 5 లక్షల మందిలో ఒక లక్ష మందికి ఇవ్వడం లేదు. ఉదాహరణకు, నల్గొండ జిల్లాలో 24 వేల మంది ఉంటే కేవలం 5 వేల మందికి మాత్రమే స్కాలర్‌షిప్పులను ఇవ్వబోతున్నాం. కరువుతో అల్లాడిపోతున్న జిల్లాలలో తినడానికి తిండి, కట్టడానికి ఫీజు లేదు. ప్రైవేటు కాలేజీలలో స్కాలరుషిప్పు వస్తుందని తీసుకుని వచ్చి పెట్టుకున్నారు. వారికి ఇవ్వకుండా ఉంటే ఆందోళన చేస్తున్నారు. వీరికి రూ.60 కోట్లు ఇస్తే ఆందోళన ఆగిపోతుంది. వీరు చదువులకు దూరం అవుతున్నారు. ప్రతిసారీ ప్రపంచబ్యాంకు విధానాలతో పోతున్నప్పటికీ రామకృష్ణుడు గారిని, ఆ ప్రభుత్వాన్ని నిలదీసి నల్గొండ జిల్లాకు రూ.3 కోట్లు సంపాదించాము. దయచేసి ప్రభుత్వం పేద విద్యార్థుల గురించి ఆలోచించండి. వారు చదువులు మానివేయకుండా చూడండి. ప్రైవేటు కాలేజీలు ఉపకార వేతనాలు వస్తాయని ఫీజులు కట్టుకుంటారంటున్నారు. రోశయ్య గారు ఆ డబ్బు ఇవ్వకుండా చదువులు బందు చేయమంటున్నారా? కరువుతో అల్లాడిపోతున్న వారిని చదవులు బందు చేయమంటారా?

ఇకపోతే, మొత్తం ఇబ్బందులకు గురి అవుతున్నది ఎవరంటే, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ప్రైవేటు జూనియర్ కాలేజీలలో ఉన్న బి.సి. విద్యార్థులకు 5 వేల మందికి ఇస్తే మొత్తం 24 వేల మంది ఉన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలను, ప్రైవేటు జూనియర్ కాలేజీలను ఒకటే చేశారు. ఇస్తే అందరికీ ఇవ్వండి. అందరికీ ఇచ్చేలా లేరు. ఆలోచించే పరిస్థితి లేదు. చాలా

ఇబ్బందికరంగా ఉంది.  పాలిటెక్నిక్ వాళ్లు, పిజి వాళ్లు, జూనియర్ కాలేజీల వాళ్లు ఏ రకంగా చదువు కొనసాగించే పరిస్థితి లేదు.  ప్రభుత్వం ఆలోచించాల్సిన పరిస్థితి.  చదువులు బందు చేయమంటున్నారా?  కనీసం రూ.60 కోట్ల నుంచి 70 కోట్లు ఇస్తే పని అయిపోతుంది.  ఒక్క నల్గొండ జిల్లాకే రూ.3 కోట్లు అవుతుంది.  ముఖ్యమంత్రి గారు దయచేసి, చొరవ తీసుకుని చెబితే తప్ప ఇది జరగదు.

శ్రీ కెప్టెన్ వి. లక్ష్మీ కాంతరావు  : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సమాధానం ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేనింకా పూర్తి చేయలేదు.  పెద్దలు రోశయ్య గారిని, ముఖ్యమంత్రి గారిని కోరేది, కనీసం కొంత డబ్బయినా రిలీజు చేసి, బిసి విద్యార్థులు చదువు కొనసాగే విధంగా చూడండి.  కరువు జిల్లాల కోసం చూడండి.  కరువుతో అల్లాడిపోతున్న వారి కోసం చూడండి.  అది ఆలోచించకుండా అంతా సంక్షేమం కోసమే పోతామంటే చేయగలిగిందేమీ లేదు.  తగిన విధంగా ఆందోళన, తిరుగుబాటు వస్తాయి.  ఆలోచించాలి.  మొత్తం వీరందరూ వృత్తిదార్ల  పిల్లలే.  వీళ్ల వృత్తులు నాశనం అయిపోయాయి.  ఆలోచించాలి.

శ్రీ  వి. లక్ష్మీకాంతరావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.  తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

షేక్ నాసర్‌వలి :  అధ్యక్షా, విజయవాడ నగర పాలక సంస్థ ప్రజల సమస్యలను పరిష్కరించని కారణంగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఆ సంస్థను ముట్టడించడం జరిగింది.  గత 5 సంవత్సరాలుగా మంచినీటి సమస్య నిర్వహణను, ఒక కోటి గ్యాలన్ల పథకాన్ని పరిష్కారం చేయలేదు.  దాని నిర్మాణం చేయలేదు.  వేసవి కాలం వస్తోంది.  అనేక రిజర్వాయర్లు పెండింగులో ఉన్నాయి.  ఈ సమస్యలను పరిష్కరించాలి.  ప్రజలు అక్కడ నివసించడానికి కనీసం మంచి నీటి సమస్యను తీర్చి, కొండ ప్రాంతాలలో వారికి అందించవలసిన అవసరం ఉంది.

అలాగే ప్రైవేటీకరణ వల్ల నగర పాలక సం స్థ లో అనేక సమస్యలు వస్తున్నాయి.  ఆ యొక్కప్రైవేటీకరణ వల్ల వెనకబడిపోయింది.  కాబట్టి దానిని రద్దు చేయాలి.  పేద ప్రజల కోసం కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తే, వాటిని ప్రైవెటైజు చేసి, లీజుకి ఇస్తున్నారు.

విజయవాడ నగరంలో ఆహ్లాదకరంగా పార్కులుంటే వాటిని లీజుకి ఇచ్చి, ప్రైవేటీకరణ చేస్తున్నారు.  కొండ ప్రాంతాలలో లీజుకి పట్టాలు ఇచ్చారు గాని వారికి ఎలాంటి సౌకర్యం లేదు.  కాబట్టి వారికి నామినల్ రేట్సుతో పట్టా రిజిస్ట్రేషను  ఇప్పించవలసిన అవసరం ఉంది.

ఎవరైనా చనిపోతే, శ్మశాన వాటికలలో ఎక్కడ పాతిపెట్టాలో తెలియదు.  కొంత ల్యాండును ఎక్వయిర్ చేయాలి.

అలాగే,  కృష్ణలంకలో లక్ష జనాభా ఉన్నారు.  అక్కడ ఒక ఫ్యాక్టరీ ఉంది.  దానివల్ల దూది వస్తోంది.  ప్రజలు బట్టలు ఆరవేసుకున్నా, సామాను పెట్టుకున్నా వాటి మీద దూది వచ్చిపడుతోంది.  గత 10 సంవత్సరాలుగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు.  దాని చిమ్నీ ఎత్తుని పెంచవలసిన అవసరం ఉంది.  కాని పెంచలేదు.  ఈ సమస్య లన్నిటినీ తీర్చాలి.  కొండ ప్రాంతాలలో 3,4,5,6 డివిజన్ల వారికి సౌకర్యంగా ఘాట్ రోడ్డు నిర్మాణం చేయాలి.  ఈ సమస్యలన్నీ పాలకపక్షంలోని నిర్వాహకులే చేయాలని పెద్ద ఎత్తున ముట్టడి చేశారు.  కాబట్టి వెంటనే పరిష్కారం చేయాలి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ఇష్యూలను చెప్పారు. మొదట చెప్పిన మునిసిపల్ అడ్మినిస్ట్రేషనుకు సంబంధించింది వారికి చెప్పి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, I am just going through the paper laid on the table of the House today. It relates to the demands for grants for further expenditure and details of supplementary estimates. I was very much surprised to see that Rs.35.00 crores additional allocation for this year was requested in the Grants.

Law and order situation in the State is getting from bad to worse. The other day I have spoken about kidnaping. There was hue and cry about that. I said about that. But later on what I said in this House was confirmed the very next day by Deccan Chronicle by giving all the details about kidnaping and AP is No.1 in the Deccan Chronicle. Law and order problem is there not only in kidnaping but in atrocities on women. Andhra Pradesh is No.2. Next Cyber crime. We are second in it. Girl Trafficking A.Ps. share is 15%. Again AP is No.1. Murders ........

(INTERRUPTIONS)

MR. SPEAKER: This is Zero Hour. Please confine to specific issue.

SRI AKBARUDDIN OWAISI: I am just coming to that. Every thing is increasing - Naxals violence, vioce violance, encounters, killing of people are increasing. I am really surprised to see Yeterdays's news paper. The Press people asked the Director General of Police about combing operations. It was so sad. The Director General of Police in today's news paper has given a new menaing of combing. He takes his cap out. He takes comb from his pocket and starts combing his hair saying that this is how we are doing combing operations. Sir, is this the seriousness?

Secondly, in yesterday's news paper it came. Now, the Police Stations will be guarded by stray dogs. Road side stray dogs are going to guard the Police Stations. This is the state of law and order where the dogs are to guard the Police Stations.

(INTERRUPTIONS)

<u>سنتری</u> کیلئے آوارہ کتوں کو ٹریننگ دے کر رکھینگے ۔

SRI AKBARUDDIN OWAISI: Thirdly, the police went and confiscated in cyber crimes the computers and furniture from gambling addas. Again that came in Deccan Chronicle. Further, computers are all being used by the Police Department.

Lastly, three days back, the Commissioner had visited some Police Station late in the night. All the Police Constables were sleeping. It came in Deccan Chronicle. They were not in Dress. They were in lungies and sleeping. I am not blaming the Government. I am not blaming Dr. Rajasekhar Reddy because nine years they were ruling. These things have to be looked into.

انسانوں کو کتوں کی ضرورت پڑ رہی ہے ۔ پھر چیف منسٹر صاحب کہینگے کہ اکبرالدین اویسی صاحب کو غصہ کیوں آتا ہے؟

جناب اسپیکر ۔ اکبر الدین اویسی صاحب ڈرتے کیوں ہو میں ہوں نہ ۔

جناب اکبر الدین اویسی - شہر کے یہ حالات ہیں تو جنگلوں کے کیا حالات ہونگے - ہمارے ہوم منسٹر صاحب ایوان میں موجود نہیں ہے - وہ یہ کہہ رہے تھے کہ ماؤس سے بات کرنے کیلئے اگر جنگل میں جانا پڑے گا تو میں جنگل میں بھی جاؤنگا - لاء اینڈ آرڈر کا مسئلہ بہت ہی خراب ہوگیا ہے - اس پر بڑی سنجیدگی کے ساتھ سوچنا چاہیئے - سٹی میں کرائم میں اضافہ ہوگیا ہے - پولیس کانسٹیبل پر بلیم نہیں کرسکتے کیونکہ اُن پر ورک لوڈ بڑھ گیا ہے - 40 دن سے ایوان اسمبلی کی میٹنگ چل رہی ہے - اُن کانسٹیبلوں کو دو مہینوں سے بھتہ نہیں دیا گیا -

DR. Y.S.RAJASEKHAR REDDY: Akbar should have made all these comments in General Discussion or discussion on Demands for Home.

SRI AKBAURDDIN OWAISI: When will the Demands come up for discussion? Is it possible?

DR. Y.S.RAJASEKHAR REDDY: It is not my mistake Mr. Akbaurddin. If it is a specific issue raised in Zero Hour, it will be OK for the Government to definitely react and take immediate necessary measures on that. If he starts talking about General Discussion, we will not be able to even reply. If he is confined to a particular issue, we will be able to give a reply to the Member.

ఉ 11.. 40

శ్రీ ఎల్ రాజారావు (పాడేరు) : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో బస్సుసౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు అన్న వర్గాల ప్రజలు అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారు . ప్రైవేటు వాహనాల మీద ఆధారపడడం వలన అనేక ప్రమాదాలకు గుర్తై ప్రజలు చనిపోవడం జరుగుతున్నది . గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆర్‌టిసి బస్సు డిపోల సంఖ్య తగ్గిపోతున్నది . నా నియోజకవర్గం పాడేరు 1967 లో ప్రభుత్వం 42 బస్సులతో డిపో ప్రారంభించింది . ప్రస్తుతం అక్కడ 32 మాత్రమే వున్నాయి . దీనివలన రవాణా సదుపాయానికి చాలా ఇబ్బందిగా ఉంది . దీనిని మెరుగుపరచడానికి బస్సు సౌకర్యం కలిగించడానికి , మినీ బస్సులు మంజూరుచేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా లేదా అని తమరిద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను .

శ్రీమతి డి కె అరుణ (గద్వాల) : అధ్యక్షా, వ్యవసాయ మార్కెట్లలో దళవాయిలు చాలా చోట్ల ఉద్యమాలు చేస్తున్నారు . దళవాయిలకు ఒక్కొక్క చోట ఒక్కొక్క రేటు బస్తాకు 75 పైసలు, 90, 1 రూపాయి, 1 రూపాయి 10 పైసలు గా మార్కెట్ కమిటీలలో ఉంది కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఒకేరేటు ఫిక్స్ చేయాలని దళవాయిలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు . ఇది కాక దళవాయిలకు ఈ రేటు కూడా రైతుల ద్వారా మార్కెట్ కమిటీలలో వసూలుచేస్తున్నారు . అది కాకుండా ట్రేడర్స్ ద్వారా ఇవ్వాలని గవర్నమెంట్ ఆర్డరు ఇచ్చినా రైతుల ద్వారానే తీసుకుంటున్నారు . దీనిమీద సీరియస్‌గా యాక్షన్ తీసుకోవాలి . ట్రేడర్స్ ద్వారా దళవాయిలకు ఇప్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరుతున్నాను . వారంతా 30 సంవత్సరాలుగా మార్కెట్ యార్డులలో పనిచేస్తున్నారు కాబట్టి వారికి పిఎఫ్, ఇఎస్ ఐ సదుపాయాలు అమలుచేసే విధంగా చట్టం తేవాలని కోరుతున్నాను . ఇండ్లస్థలాలు, పక్కా గృహాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : గౌరవసభ్యురాలు చెప్పిన ఫస్ట్‌పార్ట్ నోట్ చేసుకున్నాను . దీనిని గురించి చర్చలు తీసుకుంటాను .

శ్రీ ఇ రాజేందర్ (కమలాపురం) : అధ్యక్షా, ఈ మధ్యకాలంలో జరిగిన జుడీషియరీ నియామకాలలో 40 మందిని సెలక్ట్‌చేసి తెలంగాణా ప్రాంతం నుండి 3 మందిని మాత్రమే తీసుకున్నారు . ఇప్పటికే ప్రాంతాలవారీగా అన్యాయం జరుగుతున్నదని ఆందోళన చేస్తున్న సందర్భంలో ఈ నియామకాలు, తెలంగాణా ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఇప్పుడయినా రేపు రాబోయే నియామకాలలో తప్పకుండా ఈ ప్రాంతానికి న్యాయమైన పద్ధతిలో నియామకాలు జరిపేందుకు తప్పకుండా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను . పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో కూడా ఈ విషయం పెండింగ్‌లో ఉంది . సి ఇ పోస్టులు 5 ఖాళీ వున్నాయి . తెలంగాణా నుండి 5 మంది ఎలిజిబుల్ ఉన్నవారు ఉన్నా గిర్ గ్లానీ కమిటీ పేరుతో పెండింగ్‌లో పెట్టిన విషయం వాస్తవమేనా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ జెసి దివాకర రెడ్డి : నోట్ చేసుకున్నాను సార్ .

శ్రీమతి పి రాజేశ్వరీ దేవి (నగరం): అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను . తూర్పు గోదావరి జిల్లాలో అనేకచోట్ల మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది . నా నియోజకవర్గం నగరం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది . సుమారు 22 గ్రామాలలో మంచినీటి సౌకర్యం లేదు . వేసవికాలం వస్తే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తారు . కాయకష్టం చేసుకునేవారు ఎక్కువగా ఉన్నా రు . మహిళలు మంచినీటి కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు . గ్రామాలకు వెళితే ఎక్కువగా మంచినీటికోసం గొడవ చేస్తూ ఉంటారు . ఉదయం లేచి త్వరగా వంటముగించుకుని పొలానికి పోయేవారు, దూరానికి పోయి మంచినీరు తెచ్చుకోవాలంటే , మీకు కెనాల్ వాటర్ వుంది, మంచినీటికి కరువు ఏమిటి అంటారు కానీ ఏ బావిలో చూచినా ఉప్పునీరే ఉంటుంది . 10 మీటర్ల లోతు బావి త్రవ్వినా కొంచెం సాల్టీగా ఉండే నీరు ఉంటుంది తప్ప మంచినీరు ఉండదు . మహిళలు చాలామంది ఇబ్బంది పడుతున్నారు . దయచేసి మన ముఖ్యమంత్రిగారు డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు మహిళల పట్ల అపారమైన గౌరవం, ప్రేమ ఉంది కాబట్టి మా గ్రామీణ మహిళలను మంచినీరు ఇచ్చి ఆదుకోవాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ జెసి దివాకర రెడ్డి : అధ్యక్షా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ రకమైన పరిస్థితి ఉంటే రాష్ట్రంలో ఏ రకంగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు . ఏది ఏమైనా వారు చెప్పిన డీటెయిల్స్ ఇస్తే తప్పకుండా నివారణ చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది .

శ్రీ పి సత్రాజు (ఉండి) : సభకు నమస్కారం . అధ్యక్షా, నాకు సమయం కేటాయించినందుకు హృదయపూర్వక నమస్కారం అధ్యక్షుల వారికి తెలియజేస్తూ, అలాగే ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక నమస్కారం చెబుతూ, అధ్యక్షా, నా పరిసరి ప్రాంతం పశ్చిమ గోదావరి జిల్లాలో సముద్రం ద్వారా కోస్తా ప్రాంతం ఆటుపోట్లకు గురవుతున్నది . ప్రాన్ కల్చర్ దెబ్బతిన్న తరువాత వరి పూడ్పులు పూడ్చుకోడానికి అవకాశం లేకుండా సముద్రంపు నీరు వచ్చి నష్టపోయి, ఖాళీ అవుతున్న పరిస్థితి ఉంది .

ఉ.11.50

ఆ ప్రాంతంలో ఇటువంటి ఆటు పోట్లను ఎదుర్కోడానికి బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో అక్కడ ఓపెనింగ్, క్లోజింగ్ డోర్స్ కొన్ని డ్రెయిన్స్‌కు వుండేవి. వాటిని ఆపరేట్ చేయడం వల్ల సాల్ట్ వాటర్ పోర్ట్‌కు రాకుండా వుండేది. అవి పోవడం వల్ల, కొన్ని డ్రెయిన్స్‌కు ఓపెనింగ్, క్లోజింగ్ డోర్స్ లేకపోవడం వల్ల సాల్ట్ వాటర్ వచ్చి, ఆ ప్రాంతమంతా ఖాళీ ప్రదేశంగా మారిపోయింది, అక్కడి రైతాంగమంతా నష్టపోతున్నారు.

అట్లాగే ఉండి, భీమవరం, నర్సాపురం నియోజక వర్గాలలో ఎంతో ల్యాండ్ వేస్ట్ అయి, సన్న, చిన్న కారు రైతులు నష్టపోవడం జరుగుతోంది. నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేదేమిటంటే, సాల్ట్ వాటర్ పోర్ట్‌కు రాకుండా ఓపెనింగ్, క్లోజింగ్ డోర్స్‌ను నిర్మించాలని కోరుతున్నాను. అదే కాకుండా పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు మధ్యన వున్న ఉప్పుటేరు దగ్గర సాల్ట్ వాటర్ రాకుండా అడ్డకట్ట నిర్మాణం చేయడం జరిగింది. అందువల్ల పల్లపు ప్రాంతాలు మునిగిపోవడం జరుగుతోంది. కాబట్టి అక్కడ అడ్డకట్ట కాకుండా రెగ్యులేటర్ నిర్మాణం చేయాలని ఇది వరకే గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిపై ఒక కమిటీని వేసి పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. కమిటీని వేసారా, అది ఏమి జరిగిందీ అనేది తెలియలేదు.

ఆ రెగ్యులేటర్ నిర్మాణాన్ని, కమిటీని పరిశీలన చేసి, వెంటనే చర్యలు చేపట్టినట్లయితే రెండు జిల్లాలలోని కొన్ని నియోజక వర్గాలకు ఉపయోగకరంగా వుంటుంది కాబట్టి వెంటనే చర్యలుతీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వర రావు : సర్, నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి పంపుతాను.

## స్పెషల్ మెన్షన్

శ్రీమతి పి.అరుణ (గజపతినగరం) : అధ్యక్షా, చట్టాలు చేయడమే కాకుండా వాటిని పరిరక్షించవలసిన బాధ్యత కూడా మన అందరిపైనా వుంది. నీరు, చెట్టు, భూమి కి సంబంధించి మనకు 'వాల్టా' చట్టం వుంది. దానిని ఉల్లంఘించి చెరువు గర్భాలలో భవనాలను కడుతున్నారు. నా నియోజక వర్గంలోని మడపల్లి మండలం, కీర్తివ రంగప్పవారి చెరువులో ఫౌండేషన్ వేసారు. దానికి కనీసం ఎటువంటి శాంక్షన్ లేకుండా ఆ డ్వాక్రా బిల్డింగ్‌కు ఫౌండేషన్ హడావిడిగా వేసారు. దానికి ఫండ్స్ కూడా రిలీజ్ కాలేదు. ఈ యాక్ట్ పరిధిలోకి వచ్చే విధంగా వున్న అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు కూడా వున్నాయి. అందువల్ల ఆ విధంగా తగు చర్యలు తీసుకోవాలని తమరిని కోరుతున్నాను. అందుకు సంబంధించిన పేపర్స్‌ను తమకు పంపుతున్నాను.

శ్రీ పి.వెంకటేశ్వర రావు : సర్, నోట్ చేసుకునాను, సంబంధిత మంత్రి గారికి పాసాన్ చేస్తాను.

MR.SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the Annual Report of Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2003 - 2004, in compliance with Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956.

## 2004-2005 సం.పు అనుబంధ అంచనాల సమర్పణ

MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (SRI K.ROSAIAH): Speaker Sir, I beg to present the Supplementary Estimates for 2004 - 2005.

MR. SPEAKER: Supplementary Estates for 2004-2005 are presented.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2005, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) లఘు వ్యాజ్య న్యాయస్థానముల (సవరణ)బిల్లు (ప్రవేశపెట్టబడినది)

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS, (SRI K.ROSAIAH): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Small Causes Courts (Amendment) Bill, 2005."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Small Causes Courts (Amendment) Bill, 2005."

(Pause)

The Motion was carried and the Bill was introduced.

### 2. 2005, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ)బిల్లు (ప్రవేశపెట్టబడినది)

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (SRI K.ROSAIAH): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2005."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2005."

(Pause)

The Motion was carried and the Bill was introduced.

## సంతాప తీర్మానము

### 1. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వి.సత్యనారాయణ గారి మృతి పట్ల

MR. SPEAKER: "This House places on record its deep sense of sorrow at the demise of Sri V.Satyanarayana, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri V.Satyanarayana was a Member of the Andhra Pradesh Legislative Assembly during 1978-1983 representing Palakole Assembly Constituency in West Godavari District. He served as a Sarpanch for Kontheru Village of Yelamanchili Mandal from 1964 - 1978. He worked as a Vice - President for Palakole Marketing Committee. He led a simple life and he tried to develop his Constituency. He was 77 years. He died on 26-2-2005.

## 2. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ గోకా రామస్వామి గారి మృతి పట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Goka Ramaswamy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Sri Goka Ramaswamy was a Member of the Andhra Pradesh Legislative Assembly during 1978 - 1983 representing Ghanpur Assembly Constituency in Warangal District. He worked as a Minister for Civil Supplies in Sri Marri Chenna Reddy's Cabinet during 1978 - 1980. He also served as a Minister for Transport and Fisheries in Sri T.Anjaiah Cabinet from 1980 - 1982. He worked as a Joint Secretary for Scheduled Tribes Parishad and as an Advisory Member of Central Human Resources Ministry. He tried to develop his Constituency. He was 72 years. He died on 21st March, 2005.

We shall observe two minutes silence as a mark of respect to the departed souls.

(Then the House observed silence *nem con* for two minutes.)

MR.SPEAKER: Now, tea break for ten minutes.

(Then the House adjourned for a tea break at 11.57 a.m.)

(The House met at 12.15 P.M and the Hon'ble Speaker was in the Chair.)

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## జీ.ఓ . నెం. 610 అమలు గురించి

(కొనసాగింపు)

MR. SPEAKER: The 304 will be continued on GO Ms. No.610 and the implementation of Girglani Commission report. We have to go fast and take up other agenda also. Before Venkata Reddy garu begins I have to make an announcement.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that a working lunch has been arranged at 1.00 P.M for the Members in the Inner Lobby of the Assembly Hall and for the Press in Committee Room (1) of the Assembly. All the Members and the Press are requested to participate in the working lunch.

SRI GADE VENKATA REDDY: Mr. Speaker, Sir,

(Interruptions)

శ్రీ ఎ. గోవింద్ నాయక్: అధ్యక్షా, సమయం వృధా చేయవద్దనండి. పది సార్లు చెప్పారు. ఇంకా ఎందుకు మాట్లాడడం? మళ్లీ ఎందుకు....

MR. SPEAKER: Let him complete. He is closing. Yes.

(Interruptions)

Let us not waste further time. Venkata Reddy garu..

SRI GADE VENKATA REDDY (Baptla): Let me complete. In continuation of my yesterday's speech I want to say about the total locals and non-locals in the open quota. I am quoting Zone-wise. In so far as regular Government employees are concerned the total local employees are 3,26,841 and non-locals in the open quota are 27,490 and the total is 3,54,131. These statistics are given in the Girglani Report. So, in respect of the total percentage of Government employees the total deviation is only 7.71% with regard to non-locals. Like that, in regard to regular local body employees the percentage is 6.01 and with regard to regular urban local body employees it is 4.39%.

(At this juncture, Sri C. Narsi Reddy took the Chair.)

With regard to Government employees including NGOs and Class IV it is 8.11%. With regard to Government employees in Zones V & VI including NGOs and Class IV the percentage of non-locals is 9.25%. Sir, I would like to clarify at this juncture about locals and non-locals.

( టి.ఆర్.ఎస్. సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరాలు )

Please. No clarification. I am not yielding to anybody. Please. I request you to keep quiet. Please. లోకల్, నాన్ లోకల్ పాయింట్ వచ్చినప్పుడు చూసినట్లయితే, అన్ని జిల్లాల్లో కూడా ఈ లోకల్ నాన్ లోకల్ ఉన్నారు. తెలంగాణా ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతం వారు వచ్చి ఇది ఆక్యుపై చేశారు. అన్యాయం అంటున్నారు. నేను అనేదేమంటే, ఎంప్లాయిమెంట్ జరిగి అపాయింట్‌మెంట్ ఆర్డర్ వచ్చినప్పుడు లోకల్, నాన్ లోకల్ పాయింట్ ఉంది.నిజంగా దానిని ఉల్లంఘిస్తే ఎంత మంది ఆంధ్రులు ఉన్నారు. తెలంగాణాగానీ, రాయలసీమకానీ, ఆంధ్ర, కోస్తా లెక్కలు తేల్చవలసిన అవసరం ఉంది. లేకుంటే, అపోహ ఉంది. తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలు వారందరూ కొట్టుకుపోయారు. దీనిని నిగ్గు తేల్చవలసిన అవసరం ఉంది.

మ.12.20

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి :– అధ్యక్షా, ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. The Government should come forward with a special regular statement as to how many employees from the Andhra region were selected in violation of the Presidential Order in so far as the Telangana districts are concerned. లెక్క తేల్చాల్సి ఉందని కోరుతున్నాను. రావణ కాష్టంలాగా కాలుతోంది. ఇది మంచి పద్ధతి కాదనే ఉద్దేశ్యంతో తేల్చమని అంటున్నాను. The second point, which I would like to stress upon, is this. Hyderabad city కి సంబంధించినంత వరకు ఇంటీరియం రిపోర్టులో కోట్ చేయడం జరిగింది. హైదరాబాద్‌లో ఉన్న పోలీసు ఫోర్సుకి సంబంధించినంత వరకు I would like to read out to establish that more than half of the employees is from Telangana region alone from Telangana districts in the Hyderabad City. అందుకని ఒకసారి చదివి వినిపిస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. This is in respect of recruitment made for both Police Constables in the Hyderabad City Police. Out of 4,722 posts of Civil Police Constables 3,344 posts have been occupied by the non-locals. Thus 2,399 posts are found in excess of permissible percentage. The Commission further noticed that out of non-local candidates the following are recruited from all the districts of Andhra Pradesh. This, you have to keep in view. I am reading out the details. మహబూబ్‌నగర్ కి సంబంధించి Hyderabad cityలో 535 ఉన్నారు. రంగారెడ్డి జిల్లాలో 349మంది ఉన్నారు. మెదక్ జిల్లాలో 149మంది, నిజామాబాద్‌లో 34 మంది, అదిలాబాద్‌లో 11మంది, కరీంనగర్‌లో 40 మంది, వరంగల్‌లో 113 మంది, ఖమ్మం 47మంది, నల్గొండలో 295 మంది ఉన్నారు. తక్కిన జిల్లాలవి ఉన్నాయి. హైదరాబాద్ 1179 అవుట్ సైడ్ ఎ.పి. వారు 80 మంది ఉన్నారు. ఈ ఫిగర్స్ లెఖ్ఖ వేసుకొంటే, తెలంగాణా జిల్లాల్లో ఉన్న ఉద్యోగస్థులు, హైదరాబాద్ సిటీలో దాదాపు 1450 ఉంటారు. గిర్‌గ్లాని గారు లోకల్ , నాన్‌లోకల్ ప్రకారంగా అన్ని జిల్లాల్లో జరిగిందని చెప్పారు. ఈ ఒక్క హైదరాబాద్ సిటీలో తెలంగాణా జిల్లాల్లోనే కాదు అన్ని జిల్లాల్లో, లోకల్, నాన్ లోకల్‌గా జరిగింది అందుకనే I am asking. ఏమిటంటే, తెలంగాణా వారు కూడా హైదరాబాద్ సిటీలో ఎంప్లాయిస్ ఉంటే, ఆంధ్రా వారు వచ్చి ఆక్యుపై చేశారనే ఆర్గ్యుమెంట్ ఉంది. అందుకనే ఇది చదివి వినిపించానే తప్ప మరొకటి కాదు. కమిటి కుడా రికమండ్ చేశారు. I am not disputing it. There are certain issues, which I have to contradict with regard to the House Committee report also. But, let us not go into the details. Let us not make the issue controversial because the Government has already implemented the recommendations made by the House Committee. I do not want to enter into that controversy. Let us go to the next item.

(Interruptions)

ఛైర్మన్ :– వారు మాట్లాడుతుంటే, మీరు వినండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి :– ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం There are certain projects, which will not come under the Presidential Order. There are certain categories of employees, which will not come under the purview of the Presidential Order. This was listed out not by the State Government. It is a Presidential Order issued by the Government of India as per the 32nd Constitutional Amendment, చదవమంటే చదువుతాను. మెటీరియల్ చాలా ఉంది. ప్రధానమైన అంశాలు చదివి వినిపిస్తాను. I would like to reiterate Paragraph 14 of the Presidential Order. Any post in Secretariat issued by the State Government, any post in the

Office of the Head of the Department, any post in the Special Office or Establishment, any post in the Sub-Level Officer and Institutions. This is most important here. Any post other than a post belonging to any of the non-gazetted categories in the Ministerial Technical Services in a major development project (GO Ms. No.425) Any post of Police Officer as defined in Clause (b) of Section (3) of the Hyderabad City Police Act. These are the savings. ఈ సేవింగ్స్‌కి మినహాయించి ఎక్కడైతే అన్యాయం జరిగిందో అక్కడ తేల్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాన్ని రెక్వెస్ట్ చేస్తున్నాను. ప్రభుత్వాన్ని రెక్వెస్ట్ చేయడం కాదు, మరో వారం రోజుల్లో చెప్పినా నాకు అభ్యంతరం లేదు. ఎంత మంది ఆంధ్రా ప్రాంతం నుండి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం హైదరాబాదులో తెలంగాణా జిల్లాల్లో పని చేస్తున్నారో వారి విషయం తేల్చాల్సి ఉంది. తప్పకుండా ఎన్యుమరేట్ చేసి చెప్పాలని కోరుతున్నాను.

(అంతరాయం )

ప్రతి విషయానికి వారు (టి.ఆర్.ఎస్) అడ్డు వస్తే ఎట్లా?

(Interruptions)

In this situation how can I speak? If you ask me I will continue. But, this is not good. This is not at all good. This is not the way. I am not coming to any confrontation or conflict. No conflict and no confrontation at all. I am not such a person to come into conflict and confrontation.

ఛైర్మన్ :- వెంకటరెడ్డి గారు, మీతో సభ్యులతో రిక్వెస్ట్ చేస్తున్నాను. ఒక సుహృద్భావ వాతావరణం సృష్టించుకొనే విధంగా చర్చిద్దాము. తప్పు, ఒప్పులు ఉంటే సరిదిద్దే ప్రయత్నం చేయండి.

SRI GADE VENKATA REDDY: I am sorry. It is an accepted remark. If you want to read out the entire thing I will read out. But, keeping the time factor in view…

(Interruptions)

ఛైర్మన్ :- మీరు మాట మాటకి అడ్డు తగిలితే ఎట్లా. వారు ఈల్డ్ అయితే నేను మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. వారు ఈల్డ్ కావడం లేదు నేను మీకు అవకాశం ఇవ్వను.

SRI GADE VENKATA REDDY: Presidential Order Para 8. Whatever is incorporated in Para 8.5. I am reading out the Zonal System.

I Zone - Districts of Srikakulam, Vizianagaram and Visakhapatnam.

II Zone - Districts of East Godavari, West Godavari and Krishna.

III Zone - Districts of Guntur, Nellore and Prakasam.

IV Zone - Districts of Chittoor, Cuddapah and Ananthapur.

V Zone - Districts of Adilabad, Karimnagar, Warangal and Khammam.

VI Zone - Districts of Ranga Reddy excluding such areas as formed part of City of Hyderabad, with effect from 15.8.1978, Nizamabad, Mahabubnagar, Medak and Nalgonda.

In this book it has been clarified. This book is issued by the Government.

మ.12.30

This is what is there in the book. It is printed and circulated by the Government. This is what I am reading out. I am pointing out at this juncture the statement made by the Andhra Pradesh leaders at that time. Six Point Formula is very clear that Hyderabad should be a separate division and others may be divided into five or six zones. It is clear that Hyderabad City should be a separate division. క్లియర్‌గా పెద్దమనుషులు ఏదైతే ఒప్పందం చేశారో, స్టేట్‌మెంట్ ఇచ్చారో, క్లారిఫికేషన్ ఇచ్చారో సిక్స్‌పాయింట్ ఫార్ములా ఉందనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను. This is all in the book. I am not reading out anything extra of my own choice. This is the book. ఏది ఏమైనా దాని ప్రకారం ఏ డిపార్టుమెంట్ దీని కింద హైదరాబాద్ ప్రెసిడెన్స్ లా కవర్ అయి ఏవయితే ఉన్నాయో అవన్నీ ఉన్నాయి. దయచేసి చెబుతున్నాను. మీరు చదవ మంటే చదువుతాను, వద్దుబాబు అంటే మానుకుంటాను అది వేరే విషయం . ఈ ప్రాజెక్టుల విషయం వంశధార, గోదావరి బ్యారేజ్, సోమశిల ప్రాజెక్టులు అన్నీ ఉన్నాయి. This is the G.O. You can refer to it. It is G.O.Ms.No.675, dated 20.10.1975. This is the G.O., where the projects which will not come under the presidential order, are given. They have been enumerated and incorporated in the G.O. itself. This is one aspect which we have to keep in mind. "The Central Government hereby notifies the following as special officers of the establishment namely A.C.B. officers, Agricultural Officers, Chief Rationing Officer, officers of Vigilance Cell, Railway Police, Police Communication Organization, Flying Squad...." These are all the things which are mentioned in the G.O. itself. These are not new things that I am reading.

The Government of Andhra Pradesh had 134 departments and 67 departments were confined to work in Hyderabad City as they did not have any supporting offices in the districts and therefore the Presidential Order does not apply to 67 departments. This is the report submitted by the House Committee, which I am reading out. Among these 67 departments the Committee has chosen only five departments as some irregularities are supposed to have taken place. They are School Education, Higher Education, Public Health, Police and Prohibition and Excise. These are the departments they have taken into consideration and they have submitted a report on the anomalies said to have occurred in the departments. I would like to read out one sentence. There is an educational issue. ఎడ్యుకేషన్ మీద చెప్పాలనుకుని కూడా కాంట్రవర్సీ కాకూడదని మాట్లాడలేదు. A.P.R.E.I. Society is a State level society. The House Committee made recommendations which the Government has already accepted. These are the things that are there. I am not going into all these controversial matters. I would like you to consider how Girglani Commission treated the Directorates. It is on page-18 of Volume-III. The report consists of three volumes. The officers of Heads of Departments come under para 14-B of Presidential Orders. The said page says clearly "Nothing in this order shall apply to any posts in Hyderabad. Then some departments have been divided into more one one department whereas all the functions of the departments were originally single departments which may be called parent department with a single head of department. He has given Tourism Department- Directorate of Tourism, Cultural Affairs--Directorate of Youth Services, Agriculture Commissioner--Commissioner of Agriculture, Commissioner of Horticulture, Public Health, Municipal Engineering departments. These are all Heads of Departments which are subsequently dividedby enlarging the scope of the departments. The one thing which we must keep in mind is that these are all Heads of Departments divided at headquarters level. The Presidential Order will not apply to them. That is why all these things have been given in the book. I don't want to consume more time. Pages 19,20, 21, 22, 23, 24 and 25 ఈ విధమైనవి ఇచ్చిన తర్వాత దానికి అక్కడే అలాగే జ్యుడిషియల్ డిపార్టమెంట్‌లో కూర్చుని చర్చించారు. పేరా 26 లో ఫైండిగ్స్ ఇచ్చారు. About Industrial Tribunal and Judicial officers also it mentioned. The following departments are not listed in the aforesaid G.O. 728. They are not offshoots of the departments. Department of Protocol, Commissioner of Industries. Director General, Institute of Human Resources Development also comes under localisation--Directorate of Translation, Estate Officer, Printing, Stores and Purchase, Pay and Accounts Officer, Department of Works and Projects, Commissioner of Rehabilitation, Commissioner of Minorities Welfare-- these are expanded departments as Heads of Departments by the Government. But he says all these departments are there under one umbrella. We have to take into consideration localisation proposals. These are the Departments also.... (Bell)

Sir, if you permit me I will finish within fifteen minutes... He has given large number of findings. But he has questioned the very functioning of this Government. So far as efficiency is concerned they

have divided departments as Heads of Departments. He says it cannot be done. He gave a finding that only one department was there. How far it is justified? How far it is reasonable అనేది మీరు ఆలోచించాలని చెబుతున్నాను. I am not questioning it. He has given so many findings. Some assumptions were made. Some presumptions were made. Some suggestions were made. He has gone beyond the Six Point Formula. That is the only finding. Therefore, these are the things which are to be necessarily examined by the Government. Constitute a Committee of officers, but not of Andhra people or Telangana people, but senior and experienced people from other States. You constitute it, fix time limit and decide whatever you want. I want you to examine whether the one man Commission's report is contradictory to Presidential Order or Six Point Formula. I request the Government to do that. I request the Hon'ble Chief Minister to take immediate action in this respect and see whether any injustice has been done and what type of injustice has been done. If injustice has been done, it must be redressed very quickly. That is my appeal. That is the request which I would like to make to the Government. హైదరాబాదు పోలీసులకు సంబంధించినంతవరకూ dispute arose so far as police officers are concerned regarding transfer of S.Is. and C.Is. from Hyderabad to other zone and from another zone to Hyderabad.

మ.12.40

They have gone to Court stating that some injustice was done to them. What did they question? They questioned Andhra Pradesh (Members of Police Force) Regulaion of Transfers Act, 1985. This is questioned, but not the Presidential Order, not the Six Point Formula, not the G.Os., issued in this regard. This was questioned. The Administrative Tribunal said very clearly that the Hyderabad City Act automatically comes under the Presidental Order. So far as exemptions savings is concerned, it cannot be tenable అని చెప్పినారు. In this respect, yesterday also I quoted the Constitutional amendment position. On any order that is passsed by the Tribunbal which is contrary to Presidential Order, you have to go in appeal to Supreme Court, not to High Court. This is the Constitutional amendment I was reading out. Yesterday also I read it out. "The High Court for the State shall not have any power or superintendence over the Administrative Tribunal. No Court other than Supreme Court shall exercise any jurisdiction, power or authority in respect of matters subject to the jurisdiction, power or authority in relation to the administration.." This is I am quoting out. It is the legal position. It is 32nd Constitutional amendment. Only for information sake I am quoting it. Anyhow, they have gone to the Court. High Court said very clearly that the zone is not a free zone. In this particular case they questioned the very order of 1985 regarding transfers. దాని మీద సుప్రీం కోర్టుకి వెళ్లడం జరిగింది. It is still pending in the Supreme Court.

The people who have gone to Supreme Court, want some promotions. Immediately the Government reacted and very clearly they have set the matter right. దాంట్లో కూడా ఒక రకమైనటువంటి అభియోగం అని నేను అనను. At that time, the State Government, subject to correction, did not like to prefer an appeal on this high Court order. I don't know the reason why they have not preferred an appeal. That is a different matter. That is on record. That is a different issue. అందువల్ల నేను మనవిచేస్తున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకొని హైద్రాబాదు నగరానికి సంబంధించి ఐఎఎస్, ఐపిఎస్ క్యాడర్సు మన ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి హైయస్టు టాప్ మార్క్సు వస్తే నేటివ్ స్టేట్‌కి సెలక్టుచేస్తారు, మార్క్సు రాకపోతే మాత్రం అదర్ స్టేట్సుకు వస్తుంది. మన దురదృష్టమో, అదృష్టమో అనను, I don't want to commnet on IAS or IPS officers, but 80% to 90% of them are from different States. అందువల్ల వాళ్లు వస్తున్నారు కాబట్టి ఇంకా హైద్రాబాదు సిటి కాస్మోపాలిటిన్ సిటి. పంజాబ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల వాళ్లు ఉన్నారు. పాపం వాళ్లు గురించి మనం మాట్లాడడం లేదు. We are not disputing about them. ఇది కూడా ఒక విషయం ఆలోచించే మాట. నేను అందుకనే చెప్పాను 40,50 సంవత్సరాలు వచ్చిన తరువాత పిల్లలు అంతా వచ్చారు, చదువుకుంటున్నారు, ముల్కిరూల్ చెబుతున్నారు. 16 సంవత్సరాల లోపల రెసిడెన్షియల్ పవర్సు ఉండాలి చేయాలి అని చెప్పి సంసిద్ధత అయితే నాన్ లోకల్ వాళ్లు చెబుతున్నారు. ఇవాళ అంతా వచ్చి వున్నారు. వాళ్లను కూడా నాన్ లోకల్‌గా చేయమని

ట్రీట్ చేయాలని అంటే మంచిది నేను కాదనేదిలేదు. What is this? This has to be necessarily taken into consideration so far as this aspect is concerned. రెండు లక్షల ఉద్యోగాలు అంటున్నారు. ఏ డిపార్టుమెంటులో ఎన్ని లక్షలు, ఎన్ని వేలు ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ అవకాశాలు లేకుం డా చేశారని మాకు తెలియచేస్తే చెప్పితే సంతోష పడుతాము. మేము కూడా సపోర్టు చేస్తాము. I am the first man to support. If there is any post occupied by Andhra man or Rayalaseema man we are prepared to go out. We don't want to do injustice to Telangana. That also I would like to calrify very clearly. చేయండి ఆ మంచి నిర్ణయం మేము కాదనడంలేదు. మనందరం ఇన్ని సంవత్సరాల నుంచి కూడా కలిసి వున్నాము. మనం ఎప్పుడు కూడా ఒకరి మీద ఒకరు ద్వేషాలు పెంచుకొని ఒకరి మీద ఒకరు వాళ్లు అన్యాయం చేశారని వీళ్లు చేశారని, వాళ్లు దోపిడి చేశారని, వీళ్లు మా ఉద్యోగాలు కాజేశారు అనేదానికి తెరదించాలి దీనికి ఎట్లా గొట్లా తెరదించకపోతే, విడిపోయినపుడు విడిపోతామో లేదో ఆ భగవంతునికి తెలుసు అది వేరే విషయం, విడిపోయే దాకా కూడా అపోహాలు మనలో ఉండడానికి వీలులేదు. విడిపోతామో లేదో అది వేరే విషయం . అందువల్ల ఆ విషయం కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి అనుమానాలు అపోహాలు, విబేధాలు, విద్వేషాలు ద్వేషభావాలు, ఇవి అన్నీ కూడా ఉండడానికి వీలులేదు. అందరం తెలుగు మాట్లాడే వాళ్లం, అందరం సహోదరులుగా ఉన్నాము. అక్కడ నుంచి ఇక్కడ పెళ్లిళు చేసుకున్నారు, ఇక్కడ వాళ్లను అక్కడి వారు పెళ్లిళ్లు చేసుకోవడం జరిగింది. మంచి వాతావరణం సృష్టించండి, విద్వేషాలు, అన్యాయాలు పెంచే పద్దతుల్లో మాట్లాడ వద్దు అనే మాట ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మర్మగర్భంగా మాట్లాడుతున్నాను, ద్వేషం లేకుండా మాట్లాడుతున్నాను. చాలామంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఉన్నారు. మన సోదరులు తెలుగు మాట్లాడే వాళ్లు ఇక్కడ వుంటే, బాధపడేటటువంటి పరిస్థితి వుంటే, మేము చేయల్గింది ఏమి లేదు. అందువల్ల జోనల్ సిస్టమ్ పేరుతో ఉన్నది ఇప్పటికి అంటున్నారు. ఒకే సంవత్సరంలో డిపార్టుమెంటులో జాయిన్ అయినటువంటి వాళ్లు ఎస్.ఐ., ఒక ప్రాంతానికి అడిషనల్ ఎస్పి, డిఎస్పి అవుతున్నారు, ఒక ప్రాంతంలో ఎస్.ఐ., సి.ఐ.గా వుంటున్నారు. ఒక సంవత్సరం రిక్రూట్ అయిన డి.ఇ., ఎ.ఇ. అందరు కూడా ఎస్.ఇ.లు అవుతున్నారు ఒక ప్రాంతంలో ఇప్పటికీ అదే పోస్టులో ఉన్నారు. పంచాయితీరాజ్, ఇరిగేషన్,అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఇలా అనుకుంటున్నా ము. Hyderabad City Police is not covered by Presidential order. దానిని గురించి ఎంతవరకు చెప్పినా ఎక్కువ చెప్పవలసిన అవసరం వున్నది . అందువల్ల అన్యాయం జరిగింది, అన్యాయం జరిగింది అనే మాట అందరికి ఉన్నది. తెలంగాణా ప్రాంతానికి ఎక్కువ వున్నది 1994-95లో. I was the man who initiated discussion on backwardness of Telangana region. I also asked on that day--చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు అయ్యా ఈ విధమైన అభిప్రాయలు ఉన్నాయి. ఎల్లకాలం ఇది ఉండడానికి వీలులేదు మన మధ్య, ఆంధ్రప్రదేశ్ సమిష్టింగా ఉండాలనుకున్నప్పుడు మీరు ఇవన్నీ చెప్పండనే మాట అప్పుడే చెప్పాను. ఇప్పుడు కూడా నేను అంటున్నాను, వెనుకబడిన ప్రాంతం తెలంగాణాలో ఎక్కడైతే ఉన్నదో పావులా, అర్దరూపాయి, రూపాయి ఎక్కువ ఖర్చుపెట్టండి డెవలప్ చేయండి అనే వాదనతో ఏకీభవించే వాడిని నేను అని మనవిచేస్తున్నాను. మాకు ద్వేష భావం లే దు. కొంతమంది అంటున్నారు వెంకటరెడ్డిగారు తెలంగాణా ప్రాంతానికి వ్యతిరేకం అంటున్నారు. I am not opposed to backward areas. I am a student of Osmania University. అది కూడా చెబుతున్నాను. అందువల్ల ఇప్పటికైనా పెద్దలు అనుకొనేటటువంటి వాళ్లు సపరేట్ తెలంగాణా కావాలనే సహోదరులు తెలంగాణా కావాలనే అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అన్యాయం జరిగితే తప్పకుండా తొలగించాల్సిన భావన ఉన్నది. ప్రభుత్వం దీని విషయంలో ముందుకు వచ్చి చేయవలసిన అవసరం వున్నది. న్యాయంగా లెక్కలు తేల్తే వాళ్లకి అన్యాయం జరిగితే కొద్ది రోజులలో ట్రిబునల్ వేస్తారో, ఆఫీసర్సును వేస్తారో వేయండి. వాళ్లను పంపించివేసేయండి. నేను ఇప్పుడు అంటున్నాను, లోకల్గా ఉండేటటువంటి వాళ్లు ఉన్నారు. ఇంకొకటి కూడా చెబుతున్నాను 80 పర్సంట్ 20 పర్సంట్ ఉండడానికి వీలులేదు అనే మాట ఉంది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వుంది. ఏదయినా ఆవిధంగా ఉంటే భవిష్యత్తులో ఆంధ్ర ప్రాంతానికి ఉద్యోగాలు ఇవ్వకండి మీరు. I am the first man to support that move. Don't give a single post to any man belonging to Coastal districts or Rayalaseema.

మ. 12.50

I am the first man to support that move. Don't give a single post to any man belonging to Coastal districts or Rayalaseema. we are for it. We want to do justice for them. There are so many assumptions, presumptions, interpretations and recommendations in Girglani Commission's report, which are not in conformity with the Presidential Order and Six Point Formula. That is what I would like to say. I request the government to appoint an Officers' Committee or a Tribunal. తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సర్, ఈనాడు అతి కీలకమైన అంశం, ఈ రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో అనేక విధాలైన మలుపులు తిరుగుతున్న అతి కీలకాంశం పైన ఈనాడు మనం శాసనసభలో చర్చిస్తున్నాము. ఈనాడు సర్వీస్ మ్యాటర్స్, ఉద్యోగావకాశాలు , ఈనాడు వున్న సామాజిక పరిస్థితులలో సహజంగానే యువతలో అనేక విధాలైన ఆందోళనలు, అపోహలు, ఆశలు రేకెత్తించబడుతున్నాయి. ఈ అంశం మనం చర్చించుకునే టైమ్‌లో మనం రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో , న్యాయబద్ధంగా , ఇది బలవంతులకు బలహీనులకు మధ్య పోటీలాగా కాకుండా సమాన దృక్పథంతో, సమాన న్యాయం చేయాలనే ఆలోచనా విధానంతో ఈ సభ ఆలోచన చేయాలని నేను అప్పీలు చేస్తున్నాను. ఈనాడు సర్వీస్ మ్యాటర్స్‌కు సంబంధించి అనేక ఉద్యమాలు వచ్చాయి. ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు కావొస్తున్నది. ఇప్పటికి ఒక ప్రాంతం, ఆ ప్రాంత వ్యక్తులు తమకు అన్యాయం జరుగుతున్నదని గొంతెత్తి చెప్పి ఆందోళన చేయడం, ఏదో ఒక రకమైన కమిటీలు రావడం, మరలా కొంత కాలం అలా వుండిపోవడం, మరలా అన్యాయం జరుగుతోందని గళం విప్పడం, ఈ రకంగా జరుగుతూ వచ్చిన వెనుకటి చరిత్రకు మనం వెడితే ఈ విషయాలన్నీ తెలుస్తాయి. అధ్యక్షా తమరు గమనించండి, తెలంగాణా ప్రాంతంలో ఉద్యమాలు వస్తూనే వున్నాయి. ఎందుకు ఈ రకంగా వస్తున్నాయనేది రాజకీయంగా మనందరం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. మొదటి నుండి యిక్కడ ఒక రకమైన అన్‌రెస్ట్ కనబడుతూ వుంది. ప్రపంచం దృష్టిని ఆకర్షించిన తెలంగాణా సాయుధ పోరాటం ఈ పుడమి మీదనే వచ్చింది. భారతదేశమే కాకుండా యావత్ ప్రపంచం గుర్తించినట్టి తెలంగాణా సాయుధ పోరాటం, పేద ప్రజలు ఆనాటి అన్యాయానికి , అక్రమానికి, దుర్మార్గానికి వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమం ఈ గడ్డమీదనే జరిగింది అధ్యక్షా. స్వాతంత్ర్యానంతరం ఈ గడ్డమీద అనేక రకాల ఒడిదుడుకులు సంభవించిన తరువాత ఆనాడు యిదే తెలంగాణా ప్రజలు తెలుగు భాషను రక్షించుకోవడానికి, తమ సంస్కృతిని, సాంప్రదాయాలను రక్షించుకోవడానికి తమ ప్రాణాలను కూడా అడ్డుపెట్టి ఎందరో త్యాగధనులు త్యాగాలు చేసిన సందర్భాలను కూడా మనం చూశాము. ఆ రోజుల్లో ఆంధ్ర మహాసభ ఉద్యమాలను నడిపి, భాషను రక్షించుకోవడం కోసం త్యాగాలు చేయడం జరిగింది. తెలుగు చదువుకోవడానికి అవకాశం లేని పరిస్థితుల్లో ఆ భాష పట్ల, సంస్కృతి పట్ల వారు పడిన తపన, యిబ్బందులు తమకు తెలియనివి కాదు. మేము అప్పట్లో చిన్న పిల్లలం . మీరు చూసి వుంటారు. మేము మా తల్లిదండ్రులు చెబుతూ వుంటే వినేవారము. వారు ఎన్నో యిబ్బందులు పడడం, ఎన్నో రకాల దోపిడీలకు గురి కావడం చూశాము. ఆక్రమంలో వచ్చిన ఉద్యమాలు, ఆ తరువాత వచ్చిన ఉద్యమాలు దరిమిలా రాష్ట్రం ఏకంగా వుండాలని పెద్దలు నిర్ణయించారు. ఆనాడు సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. పెద్దమనుషుల ఒప్పందాలు చేసుకున్నారు. ఆ ఒప్పందంలో ఎన్నో విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. ఒప్పందాల తరువాత అనేక రకాలైన పరిణామాలు సంభవించాయి. 1969లో ఒక ఉద్యమం వచ్చింది. కారణం ఆ ప్రాంతానికి ఎంప్లాయ్‌మెంటేషన్‌లో అన్యాయం జరిగిందని, ఆ ప్రాంత అభివృద్ధిలో అన్యాయం జరిగిందనేది. ఆనాడు విద్యార్థులు, ఉద్యోగులు చేపట్టిన ఉద్యమం చివరకు ఒక పెద్ద ఉద్యమంగా మారింది. ఆ సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గారు 310 నంబర్ గల జీవోను యిస్యూ చేయించి , యిదే పద్ధతిలో ఆ రోజుల్లో ఏమి జరిగిందో వెరిఫై చేయండని జీవో నంబర్ 36 తెచ్చారు. నిజంగా ఎంతమంది లోకల్స్, నాన్‌లోకల్స్ వున్నారనేది వెరిఫై చేయండని చెప్పారు. అప్పట్లో ముల్కీ వుంది. నేను చదువుకునే రోజుల్లో నాకు ముల్కీ సర్టిఫికేట్ వుంది. విద్యార్థులుగా మేము ముల్కీ సర్టిఫికేట్ తీసుకునేవారము. వాటిని విద్యాసంస్థలలో యిచ్చేవారము. ముల్కీని అతిక్రమించి ఈ ప్రాంతంలో ఉద్యోగాలు ఎవరు యిచ్చారో, అది ఎంతవరకు నిజమో జీవో 36 ద్వారా వైడ్‌గా డిస్కస్ చేయడం జరిగింది. కానీ ఆ తరువాత మరలా వచ్చిన పరిణామాలు, ముల్కీ చెల్లుతుందా, లేదా అనేది హైకోర్టులో వేశారు. హైకోర్ట్ అప్‌హెల్డ్ చేసింది.

సుప్రీంకోర్టుకు పోతే సుప్రీంకోర్టు కూడా అప్‌హెల్డ్ చేసింది. స్థానికులకు ప్రొటెక్షన్ వుండాలని చెప్పడం జరిగింది. కాన్‌స్టిట్యూషనల్‌గా వున్న వేలిడిటీ గురించి వారు చెప్పడం జరిగింది. ఆ తరువాత మరలా ఉద్యమం వచ్చింది. ఆతరవాత మరలా అక్కడి నుండి ఉద్యమాలు, యిక్కడి నుండి ఉద్యమాలు వచ్చాయి. మధ్యలో ఆనాడున్న పెద్దలు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, ఆమెకున్న పర్సనాలిటీ, ఆమెకున్న రాజకీయ పలుకుబడితో అందరినీ కూర్చుండబెట్టి సమైక్య ఆంధ్రప్రదేశ్‌గా వుండాలని చెప్పడం జరిగింది. అన్యాయం జరిగిన దానికి ఆలోచన చేద్దామనే ధోరణితో మాట్లాడి సిక్స్ పాయిం ట్ ఫార్ములాను ఆమె తీసుకువచ్చారు. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం మినిమం రిక్వయిర్‌మెంట్స్, కామనాలిటీస్ ఐడెంటిఫై చేశారు. సిక్స్ పాయింట్ ఫార్ములాకు అనుగుణంగా ఫార్ములా వుంటే సరిపోదు. కాన్‌స్టిట్యూషనల్ వేలిడిటీ కూడా తీసుకురావాలని అనుకొని దాన్ని రాజ్యాంగబద్ధంగా అమలుచేయడానికి 32వ రాజ్యాంగ సవరణ చేశారు. ఆవిధంగా సర్వీస్ మ్యాటర్స్‌లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ యిచ్చారు. నేను అందులోకి పోవడంలేదు. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ఈ ప్రాంతంలో న్యాయం జరిగే విధంగా వెరిఫై అయిందా లేదా అనేది చూసినప్పుడు, 30 సంవత్సరాల తరువాత దాన్ని గురించి డిస్కస్ చేయడం సమంజసంగా వుండదు. ఆనాడున్న మహానుభావులు ఏ విధంగా ఆలోచన చేశారు? ఎట్లా ప్రొటెక్ట్ చేద్దామనుకున్నారు? వారి వారి యింటరెస్ట్‌లు ఏమిటి? ఏది ఏమయినప్పటికీ ఒక ఫార్ములా క్రిందికి తెచ్చారు. 1969 తరువాత వచ్చిన ఉద్యమం పోయింది. ఆ తరువాత వచ్చిన ఉద్యమం పోయింది. ఆ తరువాత పరిణామ క్రమంలో ఈ ఫార్ములా మూలంగా కొంత న్యాయం జరుగుతుందని ఆ రోజు ఆవిధంగా తెచ్చారు. మరలా అదే విధంగా కంటిన్యూ అవుతోంది . 1985లో యన్‌జీవోస్ తెలంగాణా ప్రాంతంలో సిక్స్ పాయింట్ ఫార్ములా అమలు చేయాలన్నారు, అదీ మూలపడింది. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రావడం, కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ రావడం జరిగింది. ఇక్కడ అందరం ఆలోచన చేయవలసిన విషయం కాన్‌స్టిట్యూషన్ ఎమెండ్ కాబడిందనే అంశం . రాజ్యాంగం అనేది మనం నిర్మించుకున్న అతిపెద్ద వ్యవస్థ. ఆ వ్యవస్థలో దాన్ని పొందుపరచారు. అది సాధారణమైన గవర్నమెంట్ జీవో కాదు. రాజ్యాంగబద్ధంగా ఆనాడు హక్కు యివ్వడం జరిగింది. ఆ విధంగా వచ్చిన హక్కు తమకు చెందకుండా అన్యాయం జరుగుతోందని ఆనాడు మరొకవిధరగా గొడవ చేయడంతో , ఆనాడు పెద్దలు యన్.టి. రామారావు గారి నాయకత్వంలో ప్రభుత్వం ముగ్గురు ఆఫీసర్లను కమిటీగా వేసి , ఇందులోని నిజానిజాలను నిర్ధారణ చేయండని చెప్పడం జరిగింది. వారు నిర్ణయం చేయడం జరిగింది. తదనుగుణంగా 610 జీవో యిచ్చారు.

మ.1.00

అధ్యక్షా, టోటల్‌గా ఒకసారి 610 జి ఒ చూస్తే..... ఇది చాలా క్లియర్ కట్ జి ఒ . ఎక్కడ కూడా absolutely no ambiguity. ఏ ఒక్క సెంటెన్స్ కూడా డౌట్ లేకుండా ఆనాడు జి ఒ ఇష్యూ చేశారు. ఆ జి ఒ లో ఇది ఈ విధంగా వుంటే బాగుంటుంది, ఆ విధంగా అమలు చేస్తే బాగుంటుంది అని అన్ని వివరాలతో ఆ జి ఒలో పొందుపరచడం జరిగింది. కాని ఆ జి ఒ తీసిన తరువాత కూడా మళ్లీ అవే పరిస్థితులు కంటిన్యూ అయ్యాయి. దానిని ఖచ్చితంగా మూడు నెలలన్నా అమలు చేయాలనుకున్నారు. కాని రెండు మూడు డిపార్ట్‌మెంట్లలో మాత్రమే అది అమలు జరిగింది. ఆ తరువాత ఆ జి ఒ అక్కడే పడిపోయింది. ఆ తరువాత ఆ జి ఒ సంగతి చాల మంది మరచిపోయారు. ఆ తరువాత మళ్లీ ఫ్రెష్‌గా 2000 సంవత్సరం ప్రాంతాలలో ఆ ప్రస్తావన రావడం, దానిని అమలు చేయాలని చెప్పి ఆనాటి మా ప్రభుత్వం కూడా ఒప్పుకోవడం జరిగింది. గతంలో కాన్స్టిట్యూషనల్ అబ్లిగేషన్ మేరకు ఆనాడు చేసుకున్న ఒప్పందం ప్రకారం సరిగా అమలు జరగడం లేదనేకదా మనం ఆనాడు జిఒ ఇచ్చాము. అందువల్లఆ జి ఒను మేముఖచ్చితంగా అమలు చేస్తామని ఓపెన్‌గా ఒప్పుకున్నాము. ఆ విధంగా మళ్లీ 610 జి ఒ ను టోటల్‌గా అమలు జరపడానికి ప్రయత్నాలు జరిగాయి. దానిలో అంతర్భాగమే గిర్‌గ్లాని కమిషన్ రావడం.... హౌస్ కమిటీ వేయడం..... ఆ హౌస్ కమిటీ కూడా ఏ హౌస్ కమిటీ కూడా అంత ఫాస్ట్‌గా జరగలేదు. ఆ విధంగా 19 నెలల్లో 27 సిటింగ్స్ జరిపి హౌస్ కమిటీ కూడా కంప్లీట్‌గా అన్ని డిపార్ట్‌మెంట్లను పిలవడం..... బహుశా నాకు తెలిసినంత వరకు చీఫ్ సెక్రటరీ కూడా ఒక హౌస్ కమిటీకి అటెండ్ అయ్యారంటే బహుశా that is the only House Committee...... అనుకుంటాను. ఆ విధంగా C.S. was also called for the House Committee. ఆ విధంగా చాలా సీరియస్‌గా ఆ నాటి హౌస్ కమిటి ఎక్సర్‌సైజెస్

అన్నీ కొంతవరకు చేసింది. చేసిన తరువాత ఆ విధమైన రిపోర్ట్స్ అన్నీ కూడా వచ్చాయి. అయితే ఈ రిపోర్ట్‌మీద, దాని టెక్నికాలిటీస్ మీద గౌరవ సభ్యులు వెంకట రెడ్డి గారు మాట్లాడారు. సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడారు. నా దగ్గర కూడా టోటల్ టెక్నికాలిటీస్ వున్నాయి. బికాజ్..... నాకు తెలుసు అధ్యక్షా, అందులో ఏమేమి జరిగిందన్న విషయాలు చాలా వరకు తెలుసు. కాని నేను ఆ టెక్నికాలిటీస్‌కు వెళ్లడం లేదు. అందులోని విషయాలు ఇప్పడే వారు చదివారు. లోకల్స్‌కి, నాన్ లోకల్స్‌కి ప్రాబ్లమ్స్ వున్నాయని అన్నారు. I do not want to go into the merits and de-merits. ఆ ఆర్గ్యుమెంట్‌లోకి నేను వెళ్లదలచుకోలేదు. ఇక్కడ మనందరం ఒక ఆలోచన చేయాలి. 40 శాతం వరకు వున్న ప్రజానీకంలో ఏదైతే మాకు ఉద్యోగావకాశాలు దొరకడం లేదని అన్‌రెస్ట్ వుందో దానిని మనం అర్థం చేసుకోవాలి. ఈ అన్‌రెస్ట్‌లో జెన్యునిటి ఎంతవరకు వుందనే యాంగిల్‌లో ఆలోచన చేయాలనేదే తప్ప దీనిలో టెక్నికాలిటీస్‌లోకి వెళ్లి మనం ఇంకొక కమిటీ వేసో.... ఇంకొకటి చేసో..... నాలుగు రోజులు పోస్ట్‌పోన్ చేస్తే సరిపోతుందని అనుకోవడం ధర్మంగా వుండదు. కాని దీనిపైన మనకు కావలసిందల్లా చిత్తశుద్ధి. Let us not go into the technicolities. మనం న్యాయబద్ధంగా, ధర్మ బద్దంగా ఈ ప్రాంతంలో వున్న40 శాతం ప్రజానీకానికి న్యాయం చేయాలి. ఆరోజు కూడా మా కేబినెట్‌లో డిస్కషన్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారికి చాలా స్పష్టంగా చెప్పాను. మేమందరం కూడా యునానిమస్‌గా అనుకున్నాము. మనకు ఇక్కడి వారికి అన్యాయం చేయాలని ఏ కోశానా లేదు. నేను క్లియర్ కట్‌గా చెబుతున్నాను. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అనకుండా ఒక్క వుద్యోగం విషయంలో కూడా ఇతర ప్రాంతాల వారు ఇక్కడికి రాకూడదనో, ఇక్కడ పని చేస్తున్న ఇతర ప్రాంతాల వారు అక్కడికే పోవాలనో, ఆ ప్రాంతాల వారు ఇక్కడికి రాకూడదనో కోరుకోవడం లేదు. 1956 తరువాత ఇప్పటి వరకు 50 సంవత్సరాలలో తెలంగాణా కోసం మాట్లాడిన వ్యక్తులు, తెలంగాణ కు అన్యాయం జరిగిందని చెప్పిన వ్యక్తులు ఎవరు కూడా అయ్యా మీరు ఇక్కడి నుండి వెళ్లిపోండి, లేకపోతే ఇంకొక ప్రాంతానికి వెళ్లిపోండి. ఈ ప్రాంతం మాది.ఇక్కడ ఇంకొకరికి హక్కు లేదు. అని పోట్లాడిన పాపాన ఎవరూ పోలేదు.

మాకు రక్షణ కావాలి. మా బ్రతుకుతెరువు మాకు కావాలనే ధోరణిలో వచ్చిందే తప్ప మాకు వచ్చే అవకాశాలు మా 40 శాతం చాలు. మాకు 41 శాతం కావాలని కాని, లేక 45 శాతం కావాలని కాని లేక 50 శాతం కావాలని ఎన్నడూ చెప్పలేదు. కాబట్టి మా ప్రజానీకం వున్న 40 శాతం మేరకు రావలసిన ఉదోగావకాశాలు పూర్తిగా మా వారికే సరిపోతాయి. కాబట్టి ఏ రకంగా చేస్తారు? ఏ జి ఒ లు తీస్తారు? కాన్స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ చేస్తారా లేక ఈ శాసన సభ ఇంకా ఏదైనా ఆలోచన చేస్తుందా? ఇదంతా గ్రామాలలో వున్న సామాన్య ప్రజలకు అర్థం కానిభాష, కాబట్టి you do it yourself, but natural justice అనేది వుండాలి. కాని సహజసిద్ధమైన న్యాయంజరగాలనేదే ఇక్కడి ప్రాంత ప్రజల ఆందోళన. దానిని అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను. కాని అటువంటి చర్యల గురించి మనం above political lines లో ఆలోచన చేస్తే సమస్యకు పరిష్కారం దొరకుతుంది. టెక్నికాలిటీస్ కు వెళితే మాత్రం సమస్యకు పరిష్కారం జరగదు. ఇది వన్ పర్సెంటేజ్‌కు సంబంధించిన సమస్య. ఎన్నో ఉద్యోగాలిస్తున్నారు. అధ్యక్షా, not even one or two per cent ఉద్యోగాలు రావడం లేదు. కాని వన్ పర్సెంట్ ఉద్యోగాలకు సంబంధించిన సమస్య. చాలా మటుకు దీనికి అనేక విధాలైన ఇతర సమస్యలను దీనికి జోడించి మాట్లాడడం వల్ల ఈ చర్చ ఇంకొక పద్ధతిలో పోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. కాని, ఈ రియాలిటీస్ గుర్తుపెట్టుకోవాలి.

అధ్యక్షా, నేను 1988లో జెడ్.పి ఛైర్మన్‌గా చేసాను. అప్పుడు డి.ఎస్.సికి కూడా ఛైర్మన్‌గా జెడ్.పి ఛైర్మనే ఉండేవారు. ఆ సమయంలో డి.ఎస్.సిలో ఒక ఉద్యోగం ఖాళీ అవుతుందనగానే నలుగురు అవుట్‌సైడర్స్ లైన్‌లో ఉండేవారు. అదే విధంగా ఒకరు రిటైర్డ్ కాబోతున్నారనగానే అక్కడికి రావడానికి అవుట్‌సైడర్స్ రెడీగా కూర్చునే వారు. There was absolutely no recruitment in R.R. District. ఆ విధంగా అటువంటి పరిస్థితులలో ఆ రోజున పెద్దలు ఎన్.టి. రామారావు గారు దగ్గరకు వెళ్లి ఈ విధమైన సమస్య ఉందని చెప్పి ఈ జిల్లా వారికి ఉద్యోగాలు రావడం లేదని ఇక్కడికి అవుట్‌సైడర్స్ వచ్చి కూర్చుంటున్నారని, ఇటువంటి పరిస్థితులలో ఈ జిల్లా వారి పరిస్థితి ఏమిటని అడిగాను. వీరికేమో ఎస్.పి.ఎఫ్ పెట్టి కూర్చున్నారు కాబట్టి ఆర్.ఆర్

జిల్లా వాళ్లు ఇంకొక జిల్లాకి పోవడానికి వీలు లేదు. ఒకవేళ అక్కడికి పోయినా అక్కడ వీళ్లు నాన్‌లోకల్ అవుతారు. కాబట్టి దీనిపై మనం ఏమి చెయ్యాలని వారిని కోరితే ఎన్.టి. ఆర్ గారు క్లియర్ కట్‌గా no outsiders should come అని ఆర్డర్ ఇప్పించారు. ఖచ్చితంగా లోకల్ పీపుల్‌తోనే జరగాలి అక్కడే ఉద్యోగం ఇవ్వాలని ఈ విధమైన ఆర్డర్స్ ఇప్పించారు. ఆ విధంగా ప్రొటెక్ట్ చేసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. కాని ఆ తరువాత ఇంప్లిమెంటేషన్ మిషనరీలో చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ సమస్యలన్నీ వస్తున్నాయని గుర్తుపెట్టుకోవాలి. I am not blaming any political party or any political personality. న్యాయంగా రాజకీయ నాయకులకున్న తపన ఈనాడు అధికార యంత్రాంగంలో కానరావడం లేదు. 1956 తరువాత వచ్చిన ఏ రిపోర్ట్ తీసుకున్నప్పటికీ ఆ ఉత్తర్వులు వయోలేషన్ జరిగినట్లు చాలా వరకు మనకు కనబడుతున్నాయి. కాని ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కాన్స్‌టిట్యూషన్ అమెండ్‌మెంట్ చేసిన తరువాత దానిని వయెలేట్ చేసిన వ్యక్తుల మీద మనం యాక్షన్ ఎందుకు తీసుకోలేకపోయామన్న దాని పై నాకు కొంత బాధ ఉన్నది. కాని, దానిపైన మనం మాట్లాడకుండా ఇక్కడ మీరు తప్పు చేసారు, మీ ప్రభుత్వం తప్పు చేసింది అని మాట్లాడడం మంచిది కాదు. ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇచ్చిన తరువాత దానిని అమలుపరచవలసింది ఇంప్లిమెంటేషన్ మిషినరీ. It is the duty of the Officer on the day. ఏదైనా ఒక ఉత్తర్వును సమర్థవంతంగా అమలుపరచవలసిన అంశం అధికార యంత్రాంగం పై ఉంటుంది. కాని, ఈ విషయంలో స్వార్థం కోసం వారి యొక్క స్వంత నిర్ణయాలు తీసుకొని ఇంప్లిమెంటేషన్ మిషనరీ సక్రమంగా అమలు చెయ్యని కారణంగా ఇలాంటి సమస్యలు వస్తున్నాయి.

ఇలాంటి వాటిని మనం సీరియస్‌గా తీసుకొని ఖచ్చితమైన, కఠినమైన చర్యలు తీసుకోకపోతే ఈ సమస్యలు కంటిన్యూ అవుతూనే ఉంటాయి. ఉత్తర్వులు సరిగ్గా అమలు చెయ్యని అధికారులను కనీసం ఒకరిద్దరిపైన అయినా చర్య తీసుకోవలసిన అవసరముంది. ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు జరుపని అలాంటి అధికారులు ఒకరిద్దరిని డిస్‌మిస్ them from the service. అప్పుడు ఆటోమ్యాటికగా వారు అన్ని కూడా సక్రమంగా చూసుకుంటారని తెలియజేసుకుంటున్నాను. లేకపోతే మనం ఇక్కడ కూర్చొని నువ్వు తప్పు చేశావు లేకపోతే వారు తప్పు చేశారు అని మనలో మనం తిటుక్కోవడం తప్ప జరిగే ప్రయోజనం ఏమి ఉండదు. afterall రాజకీయ నాయకులైన మనకు ఒక తపన వుంటుంది. మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఉంటుంది. అంతేకాని ఏ రాజకీయ నాయకుడు ఒక విలెన్‌గా నిలిచిపోవాలని అనుకోరు. కాకపోతే ఇంప్లిమెంట్‌షన్ విషయానికొస్తే ఒక మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని జి.ఒలు ఇచ్చిన తరువాత అవి ప్రతిరోజూ ఎంతవరకూ ఇంప్లిమెంట్ అవుతున్నాయని చూడడానికి అవకాశాలుండవు. ఆ విధమైన సిస్టం మన దగ్గర లేదు. కనుక ఎవరైతే అమలు చేసే యంత్రాంగం వుందో ఆ వ్యక్తులపైన బాధ్యత పెట్టవలసిన అవసరముంది. ఆ విధంగా పెడితే తప్ప సమస్యలు ఇదేవిధంగా వస్తూ వుంటాయి. ఈరోజున 80:20 అంటున్నారు. 1988లో మేము డి.ఎస్.సిలో కూర్చునప్పుడు లోకల్ ఒకటే ఉండేది. There is no non local. It is open Compition. Even reservationsలో కూడా అదే పద్ధతిని ఫాలో అవుతున్న విషయాన్ని గమనించి మేము ఈ విషయాన్ని మా ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు దానిని సరిచెయ్యడం జరిగింది.
మ 1.10

అధ్యక్షా, చాలా విచిత్రమైన పరిస్థితులు ఏర్పడ్డాయి . వందల డిపార్టుమెంట్లు ఉన్నాయి, ఎవరేమి చేస్తున్నారో సరిగా మనకు తెలియడం లేదు. ఈవిధంగా అన్యాం జరిగిందని ఎవరైనా ఏ రాజకీయ నాయకత్వం అయినా ముందుకు తీసుకొస్తే తప్ప దాని గురించి లోతుగా పోలేకపోతున్నాము. ఒకసారి ఒక డిపార్టుమెంటు వాళ్లు నాతో ఏమని ఆర్గ్యూ చేశారంటే – మేము బిసి లకు 25 శాతం రిజర్వేషన్ ఇస్తున్నాం, బిసి, ఎస్సి, ఎస్‌టి అందరికీ కలిపి మొత్తం 47 శాతం అని, బిసి లకు 25 శాతమే, అంటే you are reserving 43% to the O.Cs and 47% to the Weaker Sections. That kind of thing has taken place in the State, still it is taking place in the State, I can challenge it. చాలా డిపార్టుమెంట్లలో ఇలాంటి interpretations ఇచ్చి న రిజర్వేషన్ వరకే మీకని చెప్పారు. The same thing happened in this issue also. ఇప్పుడు

ఏదో పద్ధతులలో 20 శాతం రిజర్వ్ చేయడమన్నది కాదు. It is open quota. మనకు ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వుంది, 610 జీఓ చాలా క్లియర్‌కట్‌గా వుంది. ఆ జీఓ లో నాన్ లోకల్స్ ఎక్సీడ్ కాకూడదని చెప్పడం జరిగింది. సపోజ్ లోకల్స్ లేకుంటే రిక్రూట్‌మెంట్ ఆపండి, టెక్నికాలిటీస్ లో గాని, మరొక కారణంగానో ఇబ్బందులుంటే ఆలోచన చేయమని చెప్పడం జరిగింది. అధ్యక్షా, మా జిల్లాలో పిఎడ్స్ దొరకరు. మా పరిస్థితి దారుణంగా వుంది, నేను 1988 లో జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు ఎంటైర్ జిల్లాలో 60 హైస్కూల్స్ మాత్రమే వుండేవి. ఎంతోమంది మహానుభావులు, చరిత్ర పురుషులు మాదగ్గరి నుంచే రాజకీయాలలో వున్నారు గాని ఏమీ పట్టించుకోని పరిస్థితి. ఒక మండలానికి ఒకే హైస్కూలు ఉన్న పరిస్థితి వుండేది. ఎటువంటి వసతులు లేక ఘోరమైన విద్యా ప్రమాణాలున్న పరిస్థితి . మా పరిస్థితి ఎలా వుండేదంటే మాకు చదువు నేర్పేవాళ్లే లేకుండా పోయారు. నిజానికి నేను చెబుతున్నాను, with true heart I am telling, కోస్టల్ ఏరియా నుంచి వచ్చిన మహానుభావులే మాకు చదువు నేర్పారు. నాకు తెలిసిన ఒక ఉపాధ్యాయుడు వున్నారు, ఆయనకు పాదాభివందనం చేయాలి . రెండు పూటల తిండి లేని ఉపాధ్యాయులు ఎక్కడి నుంచో కాకినాడ, గుంటూరు నుంచి ఇక్కడికి వచ్చి మాకు చదువులు నేర్పారు. ఇక్కడ వుండే మహానుభావులు మాకు చదవు నేర్పలేదు. ఆరోజు రాజకీయ నాయకత్వంలో వున్న పెద్దలు వీళ్లకు చదువు చెప్పాలని ఏనాడైనా మానవత్వంతో ఆలోచన చేశారా? అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈరోజు చాలా మంది చాలా విషయాలు మాట్లాడుతున్నారు. మనం కోస్టల్ ఏరియాకు వెళితే ఊరికి గాని, కొన్ని ఊర్లకు గాని కలిపి స్కూల్స్ వుండడం మనకు అక్కడక్కడ కనబడుతాయి. మెమోరియల్స్ కనబడుతుంటాయి, వాళ్ల పెద్దల పేర్లతో స్కూల్స్ పెట్టి అక్కడి ప్రజలకు చదువు నేర్పాలనే తపన అక్కడి రాజకీయ నాయకత్వానికి వుంది. ఇక్కడి రాజకీయ నాయకత్వానికి ఏమి రోగం అధ్యక్షా? చదువు నేర్పించాలని ఎవరైనా ఇక్కడి వాళ్లు ఆనాడు ఆలోచించారా? ఈప్రాంత ప్రజలు విద్యావంతులు కావాలని, ఈ ప్రాంతం సస్యశ్యామలంగా వుండాలని ఆలోచించారా? దీనికంతటికీ కీలకమైన, ప్రధానమైన కారణం ఏమంటే, తెలంగాణా రాజకీయ నాయకత్వానికి చిత్తశుద్ధి లోపించడం . భావ దారిద్రంలో వున్నారు. చాలా మంది మాట్లాడారు, అవతలి వాళ్లు అన్యాయం చేశారని . మరి నువ్వేమి చేశావు? ఇప్పుడున్న రాజకీయ నాయకత్వం ఏమి చేసిందో అడగదలుచుకున్నాను. వెనకబాటు తనానికి చాలా కారణాలున్నాయి. ఆ కారణాలను విశ్లేషణ చేయండి, విశ్లేషణ చేసి పరిష్కార మార్గాలు కనుక్కోండి. వాళ్లు చేశారు, వీళ్లు చేశారని చెప్పడం న్యాయం కాదు. I am not going on that debate.

శ్రీ తమ్మినేని వీరభద్రం : (మైకు లేకుండా) తెలంగాణా ప్రజలకు చదువు నేర్పడానికి నాటి తెలంగాణా రాజకీయ నాయకత్వానికి చిత్తశుద్ధి లేదని, , వారికి విద్యాబుద్ధులు గరపడానికి తెలంగాణా రాజకీయ నాయకత్వానికి స్పృహ లేదని దేవేందర్‌గౌడు గారు కామెంట్ చేశారు, వారు పొరబడుతున్నట్లుంది. దయచేసి సరిజేసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కమ్యూనిస్ట్ పార్టీలు అన్ని విధాల కృషి చేశాయనే విషయాన్ని వారు మరచిపోతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్, నేను తమ్మినేని వీరభద్రంగారికి, ఇక్కడ వున్న నాయకులందరికీ చెబుతున్నాను. నేను మనస్ఫూర్తిగా వాళ్లను(కమ్యూనిస్ట్‌లు) అభినందిస్తున్నాను. ఆనాడు ప్రజల తరపున కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలే ఈమాత్రం తెలంగాణాలో రాజకీయ చైతన్యం రావడానికి కారణం . ఈనాడు గొంతెత్తి పేద ప్రజల తరపున ఇంత మాత్రం మాట్లాడుతున్నారంటే that is because of your people only. నేను కూడా అంగీకరిస్తున్నాను. ఈనాడు కూడా చెబుతున్నాను. ఆ పేద ప్రజల తరపున వాళ్లు నిలబడ్డారు. ఆనాడున్న ఫ్యూడల్ వ్యవస్థ పై మీరు ప్రజల తరపున పోరాటాలు చేశారు . మీకు మాకు రాజకీయపరమైన సైద్ధాంతిక విభేదాలు ఉండవచ్చు, రాజకీయ సిద్ధాంతాల పట్ల ఏకాభిప్రాయం లేకపోవచ్చు . ఆనాడున్న పెత్తందారీ వ్యవస్థ మీద పోరాటాలు చేసిన మహానుభావులు , కమ్యూనిస్ట్ ఉద్యమాల నుంచి పుట్టుకొచ్చిన మహానుభావులు ఎంతోమంది వున్నారు. వాళ్లు ఆనాడు ప్రజల తరపున పని చేశారు, ఈనాడు కూడా చేస్తున్నారు, దాన్ని నేను డిస్ప్యూట్ చేయదలుచుకోలేదు. నేను అందరినీ జనరలైజ్ చేసి అనలేదు. అధికారంలో వున్న కొంతమంది వ్యక్తులు, అధికారం కోసం తపించిపోయి , స్వార్థ రాజకీయాలకు వెంపర్లాడి,అధికారంలోకి వచ్చిన వ్యక్తులు ఆనాడు సరైన విధంగా వ్యవహరించి వుంటే ఈనాడు ఈ పరిస్థితి వుండేది కాదు. 1969 లో 369 మంది ప్రజలు చనిపోయిన తర్వాతైనా సరైన ప్రొటెక్షన్ ఉండాలి కదా?

1969లో అనేక మంది అమాయకులు బలైపోయారు, we were in the schools, ఎప్పుడు ఇంటికి పోయేవాళ్లమే తెలిసేది కాదు. అంత అలజడి వచ్చింది, అంత గొప్ప ఉద్యమం వచ్చిన తర్వాత కూడా , అంత అన్యాయం జరిగిన తర్వాత కూడా మీరు పోయి అధికార పార్టీతో చేతులు కలిపి పదవులు పంచుకున్నారు. కనీసం జరుగుతున్నటువంటి అన్యాయంపై , అదేవిధంగా తెలంగాణా హక్కుల పూర్తి ప్రొటెక్షన్ గురించి ఆలోచన చేయాలి కదా? మళ్లీ ఈనాడు ఎందుకు ఈ చర్చ జరుగుతోంది? ఆనాడున్న వ్యక్తులు సరైన ప్రొటెక్షన్ ఇచ్చి వున్నట్లయితే ఈనాడు ఈ సమస్య వుండేది కాదు. ఆ కాంటెక్స్ట్‌లో చెబుతున్నానే తప్ప మరొకటి కాదు. 610 జీ.ఓ. పై హౌస్ కమిటీ రిపోర్టు వుంది, గిర్‌గ్లానీగారు రిపోర్టు కూడా ఇచ్చారు, గవర్నమెంటు నుంచి వేసిన ఆఫీసర్స్ కమిటీలు వున్నాయి, అలాగే ప్రెసిడెన్షియల్ ఆర్డ ర్స్ వున్నాయి . ఇవన్నీ వున్నాయి కాబట్టి ఫర్‌దర్‌గా మనం దీన్ని ఇంకా కాంప్లికేట్ చేయకుండా ఖచ్చితంగా అమలు చేయాలి. నేను రిపోర్టులో కూడా చూశాను, మేము ఆఫీసర్స్‌తో కమిటీ వేస్తున్నామని చెబుతున్నారు. వారు కూర్చుని డిపార్టుమెంట్ల వారీగా డీటెయిల్డ్‌గా రెవ్యూ చేసి రికమెండేషన్స్‌తో ప్రభుత్వం దగ్గరకు రావాలని , వాటిని పరిశీలించడానికి ఒక కేబినెట్ సబ్‌కమిటీ వేస్తామని స్పష్టంగా చెప్పారు. ఆఫీసర్స్‌తో కమిటి వేస్తామని గిర్‌గ్లానీ కమిటీ రిపోర్టు లో వ్రాశారు. మా అనుభవం ఏమంటే గతంలో పర్సనల్‌గా మేము కూడా అనేక సార్లు మాట్లాడాము, గౌరవ ముఖ్యమంత్రి(చంద్రబాబు నాయుడు)గారి దృష్టికి తీసుకెళ్లాం . ఆఫీసర్స్‌నుండి రెస్పాన్స్ సరిగా వుండదు, ఇన్ఫర్మేషన్ సరిగా వుండదు, అసలు అది ఒక సీరియస్ సమస్య క్రింద ట్రీట్ చేయరు, ఖచ్చితంగా ఈ విషయాలన్నింటినీ పరిశీలించాలనే ఆలోచన అధికారుల్లో వుండదు . Unless until there is a political drive ఉంటే తప్ప వాళ్లు ముందుకెళ్లరు. ఒక స్టేజీలో స్వయానా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుగారు ఆరోజు ఒక ప్రొఫార్మా తయారుచేసి గీసి చూపించారు. ఇన్ఫర్మేషన్ దొరకడానికి ఇబ్బంది అయ్యేది. We used to issue memos, warnings, ఆవిధంగా చేస్తే తప్ప ఆఫీసర్స్ నుంచి ఇన్ఫర్మేషన్ వచ్చేది కాదు. కాబట్టి ఈరోజు మళ్లీ ఆఫీసర్స్‌తో కమిటీ వేస్తామంటే, దాన్ని వాళ్లు ఐదారు సంవత్సరాలకు గాని తేల్చరు. కనుక there must be political will. ఇంతకు ముందున్న హౌస్ కమిటిలా కాకపోయినా ఈ విషయానికి సంబంధించి పొలిటికల్ పార్టీలన్నింటినీ ఇన్వాల్వ్ చేయండి. ఒక్కొక్క ప్రాంతానికి ఒకరినో, ముగ్గురినో తీసుకోండి, ఒకరినే పెట్టమని చెప్పడం లేదు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన వారిని ఇద్దరిని ముగ్గురిని పెట్టండి. ఆవిధంగా పెట్టి డే టు డే బేసిస్ మీద ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాము పెట్టుకుని ఆ టైము లోపల దీన్ని కంప్లీట్ చేయాలి. జరిగిన అన్యాయాన్ని సరిజేసే పద్ధతిలో ముందుకు పోవాలి. దీనికి ఒక ఇంప్లిమెంటేషన్ కమిటి వేసి దాన్ని కంప్లీట్ చేయాలని కోరుతున్నాను. ఆ దిశలో ముందుకు పోవాలి.

ఇంతకు ముందు కొంతమంది మాట్లాడారు, తెలంగాణాకు అన్యాయం జరిగిందని, వైస్‌ఛాన్స్‌లర్ పోస్టు ఇవ్వలేదని, అడ్వకేట్ జనరల్ పోస్టును ఇవ్వలేదని మాట్లాడారు. వెనుకటికి ఈవిధంగా జరిగేది. ఇది జరిగిన తర్వాత అదే ముఖ్యమంత్రిగారు – తెలంగాణా నుంచి ఎవరైనా వుంటే చూడవయ్యా, వేసేద్దామంటారు. అడ్వకేట్ జనరల్ పోస్టు ఇచ్చినంత మాత్రాన, లేకపోతే వైస్ ఛాన్స్‌లర్ పోస్టు ఇచ్చినంత మాత్రాన ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం కావు. ఆ పోస్టులన్నీ ఆటోమేటిక్ రావలసిందే, వస్తాయి, ఎందుకంటే పొలిటికల్ లీడర్‌షిప్ తీసుకోవలసిన నిర్ణయాలవన్నీ. కాని సామాన్య ప్రజల విషయం ఏమి చేస్తున్నారు? వారందరూ ఎదురుచూస్తున్నారు, యువకులందరూ కూడా ఎదురు చూస్తున్నారు, దీనికి ఒక పరిష్కారం దొరికితే మా ఊర్లో, మాలో ఎవరికో ఒకరికి ఉద్యోగం దొరుకుతుంది అని ఎదురుచూస్తున్నారు. కాబట్టి బేసికల్‌గా ఈ విషయంపై కొంత లోతుగా పరిశీలన చేసి, టైమ్‌బౌండ్ ప్రోగ్రాము పెట్టుకుని, ఆ టైము లోపల కంప్లీట్ చేసుకునే విధంగా , పైనుంచి పొలిటికల్‌గా మానీటర్ చేయడానికి కమిటీని కానిస్టిట్యూట్ చేసి దీని ఇంప్లిమెంటేషన్ ఇమీటడియేట్‌గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు ః సార్, పెద్దలు దేవేందర్ గౌడ్‌గారంటే నాకు చాలా గౌరవం . ఈరోజు రాజకీయల్లోకి వెళ్లకుండా చాలా బాగా చెప్పారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని చాలా స్పష్టంగా సవివరంగా చెప్పారు. తొమ్మిదేళ్ల వారి కాలంలో కూడా తెలంగాణాకు అన్యాయం జరిగిందని, నేను కూడా న్యాయం చేయలేకపోయాననే విషయాన్ని వారు

కూడా అంగీకరించారు. ఇంత జరిగిన తర్వాత ఇంకా ఈ సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉండాలా? మీ పార్టీని, మీ పార్టీ అధ్యక్షుణ్ణి తెలంగాణా రాష్ట్రం కోసం ఎందుకు ఒప్పించలేకపోతున్నారు? తొమ్మిదేళ్లు అధికారంలో వున్నా మేము కూడా న్యాయం చేయలేకపోయామని ఒప్పుకున్నారు. నేను జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు 42 శాతం నాన్ లోకల్స్ తెలంగాణాలో వున్నారు, ఇప్పటికీకూడా ఇంకా అన్యాయం జరుగుతోంది, బలవంతులకు బలహీనులకు జరుగుతున్నటువంటి పోటీ అనే చక్కటి మాట కూడా చెప్పారు.

మ.1.20

ఇంత జరిగిన తరువాత ఇంకా ఎందుకు ఈ సమాఖ్య ఆంధ్రప్రదేశ్‌లో ఉండాలి? మీ అధ్యక్షుల వారిని ఒప్పించి తెలంగాణా కోసం ఎందుకు ముందుకు రాకూడదు? మీ పార్టీ తెలంగాణాకు ఎందుకు తీర్మానం చేయకూడదు? తెలంగాణాకు అన్యాయం జరిగిందంటు, అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడకుండా, ఈ రోజు అపోజిషన్‌లోకి రాగానే మాట్లాడితే ఎంతవరకు కరెక్ట్?

శ్రీ టి.దేవేందర్ గౌడ్: హి-ఈజ్ ఎ మినిస్టర్. గవర్నమెంట్ ఈజ్ ఆస్కింగ్ అజ్. సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన మంత్రిగారు. ఈ రోజు నేను చాలా స్పష్టంగా రాజకీయ ఆలోచనలకు, పార్టీలకు, సంకుచిత దోరణులకు మనం పోకుండా అబౌ పొలిటికల్ లైన్‌కు, ఈ సమస్యకు పరిష్కారం దొరకాలని నేను మాట్లాడాను. నేనురాజకీయం చేయదలచుకుంటే 1956 నుండి ఈ రోజు వరకు ఇంకొక గంట టైమ్ ఇస్తే, ఎవరేమి చేశారు, ఏవిధంగా చేశారనేది చెబుతాను. ఇంక్లూడింగ్ ద గ్రేట్ పొలిటికల్ పార్టీ టిఆర్ఎస్ ఏ విధంగా యాక్ట్ చేస్తుంది? వీళ్ల నాయకుడు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. అసలు 610 జిఒ ఎందుకండీ? మనకు తెలంగాణానే వస్తుంది కదా. వాళ్లు అధికారంలోకి వచ్చి వన్ ఇయర్ అయింది. వారు బేసిక్‌గా ఎలా వచ్చారు? మాకు తెలంగాణాకు అన్యాయం జరుగుతుందనే ఒకే ఒక నినాదంతో వచ్చిన మహానుభావులు. ఇప్పుడు వారు ఎక్కడికి పోయారు? ఏమి చేశారు? వన్ ఇయర్ అవుతుంది. కనీసం బీహార్‌లో రు.6 వేల కోట్లు బ్యాక్‌వర్డ్ ఏరియాలలో..........

/అంతరాయం/

ఈ రోజు ఛాలెంజ్ చేసి చెబుతాను. తొమ్మిది సంవత్సరాలలో ఏమి జరిగిందనేది చెబుతాను. మా హయాంలో అభివృద్ధి, న్యాయం, ధర్మం జరిగింది. ఆరో జు మహానుభావుడు ఎన్.టి.రామారావుగారు చేశాడు. ఈ రోజు తొమ్మిది సంవత్సరాలలో చంద్రబాబుగారి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మేము చూపిస్తాము. ఏ ఏరియాలో చేశాము. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు అన్నీ ఈ ప్రాంతంలో బ్రహ్మాండంగా జరిగాయి. మాకున్న పిండి లోపల మేము ఎవరికి ఎక్కువ ఇచ్చామో నేను డిస్కస్ చేస్తాను. మీరు డిస్కషన్ పెట్టండి , నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఇదే నాయకులం కూర్చుంటాము...........

/అంతరాయం/

ఛైర్మన్: 610 జి.ఒ. పైన మాట్లాడండి. మీరు కూర్చోండి. గౌడ్‌గారు మీరు 610 జిఒ మీద వాదోపవాదాలు అనవసరమని అంటున్నాను. ప్రస్తుతం మీరు దయచేసి కూర్చోండి. He is competent enough.

/అంతరాయం/

దీనిని పెంచే ప్రయత్నం కాదు. ఇది చాలా మంచి వాతావరణంలో జరుగుతుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: ఎవరు పెంచారు?

ఛైర్మన్: నేను ఎవరిని అనడం లేదు. వారిని, మిమ్ములను ఎవరిని అనదలచుకోలేదు. సుహృద్భావ వాతావరణం కంటిన్యూ చేయండని రెక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ★★[**]

/అంతరాయం/

ఛైర్మన్: మీరు అంతా కూర్చోండి. నేను ఎవరిని పిలవాలో పిలుస్తాను. మీరంతా కూర్చోండి. అందరూ నిలబడితే ఎలా? నేను అందరినీ కోరేది ఏమిటంటే మనం 610 జిఓ పైన డిస్కస్ చేస్తున్నాము. తెలంగాణా పైన కాదు. దయచేసి దానికి పరిమితమైతే బాగుంటుంది. అందరూ సహకరించాలి. అయిపోయింది. మీరు అన్నారు, వారన్నారు. ఇంకా ఎందుకు?

/ఈ దశలో టిఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం/

ఈ తగాదా పెంచుకొని డిస్కషన్ కాకుండా చేస్తే ఎలా? గొడవ పెరగాలంటారా? 610 జిఓ పైన మాట్లాడండి.

/టిఆర్ఎస్ సభ్యులు మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని అడుగుతూ అంతరాయం కలిగించారు./

శ్రీ టి .హరీష్‌రావు: దేవేందర్ గౌడ్‌గారు చాలా గొప్ప గొప్ప మాటలు మాట్లాడుతున్నారు. నేను రాజకీయం మాట్లాడడం లేదు. ఆనాడు తెలంగాణా.............

/అంతరాయం/

ఛైర్మన్:వ్యక్తిగత విమర్శలు వద్దు. మీరు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను వినండి. వ్యక్తిగతంగా పోవడం మంచిది కాదు. మీకు అవకాశం ఇస్తాను కూర్చోండి. అల్లరితో సభ సరిపెట్టుకుందామంటే నాకు అభ్యంతరం లేదు. మీరు కూర్చోండి. మినిస్టరుగారు మీరు మాట్లాడండి. కాని వ్యక్తిగత వివరాలు మాట్లాడవద్దు.

శ్రీ కె.హరీష్‌రావు: ★★[**]

/అంతరాయం/

CHAIRMAN: Nothing will go on record. దేవేందర్ గౌడ్‌గారు, మినిస్టరు గారు మాట్లాడిన మాటలు ఏ పదాలున్నవో అవి రికార్డులలోకి ఎక్కవు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ఇది బేసిక్‌గా డిస్కషన్ దారితప్పి పోతుంది. ఈ డిస్కషన్ -- this discusion is aimed towards implementation of 610 G.O. 610 జిఓ ఇంప్లిమెంటేషన్ విషయంలో కాని ప్రెసిడెన్షియల్ ఆర్డర్ విషయంలో కాని, సిక్స్ పాయింట్ ఫార్ములా విషయంలో కాని నాకు తెలిసినంతవరకు, ఈ హౌస్‌లో ఉన్న ఏ ఒక్కరికీ బేధాభిప్రాయాలు లేవు. Every body wants that no one should be put to loss. ఆవిధంగా బాగానే జరుగుతుంది. టిఆర్ఎస్ వారు మాట్లాడారు. గాదె వెంకట రెడ్డిగారు మాట్లాడారు. Things are going on fine. హరీష్ మా క్యాబినెట్‌లో మంత్రి. ఆయన మాట్లాడుతూ -- he tried to make a small intervention. దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ గడచిన తొమ్మిది సంవత్సరాలుగా ఏవిధమైన పద్ధతులు జరిగాయి, తొమ్మిది సంవత్సరాల తరువాత ఇప్పుడైనా రియలైజ్ అయినా, మీకు మంచి ఉద్దేశ్యాలు ఉన్న విషయం కంటిన్యూ అవుతున్నాయి కదా, అటువంటి ఇర్రెగ్యులారిటీస్.

---

[**] Expunged as ordered by the Chair
[**] Expunged as ordered by the Chair

మ 1.30

ఒక్క నిమిషం. I request Janardhan. చేతులు తిప్పడం కొంచెం ఆపు. I request Janardhan -

( డా.యన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

జనార్ధన్, కొంచెము ఓపిక పట్టండి. It is a little sensitive problem. గాదె వెంకట రెడ్డి గారు చెప్పినట్లుగా అల్టిమేట్‌గా ఏమైనా స్టేట్ సపరేట్ అవుతుందా, లేదా అనేది సమస్య కాదు. ఈ రోజు మనం సమస్యను any irregularities which have been done should be identified and rectified. The problem is limited to that extent. హరీష్ గారు ఆ విధంగా ఇంట్రవెన్షన్ చేశారు. దానికి సంబంధించి దేవేందర్ గౌడ్ గారి దగ్గరి నుండి జవాబు వచ్చి వుంటే ఏ విధమైన సమస్య లేదు. ఆయన కొంచెము పరుష పదజాలముతో సిగ్గు లేకుండా అని మాట్లాడడం ఎవరికైనా బాధగా వుంటుంది. I request every one not only Harish and Devender Goud. అధ్యక్షా, హరీష్ గారు గత తొమ్మిది సంవత్సరములలో జరిగిన ఇర్రెగ్యులారిటీస్ గురించి చెప్పారు. అంతకు ముందు కాంగ్రెస్ పరిపాలనలో జరగలేదు అని అనను, లేదా అంతకు ముందు టిడిపి., పరిపాలనలో జరగలేదు అని అనలేదు. మీరు మీ పార్టీ నుండి ఎటువంటి కార్యక్రమాలు చేశారని చెప్పి వుంటే, దేవేందర్ గౌడ్ గారు పద్ధతిగా, సిగ్గు లేకుండా అనే మాట మాట్లాడడం జరిగింది. పద్ధతిగా, ఎక్కడైనా మీ పార్టీ ఫిలాసఫీ ఏమిటి? You wanted an integrated State. That is your philosophy. మాకు ఏమీ అభ్యంతరం లేదు. మీ పార్టీ ఫిలాసఫీ ఏమిటి?మరలా ఎక్స్‌ప్లెయిన్ చేసి ఇర్రెగ్యులారిటీస్ జరిగి వుంటే అవి సర్దుబాటు చేసుకుందాము. అందులో ఏ విధమైన తేడా లేదు. మాకు చెప్పి వుంటే సమస్య తీవ్రత వుండేది కాదు. I request all the Members. This is a senstive issue. దేవేందర్ గౌడ్ గారు చెప్పిన వాటిలో ఒక దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కొంతమంది వారి పర్సనల్ ఇంటరెస్ట్ కోసం తెలంగాణాకు అన్యాయం జరిగిపోతుంది లేకపోతే రాయలసీమకు అన్యాయం జరిగిపోతుంది అని అనేవారి గురించి నాకు తెలుసు. మొట్టమొదట 1978వ సంవత్సరములో వెంకటేశ్వరా యూనివర్సిటీలో I was a Syndicate Member. ఒక పర్టిక్యులర్ పెద్దమనిషి నా దగ్గరకు వచ్చి మన కులానికి అన్యాయం జరిగిపోతుంది, చాలా అన్యాయం జరిగిపోతుంది అని రకరకాలుగా నా దగ్గరకు వచ్చి చెప్పారు. అన్యాయం జరిగిపోతుందని నా దగ్గరకు వచ్చి చెబితే అదే కులానికి సంబందించి ఇంకొకరికి వచ్చిన అవకాశం అతనికి ఇద్దామంటే లేదు, లేదు ఇది నాకే కావాలి అని చెప్పారు. తనకు అవకాశం వచ్చినప్పుడు కులాన్ని వాడుకొని పెరగాలని అనుకునే వారు చాలా మంది వుంటారు లేదా ప్రాంతాలను అడ్డు పెట్టుకొని పెరగాలని అనుకునే వాళ్లు కూడా చాలామంది వుంటారు. రకరకాల ఆలోచనలు కలిగినటువంటి వారు చాలా మంది వుంటారు. ultimateగా ఇవి చాలా చిన్నవి. They are all very minor things. Every one of us have to work with the sole object of seeing that all the backward areas of the State have to be positively developed. బ్యాక్‌వర్డ్ ఏరియాలకు సంబంధించి ప్రత్యేకమైన కృషి చేయాలి. ఒక కులమో, మతమో ఇబ్బందులలో వున్నప్పుడు వాటి గురించి కూడా ప్రభుత్వాలు ప్రత్యేకంగా కృషి చేయాలి. మనమందరమూ కూడా ఆ విధమైన ఆలోచనతో వెళదాము. అల్టిమేట్‌గా స్టేట్ యునైటెడ్‌గా వుండాలి, సపరేట్‌గా వుండకూడదని చరిత్ర చెబుతుంది. యాభై సంవత్సరముల క్రితం రాయలసీమ ప్రాంతము నుండి, కోస్తా ఆంధ్ర ప్రాంతము నుండి ఇక్కడకు వచ్చిన వారు వున్నారు. వారందరూ ఆంధ్ర ప్రదేశ్‌కి హైదరాబాద్ క్యాపిటల్ అనుకొని వచ్చాము కాని రాయలసీమ ప్రాంతమునకు గాని, తెలంగాణా ప్రాంతమునకు గాని క్యాపిటల్ అనుకుంటే ఇక్కడకు వచ్చే వారం కాదు, లేకపోతే క్యాపిటల్ కర్నూలులోనే వుండేదేమో. It is not that easy. మొత్తానికి మొత్తం చరిత్ర తిరగరాయడం అంత సులభం కాదు. బాబ్రీ మసీదుకు కూడా ఇది వర్తిస్తుంది, ఇంకొక దానికి కూడా వర్తిస్తుంది. అల్టిమేట్‌గా దీనికి సంబంధించి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విధానాలు వున్నాయి. వాటిని గురించి ఈ రోజు చర్చించవలసిన పని లేదు. ఈ చర్చను దీనికే పరిమితం చేసుకుందాము. 610 జీవోలో ఎన్ని రకాలుగా, ఎక్కడెక్కడ, ఏయే చిన్న పొరపాట్లు జరిగినా కూడా వాటిని రెక్టిఫై చేసుకుందాము. మేము, టిఆర్‌యస్., పార్టీ కలసి గవర్నమెంట్‌లో వున్నాము. మేము కలసి వున్నంత మాత్రాన మా ఆలోచన విధానాలు, వారి ఆలోచనా విధానాలు నూటికి నూరు పాళ్లు ఒకటి అని మేము అనడం లేదు. వాళ్లకు తెలంగాణా విషయంలో ప్రత్యేకమైన ఆలోచన వుంది అనే విషయం అందరికీ తెలుసు. దాని పైనే వారు

అధికారంలోకి వచ్చారు. వారికి చేతనైన మేరకు తెలంగాణాను తీసుకొని రావాలని ప్రయత్నం చేస్తున్నారు. వారికి చిత్తశుద్ధి లేదు అని అనడానికి మాత్రం నేను సిద్ధముగా లేను. వారి ప్రయత్నాలు వారు చేయవచ్చు. There is absolutely nothing wrong. మా ప్రయత్నాలు మేము చేస్తున్నాము. మాకు వున్న ఆలోచనలు మాకు వున్నాయి. కాంగ్రెస్ పార్టీకి వున్న ఆలోచనలు కాంగ్రెస్ పార్టీకి వున్నాయి. తెలంగాణా పార్టీకి వున్న ఆలోచనలు వారికి వున్నాయి. ఎవరినీ కాదని అనడం లేదు. మేము కోరుకుంది ఏమిటంటే Let us all strive together. ఈ రోజు ఈ డిస్కషన్‌ను 610 జీవోకే పరిమితం చేసుకుందాము. ఉద్యోగాలలో కాని లేదా ఎక్కడైనా ఎవరికైనా ఇబ్బందులు జరిగితే, ఆ ఇబ్బందులను అధిగమించే ప్రయత్నం చేద్దాము. నాకు తెలిసి 610 జీవో ఉద్యోగాలకు సంబంధించినది. It is not concerning to the development at all. డెవలప్‌మెంట్ గురించి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతో పెద్దయెత్తున వెనుకబడిన ప్రాంతాల గురించి ప్రత్యేకమైన కృషి చేస్తుందనే విషయం, వీటన్నింటి గురించి మనసులో పెట్టుకొని తప్పకుండా ప్రయత్నం చేస్తున్నాము. As far as this senstive issue is concerned ముఖ్యంగా ఉద్యోగస్తుల విషయంలో వాళ్లకు వున్న పద్ధతులు వేరు. వారికి ఎక్కడ అన్యాయం జరిగినా కూడా ఆ అన్యాయం మొత్తానికి మొత్తం, చాలా భయంకరముగా ప్రొజెక్ట్ చేసే ప్రయత్నాలు చాలా మంది చేస్తుంటారు. ఇటువంటి ప్రయత్నాలు జరగకుండా వుండడం కోసమై, let us all work together. ఎక్కడైతే అన్యాయాలు జరిగాయో, వాటిని రెక్టిఫై చేసుకుందాము. గిర్‌గ్లానీ కమీషన్‌ను వేశాము. గవర్నమెంట్ ఏదైతే చేయాలో గవర్నమెంట్ చేస్తుంది. దీనికి సంబంధించి ఇబ్బందులు వుంటే చెప్పండి. అవసరమయితే ఆల్ పార్టీ మీటింగులు ఒకటి కాదు, నాలుగు పెడదాము. ఏదైనా కమీషన్, ఏదైనా ట్రిబ్యునల్ చేయాలంటే చేద్దాము. ఇండివిడ్యువల్ కేసులకు సంబంధించి మీరు ఏది కావాలంటే అది చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధముగా వుంది. మనమందరమూ సంయమనం కోల్పోకుండా, ఏదో ఒక విధానంగా అందరమూ కలసి ఈ సమస్యను పరిష్కారం చేసుకోడానికి ప్రయత్నం చేద్దాము.

ఛైర్మన్ : వీరభద్రం గారూ, 610 జీవో కు సంబంధించిన విషయాలు మాట్లాడండి, వేరే విషయాలు మాట్లాడవద్దు.

( అంతరాయం )

నేను వీరభద్రం గారిని పిలిచాను.

డాక్టర్ జి. విజయరామారావు : అధ్యక్షా, మాకు కూడా అవకాశం ఇవ్వాలి.

ఛైర్మన్ : ఇప్పుడు ఒక విషయం నేను చెబుతాను, దయచేసి నా మాట మీరు వినండి. అసభ్యకరంగా ఎవరైనా మాట్లాడిన మాటలను రికార్డుల నుండి తొలగిస్తున్నాము. ఇంతటితో అది ముగిసిపోయింది. 610 జీవో పైన మాట్లాడమని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇవ్వాలి. టిఆర్‌యస్., పైన కొన్ని వ్యాఖ్యలు చేశారు. మాకు కూడా అవకాశం ఇవ్వాలి. ఆ పక్కన, ఈ పక్కన వున్న వారికి ఇచ్చినప్పుడు మాకు చెప్పుకోడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా?

ఛైర్మన్ : ఆల్ పార్టీల వారికి అవకాశం ఇవ్వలేదు.

డా. జి. విజయరామారావు : రెండు పక్కల వున్న వారు వారి అభిప్రాయాలు చెప్పుకున్నారు. నాకు కూడా అవకాశం ఇవ్వాలి, నాకు మైకు ఇవ్వాలి సార్.

ఛైర్మన్ ః ఆయన మాట్లాడుతా వుంటే, మీరు మాట్లాడుతున్నారు. ఈ విధంగా వుంటే సభను ఎలా నడపాలి? ఎవరు మాట్లాడదలచుకుంటే వారు అడిగితే నేను ఎలా మాట్లాడతాను? నేను ఎవరి సిఫార్సు కూడా వినను. దయచేసి అందరూ కూర్చోండి. ఎవరైనా మాట్లాడదలచుకుంటే వారితో నేను మాట్లాడతాను.

మ. 1.40

(అంతరాయం)

శ్రీ పి. శశిధర్ రెడ్డి (సనత్‌నగర్): మేము న్యాయం మాట్లాడుతున్నాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: అధ్యక్షా, అధ్యక్షా, .................

(ఈ సంధర్బంగా వివిధ పార్టీలకు చెందిన సభ్యులు తమకు అవకాశం ఇవ్వాలని కోరారు)

ఛైర్మన్: అందరూ కూర్చోండి. నేను ఎవరికి ఇవ్వదలచుకుంటే వారికే అవకాశం ఇస్తాను. I am very sorry. ఇంత మంది మాట్లాడతామంటే నేను ఎవ్వరికీ అవకాశం ఇవ్వను. ఇలా నిలబడితే మాత్రం నేను ఎవ్వరికీ అవకాశం ఇవ్వను. మీరు గంటల తరబడి నిలబడినా సరే!

(ఇంటరప్షన్స్)

మీరందరూ కోర్చోండి. కూర్చుంటే మర్యాదగా ఉంటుంది. కూర్చోకపోతే అమర్యాద. మీరందరూ కూర్చోండి. నేను నిర్ణయం తీసుకుంటాను.

డా.జి. విజయరామా రావు: అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వాలి.

ఛైర్మన్: ముందు అందరూ కూర్చోండి.

డా.జి. విజయరామా రావు: అధ్యక్షా, మీరు రెండు పక్షాలకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు కూడా ఇవ్వండి.

ఛైర్మన్: నా పై ఒత్తిడి పనికి రాదు. ముందు అందరూ కూర్చోండి. నాకు ఇష్టం వచ్చిన వాళ్లకు నేను అవకాశం ఇస్తాను. మీరు కూర్చునే వరకు నేను అసలు ఏమి మాట్లాడను. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: అధ్యక్షా, అధ్యక్షా, ......

డా.జి. విజయరామా రావు: రెండు పక్షాలకి ఇచ్చిన తరువాత మాకు కూడా ఇవ్వాలి కదా!

ఛైర్మన్: ఈ సభ నడిపే బాధ్యత నా పై ఉంది. ఈ సభను ఏ విధంగా నడపాలో నాకు తెలుసు. మీరందరూ కూర్చోండి.

డా.జి. విజయరామారావు: నాకు అవకాశం ఇవ్వాలి.

ఛైర్మన్: విజయరామా రావు గారు! మీరు ముందు కూర్చోండి. నేను మీకు అవకాశం ఇస్తానంటున్నాను కదా!

డా.జి. విజయరామారావు: రెండు పక్షాలు మాట్లాడిన తరువాత మా పై కొన్ని అభియోగాలు చేయబడ్డాయి.

ఛైర్మన్: నా పై ఒత్తిడి తేవొద్దండి.

డా.జి. విజయరామా రావు: చిన్న క్లారిఫికేషన్ సార్.

ఛైర్మన్ : ఇస్తాను కూర్చోండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: అధ్యక్షా, ఈ చర్చ మొదటి నుండి ఇప్పటి వరకు కూడా 610 జి.ఒకి సంబంధించి అంతకు ముందు జరిగినటువంటి ఉల్లంఘనల గురించి, వాటిని పరిష్కరించేటువంటి 610 జి.ఒ గురించి ఆ తరువాత పరిణామాల గురించి చక్కగా జరిగింది. చర్చ వింటూ ఉంటే ఈ సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే మార్గం వైపు వెళ్తున్నాము, పరిష్కారం కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని రూపొందించి సాధ్యమైనంత త్వరంగా పరిష్కరించే పద్ధతిలో పోదామనుకున్నాము.

అధ్యక్షా, ఈ చర్యకు మూలాధారమైనటువంటి అనేక ఉల్లంఘనల గురించి అనేక సందర్భాలలో శాసనసభలో చర్చించాము. 1.11.56 ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఆ తరువాత 1969 ఉద్యమంలో, ఉద్యమం వచ్చినప్పటి నుండి ఆ తరువాత ప్రెసిడెన్షియల్ ఆర్డరు, జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ వీటన్నింటిలో కొన్నింటి పైన సంతకాలు చేసిన వాళ్లలో నేను ఒకడిని. ఈ పరిణామాలు ఇట్లా చూస్తున్నాము. దురదృష్టకరం ! అనేక ఇతర ఆర్థిక సమస్యలతోబాటు, ఉద్యోగ సమస్యల పై చాలా అక్రమాలు, అన్యాయాలు జరిగాయి. అభివృద్ధి జరగలేదు. కొంతమందికి అన్యాయం జరిగిందనే విషయాలు గుర్తించిన తరువాతే రాజ్యాంగ బద్ధమైన సవరణ చేసి, జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ తరువాత సవరణ చేసి ఆ సవరణను ఇంప్లిమెంట్ చేయడంలో మళ్లీ అన్యాయాలు జరుగుతుంటే మన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్.టి. రామారావు గారు 610 జి.ఒను ఇష్యూ చెయ్యడం జరిగింది. దానిని అమలు పరిచే ప్రయత్నంలో లోపాలు జరగడం మళ్లీ ఇప్పుడు చర్చకు రావడం జరుగుతుంటే, అందరూ కూడా సరిగ్గా అర్థం చేసుకుంటున్నాము. గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు చాలా స్పష్టంగా చరిత్ర అంతా చెబుతుంటే మిత్రులందరూ హర్షధ్వానాలు చేస్తుంటే నేను సంతోషించాను. ఈ చర్చ సందర్భంలో ఇంత బాగా జరిగితే, ఇంత అన్యాయం జరిగిందని అంగీకరించిన దేవేందర్ గౌడ్ గారు తమ పార్టీ అధ్యక్షునికి తెలంగాణాకు అన్యాయం జరిగిందని ఎందుకు ఒప్పించలేకపోతున్నారని మిత్రులు హరీష్ రావు, మంత్రి గారు చెప్పడంలో .. వారికి తెలంగాణా పట్ల, ప్రత్యేక తెలంగాణా పట్ల ఉండే నమ్మకాన్ని ప్రశ్నించడం లేదు. అది సందర్భోచితం కాదు. సందర్భం 610 జి.ఒకి సంబంధించిన సమగ్రమైన, వివరమైన చర్చ జరిగి చాలా సంయమనంతో ఒక అభిప్రాయాన్ని దేవేందర్ గౌడు గారు చెబితే అన్యాయాన్ని , అన్యాయమని చెబితే తెలంగాణా మొత్తానికి అన్యాయం జరిగినప్పుడు ప్రత్యేక తెలంగాణా అంశాన్ని మీ అధ్యక్షునితో ఎందుకు ఒప్పించలేదు? ఎందుకు ఒప్పించలేకపోతున్నారని వారు ప్రశ్న లేవదీయడం వల్ల రాజకీయం అయిపోయింది. అది సరైనది కాదు. సందర్భం కాదు. మీకు తెలియనిది కాదు. రాజ్యాంగ బద్ధమైనటువంటి 610 ఫార్ములాసే ఇది.

ఛైర్మన్: రాజేశ్వర రావు గారు! మళ్లీ ఉపన్యాసం అయితే కష్టం.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు: సిక్స్ పాయింట్ ఫార్ములా, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ .... రాజ్యాంగాన్ని సవరించిన తరువాత ఆంధ్ర, తెలంగాణా అనే పరి భాషలో మాట్లాడే అధికారం లేదు. ఎవరైనా మాట్లాడితే నాబోటి వాడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసి అది చర్చనీయాంశం కాకుడదని చెబుతాను. ఒక రకమైన అమితోత్సహంతో తెలంగాణాకి అన్యాయం జరిగినప్పుడు తెలంగాణా రాష్ట్రాన్ని ఎందుకు ఒప్పించలేరు అని అడగడం సందర్భోచితం కాదు, రాజ్యాంగ బద్ధం కాదు. కాబట్టే నేను సవినయంగా మనవి

చేస్తున్నాను. తెలంగాణా వస్తే, రాజ్యాంగాన్ని సవరిస్తే అప్పుడు మనం వేరే చర్చిద్దాము. సమస్య అది కానే కాదు. సమస్య ఏమిటంటే 610 జి.ఒ దాని పైన తెలుగుదేశం పార్టీ తరపున చాలా స్పష్టమైన అవగాహన చెప్పాము. అమలుపరచడానికి, సరిదిద్దడానికి చర్యలు తీసుకుందామంటున్నాము. దీనిని రాజకీయ చర్చగా మార్చడం పొరపాటని మనవి చేస్తున్నాను.

డా.జి. విజయరామా రావు: స్పీకర్ సార్! ప్రధాన ప్రతిపక్షం తరపున మాట్లాడుతూ ......

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ.దయాకర్ రావుచే అంతరాయం)

సార్, నేను జనరల్‌గా ఎవరినీ డిస్టర్బ్ చెయ్యను. నేను ఎప్పుడూ ఎవ్వరినీ డిస్టర్బ్ చెయ్యలేదు. వాళ్లను కూడా డిస్టర్బ్ చెయ్యొద్దని చెప్పండి.

అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు 1956 నుండి ఇప్పటి వరకు సమీక్ష చేశారు. చాలా బ్రహ్మాండంగా సంఘటనలన్నీ చెప్పారు. చివరిగా వారి ఆవేదనను, వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. దాంతో మేము విభేదించలేదు. అట్లాగే, ముఖ్యమంత్రి గారు వారి యొక్క భావన, వారి యొక్క అభిప్రాయాన్ని కూడా చెప్పారు. ఇందులో జరిగిన లోటుపాట్లను గతంలో సరిదిద్దబడలేదు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేసింది. రాజకీయ నాయకులకు ఆ ఆలోచన లేకుండా, అధికార యంత్రాంగం యొక్క నిర్లక్ష్యం వల్ల ఇన్ని గందరగోళాలు జరిగాయని దేవేందర్ గౌడ్ గారు చెబితే, ముఖ్యమంత్రిగారు ఇవన్నీ సరిదిద్దుదామని చెప్పారు. ఈ సందర్భంగా నాకు ఏమనిపిస్తుందంటే, అన్ని పక్షాలు టిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్ పార్టీ అన్ని పక్షాలు కూడా సరిదిద్దేందుకు, చర్యకు ఉపక్రమించేందుకు నిర్ణయం జరగాలనే ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తున్న సందర్భంలో దేవేందర్ గౌడు గారు మీరు అధికారంలో చేరారు, చేరవలసింది కాదు అని అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి, రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పక్షాలకు కూడా తెలుసు. ఎన్నికల ముందు తెలంగాణా రాష్ట్రం, మా ఏకైక సిద్ధాంతం సార్. మాకు వేరే సిద్ధాంతం లేదు.

(బెల్)

సార్, మాకు టైం ఇవ్వాలి. నన్ను చెప్పనివ్వండి. మీరు అందరికీ ఇచ్చారు.

ఛైర్మన్ : మీరు 610 జి.ఒ పై మాట్లాడండి.

డా.జి. విజయరామా రావు: నేను ఎవరి పైనా ఆరోపణలు చెయ్యడానికి నిలబడలేదు. మీరు నన్ను మాట్లాడనివ్వాలి. ఎన్నికల ముందు తెలంగాణా రాష్ట్ర సమితి ఏకైక సిద్ధాంతంతో తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసుకునేందుకే, తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకునేందుకే వచ్చినటువంటి పార్టీ. ఆ పార్టీతో కాంగ్రెస్ పార్టీ ఇద్దరం కలిసి ఎన్నికలలో పోటి చేసాము. ప్రజా క్షేత్రంలో ప్రజలు కూడా మమ్మల్ని ఆశీర్వదించారు.
మ 1.50

తెలంగాణా కోసం తెలంగాణా రాష్ట్ర సమితి తెలంగాణా వాదనతో ముందుకు వచ్చాము. ప్రజా క్షేత్రంలో ఆనాడు ప్రజల మన్ననలు దొరికాయి.

(అంతరాయం)

ఛైర్మన్:– కరక్టే కానీ ఇది సందర్భం కాదు.

డా. జి. విజయరామారావు:– ప్రజా క్షేత్రంలో ప్రజా తీర్పు మేరకు మేము అధికారంలో సంకీర్ణ ప్రభుత్వంలో చేరడం జరిగింది. సంకీర్ణ ప్రభుత్వంలో చేరితే మీకు సిగ్గు లేదా అని అనడం భావ్యం కాదు. ప్రజా క్షేత్రంలో ప్రజల ఆశీస్సుల మేరకు చేరాము. ఇది ప్రజాభిప్రాయం. అటువంటి అభిప్రాయాన్ని వారు అగౌరవపరచారు.

(అంతరాయం)

శ్రీ తమ్మినేని వీరభద్రం:– అధ్యక్షా, ఈ రోజున ఈ సభలో చాలా ముఖ్యమైన సమస్య అయిన 610 జిఓ గురించి ఆ జిఓ అమలులో జరిగిన వైఫల్యాల గురించి సమీక్షించి రిపోర్టు చేయడానికి పూనుకుంటున్నాము.

(అంతరాయం)

మీరు చేసిన గొప్ప ప్రసంగాలు అన్నీ మేము విన్నాము. మా వైపున కూడా మీరు విన్నా, వినకపోయినా నన్ను మాట్లాడనిస్తే సంతోషిస్తాను.

610 జి.ఓలో ఉన్న వైఫల్యాలను సమీక్షించడానికి గిర్‌గ్లానీ రిపోర్టును చర్చించడానికి మనం పూనుకున్నాము. గిర్‌గ్లానీ రిపోర్టును సి.పి.ఎమ్ పార్టీ పూర్తిగా ఏకీభవిస్తున్నది. సమర్థిస్తున్నది. ఈ చర్చలో నేను చెప్పే అభిప్రాయం మొత్తం విషయాల పైన మా పార్టీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ప్రయత్నం చేస్తాను. ఈ రిపోర్టును ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం చూపెట్టిన చొరవ కూడా నేను ప్రత్యేకించి అభినందిస్తున్నాను. అలాగే రిపోర్టులో ఉన్న సిఫారసులను అన్నిటినీ మీనమీషాలు లెక్కపెట్టకుండా, శశభిషలు లేకుండా సంపూర్ణంగా అమలుపరచాలని చెప్పి మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. కానీ ఇక్కడ జరిగిన చర్చ చూస్తే ముఖ్యంగా ప్రభుత్వం నుంచి, పాలక పక్షం నుంచీ జరిగిన చర్చ గురించి చెబుతాను. మిగతా ప్రతిపక్షం తప్పులు చేయలేదు అనను కానీ ఇప్పుడు తప్పులు చేసే అవకాశం కోల్పోయారు. ప్రతిపక్షంలో కూర్చున్నారు కాబట్టి వారి గురించి తక్కువ చెప్పడం మంచిది. అమలుపరచవలసిన పాత్ర ప్రభుత్వానికి ఉంది. కాబట్టి ప్రభుత్వ వైఖరి ఎట్లా ఉందీ అని పరిశీలిస్తే మాత్రం ఈ రిపోర్టును యధాతథంగా ఆమోదించి వెంటనే అమలుపరచే ఆసక్తి చూపిస్తుంది అని అనిపించడం లేదు. అంతే కాకుండా గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడిన విషయాలు ఇప్పుడే జరిగిన అల్లరిని అదుపు చేయడానికి వివరణ చేయడానికి మధ్యలో జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి గారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు చూస్తే అంత స్పష్టంగా గిర్‌గ్లానీ రిపోర్టు ను వెంటనే ఆమోదించి అమలుజరుపుతారా అన్న సందేహాలు మాత్రం వ్యక్తం అవుతున్నాయి. వెంకటరెడ్డి గారు పెద్దలు. ఆయనంటే నాకు చాలా గౌరవం ఉంది. ఎక్కువ పరిచయం లేదు కానీ వారి గురించి చాలా విన్నాను. కానీ ఇంత తెలివిగా మాట్లాడతారని నాకు ఈ రోజే తెలిసింది. చాలా తెలివిగా మాట్లాడారు. ఆయన ఒక మాట అన్నారు. ఈ సమస్య చాలా కాలంగా నలుగుతోంది. దీనిని రావణాకాష్ఠంగా చేస్తున్నారు అన్నారు. వాస్తవమే.

**(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)**

రావణ కాష్ఠం అంటే చాలా కాలం అంతం లేకుండా కాలే కాష్ఠం. ఇది మన అందరికీ తెలుసు. ఇది అంతం లేకుండా కాలుతున్న కాష్ఠం. ఈ అంతం ఎవరు చెయ్యాలి. వెంకట రెడ్డి గారి ప్రసంగం ఇప్ప టికైనా దానిని అంతం చేసేట్లుగా సాగిందా? చివరకు ఆయన చెప్పిన పద్ధతి ఇంకొక కమీషన్ వేసి ఇంకా కాలబెట్టండి కాష్ఠాన్ని అని చెప్పారు. నాకు అర్థం అయ్యింది అది. కాకపోతే చెప్పండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఉన్న వాస్తవాలను నేను ఫ్రాంక్‌గా, ఫియర్‌లెస్‌గా చెప్పాను. తెలివిగా చెప్పారని అంటున్నారు. రావణ కాష్ఠం అన్నది నేను ఏదైతే అన్యాయం జరిగిందో, జరగబడుతోంతో, ఇన్ని సంవత్సరాల నుండి జరుగుతోంది, దీనికి తెర దించండని చెప్పాను కాని, రావణ కాష్ఠం కంటిన్యూ చెయ్యమని చెప్పలేదు. నేను ఇంకొకటి కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాను. దాని విషయం

గురించి ఏదో ఒక సమస్య పరిష్కారం చెయ్యమని చెప్పాను కాని, ఇది రావణ కాష్ఠం లాగ చెయ్యమని చెప్పలేదు. మిస్ అండర్‌స్టాండింగ్ వచ్చింది. ఏమి అనుకోవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. వీరభద్రం : నేను ఇప్పటికీ అదే అభిప్రాయంలో ఉన్నాను, మీరు ఇచ్చిన వివరణ తరువాత కూడా! రావణ కాష్ఠం అంటే సుదీర్ఘ సమస్య నెలకొని ఉంది. ఆ కంపారిజన్‌ని తప్పు పట్టడం లేదు. కాని మీరు చెప్పిన ప్రసంగం మాత్రం ఆ కాష్ఠాన్ని ఇంకాస్త మండించే విధంగా ఉంది. ఆర్పే విధానంగా లేదని నా అభిప్రాయం. ఎందుకంటే, మీరు కమిటీని ప్రపోజ్ చేసారు. ఒక కమిటీ వేసాము. మీకు అందరికీ తెలుసు. నేను అయినా మళ్లీ ప్రస్తావించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. రావణ కాష్ఠం అంటే పూర్తిగా కాలకపోయినా వెంటనే కాల్చి వేయడానికి పూర్తి బాధ్యత కూడా కాటి కాపరిది. కాటి కాపరి సమర్ధుడైతే ఆ కాష్ఠాన్ని వెంటనే సక్రమంగా కాలుస్తాడు. ఎట్లా కాల్చాలో కాపరికి బాగా తెలిసి ఉండాలి. మరి ఈ కాపరి ఎవరు? 1956 నుండి 2005 దాకా ఈ రాష్ట్రాన్ని కాపలా కాసిన కాపరులు ఎవరు? అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాపలా కాసింది. 9 సంవత్సరాల పాటు టిడిపి వారు చంద్రబాబు నాయుడు కాపలా కాసారు. టిడిపి మొత్తం కలిపి 15 సంవత్సరాలు ఉంది. ఇవ్వాళ నేను చేస్తున్న ప్రసంగం ఎవరిని వ్యక్తిగతంగా ఒక్క మాట అనడం కూడా ఇష్టం ఉండదు. కాని వ్యక్తి గతాభిప్రాయాలు కాదు. మా పార్టీ అభిప్రాయాలు చెప్తాను. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణా రాష్ట్ర ప్రజల వెనుకుబాటు తనాన్ని అందులోను 610 జి.ఓకి సంబంధించిన ఉద్యోగ నియామకాలు వాటిలో జరిగిన అవకతవకలు అక్రమాలు అంటున్న వాటిని ఏ దృష్టితో మీరు చూస్తున్నారు? ఒక జి.ఒ చేసి మా ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు ఇది మేలు చేసిందని చెప్పగానే వారి పార్టీ వారు బల్లలు చరుస్తున్నారు. జిఒ చెయ్యడం గొప్ప విషయం అన్నటున. మా ప్రభుత్వం ఈ కమీషన్ వేసింది. ఇంత శ్రద్ధ తీసుకుంది. ఈ నియామకాలలో అక్రమాల గురించి అని చెప్పగానే ఆ పార్టీ వారు బల్లలు చరుస్తున్నారు. ఎవరిది ఈ గొప్ప తనం? ఎవరికి వారు గొప్పగా చెప్పుకుంటున్నారు. జిఒలు చేస్తున్నారు. కమీషన్లు వేస్తున్నారు. ఎంక్వయిరీలు వేస్తున్నారు, రిపోర్ట్స్ వస్తున్నాయి. చెత్తబుట్టలో వేస్తున్నారు. ఎవరూ అమలుపరచడంలేదు. జిఒలు చేసినందుకు బల్లలు చరిస్తే చెత్త బుట్టలో పారేసి వీటిని అమలు చేయనందుకు ఎవరి చెంపలు పగల గొట్టాలి? మాకు అంత శక్తి లేదు. లేకపోతే ఇద్దరినీ పగలగొట్టేవారం. మాకు చెంప పగలగొట్టవలసిన గొప్ప శక్తి లేదు. నేరం చేసిన వారు ఎవరో అర్థం చేసుకునే వివేచన ఉంది, విజ్ఞానం ఉంది. కాని, పగలగొట్టే శక్తి మాకు లేదు. మాకు ఉన్న దుస్థితి అది. అది వేరే విషయం. నేను ఆ విషయాలలోకి పోవడం లేదు. కాని ఇక్కడ గిర్‌గ్లాని కమీషన్ రిపోర్ట్ ఇవ్వాళ మన ముందు ఉన్న రిపోర్ట్ కొత్తది కాదు. కొత్త అంశం మన ముందు వస్తే అప్పటికప్పుడు వేసింది కాదు. ఆ రిపోర్ట్ మీద చర్చ కాదు. ఉల్లంఘనల పైన ఉల్లంఘనలు చేసారు. ఈ రెండు పార్టీలను విమర్శించానంటే, ఆధారాలు లేకుండా విమర్శించడం లేదు. మీ అందరికీ తెలుసు. అయినా నేను మీకు ఒకసారి ఆధారాలను వినిపించాలి. కాబట్టి, అందరూ చెప్పినట్లుగానే 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెలంగాణా విలీనం చేసినప్పుడు తెలంగాణాకు ఉన్న అవకాశాలు అంతకు ముందే ఉన్న హక్కులు , సౌకర్యాలు, రాయితీలు వాటిని రక్షించడానికి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసారు. పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందాలలో ముల్కీ రక్షణ ఉండాలని దానిని కొనసాగించాలని నిర్ణయించారు. కొనసాగించారు. 1956 నుండి మళ్లీ 69 వరకు ఈ చర్చ ఏదైతే మధ్య కాలంలో అమలు జరగలేదో, అన్యాయం జరిగిందని అంటున్నారో, అది ఒక చర్చ లాగ తయారయ్యింది. ఇది వాస్తవం.

మ. 2.00

ఈమధ్య కాలంలో వున్నవారు ఎవరండీ? టిఆర్‌యస్ పార్టీ, మరొక పార్టీ, యింకొక పార్టీ యిప్పుడు వచ్చాయి. కేంద్రంలో , రాష్ట్రంలో మొత్తం కాంగ్రెస్. పెద్ద మనుషుల ఒప్పందం చేయించారు. అది అమలు చేయించవలసిన బాధ్యత ఎవరిది? ఆ బాధ్యత కాంగ్రెస్ పార్టీదే. ఎందుకు అమలు చేయలేదు? ఇందాక ముఖ్యమంత్రి పెద్దలు రాజశేఖర రెడ్డి చెప్పారు. ఆయనగారి నిజాయితీ కొంత పనిచేస్తుందేమో , అమలుచేస్తారని ఆశపడుతున్నాను. 1956 నుండి యిప్పటివరకు మా కాంగ్రెస్‌లో, వెనుక తప్పులు జరిగిన మాట నిజమే అని వారన్నారు. ఎందుకు తప్పు జరిగింది? ముల్కీ వుందని తెలియకనా? అమలు జరుగుతే ఈ

ప్రాంత ప్రజలకు ప్రయోజనం కలుగుతుందనా? ఎందుకు? వెనుకబాటుతనం వుందని తెలియకనా? కానేకాదు. ఒక గొడవ వచ్చినప్పుడు ' కుక్క అరుస్తే ముక్క అందిస్తే సరిపోతుంది' అన్నట్లుగా , అమలు జరిపినా, జరపకపోయినా ఫరవాలేదనే నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదు. తప్పా సర్? ఎలా తప్పో చెప్పండి పోనీ . 1969 దాకా అమలు జరగలేదు. 1969లో మరలా చర్చలు వచ్చినప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి గారు జీవో నంబర్ 36 తెచ్చారు. ఆ జీవోను అమలుపర్చవలసింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. ఆ జీవోను అమలుజరపలేదు. ఆ తరువాత అఖిలభారత స్థాయిలో చర్చ వచ్చింది. ఆ తరువాత పివి నరసింహారావు గారి గవర్నమెంట్ రద్దు కావడం ఈ చర్యలు మనకు తెలుసు. అఖిలభారత స్థాయిలో ఇందిరా గాంధి గారి సమక్షంలో , ఆమె ఆమోదం మేరకు సిక్స్ పాయింట్ ఫార్ములా ముందుకు వచ్చింది. దానిలో థర్డ్ పాయింట్ ఉద్యోగాలకు సంబంధించి అమలు జరగలేదని చర్చ జరిగింది. సిక్స్ పాయింట్ ఫార్ములా అమలుజరగడానికి ఒక జీవో తెచ్చారు. ఆ జీవో 729 అనుకుంటా బహుశా. అది కూడా అమలు జరగలేదు. ఆ తరువాత సిక్స్ పాయింట్ ఫార్ములాలో వున్న అంశాల రాజ్యాంగబద్ధత కోసం 32వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 371 – డి తెచ్చారు. ఇది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే జరిగింది. తరువాత రాష్ట్రపతి ఉత్తర్వులను అమలుచేయడం కోసం జీవో రూపంలో ఏదయితే యిచ్చారో ఆ జీవో యింప్లిమెంట్ కాలేదు మన రాష్ట్రంలో అని 1982, 1983, 1985లో చర్చ వచ్చినప్పుడు యన్.టి. రామారావు గారు, తెలుగుదేశం పార్టీ చరిత్ర మొదలవుతుంది. అప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అమలుజరపలేదు. యన్.టి. రామారావు గారి హయాంలో ఎందుకు అమలుజరగలేదో తెలుసుకోవడం కోసం ఐఎయస్ ఆఫీసర్లను ముగ్గురిని వేశారు. వారి ద్వారా ఎంక్వయిరీ చేయించారు. 58 వేల 962 పోస్టులను అక్రమంగా స్థానికేతరులకు యిచ్చారని వారు లెక్క చెప్పారు. వారిని ఎవరు చెప్పమన్నారు? ఏ సపరేట్ తెలంగాణా వారు, ఏ సమైక్య ఆంధ్ర వారు చెప్పమన్నారు? ముగ్గురు ఆఫీసర్స్ చెప్పారు దాదాపు 58 వేల పోస్టులను అక్రమంగా ఫిలప్ చేశారని. ఆ రకంగా ఐడెంటిఫై చేసిన వారిని బయటకు పంపడానికి ఒక జీవో తెచ్చారు. అదే 610 జీవో. ఆ రకంగా తెచ్చిన 610 జీవో అమలుజరగలేదు. ఎందుకు అమలుజరగలేదో విచారించడం కోసం ఒక కమిషన్ వేశారు. అదే గిర్‌గ్లానీ కమిషన్. గిర్‌గ్లానీ కమిషన్ నివేదిక అమలుకు మనం వున్నాము. ఇది ఎందుకు అమలుకాలేదని మరలా కమిషన్ వేసే పరిస్థితి వుంది. ఇందులోని ఫైండింగ్స్ కరెక్టా, కాదా అని తెలుసుకోవడం కొసం కమిటీ వేయాలని వెంకటరెడ్డి గారు అన్నారు. ఇది న్యాయమా? ఆలోచించండి. ఏ టిఆర్‌యస్ వారో, మరొకరో, మరొకరో, దారిన పోయేవారో చెబితే కమిషన్ వేయండని అనడం లేదు. పొలిటికల్ కమిటీ కాదు. ఐఎయస్ ఆఫీసర్‌ను వేస్తే, వారికి స్పష్టమైన గైడ్‌లైన్స్ వున్నాయి. ఏ రూపంలో విచారణ జరపాలో స్పష్టమైన గైడ్‌లైన్స్ యిచ్చారు. ఆ ప్రకారంగా విచారించి బయటపెట్టిన అంశాలను సందేహిస్తారా? ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు కూడా నేను ఆ పదజాలం జాగ్రత్తగా విన్నాను. ' 610 జీవో గురించి , ప్రెసిడెన్షియల్ ఆర్డర్ గురించి ఈ సభలో ఎవరికి డిస్‌ప్యూట్ వుంటుందని నేను అనుకోవడం లేదు ' అన్నారు. వారు స్పష్టంగా చెప్పారు, సంతోషం . వాటిని అమలుజరపడంలో వచ్చిన తేడాలను కనిపెట్టడం కోసం వేసిన గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టు విషయంలో తేడా ఏమీ లేదని వారు ఒక్క మాట అనలేదు. వారు కాషస్‌గా అనకుండా ఆగిపోయారేమో నాకు తెలియదు. ఈనాటి సమస్య అమలుజరపడానికి సంబంధించిన సమస్య సర్. ఆరకంగా పదేపదే అమలుకు నోచుకోని నిబంధనలను అమలుజరపడానికి పూనుకోవడం ద్వారా ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నాను. ఎంతమంచి ఫైండింగ్ అయినా, కమిటీ రిపోర్టు అయినా అమలుజరగాలంటే చిత్తశుద్ధి వుండాలి. ఆ రకంగా కాకుండా తప్పించుకోవాలని చూడడం కరెక్ట్ కాదు. దేవేందర్ గౌడ్ గారిని గురించి కూడా ఒక మాట చెప్పాలి. వారు కనిపెట్టింది ఏమిటి? వెంకటరెడ్డి గారు లోపాలు వున్నాయి కాబట్టి కమిటీ వేయండి అంటారు. ఆ రకంగా సులభంగా ఆరు నెలలో, ఏడాదో లాగించవచ్చుననుకున్నారు. దేవేందర్ గౌడ్ గారు చాలా చాకచక్యంగా మాట్లాడారు. యన్. టి. రామారావు గారు యిచ్చిన జీవోను అమలుజరపడానికి ఆ ప్రభుత్వానికి ఏమి అడ్డం వచ్చింది? తరువాత వచ్చిన చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వంలో ఎందుకు అమలుజరపలేకపోయారు?

( బెల్ )

వారు అల్లరి చేసినంత టైమ్ కూడా నేను మాట్లాడలేదు సర్. ఇది వాస్తవం సర్. నేను వేస్ట్ మాటలు కూడా మాట్లాడడం లేదు. దయచేసి మీరు నాకు టైమ్ యివ్వాలి. చంద్రబాబు నాయుడు గారి పాలనలో అమలు చేయవలసిన జీవోను అమలుచేయలేదు. అమలు జరపాలో లేదో తేల్చడం కోసం కమిషన్ వేశారు. ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి లేదు. తొమ్మిది సంవత్సరాల వారి పరిపాలనలో అమలుజరపలేకపోయారనే ప్రశ్న వస్తుందని వారు పాసింగ్ రిమార్క్స్ చేశారు. ఐఎయస్ ఆఫీసర్స్ బాక్స్‌లో వుంటారు,లోపల హౌస్‌లో కూర్చోరు, మాట్లాడరు. వారి మీద మొత్తం నెట్టి వేశారు. పాలిటిక్స్‌ది ఏమీలేదు, పొలిటికల్ లీడర్స్‌ది ఏమీ లేదు. అంతా అమలు చేయవలసింది ఐఎయస్ ఆఫీసర్స్ అంటూ మొత్తానికి అంతా ఐఎయస్, ఐపియస్, సోకాల్డ్ ఆఫీసర్స్‌దే బాధ్యత అని ఒక్కమాటలో తేల్చారు. ఇది న్యాయమా? ఇది ఐఎయస్ ఆఫీసర్స్ మీద చేస్తున్న అన్యాయమైన ఆరోపణ తప్ప మరొకటి కాదు. అదే ఐఎయస్ ఆఫీసర్ల యంత్రాంగం ఈ రాష్ట్రంలో కొనసాగుతోంది. అటువంటప్పుడు గిర్‌గ్లాని కమిషన్ ఎంక్వయిరీ వేయడాలు ఎందుకు? వాటి రిపోర్టులను గురించి చర్చించడాలు ఎందుకు? మనం ఏమి నిర్ణయం చేసినా ఐఎయస్,ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్స్, బ్యూరోక్రసీ అమలుజరపలేదు. బ్యూరోక్రసీ మీద మనకు నమ్మకం లేదు. అటువంటప్పుడు వారు అమలుజరపాలనుకోవడం, ఈ చర్చ అంతా ఎందుకు? అట్లా అనుకుంటారనేమో దేవేందర్ గౌడ్ గారు మరొక మాట కూడా చెప్పారు. అదేమంటే అమలుజరపంది వారు, బాధ్యత వారిదే . బాధ్యులైన వారిని యిద్దరినో, ముగ్గురినో తేల్చి సస్పెండ్ చేస్తే తప్ప అమలుజరపలేమని అన్నారు. ఎందుకు సస్పెండ్ చేయాలి? ఎవరు సస్పెండ్ చేయాలి? కాంగ్రెస్ ప్రభుత్వం తన హయాంలోని ఆఫీసర్లను, తెలుగుదేశం ప్రభుత్వం తన హయాంలోని ఆఫీసర్లను సస్పెండ్ చేయాలి. ఎవరినీ సస్పెండ్ చేయకుండా ఎంతో హాయిగా కూర్చున్న పెద్దలు అక్కడి నుండి, యిక్కడి నుండి వచ్చి నీతులు చెప్పి , టివి ద్వారా ప్రజలు చూస్తారు కాబట్టి ' గిర్‌గ్లాని అమలుజరపడం లేదు. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయానికి మూడవ అదృశ్యశక్తి పైనున్న పరమాత్ముడే కారణమని చెప్పడం బాధ్యతా రాహిత్యం . ఆచిత్తశుద్ధి లేకపోవడం, నిజాయితీ లేకపోవడాన్ని మేము సీరియస్‌గా భావిస్తున్నాము. ఈ ఫైండింగ్స్ అన్నీ, వెంటనే తక్షణమే అమలుజరపడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. కమిషన్‌లో వున్న ముఖ్యమైన అంశాలు ప్రజలందరికి తెలిసినవే. మొత్తం 126 లోపాలను గుమనించారు. 1 నుండి 28 వరకు వున్న లోపాలు శాఖాధిపతుల నియామకాల్లో లోపాలు, 29 నుండి 33 వరకు వున్న లోపాలు నీటిపారుదల శాఖ సిబ్బంది నియామకాల్లో నిబంధనల ఉల్లంఘన, 34 నుండి 36 వరకు వున్న లోపాలు ప్రాజెక్టుల , యితర ఉద్యోగుల నియామకాల్లోని లొసుగులు, 38 నుండి 43 వరకు ఉన్న లోపాలు ప్రాంతీయ కార్యాలయాల లోని అక్రమాలను గురించి, 44వ లోపం పట్టణాభివృద్ధి సంస్థలో లోపాలు, 45 నుండి 47 వరకు వున్న లోపాలు లోకల్ క్యాడర్ ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు. 48 నుండి 51 వరకు వున్న లోపాలు పరస్పర బదిలీలలో నిబంధనలకు తిలోదకాలు. 52 నుండి 72 వరకు వున్న లోపాలు డెప్యుటేషన్‌లో అవకతవకలు. 73వ లోపం ఒక శాఖ నుండి మరొక శాఖలో ఉద్యోగులను విలీనం చేయడం గురించి. 74 నుండి 90 వరకు వున్న లోపాలు వర్క్ ఛార్జ్డ్ ఉద్యోగుల నియామకాల్లో జరిగిన అక్రమాలను గురించి. 91 నుండి 97 వరకు వున్న లోపాలు అక్రమంగా ఉద్యోగులను గజిటెడ్ హోదాకు మార్చడం గురించి. 98 నుండి 102 వరకు వున్న లోపాలు కారుణ్య నియామకాల్లో లొసుగులు. 103 నుండి 107 వరకు వున్న లోపాలు హైదరాబాదును ఫ్రీ జోన్‌గా పరిగణిస్తూ చేసిన నిర్ణయాలు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో స్పష్టంగావుంది , ఫ్రీ జోన్‌గా ఎక్కడా పేర్కొనలేదు.

మ. 2.10

గౌరవనీయులైన పెద్దలు, హోం మినిస్టర్ జానా రెడ్డి గారు ఇటీవల ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు సమాధానంగా చాలా స్పష్టంగా చెప్పారు. ఫ్రీ జోన్ ఫ్రీ జోన్ అన్నారు. ఈ ఫ్రీ జోన్ అని ఎక్కడ రాసారు అని ప్రశ్నించారు. అలాగే 111లో లోకల్ బోగస్ సర్టిఫికేట్ ఉంది. 112 నుండి 119 వరకు నియామకాలలో అక్రమాల గురించి 120 నుండి 126 వరకు ఇతర లోపాల గురించి ఇవన్నీ చెప్పారు. వీటిని అన్నింటి గురించి రిపోర్ట్ ఇచ్చిన తరువాత హోం మినిస్టర్ జానా రెడ్డి గారు స్పందించారు. చాలా సంతోషం. వారి చొరవను అప్రీషియేట్ చేస్తున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఛీఫ్ సెక్రటరీ గారి స్థాయిలో కుడా 610 జిఒను రద్దు చేస్తూ ఉత్తర్వులు బయటకు వెళ్లాయి. పది , పన్నెండు సంవత్సరాల క్రితం మరి ఆ పాపాన్ని కడుక్కోవడానికి అన్నట్లుగా లేదా

ఇప్పుడు చిత్తశుద్ధితో ఉన్నట్లుగానో చెప్పడానికి హోం మినిస్టర్ గారు చాలా చొరవ చేసారు. చాలా అభినందనీయులు. దాదాపు 3150 పోస్టులలో అక్రమ నియామకాలు జరిగాయని తేల్చారు. తేల్చడమే కాదు, బహిరంగంగా పత్రికా ప్రకటన కూడా ఇచ్చారు. 9 న ఇంటర్వ్యూ జరిగింది. పత్రిక సమావేశం జరిగిన రోజున ఎల్లుండికల్లా, అంటే 11వ తేదీకి అంతా ఆర్డర్స్ ఇస్తామని చెప్పారు. మరి ఆ ఆర్డర్స్ ఎక్కడికి పోయాయి? మళ్లీ రీ థింకింగ్ ఎందుకు వచ్చిందో తెలియదు. ఈ రకంగా వెనుకబడడం మంచిది కాదని స్పష్టంగా మా పార్టీ అభిప్రాయపడుతోంది. వెంటనే అమలు పరచండి. వెంటనే అమలు పరచడానికి అవసరమైన పద్ధతులు అనుసరించండి. రకరకాల పద్ధతులలో చర్చకు వస్తున్నాయి. ఎవరినీ బాధ పెట్టడం మా ఉద్దేశ్యం కాదు. ఆంధ్రరాష్ట్రంలో అందరూ అన్నదమ్ములు గా కలిసి ఉండాలని మా విధానం. ఇది స్పష్టంగా లోకానికి అందరికీ తెలుసు. ఎవరినీ ఉద్యోగాల నుండి తీసివెయ్యమని చెప్పడం లేదు. కావాలంటే ట్రాన్స్‌ఫర్ చెయ్యాలి. వేకెంట్ పోస్టులలో నియమించండి. అవసరమైతే ప్రమోషన్స్ ఇచ్చి ఖాళీ చేయించ్చు. లేకపోతే సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టించే పద్ధతులు అనుసరించండి. లేదా, ఇంకొక పద్ధతి కూడా చర్చకు వస్తుంది. తెలంగాణాలో ఇప్పటికే ఖాళీగా ఉన్న పోస్టులు రెండు లక్షల యాభై వేలు. మొత్తం రాష్ట్రంలో గతంలో అనేక సందర్భాలలో చర్చలు జరిగాయి. అట్లాగే ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో కూడా చెప్పడం జరిగింది. రెండున్నర లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి, మేము భర్తీ చేస్తాము అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఉన్న పోస్టులను నూటికి నూరు శాతం భర్తీ చేస్తే ఆ నిష్పత్తి కొంత కాంపెన్‌సేషన్ జరగడానికి అవకాశం ఉంది. దయచేసి ఈ పద్ధతులను అనుసరించండి. ఆరకంగా ఈ పోస్టులు మూడు, నాలుగు రకాల పద్ధతులలో చెయ్యండి. ఫలానా పద్ధతిలో అమలుపరచాలని మీకు పట్టుదల అవసరం లేదు. కొంతమంది నిన్నచెప్పారు. సత్యనారాయణ రెడ్డి గారు చెప్పిన మాటలలో కూడా కొన్ని పద్ధతులు వ్యక్తం చేశారు. పది పన్నెండు పేర్లు కూడా చెప్పారు. స్వచ్ఛంద ట్రాన్స్‌ఫర్ కోసం పిటీషన్ పెట్టుకున్నారు. అట్లా స్వచ్ఛందంగా మారిపోయేవారు కొంతమంది దొరుకుతారు. అలా కొన్ని ఖాళీ పోస్టులు దొరుకుతాయి. సూపర్ న్యూమరరీ పోస్టులు కొన్ని చెయ్యండి. తెలంగాణాలో ఉన్న ఉద్యోగాలను నూటికి నూరు శాతం భర్తీ చెయ్యడం ద్వారా ఇంకా కొన్ని చెయ్యవచ్చు. ఈ పద్ధతుల ద్వారా గిర్‌గ్లాని కమీషన్ రిపోర్టు నూటికి నూరు శాతం వెంటనే అమలుపరిచే అవకాశం ఉంది. అలా అమలుపరచాలని మా పార్టీ అభిప్రాయపడుతున్నది. ఇంకొక విషయం కూడా స్పష్టం చేస్తున్నాను. గిర్‌గ్లాని రిపోర్ట్ అంటే 126 లోపాలు పేర్కొన్నదానిని వాటిని సరిజెయ్యడానికి అనుకూలించే పద్ధతిలో ఉద్యోగ నియామకాలలో లోపాలు ఏవైతే ఉన్నాయో, వాటిని సవరించే పద్ధతుల గురించి చెప్పారు. అది ఒక్కటి మాత్రమే కాదు. భవిష్యత్తులో ఈ విషయాలు జరగకుండా కాపలా కాస్తున్న కొంత సిస్టమ్ ఆయన ప్రతిపాదన చేశారు. ముఖ్యంగా శాసన సభలో బి.సి, ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్ల కొరకు సభా కమిటీలు ఉన్నాయి. అలాగే సిఫార్సులు అమలుపరచడానికి భవిష్యత్తులో వీటిపై నిఘా వెయ్యడానికి స్పష్టంగా సభా కమిటీ అవసరం ఉంది. మంత్రి వర్గ ఉపసంఘం అవసరం ఉంది. అలాగే గిర్‌గ్లాని సిఫార్సులను అమలుచేయడానికి సూపర్‌వైజ్ చెయ్యడానికి నిపుణులైన ఉన్నతాధికారులతో ఒక హై పవర్ కమిటీ అవసరమని మా పార్టీ అభిప్రాయపడుతున్నది. అంతేకాకుండా, ఒక ముఖ్యమైన విషయం కూడా చెప్పి ముగిస్తాను. గిర్‌గ్లాని కమీషన్‌లో చాలా మంది గమనించని విషయం ఒకటి ఉంది. అదేమంటే ఈ సిఫార్సులను అమలు చెయ్యాలి. అమలు చెయ్యని పక్షంలో ఏమవుతుందనేది ఆయన ఒక మాట చెప్పారు. ఇది కాని చెయ్యకపోతే గతంలో జరిగిన పొరపాట్ల వల్ల ఏ ఉద్రిక్తలైతే ఏ విచ్ఛిన్నకర వాదాలైతే ఏ పోరాట ధోరణులైతే రాష్ట్రంలో వచ్చాయో అవి మళ్లీ ఇంకా ఉధృతం అయ్యే అవకాశం భవిష్యత్తులో రాష్ట్రానికి నష్టం అయ్యే అవకాశం ఉంది అని అన్నారు. రాష్ట్ర సమైక్యతకు భంగం కలిగే అవకాశం ఉందని గిర్‌గ్లాని ఆవేదన పడ్డారు. గిర్‌గ్లాని సిఫార్సు కేవలం ఉద్యోగ విషయాలలో మాత్రమే కాకుండా అంతర్లీనంగా ఈ లోపాలు సరిచేయడానికి ఒక సమైక్య భావం ఈ రాష్ట్రంలో పెంపొందించాలని ఆంధ్రరాష్ట్రం సమైక్యంగా ఉండాలని ఆకాంక్షను కూడా వారిచ్చిన రిపోర్ట్‌లో స్పష్టంగా వ్యక్తం చేశారు. పత్రికలలో, రెవ్యూలలో వచ్చింది. కాబట్టి నేను చెబుతున్నదేమిటంటే, ఇది చాలా ముఖ్యమైన మాట. ఈనాడు ఈ రిపోర్ట్ అమలు చెయ్యడంలో తాత్సారం చేస్తే వెంకట రెడ్డి గారు చెప్పినట్లు పొరపాటున ఇంకొక కమిటీ అయినా ట్రిబ్యునల్‌లో అయినా వేసి జాప్యం చెయ్యడానికి పూనుకుంటే టెన్షన్స్ పెరగవచ్చు, అపోహలు పెరగవచ్చు. ఘర్షణలు పెరగడానికి దారి తీస్తుంది. అలా చెయ్యొద్దు. అలా చెయ్యకుండా ఈ సిఫార్సులను అమలు చెయ్యడం ద్వారా రాష్ట్ర సమైక్యతను నిలుపుకోవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. తెలంగాణా వెనుకబాటు తనం, వాస్తవం అని అంగీకరిస్తున్నాను. వెనుకబడిన తనం ఎక్కడ

నుండి వస్తుంది? అసలు ఈ పెట్టుబడిదారి విధానం వల్ల వెనుకబాటుతనం ఉంది. ప్రపంచంలో ఆఫ్రికా దేశాలు వెనుకబడి ఉన్నాయి. భారతదేశం 28వ స్థానంలో ఉంది. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ 14, 12 స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా వెనుకబడి ఉంది. తెలంగాణా ఒక్కటే కాదు, కొన్ని జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. ఉత్తర ఆంధ్రాలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. ఆంధ్ర బాగా ముందుకు వెళుతోంది, బాగా అభివృద్ధి అయ్యింది అది డెల్టా ప్రాంతం అనుకునే ఆంధ్రలో వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. ప్రకాశం లేదా బాగా అభివృద్ధి చెందిన గుంటూరు జిల్లాలో కూడా నర్సరావు పేట వెనుకబడిన ప్రాంతం, మాచర్లలో మెట్ట ప్రాంతాలు ఉన్నాయి. కాబట్టి వెనుకబాటు తనం అన్నది ఒక జిల్లాకు ఒక ప్రాంతానికి ఒక ఊరికి, ఒక మండలానికి అని అనుకుంటే పొరపాటు. వెనుకబాటు తనం ప్రపంచవ్యాప్తంగా ఉంది. అయితే, తెలంగాణాలో ఒక ప్రత్యేకమైన వెనుకబాటుతనం ఉంది. కొంత పక్షపాతం జరిగింది. అది స్పష్టం అని నేను సంపూర్ణంగా అనుకుంటున్నాను. ఆ వెనుకబాటు తనాన్ని సరిచేయడానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. వెనుకబాటు తనాన్ని అధిగమించడానికి తెలంగాణా ముందుకు పోవడానికి సెపరేట్ స్టేట్ మాత్రమే మార్గం అనుకుంటే నిజంగా సెపరేట్ స్టేట్ అయితే తెలంగాణా ముందుకు పోతుంది అనుకుంటే శాస్త్రీయంగా నూరు శాతం రుజువు దొరికితే ఆ సెపరేట్ స్టేట్ కోసం సైడ్ చేసే మొదటి పార్టీ మా సి.పి.యం. కాని, వారి అంచనా తప్పు. వారి విశ్లేషణ, వారి విజ్ఞానం, వారి ఆలోచనా విధానం , వారి మాటలు, అన్నీ తప్పు. ఎందువల్లనంటే ప్రపంచ అనుభవాలు చూసినా ఆంధ్రరాష్ట్ర అనుభవాలు చూసినా, భారతదేశ అనుభవాలు చూసినా సెపరేట్ స్టేట్‌లు చేయడం ద్వారా ఎవరు ముందు పడ్డారు? అసలు అభివృద్ధికి రాష్ట్రాల సైజుకి సంబంధం లేదు. రాష్ట్రం యొక్క సైజును బట్టి చిన్న రాష్ట్రాలు అయితే అభివృద్ధి చెందుతాయి లేదా పెద్ద రాష్ట్రాలు అయితే అభివృద్ధి చెందుతాయి అనుకుంటే పొరపాటు. రాష్ట్ర సైజును బట్టి అభివృద్ధి అవుతుందనుకుంటే అంత కంటే అవివేకం లేదు. అభివృద్ధి చెయ్యడం అనేది పాలక వర్గాల వారి చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుంది. పాలక వర్గాల ఆర్థిక విధానాలను బట్టి ఉంటుంది. తెలంగాణా ముఖ్యమంత్రులు అని కాదు, ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రులు అని కాదు. అది స్పష్టం. ఏ నిర్ణయాలు అమలు జరగాలి అన్న దాని మీద ఆధారపడి ఉంటుంది. దేవేందర్‌గౌడు గారు ఒక మాట అన్నారు. నేను అప్పుడే అబ్జెక్ట్ చేశాను. ఆంధ్ర నాయకులందరూ చాలా ఉదార స్వభావం కలిగిన వారు. ప్రజలకు విద్యావిధానం నేర్పిన వారు. రాజకీయాలు నేర్పిన వారు. తెలంగాణా వారికి విద్యా బుద్ధులు నేర్పిన వారు. తెలంగాణా నాయకులు స్వార్థపరులు అన్నట్లుగా ఆంధ్ర నాయకులు ఎంతో ఉదార స్వభావులు అన్నట్లుగా చెప్పారు. ఆంధ్రనాయకులు ఉధార స్వభావులన్నది కరెక్టే. ఆ భాగం వరకు దేవేందర్ గౌడు గారు మాట్లాడింది చాలా కరెక్ట్. రాష్ట్రానికి మార్గదర్శకులుగా, రాష్ట్రానికి విద్య, వైద్య రంగాలలో, ఇంకా అనేక రంగాలలో దిక్సూచి లాగా పనిచేసిన అత్యుత్తమ నాయకులు ఆంధ్రప్రాంతంలో అనేక మంది ఉద్భవించారు. మనం గుర్తించాలి. అదే సమయంలో తెలంగాణా ప్రాంతంలో ఉన్న నాయకులు ఆ దృష్టితో ఉన్న వారు లేనే లేరని అనడం అది ఏదో ఆవేశంలోనో స్లిప్ అఫ్ టంగ్‌లో వచ్చి ఉంటుంది. ఎక్కువ ఆ వివరాలలోకి పోను. కాని తెలంగాణాలో ప్రజా చైతన్యం కోసం త్యాగాల చేసిన వారు తమ ఆస్తులను, ప్రాణాలను మొత్తాన్ని అర్పణ చేసిన వారు తృణప్రాయంగా భావించిన వారు వందల మంది, వేల మంది ఉన్నారు. తెలంగాణా ప్రాంతంలో తెలంగాణాలో నాయకులు లేకపోతే , తెలంగాణా స్ఫూర్తి లేకపోతే ఈరోజున ఆంధ్రరాష్ట్రంలో ఈ రకమైన స్ఫూర్తి నిలిచి ఉండేది కాదు. అంతేకాదు, మొత్తం భారతదేశం నుంచి, మొత్తం ప్రపంచం నుంచి కూడా ల్యాండ్ ఇష్యూని ముందుకు తీసుకొచ్చి ఆ రకంగా బ్రహ్మాండమైన సాయుధపోరాటం సల్పిన వీరాధివీరులున్న ప్రాంతం తెలంగాణా. అలాంటి తెలంగాణా గురించి చిన్నచూపుగా మనం మాట్లాడుకోవలసిన అవసరం లేదు, ఆత్మన్యూనతా భావం ఉండవలసిన అవసరం లేదు. అందరికంటే తక్కువ అనుకోనవసరం లేదు. కొన్ని పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకోవాలనే స్ఫూర్తితో ఒక ఆలోచన చేసినప్పుడు గిర్‌గ్లాని కమీషన్ కాని 610 జిఒ కాని, ప్రెసిడెన్షియన్ ఆర్డర్ కాని చిత్తశుద్ధితో దానిని అమలు జరపాలి. అమలు జరపడంలో ఉన్న లోపాలను చిత్తశుద్ధితో పాలక వర్గాలు అంగీకరించి ఉండాలి. ఆ చిత్థశుద్ధిని ప్రదర్శించాలి. దానిని పాలక వర్గం అంగీకరించి ఉండాలి. కాని అలాంటి చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు. రాష్ట్ర సమైక్యత కాపాడాలంటే మీనమేషాలు లెక్కపెట్టకుండా ఖచ్చితంగా ఆ ప్రాంత అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఏదైనా అభివృద్ధి జరగాలంటే ఒక విధానం ఉండాలి. నాయకులకు చిత్తశుద్ధి లేదు. ఇది స్పష్టం. రెండవ విధానం కూడా లేదు.

మ. 2.20

ప్రపంచ బ్యాంకు వాళ్లు చెప్పినట్లు మనం చేస్తే తెలంగాణా అభివృద్ధి అవుతుందాండీ? ఆంధ్ర కూడా కాదు. ఇండియా కాదు, ప్రపంచం కాదు. ప్రాజెక్టులు కట్టడానికి ఒప్పుకోడు. పేదవాడికి సబ్సిడీ ఇవ్వడానికి ఒప్పుకోడు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యానికి ఒప్పుకోడు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా చదువు చెప్పడానికి ఒప్పుకోడు. ప్రతీదీ లాభం, లాభం, లాభం. ప్రొడక్షను, ప్రొడక్షను, ప్రొడక్షను. ఇది మాత్రమే చేసి, ప్రపంచ బ్యాంకు డైరెక్షనులో మనం నడిస్తే ఎట్లా మనం అభివృద్ధి చేయగలం? సాధారణ పేదవాడికి, ఒక రిక్షావాడికి, ఒక కార్మికుడికి, ఒక వ్యవసాయ కార్మికుడికి, ఒక దళిత మహిళ తల ఎత్తుకుని తిరగగలిగిన నాడు, కడుపు నిండా అన్నం తినగలిగిననాడు అప్పుడే తెలంగాణా అభివృద్ధి. అట్లాంటి అభివృద్ధి లేకుండా చెప్పే మాటల వల్ల ఉపయోగం లేదు. ఈ రిపోర్టులు, కాగితాలు, లెక్కలు, డొక్కలు, తెలంగాణా ప్రాంతానికి అన్నం పెట్టే పద్ధతిలో మేలు జరిగితేనే తప్ప, అలా కానంత వరకూ ఉపయోగం లేదు.

దయచేసి, గిర్‌గ్లాని కమిషను రిపోర్టు విషయంలో ఎలాంటి సందేహం లేని విధంగా ఆయన పెట్టాడు. చాలా కష్టపడ్డాడు. చాలా కష్టాలు కూడా పడ్డాడు. ఆయన కనీసం దాదాపు 200 లకు పైగా డిపార్టుమెంట్సు ఉంటే ఆ కమిషనకు సహకరించడానికి కేవలం 30 నుంచి 32 డిపార్టుమెంట్సు మాత్రమే వచ్చాయి. ఆయన ఆవేదన పడ్డాడు. శాసనసభలో చర్చ జరిగితే ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చెప్పినది, పత్రికలలో వచ్చాయి, గిర్‌గ్లాని గారు ఆవేదన పడ్డాడు. ఆ కమిషను రిపోర్టు చర్చకు వస్తే హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్సు వారెవరూ స్పందించలేదని అంటే, ఆందోళన అక్కరలేదు, మేము ప్రొఫార్మా తయారు చేశాము, పుట్టిన తేది, ప్రైమరీ స్కూలు ఎక్కడ చదివేడు, స్కూలు, డిగ్రీ ఎక్కడ చదివేడు, ఉద్యోగం ఎక్కడ చేశాడు, పోస్టింగు ఎక్కడిచ్చారు మొత్తం ఈ వివరాల టేబుల్ తయారు చేశాం, 15 రోజులలో మొత్తం తెప్పిస్తాము, గవర్నమెంటు ఆర్డరు వేస్తుందని ముఖ్యమంత్రి గారు చెప్పేరు. సరే, ఆ రిపోర్టులో చెప్పినట్లు, పత్రికలలో కామెంట్ చేసినట్లు, ఐఎఎస్ ఆఫీసర్సు తన తోటి వాళ్లు, సీనియర్సు, హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంటుగా ఉన్నవాళ్లు ఆయనను లెక్క చేయక, బహుశా పంపించలేదేమోనని అనుకుంటున్నాను. సరే, ముఖ్యమంత్రి గారు చెప్పేక, 15 రోజులు కాదు, 15 నెలలు, 15 సంవత్సరాలైనా రావడం లేదు. మన రాజకీయ నాయకులకు చిత్తశుద్ధి లేదు. ఐఎఎస్ ఆఫీసర్సు వల్ల ఉపయోగం లేదు. రాజకీయ నాయకులకు, పాలక వర్గాలకు, ముఖ్యమంత్రులకు ప్రెసిడెన్షియల్ ఆర్డరు అమలు చేయడానికి, 610 జీవో అమలు చేయడానికి చిత్తశుద్ధి లేదు. ఆ చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. తెలంగాణా ప్రజలకు విశ్వాసం కలిగించాలి. తద్వారా సమైక్య ఆంధ్రప్రదేశ్‌ని మనం నిలబెట్టుకోవాలని మీ ద్వారా సభకు విజ్ఞప్తి చేస్తూ సెలవు. ధన్యవాదాలు.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నిన్న 610 జీవో గిర్‌గ్లాని రిపోర్టుకి సంబంధించి చర్చ ఆరంభం అయింది. ఈ రోజు కూడా కొనసాగుతోంది. ఈ సమస్య చాలా జటిలమైనది. అలాగే ఈ సమస్య రాజకీయ సంకల్పానికి సంబంధించింది. ఎందుకంటే, ముందు మాట్లాడిన పెద్దలందరూ కూడా చాలా విషయాలు ఈ సమస్యకు సంబంధించి వివరించారు. నేను ఆ వివరాలలోకి పోను. సమస్యల్లా ఎందుకు ఈ 610 జీవో వెలువరించబడింది? దీని పూర్వాపరాలు ఏమిటి? లోతుగా ఒకసారి పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. 1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన తర్వాత 1969లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం, 1972లో ఆంధ్ర ఉద్యమం ఇవన్నీ కూడా బ్యాక్‌గ్రౌండ్. అలాగే 1973లో పెద్ద మనుష్యుల ఒప్పందం. 1973లో 6 సూత్రాల పథకం రూపొందించడం, ప్రెసిడెన్షియల్ ఆర్డరును ఏర్పాటు చేసుకోవడం, 75వ రాజ్యాంగ సవరణ లో ఆర్టికల్ 370(డి) కి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఉత్తర్వులను కూడా జారీ చేసింది. ఈ రాష్ట్రాన్ని 6 జోన్లుగా విభజించిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. 5 వ జోన్‌లో ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఉంటే, 6 వ జోనులో రంగారెడ్డి, హైదరాబాదు, నిజామాబాదు, నల్గొండ, మహబూబ్‌నగర్ ఈ జిల్లాలను తీసుకు వచ్చారు. దానిలో స్పష్టంగా పొందుపరచారు. విద్యలో ఎలా ఉండాలి, ఉద్యోగాలలో ఎలా ఉండాలి అని. 85 శాతం లోకల్‌కి, 15 శాతం ఇతరులకి కాంపిటీషన్‌లో ఇవ్వాలని నిర్ణయించారు.

ఉద్యోగాలలో 80 శాతం లోకల్‌కి, 20 శాతం ఓపెన్ కేటగిరీకి, నాన్‌లోకల్ కాంపిటీషన్ సరిగ్గా అమలు చేయాలని నిర్ణయించారు. అయితే ఏం జరిగింది? ఆ వెనువెంటనే ఇరిగేషన్‌లో, పోలీసు శాఖలో ఉద్యోగాలు వస్తే దానిలోనే ఎక్కువ రిక్రూట్‌మెంట్, డీవియేషన్స్ జరిగాయని ఆ రిపోర్టులో మనకు కనిపిస్తుంది. ప్రాజెక్టులకు చూస్తే, శ్రీరాంసాగర్, సింగూరు నిర్మాణం అవుతున్నప్పుడు అక్కడ కొత్తగా నియామకాలు చేయకుండా ఆంధ్ర, ఇతర ప్రాంతాలలో పూర్తి అయిన ప్రాజెక్టులలో మిగిలి ఉన్న ఉద్యోగులను డెప్యుటేషన్ మీద తెచ్చారు. అప్పుడే ఉద్యోగ సంఘాల వారు ఆందోళన చేశారు. 1985 లో ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు త్రీమేన్ కమిటీ వేశారు. అది పూర్తిగా పరిశీలన చేసి వాస్తవమే, అవకతవకలు జరిగాయి అని గుర్తించి తేదీ 30-12-1985 న 610 జిఓను ఇష్యూ చేశారు. అయితే ఈవేళ 6 సూత్రాల పథకానికి విరుద్ధంగా నియమించబడి, ఇప్పటికీ కొనసాగుతున్న ఉద్యోగులను అందరినీ మూడు మాసాలలో వారి వారి ప్రాంతాలకు పంపించి, అవసరం అయితే సూపర్‌న్యూమరరీ పోస్టింగులను ఇవ్వాలని ఎన్‌టి రామారావు ఉత్తర్వులు ఇచ్చారు. ఇంత వెసులు బాటు, అవకాశాలు ఉన్నప్పటికీ ఎందుకు ఈ జీఓ అమలు చేయబడలేదు? ఈ బ్యూరోక్రాట్స్ అమలు చేయ లేకపోయారు. ఒక రకంగా తుంగలో తొక్కారు. ఎవరిదీ బలహీనత ? కంచే చేను మేసినట్టు ఉంది. పాలకులు ఏమి చేశారని ఈవాళ ప్రశ్నల పరంపర కొనసాగుతూ ఉంది. ఈ అన్ని అంశాలకు సంబంధించి పెద్దలు దేవేందర్ గౌడ్ గారు చాలా లోతుగా చెప్పారు. తెలంగాణాలో ఆనాడు సాయుధ పోరాటం ఎందుకు వచ్చిందంటే, ఆరోజు దానికి కారణం వెనుకబాటు తనం , భుక్తికోసం హక్కులకోసం, ఆత్మ రక్షణ కోసం తెలంగాణా సాయుధపోరాటం నిర్వహించబడింది. కమ్యూనిస్టులు దాదాపు 4, 500 మంది తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు.

ఆ తర్వాత అనేక పద్ధతులలో ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయి. 1969 లో అలాంటి ఆవేదనతో ఉద్యమాలు వచ్చాయి. ఆంధ్రలో ఉద్యమాలు వచ్చాయి. ఉద్యమాల వెలుతురులో, వెల్లువలో ప్రాంతీయ భేదాలు పొడసూపి, అపోహలు కలిగిన నేపథ్యంలో ఈ అసమానతలు తొలగించడానికి కమ్యూనిస్టు పార్టీలు అనేక పద్ధతులలో ప్రభుత్వానికి సూచనలు చేశాయి. 1983 వరకూ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉంది. 1983 నుంచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. మధ్యలో 1989 నుంచి 1994 వరకూ కాంగ్రెసు వచ్చినప్పటికీ మొన్నటి వరకు తెలుగు దేశం పాలన సాగింది. అయితే ఈ రోజున 17 సంవత్సరాల కాలంలో, అంతకు ముందు కాంగ్రెసు పరిపాలనలో గాని తెలంగాణా ఉద్యోగులలో ఉన్న ఆవేదనను , వాళ్ల సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలం చెందాయి. దేవేందర్ గౌడ్ గారు తెలంగాణా సాయుధ పోరాటం గురించి చాలా స్పష్టంగా వివరించారు. డిసెంబర్ 15, 2000 లో వరంగల్‌లో కమ్యూనిస్టు పార్టీ వరంగల్ డిక్లరేషన్ పేరుతో స్పష్టంగా ప్రభుత్వం ముందు ఉంచింది. తెలంగాణాకు రూ. 5 వేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వాలని, 610 జీఓని అమలు చేయాలని, ప్రాంతీయ బోర్డులు మూసి వేసి ఈ అసమానతలను తొలగించడానికి, అలాగే ఆంధ్ర దేశంలో వెనుకబడిన రాయలసీమ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, అనేక ధర్నాలు, ఉద్యమాలు, పోరాటాలు చేసి కలెక్టరేటు దిగ్బంధం చేశాం . అప్పుడు హోం మినిస్టరు గారు ఉన్నారు. ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదని నాకు ఆవేదన కలుగుతోంది. ఆ రోజున టిఆర్‌ఎస్ ఏర్పాటు కాలేదు. మేము చెప్పాం . మీరు ఈ తెలుగు దేశం పార్టీ ప్రత్యేకమైన చర్యలు తీసుకోక పోతే అసమానతలు పోవని కూడా చెప్పాము.

మ . 2 . 30

అధ్యక్షా, వారు కొత్తగా చెప్పుకోవడం విచారకరంగా ఉంది . ఈరోజు 610 జివోకు సంబంధించి 25 . 6 . 2001 నాడు సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జె ఎం గిర్‌గ్లాని గారిని అధ్యక్షులుగా ఏకసభ్య కమీషన్ ఏర్పాటుచేసి 90 రోజులలో నివేదిక ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది . 90 రోజులు కాదు గదా మూడు మాసాలు ఇస్తే 39 మాసాలు పరిశీలించిన పరిస్థితి ఉంది . దీనికి ఎవరు బాధ్యత వహించవలసి ఉంది ? 90 రోజులు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు . శాసనసభ కమిటీ వేశారు . దాదాపు 29 సమావేశాలలో 2 సంవత్సరాలు చేశారు . ఎందుకు ప్రభుత్వ యంత్రాంగం వారి చేతుల్లో లేదా ? ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఎందుకు ఉన్నట్లు ? ప్రభుత్వంలో బ్యూరోక్రాట్స్

అధికారంలో ఉందా ? లేకపోతే పరిపాలిస్తున్నది ప్రజాస్వామ్యంలో ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులు కాదా అని అడుగుతున్నాను . ఈ రకమైన పరిస్థితి చూస్తే సెప్టెంబరు 30, 2004 న గిగ్ గ్లానీ గారు 750 పేజీల రిపోర్టు ఇచ్చారు . 200 పై చిలుకు శాఖలకు లెటర్లు రాస్తే ప్రశ్నావళి రూపొందించి పంపితే వారికి వచ్చింది 39 మాసాల పీరియడ్‌లో 39 డిపార్ట్‌మెంట్స్ నుండి ప్రతిస్పందన వచ్చింది . మిగతా డిపార్ట్‌మెంట్స్ నుండి ఎందుకు 58 వేల 940 ఉద్యోగాలు ఉన్నాయని చెప్పారు . అంతే కాదు గిర్ గ్లానీ గారు 126 సార్లు సిక్స్ పాయింట్స్ ఫార్ములాను అక్కడ ఉండే ప్రభుత్వం ఉల్లంఘించింది అని తన రిపోర్టులో పేర్కొన్నారు . ఈ రోజు మన తెలంగాణా ఉద్యోగులలో లేదా నిరుద్యోగులలో పట్టభద్రులై చదువుకున్న యువకులలో నిరాశ పెరగడానికి ఎవరు కారకులు, ఎవరు బాధ్యులు అని మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను . స్థానికంగా ఉన్న నిరుద్యోగులైన పట్టభద్రులైన యువకులు తమ హక్కును కోల్పోతున్నామనే బాధ, ఆవేదన వ్యక్తం చేస్తూ, అనేక ఉద్యమాలు నడిపిస్తున్న సంగతి మనకు తెలుసు . అలాగే మెడికల్ డిపార్ట్‌మెంట్ చూచినా, లేదా ఏ డిపార్ట్‌మెంట్ చూచినా ఒకటే . ఈ జివోకు వక్రభాష్యం చేసి తప్పుదోవ పట్టించి లోకల్ గజిటెడ్ పోస్టులు కూడా రాష్ట్రప్రభుత్వంగా గుర్తించి జివో జారీచేసిన విధానం ఆరు సూత్రాల పథకానికి దిగజార్చే విధంగా ఉంది . అధికారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తమ అనుయాయులను రక్షించుకోవడం కోసం పాత జివోలకు కొత్త భాష్యం చెప్పి 6 సూత్రాల పథకాన్ని నిలువునా నిలబెట్టి పాతివేసిన పరిస్థితి మీ దృష్టికి తెస్తున్నాను . ఆనాడు గిర్‌గ్లానీ రిపోర్టు 39 సార్లు కమిటీ పరిశీలనలో గానీ , హౌస్‌కమిటీ కూడా 26 మార్లు సమావేశమైనపుడు కూడా ఏమి జరిగిందనేది పరిశీలించాలి . ఇంత కాలయాపన ఎందుకు జరిగిందనే , ఇంకా ఎన్ని సంవత్సరాలయితే ఈ 610 జివో అమలు అవుతుంది అనే సందేహం వస్తున్న పరిస్థితి . కొత్తగా వచ్చిన ప్రభుత్వాన్ని తప్పు పట్టడం లేదు . ఈ ప్రభుత్వం ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసింది . ఈ మధ్య ఫ్లోర్‌లీడర్స్ మీటింగ్ వేశారు . మీరు కూడా వచ్చారు . ఆ రోజు మీటింగ్‌లో ఏమి జరిగింది ? ఏకాభిప్రాయంతో 610 జివో అమలుచేయాలనే ఆలోచన ఉందా అని ప్రశ్నిస్తున్నాను . అక్కడ కాంగ్రెస్‌పార్టీలో గానీ, తెలుగుదేశం పార్టీలో గానీ భిన్నాభిప్రాయాలు కనిపించడం లేదా ? పెద్దలు గాదె వెంకట రెడ్డిగారు చాలా చాకచక్యంగా వారి వివరణలో ఎక్కడెక్కడ ఎంత శాతం నాన్ లోకల్ ఉన్నారనే విషయం స్పష్టం చేయడానికి ప్రయత్నించారు . ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి, మనం ఎలా చేయాలనేది ఇప్పటికి కూడా ఆలోచన చేయకపోతే, మన ప్రయాణం ఎటువైపు అనేది చర్చించుకోవలసి వస్తుంది . ఈ రోజు ప్రధానంగా అప్పుడు జరిగింది వర్తిస్తుందా లేదా . ఫ్రీ జోన్ అనే మాట ఎక్కడ నుండి వచ్చింది ? ప్రెసిడెన్షియల్ ఆర్డరు తిరగేసి, మేధావులంతా చర్చించినా కూడా హైదరాబాద్ ఫ్రీ జోన్ క్రిందకు వచ్చే ప్రసక్తి లేదు . చాలా స్పష్టంగా ఉన్న పరిస్థితి . చాలామంది మాట్లాడేప్పుడు కూడా సందేహాలు చెబితే ఎవరు దీనికి సృష్టికర్త, ఎవరు దీనికి వంతపాడారు ? ఎవరు దీనికి సహకరించారు అనే దానిపై పరిశీలించాల్సిన అవసరం ఉంది . అందువలన ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డరుకు విరుద్ధంగా ఈ 7 వ జోన్ కాదనే విషయం చర్చించాలి . ఈ సూత్రధారులెవరనేది ప్రభుత్వం ఒకసారి పరిశీలించితే బాగుంటుంది . ఈ రోజు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించి హోం మినిస్టరు జానా రెడ్డిగారు తన శాఖలో అమలుపరచడానికి ప్రయత్నం చేశారు . ఎస్ ఐ, ఆ పైన ఉన్న అధికారులు , హెడ్ కానిస్టేబుల్స్ 500 మంది కానిస్టేబుల్స్ 3 వేల మంది మధ్యంతర ఉత్తర్వులు అమలుపరచమని గత ప్రభుత్వం వత్తిడిచేసినా వారు చర్య తీసుకోలేదు . ఈ ప్రభుత్వం కూడా ప్రయత్నిస్తాము అంటే ఎంతవరకు చేయగలుగుతారు ? హోమినిస్టరుగారు తన సర్వశక్తులతో ప్రయత్నం చేస్తే 30 మందిని ఇష్టానుసారం పంపడానికి గగనతరం అయింది . అలాంటి పరిస్థితి వస్తే ఎక్కడ మొదలవుతుంది ? 30 మంది కూడా పోతామని అంటే తప్ప పంపే పరిస్థితి లేదు . జిఏడి ద్వారా కమిటీ వేశారు . ఏమి రిపోర్టు ఇచ్చింది ? ఈ రకంగా 6 సూత్రాల పథకం తెలంగాణా విషయం, గిర్ గ్లానీ గారు ఆవేదన కలిగించే విధంగా కామెంట్ చేసిన విషయం మనం గమనంలోకి తీసుకోవాలి . వారు చాలా స్పష్టంగా చెప్పారు . 126 సార్లు ఈ 610 జివోను ఉల్లంఘించిన పరిస్థితి ఉందని చెప్పారు . అటువంటి ఆవేదన కలిగిస్తున్న పరిస్థితి . హైదరాబాద్ 6 వ జోన్ గా ఉంది . ఈ మధ్యకాలంలో రిక్రూట్‌మెంట్స్ ఆర్‌టిసి ఎలక్ట్రిసిటీ బోర్డు, ఎపిఎస్‌ఆర్‌ఇఎస్, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ సొసైటీ గానీ, గాని

అటువంటి వాటిలో ఈ సూత్రం వర్తిస్తుందా లేదా అనేది మన ఆ రకంగా చర్చ చేయాలి దీనిని ఎలా అమలుపరచాలి ? దీనికి దశ ఏమిటి, దిశ ఏమిటి ? దీని అమలు ఏమిటి బాధ్యత ఏమిటి అనేది ఈ రోజు మనమంతా చర్చించాల్సిన పరిస్థితి ఉంది .

( అధ్యక్షస్థానంలో శ్రీ సి నర్సిరెడ్డి ఉన్నారు )

పంచాయతీ రాజ్‌లో కూడా వర్క్స్ ఇనస్పెక్టర్ల విషయంలో ఉల్లంఘించిన విషయాన్ని పరిశీలించి స్థానికేతరులను పంపి, స్థానికులకే అవకాశం కలిగించాలని కూడా గిర్ గ్లానీ గారు చెప్పారు . అనేక విషయాలలో ఈ జివో ఉల్లంఘన జరిగిందని చెప్పారు . అయినా అమలు కాలేదు . అనేక విషయాలకు సంబంధించి తమద్వారా తెలంగాణాలో రెండున్నర లక్షల మంది వేరేవారు పనిచేస్తునారు అని ఉద్యోగ సంఘాలు చెప్పినా పేజి నెం . 130 గిర్ గ్లానీ గారి రిపోర్టులో చూస్తే 1 లక్ష 80 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు చెప్పారు . ఈ రకమైన పరిస్థితిలో 610 జివో అమలుకు సంబంధించి ఎన్ని మాట్లాడినా, ఎంత చర్చించినా అమలుకాని సిద్ధాంతం గుడ్డిదని మార్క్స్ ఏనాడో చెప్పారు . జివోలు బాగున్నాయి . 1956 లో ఒప్పందం ఉంది . 73లో ఉన్నాయి . 75 లో ఉన్నాయి, 85 లో స్వయంగా జివో వచ్చింది . ఇందుకు సంబంధించిన అంశం మీద ఈ రోజు కూడా ఇప్పుడే పెద్దలు ముఖ్యమంత్రిగారు ఈ చర్చలో జరుగుతున్న కొంత గందరగోళం నివారించడానికి లేచి ప్రయత్నం చేశారు

మ.2.40

మా ప్రభుత్వం ఆ ప్రయత్నంలో వుందని చెప్పారు. ప్రభుత్వం ప్రయత్నంలో వుంటే ఇంకా మీన మేషాలు లెక్కించవలసిన అవసరం లేదు. అందుకని దీనికి సంబంధించి చిత్తశుద్ధి కావాలి. పట్టుదల కావాలి. ప్రభుత్వ యంత్రాంగం పైన పట్టు కావాలి. మొత్తం జి.ఒ.లను అధ్యయనం చేసే పరిస్థితి కావాలి. మొత్తం యంత్రాంగం ఏ రకంగా దీనిని అమలు పరుస్తుందనేది పరిశీలన చేయాలి. టి.ఆర్.ఎస్. ఎందుకు వచ్చింది, వారు ఎందుకు అధికారంలో వున్నారు అనేది ప్రధానమైన చర్చ కాదు. తెలంగాణా వస్తుందా లేదా అనేది వేరు.

మా సి.పి.ఐ. పక్షాన మేము చాలా కాలంగా చెబుతున్నాము. అసలు ఇటువంటి అసమానతలు పోవాలంటే, వెనుకబడిన ప్రాంతాలలో సమగ్రాభివృద్ధి కావాలి. అది రాయలసీమ కావచ్చు, ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతం కావచ్చు. తెలంగాణా మాత్రం చారిత్రకంగా వెనుకబడింది. ఒక రకంగా ఫ్యూడల్ వ్యవస్థలో అనేక సమస్యలను ఎదుర్కొన్న ప్రాంతం కాబట్టి దీనికి ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ కావాలి. మేము 2000 సంవత్సరం నుంచి చెబుతున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పటి నుంచీ అడుగుతున్నాము. మా సుధాకర రెడ్డి గారూ మరి కొంత మంది డెలిగేషన్ ఈ రోజు ముఖ్యమంత్రి గారిని కలిసి చెప్పాము.

ప్రాజక్టుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు, మంచిదే. బచావత్ అవార్డు ట్రిబ్యునల్ ప్రకారం 1480 టి.ఎం.సి.లలో 660 టి.ఎం.సి.లు ఉపయోగపడుతున్నాయి, మిగిలినవి అలాగే వున్నాయి. ఆ విషయాలను అట్లా వుంచితే, 610 జి.ఒ.ను తక్షణమే అమలుచేయగలిగితే, ప్రజలలో మీ ప్రభుత్వం మీద విశ్వాశం ఏర్పడుతుంది. డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నది. గతంలో విడుదల చేసి అమలుకు నోచుకోని జి.ఒ.,ను పెండింగ్‌లో వున్న జి.ఒ.,ను, పట్టించుకోని జి.ఒ.,ను, అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నదనే మంచి భావన కలిగించవలసిన వాతావరణం తీసుకురావాలి. దానికి సంబంధించి ఒక ఉపసంఘం వేశాము, అంతా అయిపోయిందనే పద్ధతులలో ముఖ్యమంత్రి గారు ఆలోచించకుండా ప్రభుత్వం కూడా దానిపైన శ్రద్ధ తీసుకోవాలి.

ఇది పెండింగ్‌లో వున్న సమస్య. తెలంగాణా, ఆంధ్రా ప్రాంతాలలో వున్న యావత్ ప్రజలకు సంబంధించిన పెండింగ్‌లో వున్న సమస్యకు పరిష్కారం చేయడం ద్వారా కొంతైనా ఉపశమనం కలిగించడానికి అవకాశం వుంటుందనే పద్ధతులలో దీనిని అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి. మాటలు కాదు, చేతల ద్వారా అమలు జరగాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చెస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Panel Speaker Sir, before going to speak on the matter posted under Rule 304 about the implementation of 610 G.O., I would like to go through the history of the State of Hyderabad and then the formation of Andhra Pradesh. Sir, when the States were made on linguistic basis in 1956, two leaders from both the sides, a group of leaders from both the sides were there. One of them was Mr.Neelam Sanjiva Reddy from the Andhra Region side and the Rayalaseema and Dr.Marri Chenna Reddy from the Telangana side. The merger, when it happened? I have been listening to all the Senior Members of this House. They were mentioning about the Presidential Order, Six Point Formula and also the 610 G.O. I want to go on record Sir that before the merger, there was a gentleman's agreement where both the States and the Leaders were there. Before that, whenever there was injustice in Hyderabad, at the time of erstwhile Nizam also, Osmania University students had agitated and one gentleman by name, Mr.Suttari who was an outsider was brought to Hyderabad. Then the Mulki and the Mulki kanoon was brought into force. Gentleman's agreement was made and after the said agreement, November 1, 1956, when Andhra Pradesh was formed and the first Chief Minister of Andhra Pradesh Sri Neelam Sanjiva Reddy took over. Panel Speaker Sir, there was one point in the gentleman's agreement wherein it was clearly mentioned that if the Chief Minister is from Andhra or from Rayalaseema Region, the Deputy Chief Minister would be from Telangana region. But Mr.Neelam Sanjiva Reddy never had any Deputy Chief Minister. When the press people asked him, "Sir, what about the gentleman's agreement which says that Deputy Chief Minister should be from Telangana region?" I want to quote his words " He said, the Deputy Chief Minister and the Gentleman's agreement would be like a sixth finger." Speaker Sir, violation and injustice to Telangana started right from the time when Andhra Pradesh was formed and when it came into force, it has been 50 long years. The year 2006 will be 50 years of Andhra Pradesh formation. Sir, for the last 50 years, people of Telangana are waiting and waiting only expecting and hoping that justice would be delivered to them. So, I would like to go on record and say that before the merger of Hyderabad and Telangana into Andhra and Andhra Pradesh was formed, Hyderabad State was a surplus State and after the merger, *" jaise urdu me ek kahawat hai "aaj vohi state kangal ban gaya."*

Speaker Sir, there was a prohibition in Andhra even before the merger. But there was no prohibition in Hyderabad and Telangana. The excise revenue was Rs.4 crores. A surplus Budget was there. But after the merger what happened? If you have to see the real contribution of Telangana region, Sir, I hail from Telangana region and I am proud to say that of the total exchequer which the Government gets, from Telangana alone it is 47%. And what was it mentioned in the Gentleman's agreement? "It was mentioned that whatever revenue would be collected from Hyderabad and Telangana, it would be spent only and only on the development of Telangana and if needed, additional funds would also be provided." Sir, our money is not being spent on us. Telangana money was not being spent on Telangana for the last 50 years. Then where is the question of spending additional funds? Sir, continuous injustice leads to separatism. That is the reason as to why in the year 1969, people of Telangana agitated and wanted to have a separate State for Telangana. Andhra also had an agitation for separate Andhra . This was a history. This is something different. I do not want to really go into those details. Mr.Chenna Reddy had started the agitation. But many Members would not be knowing the history. Mr.Chenna Reddy had lost Election Petition's case and after that he had resigned from the Cabinet. Many leaders have really exploited the people of Telangana for their personal gains and political gains. Telangana is still suffering and suffering. I do not know as to how long the suffering will go on. After that agitation, whatever happened, I really do not want to go more into those details. But Sir, I want to go on record and say that injustice of Telangana is a very emotional and explosive issue and it has to be resolved very cautiously, responsibly and honestly. Any betrayal to the promises made is bound to create unpleasant and ugly situation, if not now, in the future. Sir, for the last 50 years, what has happened? There were so many promises. I do not want to go into all those

technicalities because if I will be given a chance, I would debate for one full day and full night on this issue. Because, 50 years is not a small time. It is a very big journey. But I have very short time and within that time, I have to complete everything. But still, at least standing here, being given an opportunity, I want to do as much justice as possible to the region where it has always been denied justice for the last 50 years.

Speaker Sir, now that we are discussing on the implementation of 610 G.O., this is a very old issue. This issue had come when late Sri N.T.Rama Rao was the Chief Minister in the year 1984. I want to go into those details also. The then Government had constituted an All Party Committee in March 1984 to examine the grievances being voiced regarding the lapses in the implementation of Six Point Formula relating to public employment and in regular employment in the three regions. Sir, after that, a 4 Member Committee of officials was appointed in the year May 1984 to go into the issue and it had submitted its Report in August, 1984. The then Government had decided to appoint a full time One Man Commission with Sri V. Sunder Sen, a retired IAS official to examine and recommend the measures for rectification of lapses in the implementation of Six Point Formula. Again, the Rayalaseema Employees Association represented to the Officers Committee that Zone VI was deprived of 50,664 posts in violation of the Presidential Order. Telangana NGOs' Union represented to the Government on 5-12-1985 alleging large scale arbitrary allotment of non local employees to local cadre and claiming that 40,000 people are posted to the local cadre in violation of the Presidential Order in Zone V and Zone VI. Sir, after that, there was a gross violation of Six Point Formula and the Presidential Order which led to G.O.Ms.No.610 issued on 30-12-1985. Now we are in the year 2005. It took 20 years for the Government to implement, whether it is the Congress Party or the Telugu Desam Party, I say that I want to go on record. Both the Governments have failed to deliver justice, their promises in the Gentleman's agreements, the Six Point Formula and also the 610 G.O. Both have really failed to do justice to the people of Telangana. After the 610 G.O. also, *inter alia* stipulating that employees allotted after 18-10-1975 to Zone V and VII in violation of Six Point Formula should be repatriated to respective Zones by 31-3-1986. Then again Sir, All Party Meeting with regard to implementation of Six Point Formula in Zones V and VI pursuant to G.O.Ms.No.610 was convened on 15-6-2001.

*మ.2.50*

Sir, then the Government constituted a One Man Commission, headed by Sri J M Girglani, a retired bureaucrat on 25th June 2001 to inquire into the GO Ms. No. 610, to suggest follow up action for rectification of defects, anomalies and deviations.

Sir, this is not an end in itself. The matter was not ended over there. Again, the issue was raised under a Calling Attention Motion, under Rule-74 of the State Assembly Rules on 29-12-200, with regard to implementation of SPF. Again Sir, a House committee was constituted under the Chairmanship of Sri R Prakasa Reddy, a Member of the House, on 17-3-2003, to point out several discrepancies that took place in the matter of recruitment to zonal posts, in Excise, Police, Registration, Education, Housing, Panchayat Raj,. Irrigation and Industries Departments. Sir, the House Committee recommended for repatriation of 4700 Constables of city police, who were identified as non-locals. The Committee in its report submitted to the House on 14-11-2003 unanimously recommended that non-locals were appointed in the posts earmarked for the locals in violation of SPF. Sir, what action did the Government took on this report ? The Government did nothing on that.

Sir, for more than two decades, since 1983, there has been a general ban on the recruitment of public services, except in Education Department, Police Department and Medical and Health

Departments. The Girglani Commission submitted its Preliminary Report on 6-10-2001 on the implementation of GO Ms No. 610. The Commission submitted its final report on deviations in implementation of Presidential Order and made suggestions to safeguard and to set-right the injustices done to Telangana Region. Sir, the final report comprising of 716 pages spread over 3 volumes, was handed over to the Government on 30th September 2004. Sir, here, my question is about the sincerity of the Congress Government. Why had the Congress Government not placed the report, which was given on 30th September 2004, on the Table of the House, during the Winter Session itself. Why not the report was placed in the House during Winter Session? Why the report has been placed now? Well Sir, this shows the seriousness of the Congress Government with regard to implementation of the Girglani Report. It is unfortunate that the said report has been placed only on 16th February 2005, in this august House.

Sir, before the final report could be placed, a Cabinet Sub-Committee was formed and it is examining the report for the past six months. Sir, I would like to know as to what the Cabinet sub-Committee was doing for the past six months? Sir, it did nothing, except calling a single meting and asking the departments so submit the relevant details. Except that, they have done nothing. Sir, I am really fail to understand as to what action is being taken by this Cabinet Sub-Committee during these six months?

Sir, mylearned friend Sri Gade Venkata Reddy, has delivered his speech. he gave lot of details. Sir, I do not want to go into those details. I do not want to counter them, even though I have got the necessary details with me. Sir, I do not want to do that. But I would like to go on record and say in this august House that here I stand with all responsibility as MIM Legislator. I fully accept the responsibility and openly say about the policy of MIM Paty. My question is, whether Sri Gade Venkata Reddy's statement also reflects the stand of his party on GO MS No. 610 ? Is this the stand of the Congress Party? Sir, I am sorry that indirectly so much has been said without being directly saying a word. There was no sincerity in that also.

Sir, with regard to my TRS firends, I really want to know about their stand. My colleague Smt. Padma Devender Reddy has dealt kwith the implementation of 610 GO. Through you, I would like to ask her a doubt, so that they may make me understand the things better. Sir, they have given a notice under 304 stating " Implementation of 610 GO". Sir, what is behind that. They should be clear in their stand. On the one hand, they would like to ask for the implementation of GO MS No. 610, in the form of 304 being raised in the House and on the other hand, the same TRS Minister is the member of Cabinet Sub-Committee which is going to present its recommendations. How, can this be possible? They want to raise the issue in the House and also fight the same in the Cabinet Sub-Committee. I

really fail to understand their party's stand. Sir, they are adopting two stands. They should adopt only one stand on Telanagana.

*మ.3.00*

Sir, if the TRS is really serious about Telanagana, they should have stated in unambiguous terms that there is no need to further constitute a Cabinet Sub-Committee or House Committee or any Committee on this issue. Straight away, they should have asked the Government to proceed with the implementation of recommendations made by Girglani Commission. But Sir, that was not said by them.

Sir, I would like to really appreciate the intelligence of the Hon'ble Chief Minister. Sir, he got the ball again thrown into the court of Champions of Telangana. I know we are debating here, we are screaming over here, we have come prepared here to get answers. But the answer given here was, "wait and see what the Cabinet Sub-Committee recommends. After its recommendations, we can come to a conclusion." Sir, for the past 20 years, we have seen this Commission and that Committee and again we were made to wait for Cabinet Sub-Committee's recommendations. So, our self-proclaimed champions of Telangana have to wait till the Cabinet Sub-Committee submits its recommendations. Nobody do not know as to what is the real motive behind this move.

Sir, my learned friend, Sri D.Srinivas, who was the then President of the Congress Party, which chalked out an alliance with TRS, during election time. He was made one of the members. Secondly, a previous champion, who stood for Telangana, who fought for Telangana, who shouted for Telangana and whose party later merged into Congress Party, my learned friend, Sri M.Satyanarayana Saab was also made a member. Sir, very intelligently the Congress Party has thrown the ball into the court of champions of Telangana saying "that the ball is in your court and you have to work it out." Sir, here the question is, how much more time is needed to implement these recommendations.

Sir, according to the survey conducted in 2001, the total number of Government employees working in Government, Semi-Government, Municipalities etc. is found to be 12.50 lakhs and the number of Telangana employees should have been 4.16 lakhs, but unfortunately, their number is found to be 2.4 lakhs. Sir, I do not say that even this figure is alright. Sir, one small proforma was given and in that they were asked to fill up the particulars of their nativity, place of birth, etc. Sir, there is every need for the Government to collect the correct figures. If possible, Government can issue a White Paper on this.

Sir, I want to go on record and say that I will appreciate the speech delivered by my learned friend Sri Devender Goud a little while ago. Sir, he dilated at length the injustices being done to the Telangana people. Sir, through you, I would like to ask him that he was also the Home Minister for three years. What justice did he deliver to his own Department when he was the Home Minister? Sir,

that is my question. Sir, the present Home Minister Sri Jana Reddy is kind enough. At least, he called for a meeting to look into the issue. He showed his eagerness to solve the problem. But I know there was a pressure on him to keep quite. Later, he kept quite.

(At this juncture, Sri K.Jana Reddy, Hon'ble Home Minister tried to tell something without the assitance of the mike.)

Sir, I know you are very brave. You are ready to go the jungle. Sir, at the outset, MIM Party expresses its serious concern over the gross injustice done to the hapless people of the backward Telangana region despite the assurance trotted out by the successive regimes to fully abide by the Six Point Formula and Presidential Order on Public Employment. In fact, the successive governments have tended to aggravate the situation by actively pursuing policies and actions in clear violation of the provisions of the SPF and Presidential Order.

The Chairman of the group of Ministers, Sri M.Satyanarayana Rao, Hon'ble Minister for Endowments, is well aware of the circumstances in which the SPF was announced and the Presidential Order was promulgated. The State had witnessed two violent agitations. Firstly, in TElangana region during 1969-71 and secondly, in coastal Andhra and Rayalaseema region in 1972-73, which claimed scores of innocent lives and led to untold repression on the people by the security forces.

During both these violent agitations, the MIM adopted a clear cut stand against bifurcation of the State. The MIM stood for an integrated Andhra Pradesh, much before the votaries of separate Telangana merged the Telangana Praja Samithi back into the Congress and the Jai Andhra protagonists had no qualms in rejoining the Congress. It was the MIMs stand that was vindicated by the developments that followed both these separatist agitations.

Sir, the Six Point Formula was evolved by the AP leaders in consultation with the Central leaders and formally announced on 21-9-1973 with the avowed objective of removing the misgivings then prevailing about the future of the integrated State. A Constitutional amendment was brought about and the Presidential Order, by name AP Public Employment (Organization Local Cadres and Regulation of Direct Recruitment) Order, was issued on 20-10-1975.

However, a severe blow was dealt to the Government employees, particularly from Telangana, in June 1975 when the then Chief Minister, who incidentally hailed from Khammam district in Telangana, ordered the compulsory retirement of as many as 11,000 employees, taking advantage of the National Emergency imposed by the then Prime Minister Mrs. Indira Gandhi. It is also another matter that most of the employees forcibly retired at that time happened to be from t he minority communities.

Another severe blow was administered to the Government employees when soon aftr the telugu Desam Party came to power following the 1983 Assembly elections, the then Chief Minister Sri N.T. Ramam rao reduced the retirement age from 58 years to 55 years. Almost 58,000 employees were affected by this draconian and ill-conceived decision. Most of the employees who were retired en-masse consequent to reduction in retirement age were from Telanagana region.

Incidentally, it iwas during Sri N T Rama Rao's tenure that Government employees from Telangana and Rayalaseema regions voiced their grievances over injustice done to them in the implementation of SPF. Ultimately, GO MS No.610 was issued on 30-12-1985, *interalia,* stipulating that the employees allotted after 18-10-1975 to Zones V and VI in violation of zonalisation of local cadres under SPF be repatriated to their respective zones by 31-3-1986, by creating supernumerary posts wherever necessary. The GO also stipulated that the departments of secretariat should complete the review of appointments / promotions made under the Presendential Order 30-6-1986.

Thus, this is not the first time that the violations of SPF and Presidential order of Public Services have been noticed. Such vilations have virtually been going on since 1975 itself. The situation has worsened over the last three decades, with successive governments, particularly, those belonging to Telugu Desam, first under Sri N T Rama Rao and thereafter under Sri N Chandrababu Naidu, flouting SPF and Presendential Order with impunity.

When, once again raked up the issue of non-implementation of GO MS No. 610 and started the cause of separate Telangana State, the then Telugu Desam regime had no option but to sit up and take notice. Consequently, the Government Constituted the One Man Commission with sri JM Girglani, retired bureaucrat, on June 25, 2001, to inquire into the implementation of GO MS No.610 and to suggest follow up action for rectification of defects, anomalies and deviations.

The issue was raised as Calling Attention Motion, under Rule-74, in the State Assembly on 29-12-200, on the implementation of SPF. Subsequently, a House Committee was constituted to go into the issue on non-implementation of GO MS No.,610 and suggest measures for repatriation on non-local employees to their respective regions.

The House Committee, headed by then Telugu Desam Member Sri R prakash Reddy, in its interim report submitted on 17-3-2003, pointed out several violations of SPF in the matter of recruitments to the zonal posts in Excise, Police, Stamps and Registration, Education, Housing, Panchayat Raj, Irrigation and Industries Department. In the second report, the House Committee recommended repatriation of 4,700 constables of the city police who were identified as non-locals.

It is difficult to quantify the data on the number of non-locals recruited, promoted or transferred in violation of SPF and on the continuance of non-locals posts in vilation of GO MS No.610 in Telangana Region. According to the Joint Action Committee of unions of Telanagana Employees, teachers and workers, Telanagana people have lost about two loakh jobs on account of wilful kviolations and non-implementation of SPF, Presidential Order, Gentlemen's Agreement and Mulki Rules by the successive Government's in the last five decades since the formation of Andhra Pradesh on November 01, 1956.

పు. 3.10

Four and a half months' after the Final Report of the Girglani Commission was received, the Government laid it on the table of the Assembly on February 16,2004. The brief, one page action taken report merely mentioned that the government has constituted the seven members Group of Ministers to examine the Report. Normally, ATR indicates follow up action taken by the Government on the findings of an Inquiry Commission appointed under the Commission of Inquiries Act.

In the instant case, the only follow up action that the government has taken is the nomination of a group of ministers and dispatching the copies of the reports to the departments at the Secretariat level. This explains the callousness and casual approach of the Congress Government, which promised in the poll manifesto on the eve of 2004 Assembly elections to implement the G.O.Ms.610 in letter and spirit.

Our party sees Girglani Commission report as "an eye-opener" on the gross injustice done to the people of Telangana region all these decades. Our party gives credence to the contention of TNGOs Union that as many as sixty thousand non-locals from other regions are working in various departments in Telangana region in violation of SPF, Presidential Order on reservations to local candidates has been grossly violated in Telangana and thousands of 'settlers' have grabbed the government jobs in Hyderabad, Rangareddy and other eight Telangana districts.

We fully concur with the suggestions of the Commission that a regular nodal or monitoring agency like the General Administration (SPF) Department should be entrusted with the responsibility of follow up action on the proceedings issued by the Commission on individual petitions. Our party endorses the recommendation of the House Committee on G.O.Ms.No.610 that all the recruitments, transfers and promotions in the government departments should be cleared by a Special Cell.

The Girglani Commission has pointed out numerous instances wherein the Presidential Order was ignored, skirted, bypassed or circumvented through wrong application or misapplication of some provisions. All the deviations, contraventions and violations noticed by the Commission in the course of its inquiries, hearings and meetings have been listed out in detail. The Commission has brought out as

many as 150 different types of deviations or 'maladies', which have occurred over the years, covering the tenures of many regimes, mainly through seven sources. Moreover, the Commission has given its findings and suggested appropriate remedial action for each specific deviation.

We endorse the Commission's recommendation that there should be immediate and effective action on the Commission's proceedings on individual petitions. We also endorse the Commission's suggestion that there should be immediate effective action to put an end to the various deviations so that in the future, the Presidential Order would not be subverted either deliberately or through unpardonable ignorance. Also, strong deterrent action should be instituted against the officials if there is any indication of gross lapse, malafides, bias favouritism or recalcitrant persistence in deviations on their part.

Therefore, we endorse the Commission's recommendation that a separate Legislative Committee should be constituted to monitor the implementation of Six-Point Formula. At the political, executive level, the Commission has suggested constitution of a permanent Cabinet Sub Committee to oversee the implementation of the SPF. Instead of a special monitoring cell, the Commission has recommended the constitution of Implementation and Monitoring Authority consisting of experts.

The key suggestions of the Girglani Commission should be considered favourably by the State Government and necessary follow up action should be initiated without further loss of time so that justice is done to the people of Telangana and the gross violations of the Presidential Order and SPF are rectified at the earliest. Also, repatriation of non-locals unauthorizedly working in government posts in Telangana region should be taken up immediately.

The Commission has suggested that there should be a system of fixing responsibility and taking disciplinary action in the case of deviations from the Presidential Order. The government should initiate action against the officials responsible for gross violations of Presidential Order on recruitments by suspending them and launching criminal proceedings against them.

First and foremost, the government must take action to stop further deviations and to set right the maladies, before resuming the normal process of recruitments and promotions. Our party demands the constitution of a separate Telangana Public Service Commission to fill up all the vacant posts in the region by selecting local candidates. Till the Telangana Public Service Commission is set up, fresh appointments should be stopped.

Our party also supports the other demands of the JAC of Unions of Telangana Employees, Teachers and Workers for 100 percent appointment of local candidates in the district posts, zonal posts

and zonal gazetted posts and for earmarking 40% quota in the Secretariat as well as in 204 departments/state-level Directorates/Commissionerates for Telangana employees. Our party demands that G.O.Ms.610 should be implemented in all the departments -- and not merely by the Home Department -- without further loss of time.

We also demand the immediate revival of the Regional Development Boards for the three regions of the state which were abolished without rhyme or reason by the previous Telugudesam Party Government during the stewardship of the then Chief Minister N.T. Rama Rao in 1983. The earlier Congress Government headed by Dr. M. Channa Reddy had promised to revive these Boards but nothing happened. In the last budget sessions, Mr. Rosaiah Sahib had also promised that the regional boards would be revived. I hope he will stand by his promise and the regional boards are formed forthwith. The Chandrababu Naidu regime had no inclination to revive these Boards. But the Congress Government must fulfill the popular demand for revival of these Boards immediately.

I thank you very much for giving me this opportunity.

SRI T. DEVENDER GOUD: Just now, my learned friend Akbaruddin Owaisi has mentioned about the functioning of Home Department during my tenure. It was the first department in the state, which implemented the recommendations of the sub committee and recruitments were made accordingly. In addition, the Home Department was the first department to clearly say that there is nothing meant for non-local. The entire 20% quota was recognized as open quota. I want to make this clear to every one present here.

In respect of surplus employees, at that moment I wanted some more information and a Supreme Court case was also pending at that time. Further, the general elections to the Assembly were also preponed. For all these reasons, we could not be able to implement the recommendations in toto. I want to set the record straight.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ 610 జిఓ విషయంలో 304 కు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి నివేదిక పూర్తిగా రెండు పేజీలు ఉంది. ఈ రెండు పేజీలలో కూడా చూసినట్లయితే గత ఈఅనేక సంవత్సరాలుగా ఇందులో మొత్తం కూడా ఇంకో పదం లేదు. మన తెలంగాణాకు సంబంధించిన ఉద్యోగులకు గత నిజాం కాలం నుంచి కూడా నేటి వరకూ

( ప్రతి పక్ష సభ్యులు డా. ఎన్.జనార్ధన్ రెడ్డి ట్రెజరీ బెంచీల వద్దకు పోయి మాట్లాడుతూ ఉండటంతో సభలో అంతరాయం )

ముఖ్యమంత్రి గారు ఇచ్చిన వివరణ అంతా కూడా కమిటీల తేదీలు, నివేదికలతో నిండిపోయాయి. ఎందుకంటే ఒకసారి మనం చూస్తే ఈ తెలంగాణా ఉద్యోగుల చరిత్ర అంతా కూడా ఈ కమిటీల మయం అయింది కనిపిస్తుంది. ఈ పత్రం అంతా నివేదికలతో నిండిపోయింది. ఒకసారి మనం అంతా కూడా ఈ 610 జిఓ ను కానీ, అంతకు ముందు రాష్ట్రపతి ఉత్తర్వులను కానీ, అంతకు ముందు ఉన్న ముల్కీకి సంబంధించిన నిబంధనలు ఒకసారి చూసినట్లయితే , ఇందులో కమిటీలు డేట్లు తప్ప ఇంక వేరే

ఏమీ లేవు. నేను ముఖ్యమైన డేట్లు అన్నీ చెబుతాను. ఈ కమిటీ లు సమావేశాలు తప్ప ఈ రోజు వరకూ విషయంలో న్యాయం జరిగింది పెద్ద గుండు సున్న. 1919 వ సంవత్సరంలొ నిజాం ప్రవేశపెట్టిన ముల్కీ.. ఇది సరిగా అఅమలు జరగాలని పెద్దలు ఒప్పందంలో భాగంగా తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నదని చెప్పి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1969 వ సంవత్సరంలో ప్రథమంగా చెన్నారెడ్డి గారి నాయకత్వంలో ' జై తెలంగాణా ప్రతేక రాష్ట్ర ఉద్యమం ' జరిగింది. ఆ సందర్భంగా 369 మంది అధికార పూర్వకంగా పోలీసుల యొక్క కాల్పులలో ఆ ఉద్యమానికి బలైన విషయాన్ని ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం ఉంది. నాటి ఉద్యమ కారణంగా, నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్నటువంటి బ్రహ్మానంద రెడ్డి గారు తెలంగాణా ఉద్యోగుల విషయంలో కోసం జిఓ . 36 ఆరోజు జారీ చేశారు.

మ.3.20

ఆ జి.ఒ. నెం .36ను ఛాలెంజి చేస్తూ అనేక మంది హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఫుల్ బెంచి తెలంగాణాకు అన్యాయం జరిగిందని ఈనిబంధనలు అమలు చేయాలని చెప్పి జడ్జిమెంటు ఇచ్చింది. హైకోర్టు జడ్జిమెంటుని సుప్రీం కోర్టులో కూడా ఛాలెంజి చేశారు. సుప్రీం కోర్టు ముల్కీ నిబంధనలు రాజ్యాంగబద్ధం అని చెప్పి 1972, అక్టోబర్ 16వ తేదీన చారిత్రాత్మక తీర్పును ఇవ్వడం జరిగింది. జై ఆంధ్ర, జై తెలంగాణా ఉద్యమాలు జరిగిన తరువాత అక్కడ, ఇక్కడ ఉన్న నాయకులు కూర్చొని మనం గొడవ ఎందుకు పెట్టుకోవాలి, ఈ రకంగా ఉద్యమాలు లేవతీసి అమాయకులైన ప్రజలను ఈ రకంగా తుపాకి గుళ్లకి బలిచేయాలి అని 1973 సెప్టెంబరు 21న 6 సూత్రాల పథకం పెట్టుకోవడం జరిగింది. 6 పాయింట్ ఫార్ముళాకి అనుగుణంగా 32వ రాజ్యాంగ సవరణతోబాటు, ఆర్టికల్ 371-డి రాజ్యాంగంలో పొందుపర్చడం జరిగింది. ఆ రోజు ఇక్కడ తెలంగాణా విషయంలో కాని రాయలసీమ, ఆంధ్ర ఉద్యోగ విషయాలలో కాని ఉపాధి రంగ విషయాలలో సమన్వయం చేయాలని చెప్పి 18.10.1995 రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ రాష్ట్రపతి ఉత్తర్వులు ఒక ఆర్డర్ కాదు. ఒక సర్క్యులర్ కాదు రాజ్యాంగ బద్దంగా ప్రెసిడెన్షియల్ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుకూలంగా మళ్లీ 1.11.1975లో జి.ఒ. నెం .78 జిఎడి జారి చేయడం జరిగింది. రాష్ట్రపతి ఉత్తర్వులు రక్షణ కోసం రాష్ట్ర పరిపాలనలో ఈ జి.ఒ. కాకుండా ఒక ట్రిబునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర పరిపాలనా ట్రిబునల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఉద్యోగస్థులకు న్యాయం చేయాలి, ఉపాధి, విద్యా రంగాలలో న్యాయం చేయాలని చెప్పి ఏర్పాటు చేసిన ట్రిబునల్‌లో ఎవరు నాయకత్వం వహించారు అయినా లాభం జరగలేదు. 1969 నుంచి 1983లో ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా వచ్చేంతవరకు కూడా ఈ యొక్క సిక్స్ పాయింట్ ఫార్ముళా కాని రాష్ట్రపతి ఉత్తర్వులు కాని ఎవరూ పట్టించుకోలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వున్నది ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు. ఎన్.టి.రామారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగస్థుల అసంతృప్తిని దృష్టిలో పెట్టుకొని ముగ్గురు ఐఎఎస్ ఆఫీసర్సుతో ఒక కమిటి ఏర్పాటు చేశారు. చూడండి, స్వాతంత్రం వచ్చిన నుంచి కమిటిలు, నివేదికలు ఏర్పడుతున్నాయి. వాళ్లు కూడా 36 పేజిల నివేదిక ఇచ్చారు. ఎన్.టి.రామారావు ఆ నివేదికను 1985 డిసెంబరు30 తేదీన తీసుకొని, 610 జిఓను జారీ చేశారు. ఒక సామెత వుంది అధ్యక్షా, ఎక్కడ ఉన్నావే కంబళి అంటే వేసిన చోటనే వెంగళి అన్నది. ఆ జిఒ వచ్చిన దగ్గర నుంచి ఈ రోజువరకు ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లలేదు. షరా మామూలే, ఆ తరువాత చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ ఒక కమిటిని వేశారు. జి.ఒ. నెం .610 అమలు జరగడం లేదని 25.6.2001 సీనియర్ రిటైర్డు ఐ.ఎ.ఎస్ . ఆఫీసర్ శ్రీ గిర్‌గ్లానీ , కమిటి వేసి 90 రోజులో నివేదిక ఇవ్వమన్నారు. ఆయన 6.10.2001లో మధ్యంతర నివేదిక ఇచ్చారు. ఇది కాకుండా ఈ నివేదికను ఆధారం చేసుకొని మనం 18 మంది శాసన సభ్యులతో హౌస్ కమిటి కూడా వేసుకోవడం జరిగింది. ఈ హౌస్‌కమిటి కూడా 25 సార్లు సమావేశం జరిగింది, నివేదిక ఇచ్చారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సెప్టెంబరు 30, 2004లోగిర్‌గ్లానీ ఫైనల్ రిపోర్టు కూడా ఇచ్చింది. ఆ కమిటి రిపోర్టు రాగానే మంత్రివర్గ సబ్‌కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సబ్ కమిటి కష్టపడి ఒక రోజు సమావేశమైనారు. ఈ కమిటి నివేదికను అసెంబ్లీలో పెట్టాలని చెప్పి ఆ సబ్ కమిటి నివేదిక ఇచ్చింది. అనేక మంది పత్రికా స్టేట్‌మెంటులు చేస్తేనే సబ్‌కమిటి నివేదిక వచ్చింది. 16.2.2005 ఇదే సమావేశంలో నివేదిక పెట్టారు. మంత్రివర్గం ఈ మధ్యలో మరో సమావేశం

జరిగింది. దాని తరువాత అధికారులతో 21.2.2005 సమావేశం జరిగింది. 10.3.05 ఆల్ పార్టీ సమావేశము కూడా జరిగింది. ఈ మధ్యలో మళ్లీ నలుగురు ఐఎఎస్ ఆఫీసర్సుతోటి సబ్‌కమిటి వేశారు. ఆ కమిటి తమ సిఫార్సులను మంత్రివర్గం సబ్‌కమిటి ముందు పెట్టవలసిన అవసరం వున్నది. ముఖ్యమంత్రిగారి నివేదికలో ఈ పక్రియ సాధ్యమైనంత త్వరలో పూర్తవుతుందని భావించడమయింది. ముఖ్యమంత్రిగారు సబ్ కమిటి నివేదిక గురించి చెప్పారు. ఈ ఆఫీసర్సు రిపోర్టు ఎప్పుడు రావాలి? మళ్లీ మంత్రివర్గ క్యాబినెట్ సబ్ కమిటికి నివేదించాలి. ఆ సబ్ కమిటి ఎప్పుడు చూడాలి? ఒక సామెత గుర్తు వస్తుంది. ''రెడ్డొచ్చే మొదలాడు '' అనే సామెత గ్రామీణ ప్రాంతాలలో వున్నది. ఈ రోజు మన రాజకీయమైనటువంటి ధృఢ సంకల్పం వుందా అని ఆలోచించవలసిన అవసరం వున్నది. కాంగ్రేస్, తెలుగుదేశం, టి.ఆర్.ఎస్.పార్టీలు 610 జిఒ విషయంలో గుండె మీద చేయివేసుకొని ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరం వుందని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను. మన యొక్క రాజకీయ లాభాలకు అనుకూలంగా అవకాశ వాదులలాగా వ్యవహరిస్తున్నామే తప్ప ఈ యొక్క 610 జీఒ విషయంలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ విషయంలో ఒక చిత్తశుద్ధితోటి మనం వ్యవహరిస్తున్నామా, ఎవర్ని మోసం చేయడం కోసం ఈ రకంగా చర్చించుకుంటున్నాము. ఎవర్ని మోసం చేయడం కోసం ఈ కమిటిలు ఏర్పాటు చేసుకుంటున్నాము? ఒకసారి మనందరం కూడా ఆలోచన చేయాలని సభముందు కోరుతున్నాను. గిర్‌గ్లానీ ప్రెస్ కాన్ఫరెన్సులో రాజకీయ దృఢ సంకల్పం వుంటే ఈ నివేదికను ప్రభుత్వం అనుకుంటే ఒక్క రోజులో ఇంప్లిమెంటు చేయవచ్చు , ఏ రకమైన కమిటిలు అవసరం లేదు, ఆలశ్యం చేయవలసిన అవసరం లేదని చెప్పి చాలా స్పష్టంగా చెప్పారు. మనం ఆ రకంగా వ్యవహరిస్తున్నామా? ఈ రోజు జి. చిన్నారెడ్డిగారు సభలో లేరు, ఎక్కడికి పోయినారో తెలియదు, వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణా గురించి అనేక రకాలుగా మాట్లాడారు. ఈ రోజు మర్చి పోయారు. ప్రజలు జ్ఞాపకం పెట్టుకుంటారు.

చైర్మన్: జి.ఒ. 610 గురించి మాట్లాడండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఒక సామెత గుర్తుకు వస్తుంది ఎద్దు ఎండకి లాగుతుంది అంటే దున్నపోతు నీడకు లాగుతుంది అన్నట్లుగా ఈ యొక్క రాజకీయ పార్టీలు లేకపోతే అధికారంలో ఉన్న పాలక వ్యవస్థ మద్యన ఈ రకంగా ఉద్యోగులు విషయంలో మనం ఏ రకంగా వ్యవహరిస్తున్నాము, ఎన్నో ఆంధోళనలు జరిగాయి, ఎన్నో కోర్టు తీర్పులు ఇచ్చారు, ఎన్నో కమిటిలు వచ్చాయి, ఎన్నో నివేదికలు ఇచ్చారు. ఎన్నో జి.ఒ.లు తీశారు, ఎన్నో సమావేశాలు జరిగాయి, ఎన్నో చట్టాలు చేశారు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటివరకు ఎన్నోసార్లు చర్చించుకున్నాము? ఒకసారి ఇవిఅన్నీ కూడా ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. ఇవి అన్ని అవసరమా, సమస్య అర్థం కాక ఈ కమిటీ లు అన్నీ సమస్య తెలియకనా ఈకమిటీలు? మనకు చిత్తశుద్ధి ఉండాలి. ఆ పరిస్థితి కనిపించాలి. ఈ రోజు కమిటీ లు వేస్తున్నాము, తెల్ల పేపరు నల్లగా చేయడమే తప్ప, ఈ ప్రాంతానికి సంబంధించి ఉద్యోగాలు, విద్య విషయాలలో ఏ రకంగా న్యాయం జరిగింది? ఇవి అన్ని రాజకీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మనం ఏ రకంగా వ్యవహరిస్తున్నాము, ''పాము చావ కూడదు కర్ర విరగకూడదు'', ఇది ఎంతవరకు న్యాయం ? ఎవర్ని మోసం చేయడం కోసం చేస్తున్నాము. మీ మంత్రివర్గ సబ్ కమిటిని వెంటనే రద్దు చేయండి. మంత్రివర్గ సబ్‌కమిటితో కాలయాపన తప్ప చిత్తశుద్ధితో మంత్రివర్గ సబ్ కమిటి వేయలేదు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ తరుపున కోరుతున్నాను.

మ.3.30

క్క

అదే విధంగా సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్స్‌తో కమిటి వేశారు. ఇన్ని కమిటీలు ఎందుకు? ఈ కమిటిలు అవసరం లేదు. వెంటనే 610 జి.వో కి సంబంధించి ఏ ఆర్డర్స్ ఉన్నాయో, రాష్ట్రపతి ఉత్తర్వును వెంటనే అమలుచేయాలని కోరుతున్నాను. ఇదంతా నాటకం. నిరంతరం నాటకం. పాత్రలు అవే. పాత్రదారులు మారుతున్నారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకూ మొఖానికి అదే

రంగు వేసుకుంటున్నాము. ఈ వ్యవస్థ విధానం మారడం లేదు. ఆ విషయం మనం చిత్తశుద్ధితో ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. నేను నివేదిక విషయంలోకి పోవడం లేదు. నివేదికలో ఏ విధంగా అన్యాయం జరిగిందని చెప్పారు. టిఆర్ఎస్ మిత్రులు 610 జి.వో తెచ్చారు. చిన్న ఉదాహ రణ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ అపాయింట్‌మెంట్‌లో లా ఆఫీసర్స్, స్టాండింగ్ కౌన్సిల్ అపాయింట్‌మెంట్స్ జరిగాయి. అడ్వకేట్ జనరల్ , నాలుగు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, రెండు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లలో ఒక్కరయినా ఈ ప్రాంతం వారున్నారా? ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. టి.ఆర్.ఎస్ పార్టీలో ఉండి అధికారాన్ని పాలుపంచుకుంటున్న వారిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎలక్ట్రిసిటి స్టాండింగ్ కౌన్సిల్‌లో ఒకరయినా ఉన్నారా? ఏపిఎస్ఆర్‌టిసి స్టాండింగ్ కౌన్సిల్‌లో ఒక్కరయినా ఉన్నారా? ఈ రకంగా అన్ని పార్టీలకు సమాంతర న్యాయం జరగవలసిన అవసరం ఉంది. ఉద్యోగాల విషయంలో 610 జీ.వోని అమలు చేయవలసిన అవసరం ఉంది. అన్ని రాజకీయ పార్టీలు మొదటిసారి ఏకాభిప్రాయానికి వచ్చాయి. అనేకసార్లు చర్చించుకున్నాము. కాలయాపన చేయవలసిన అవసరం లేదు.

టిఆర్ఎస్ మిత్రులు శాంతంగా వినాలి. నేను విమర్శించడం లేదు. దయచేసి ఆలోచన చేయాలి. ఈనాడు ఈ జీ.వో తీసుకువచ్చారు. దానికి సంబంధించి 304 వారే తీసుకువచ్చారు. దానికి అర్థం ఏమిటి? మిత్రులు వెంకటరెడ్డిగారు మాట్లాడారు. వారు మాట్లాడింది నాకు అర్థం కావడం లేదు. వ్యక్తిగతంగా మాట్లాడారో, కాంగ్రెస్‌పార్టీ రూలింగ్ పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబచేస్తున్నారో తెలియడం లేదు. టిఆర్ఎస్ మిత్రులు చెప్పవలసిన అవసరం ఉంది. నేను చెప్పవలసిన అవసరం లేదు. వారు కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారా లేక వ్యక్తిగత అభిప్రాయమా తెలియడం లేదు. ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది. టిఆర్ఎస్ ప్రత్యేక ఉద్యమం, అందుకే పార్టీ పెట్టింది. మూడు నాలుగు నెలల్లో తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు జరుగుతున్న తరుణంలో టిఆర్ఎస్ పార్టీ 610 జీ.వో. అమలు డిమాండ్ చాలా చిన్న విషయమని ఆ పార్టీ అధ్యక్షులు కె. చంద్రశేఖర్‌రావుగారు అన్నారు. వచ్చే శీతాకాల సమావేశంలో ప్రత్యేక తెలంగాణా గురించి ఆలోచిస్తుందని 610 జీ.వో అవసరం లేదని టిఆర్ఎస్ అధ్యక్షులు చంద్రశేఖరరావుగారు చెప్పారు.

( అంతరాయం )

నేను ఎవరిని వ్యక్తిగతంగా అనడం లేదు.

శ్రీమతి డి.కె. అరుణః అధ్యక్షా, ప్రభుత్వం 610 జి.వోని చిత్తశుద్ధితో అమలుచేయడానికి కట్టుబడింది. ఏవైనా అవకతవకలు వ్యత్యాసాలను కూడా సరిదిద్దుతుందని స్టేట్‌మెంట్ ఇచ్చిన ముఖ్యమంత్రిగారిని తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యురాలిగా నేను తెలంగాణా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. 1956లో తెలంగాణా ఆంధ్ర రాష్ట్రంలో విలీనం అయి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటయినప్పుడు తెలంగాణా ప్రాంతానికి కొన్ని ప్రత్యేకమైన హక్కులు కల్పిస్తూ పెద్ద మనుషులు ఒప్పందంపై ఇరు ప్రాంతాల నాయకులు సంతకాలు చేశారు. ఏమయింది? తెలంగాణా ప్రాంత ఉద్యోగ నియామకాలలో స్థానికులకు ఇవ్వడానికి ముల్కీ కమీషన్ రూల్స్ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

అప్పటి నుండి 1969 వరకూ మధ్యలో జరిగిన ఉద్యోగ నియామకాల్లో దొంగ ముల్కీ సర్టిఫికేట్లతో తెలంగాణా ప్రాంతంలో స్థానికేతరులు విచ్చలవిడిగా ఉద్యోగాలు సంపాదించారు. పెద్ద మనుషుల ఒప్పందం ఉల్లంఘన కారణంగా 1969 నాటికి 28,000 మంది స్థానికేతరులు అక్రమంగా నియమించబడ్డారు. దానివల్ల కాకుండా, ప్రభుత్వ యంత్రాంగంలో తెలంగాణా ఉద్యోగులపై పెరుగుతున్న వివక్షకి వ్యతిరేకంగా ఆ రోజు తెలంగాణా ఉద్యోగులు, నిరుద్యోగులు, దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం 1969లో నడపడం జరిగింది. అందులో అధికారికంగా 369 మంది పోలీస్ కాల్పుల్లో మరణించారు. ఈ ఉద్యమం ఉధృతం చేసి ఆ రోజు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారు 28,000 మంది స్థానికేతరుల ఉద్యోగులను

పంపించడానికి జీ.వో.నెం: 36 విడుదల చేశారు. అది కూడా అమలు కాలేదు. దానికి వ్యతిరేకంగా ఆ రోజు కొంత వ్యతిరేకత ఆంధ్ర ఉద్యోగులు ముల్కి రూల్స్ చెల్లవని హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టుఫుల్ బెంచ్ ముల్కీ రూల్స్ రాజ్యాంగబద్ధమని ఇచ్చిన తీర్పుపై ఆంధ్ర ఉద్యోగులు సుప్రీం కోర్టుకి వెళ్లారు. అక్కడ కూడా రాజ్యాంగ ధర్మాసనం ముల్కీ నిబంధన రాజ్యాంగబద్ధమని 1972 అక్టోబరు 16న తీర్పు ఇచ్చింది.

అప్పటి ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు , సుప్రీం కోర్ట్ తీర్పును హర్షించడంతో అది నచ్చని ఆంధ్ర ప్రాంత నాయకులు నాటి విద్యార్థి నాయకులు నాటి పెద్ద నాయకులు నారా చంద్రబాబునాయుడు, వెంకయ్యనాయుడు జై ఆంధ్ర ఉద్యమాన్ని చేపట్టి అల్లకల్లోలం సృష్టించారు. 1973 జనవరి 18న ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావుని రాజీనామా చేయించి దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్ట్ తీర్పు రద్దు చేయమని ముల్కీ రూల్స్ రద్దు చేయమని ఆ నాడు కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై జై ఆంధ్ర ఉద్యమం రూపంలో వత్తిడి తెచ్చారు. అప్పటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇంధిరాగాంధి ఇరు ప్రాంతాల నాయకులతో చర్చించి రాజీ చేసి ఆరు సూత్రాల పథకం ప్రవేశపెట్టారు.

ము.3.40

అధ్యక్షా, ఈ పథకంలోని మూడవ అంశం ఉద్యోగాలకు సంబంధించినది. ఈ పథకం క్రింద రాష్ట్రాన్ని ఆరు జోన్లుగా విభజించారు. దానిలో ఐదవ, ఆరవ జోన్లు తెలంగాణా ప్రాంతానికి చెందినవి. ఈ అంశంలో ఉద్యోగాల నియామకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ ఆరు సూత్రాల పథకం ను 32వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 371-D లో పొందుపరచడం జరిగింది. ఈ ఆర్టికల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఉద్యోగాల, విద్యకు సంబంధించిన విషయాలలో అన్ని ప్రాంతాల మధ్య సమ న్యాయం పాటించాలని నిర్ణయించడం జరిగింది. అయితే ఇక్కడ ముల్కీ నిబంధనలు అమలులో ఉన్న కారణంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన మేరకు ఆ ముల్కీ నిబంధనలు రద్దు చేస్తూ ఆరు సూత్రాల పథకం ప్రకారం తెలంగాణా ప్రాంతానికి రక్షణ కల్పించడం జరిగింది. ఈ ఆరు సూత్రాల పథకం ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రాంత ఆదాయవ్యయాలను విడిగా చూపడాన్ని ఆనవాయితీగా పెట్టడం జరిగింది. అదే విధంగా 1919లో ఉన్న ముల్కీ నిబంధనల ప్రకారం స్థానిక స్థిర నివాసం కొరకు తండ్రి 15 సంవత్సరాలు స్థిర నివాసం కలిగి ఉండాలి. అయితే ఆరు సూత్రాలపథకం లో మాత్రం నాలుగు సంవత్సరాల స్థిర నివాసం వుంటే చాలు. ముల్కీ నిబంధనల ప్రకారం వంద శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పించాలి. అయితే ముల్కీ నిబంధనల మేరకు వంద శాతం వరకు వున్న స్థానిక రిజర్వేషన్లనిబంధనలను తొలగించారు. వంద శాతం తెలంగాణా వారికి ఉద్యోగాలు కల్పించాలనే నిబంధనను కుదించి ఆరు సూత్రాల పథకంలో రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు వాటిని 80, 70, 60 శాతాలుగా కల్పించారు. దాని వల్ల వందలాది ఆఫీసులు అనగా సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, కొన్ని ప్రాజెక్టు కార్యాలయాలు అదే విధంగా స్వయం ప్రతిపత్తి బోర్డులు దీని పరిధి క్రిందికి వస్తాయి. ఆరు సూత్రాల పథకం అమలును చూసేందుకు సచివాలయంలోని జిఎ డి లో ఎస్ పి ఎఫ్ సెక్షన్‌కు ఈ బాధ్యతను అప్పగించడం జరిగింది. అయితే అక్కడ అందరూ ఆంధ్ర అధికారులు వుండడం వల్ల అన్యాయం జరుగుతున్నది. ఈ 610 జి ఒ కు రాజ్యాంగబద్ధత ను కల్పించడం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 371- D క్లాజ్ II ప్రకారం అన్ని ప్రాంతాలకు సమ న్యాయం కల్పిస్తూ 18వ తేది అక్టోబర్ నెల 1975వ సంవత్సరం రోజున రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

( తెలుగు దేశం సభ్యులు డా. ఎన్. జనార్ధన రెడ్డి, శ్రీ ఇ.దయాకర్ రావులచే అంతరాయం )

అయినప్పటికీ ఈ ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్‌కు వ్యతిరేకంగా 1975 నుంచి 1985వరకు దాదాపు 59 వేల మంది ఉద్యోగులు ఐదవ మరియు ఆరవ జోన్లలో పని చేస్తున్నారని 1985లో అప్పటి ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటి తేల్చి చెప్పింది. ఆ త్రిసభ్య కమిటి నివేదిక ఆ నాటి ముఖ్యమంత్రి యన్. టి. రామారావు గారు పరిశీలించి ఆ నివేదికపై స్పందించి తెలంగాణా ఎన్జీఓలతో ఒక ఒప్పందం కుదుర్చుకొన్న మేరకు30, డిసెంబర్,1985 నాడు 610 జి ఒ ను జారీ చేశారు. ఒప్పందం కుదిరిన మేరకు ఈ జి ఒ లోని అంశాలను మార్చి నెల 31 వతేది, 1986 లోగా అమలు పరచాలని నిర్ణయించడం జరిగింది. ఈ జి ఒ

ప్రకారం  ఐదవ, ఆరవ జోన్లలో పని చేస్తున్న ఉద్యోగులను వారి వారి జోన్లకు పంపించాలని చెప్పారు. కాని దురదృష్టం ఏమిటంటే ఆ జి ఒ ఇప్పటి వరకు అమలు కాలేదు. 2001వ సంవత్సరంలో ఈ  610 జి ఒ  అమలు విషయమై ఎగసిన తెలంగాణా ఉద్యోగుల, ప్రజల ఉద్యమం వల్ల అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 25వ తేది జూన్ నెల 2001 వ సంవత్సరంలో రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి గిర్‌గ్లాని  గారి ఆధ్వర్యంలో ఒక ఏకసభ్య కమీషన్‌ను  ఏర్పాటు చేశారు. 90 రోజుల్లోగా  నివేదిక ఇవ్వమని కోరడం జరిగింది. ఆ మేరకు గిర్‌గ్లాని గారు 90 రోజుల లోపల అనగా 6వ తేది అక్టోబర్ నెల, 2001 నాడు ఒక మధ్యంతర నివేదికను సమర్పించడం జరిగింది.

ఆ నివేదికలో 610 జి ఒ లోని అంశాలపై  ఉల్లంఘన జరిగిందని చెప్పడం జరిగింది.  రాష్ట్రంలో 134 ప్రభుత్వ డిపార్ట్‌మెంటులు వుంటే కేవలం 11  ప్రభుత్వ డిపార్ట్‌మెంటులు మాత్రమే  సహకరించి సమాచారం అందించడం  జరిగిందని, తమకు అందిన  ఆ సమాచారం మేరకు మాత్రమే మధ్యంతర నివేదికను తయారు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. ఆ విధంగా సహకరించని అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గిర్‌గ్లాని గారు తమ తుది నివేదికను  సెప్టెంబర్ 30వ తేది, 2004 నాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారికి సమర్పించడం జరిగింది. ఆనివేదికలో  రాష్ట్రపతి ఉత్తర్వులకు 126 పద్ధతుల్లో ఉల్లంఘన జరిగినట్లు,  ఆ ఉల్లంఘనలకు సంబంధించి 36  పరిష్కార మార్గాలను సూచించినట్లు తెలిసింది. అయితే దురదృష్టం ఏమిట ంటే  గతంలో ప్రభుత్వాలు ఏవి వున్నప్పటికీ  ఉల్లంఘనలు  జరిగాయి. అందువల్ల గతంలో జరిగిన ఉల్లంఘనలు పునరావృతం కాకుడా  ఇప్పుడున్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ జి ఒను అమలు పరచడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. గిర్‌గ్లాని కమీషన్ అభిప్రాయం ప్రకారం  ప్రభుత్వాలకు చిత్తశుద్ధి వుంటే 48 గంటల్లో ఈ 610 జి ఒ ను అమలుపరచవచ్చని తెలుస్తున్నది. అందువల్ల ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నేను కోరేది ఒకటే. ఒక టైం బౌండ్ ప్రోగ్రాం ఫిక్స్ చేసి చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వండి. గత ప్రభుత్వ హయాములో జరిగిన అన్యాయాలను ఈ ప్రభుత్వంసరిదిద్దుతుందని  లక్షల కళ్లతో ఎదురు చూస్తున్న తెలంగాణా ప్రజల ఆశలు నెరవేర్చి వారి గుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకునేలా ఈ 610 జి ఒ ను అమలుపరచి రాష్ట్రంలో ఏలాంటి ప్రాంతీయ అసమానతలు లేకుండా చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి:   రగులుతున్న తెలంగాణా.... తిరగబడ్డ తెలంగాణా..... 610  జి ఒ ను  చిత్తశుద్ధితో అమలుపరచడానికి, ఆ  610 జి.ఒ ప్రకారం జరిగిన అవకతవకలను,  వ్యత్యాసాలను  సరిదిద్దుతానని లిఖిత పూర్వకంగా ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారు  ఈ సభకు సమర్పించడాన్ని  తెలంగాణాకి సంబంధించిన ఒక శాసనసభ్యునిగా నేను సంపూర్ణ శుభాభినందనలు తెలియజేస్తున్నాను. 1956లో  తెలంగాణా,  ఆంధ్రరాష్ట్రాల విభజన తరువాత ఏర్పడినది ఆంధ్రప్రదేశ్. మరి ఈ ప్రాంతాలకు కొన్నిప్రత్యేకమైన హామీలు కల్పిస్తూ  ఆనాడు పెద్ద మనుష్యుల ఒప్పందం ప్రకారం ఇరు ప్రాంతాల నాయకులు సంతకం చేసిన సందర్భంలో  ముఖ్యంగా ఈ తెలంగాణా ప్రాంతం యొక్క ఉద్యోగ నియామకాలలో స్థానికులకు ఇచ్చిన కొన్ని హామీలు  అమలు చేసేందుకు  ముఖ్యంగా 1956 నుండి 1969 మధ్య కాలంలో జరిగిన ఉద్యోగ నియామకాలలో స్థానికేతరులు విచ్చలవిడిగా  ఈ ప్రాంతంలో ఉద్యోగాలు సంపాదించారు. ఈ సంఖ్య  దాదాపు 28 వేలని కొందరు అంటున్నారు. 30 వేలని కొందరు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ చాలా ఎక్కువ సంఖ్యలో ఈ ప్రాంతంలో  ఇతర ప్రాంతాల వారు ఉద్యోగాలు సంపాదించారు.  అంతే కాక ఈ తెలంగాణా ఉద్యోగులకు సంబంధించిన  ప్రమోషన్స్ విషయంలో కాని,  పే స్కేల్స్ విషయంలో కాని  ఈ ప్రాంతం వారికి అనేక విధాల  అన్యాయం జరిగింది. పెద్ద మనుషుల ఒప్పందం ఉల్లంఘన కారణంగా 1969 నాటికి అనేక మంది స్థానికేతరులు  తెలంగాణా జిల్లాలలోని అనేక ప్రాంతాలలో నియమించబడ్డారు.  ప్రధానంగా  ఆనాడు ఒకవైపు జై తెలంగాణా ఒక వైపు జై ఆంధ్ర ఉద్యమాలు  జరుగుతున్న సమయంలో అప్పటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి గారు ఇరువైపుల నాయకులతో చర్చించి  ఒక రాజీ ఫార్ములాను ప్రవేశపెట్టడం జరిగింది. అది ఆరు సూత్రాల పథకంగా పిలువబడిన

విషయం అందరికీ తెలుసు. సెప్టెంబర్ 21, 1973న ఆరు సూత్రాల పథకం యొక్క డాక్యుమెంట్ వచ్చిన విషయం మనందరికి తెలుసు.-ఈ డాక్యుమెంట్ ప్రకారం రాష్ట్రాన్ని ఆరు జోన్లుగా విభజించారు.

ఇందులో ఐదవ, ఆరవ జోన్లు తెలంగాణా ప్రాంతానికి సంబంధించినవి. అందులో హైదరాబాదును చేర్చిన విషయం మీకు కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు.
మ. 3.50

ప్రధానంగా ఆరు సూత్రాల పథకానికి రాజ్యాంగ రక్షణకై 32 వ సవరణతో ఆర్టికల్ 371-డి ప్రకారం రాజ్యాంగం లోనే పొందుపరచి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ రంగంలో మరియు విద్యా రంగంలో సమానంగా నిర్ణయాలు చేయుటకు , దీనికి అనుగుణంగా 1975 లో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రపతి ద్వారా ఉత్తర్వులు జారీ చేయించడం జరిగింది. ఉద్యోగ రంగంలో, విద్యా రంగంలో, అన్ని రంగాలలో అన్ని ప్రాంతాలకు సమానమైన న్యాయం చేయడానికి ఈ రక్షణలను పొందుపరచారు. ప్రధానంగా రాష్ట్రపతి ఉత్తర్వులు 18.10.1975 రోజున వెలువడిన నాటి నుంచి 1985 మధ్య జరిగిన ఉద్యోగ నియామకాలలో స్థానిక రిజర్వేషన్స్ పాటించనందున, ఉత్తర్వుల నిబంధనలు పాటించనందున తెలంగాణా ప్రాంతంలో అక్రమంగా స్థానికేతరులు వేలాదిమంది నియమించబడ్డారు . తెలంగాణా ఉద్యో సంఘాల వాళ్లు ఈ విషయంలో అనేకసార్లు అనేక విధాలుగా ఇటు పత్రికాముఖంగా అటు లిఖితపూర్వకంగా అప్పటి ప్రభుత్వాల దృష్టికి తీసుకరావడం జరిగింది. తర్వాత అప్పటి ప్రభుత్వం ముగ్గురు సీనియర్ నాయకులు జయభారత్‌రెడ్డి, కమల్‌నాథ్, ఉమాపతి లతో ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటి స్థానికేతర ఉద్యోగుల వివరాలను సేకరించి దాదాపు 36 పేజీల నివేదికను అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దాదాపు 60 నుంచి 70 వేల మంది స్థానికేతురులు 1985 నాటికి అక్రమంగా తెలంగాణాలో ఐదు, ఆరు జోన్లలో నియమించబడ్డారని ఆ కమిటి తేల్చి చెప్పిన విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. ఈ త్రిసభ్య కమిటీ నివేదికను ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు పరిశీలించి, స్పందించి ఉద్యోగ నియామకాలలో తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేయుటకు టిఎన్‌జిఓ సంఘ నాయకులు మరియు కొంతమంది నాయకులతో ఒప్పందం కుదుర్చుకుని డిసెంబర్ 30, 1985 నాడు 610 జీ.ఓ . ను జారీ చేశారు. తెలంగాణా ప్రాంతంలో అక్రమంగా నియామకమైన స్థానికేతరులందరిని వారి వారి ప్రాంతాలకు బదిలీ చేయాలని ఆ జీ.ఓ.లో కూడా చెప్పారు.

రాష్ట్రపతి ఉత్తర్వుల పరిధిలోకి కొన్ని స్పెసిఫిక్ గెజిటెడ్ పోస్టులను కూడా తీసుకరావాలని చెప్పారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణగా 01.11.1975 నాడు జీ.ఓ. నెం . 729 ను జారీ చేశారు. ఇది ప్రధానమైన అంశం సార్, అందులోని పేరా-19 ప్రకారం హైదరాబాదు నగరం ఆరవ జోన్ పరిధిలోకి వస్తుందని క్రిస్టల్ క్లియర్ చెప్పిన విషయాన్ని మీద్వారా ఈ సభా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. అదే విధంగా గిర్‌గ్లానీ పరిశీలించిన అంశాలను, చేసిన సిఫారసులను మనం పరిశీలించవలిసన అవసరం ఎంతైనా వుంది. గిర్‌గ్లానీ గారు తెలంగాణా ప్రాంతం వారా? లేకపోతే ఏ ప్రాంతానికి చెందిన వారు? గిర్‌గ్లానీ నివేదిక సమర్పించే నాటికి ఎంతమంది ఆంధ్రేతరులు జోన్-1, 2, 3, 4 లలో వున్నారు? జోన్-5, 6 లలో ఎంతమంది తెలంగాణేతరులున్నారు? ఎట్టిపరిస్థితుల్లో ఏదేమైనప్పటికీ ఈ 610 జీ.ఓ . ను ఖచ్చితంగా అమలుపరచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి ఎం . పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట): అధ్యక్షా, ముఖ్యంగా తెలంగాణా ప్రజల గుండెలు మండి, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడడానికి దోహదపడిన అంశాలలో ప్రధానమైన అంశం 610 జీ.ఓ. , అదే విధంగా దానికి సంబంధించి గిర్‌గ్లానీ కమిషన్ రిపోర్టు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముందే చెబుతున్నాను, నాకు కొంచెం ఎక్కువ టైము ఇవ్వాలి. ఎక్కువ టైము ఇస్తానంటేనే ఇప్పుడు మాట్లాడుతాను, లేదంటే

సోమవారం కంటిన్యూ చేస్తాను . ఇప్పుడు మాట్లాడమంటే మాట్లాడతాను, కాని ఎక్కువ టైము ఇవ్వాలి. లేదంటే సోమవారం కంటి న్యూ చేస్తాను.

ఛైర్మన్ : అలాగే సోమవారం మాట్లాడుదురుగాని. Now, the House is adjourned to meet again at 8.30 a.m. on 28th March, 2005.

(The House then adjourned at 3.56 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 28th day of March, 2005.)